ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
3-7-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 153, పేజీలు : 10+6 వెల : 6.50

**నేడు మోడీ అధ్యక్షతన పూర్తి కేబినెట్ సమావేశం** 5లో

**మొసలితో మేయర్ వివాహం: దక్షిణ మెక్సికోలో వింత ఆచారం**

## సన్నకారు రైతులకు
# ప్రభుత్వ ఖర్చుతో బోర్లు

### పవన విద్యుత్‌ను వినియోగించే దిశగా చర్యలు
### వ్యవసాయానికి భారీ విద్యుత్ రాయితీలు
### బోరుబావులకు ఉచిత విద్యుత్ మోటార్లు: సిఎం జగన్



**విజయవాడ, జులై2, పభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇచ్చే క్రమంలో పలు చర్యలు చేపట్టింది. తొమ్మిదిగంటలపాటు వ్యవసాయ అవసరాల కోసం విద్యుత్తు సరఫరాను అందిస్తోంది.దీంతో పాటుగా బోరు బావులకు ఉచితమోటార్లు ఏర్పాటు చేస్తోంది. రైతులకు భారీగా విద్యుత్తు రాయితీలు అందిస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అనుబంధసేద్యపు పథకాలను ప్రోత్సహిస్తుందన్నారు.ఈ క్రమంలో వ్యవసాయానికి సాగునీటి అవసరాలకు అనుగుణంగా బోరు బావుల ఏర్పాటుకు పూర్తి సహకారాన్ని అందిస్తోందన్నారు. వ్యవసాయబావులకు ఉచిత విద్యుత్తును అందించే విషయంలో ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి పనిచేస్తోందని సిఎం జగన్ వెల్లడించారు. ఖరీఫ్ సీజనులో వ్యవసాయ అవసరాలకు సంబంధించి విద్యుత్తు సరఫరాకు ఎటువంటిఆటంకం ఉండకూడదన్నారు. వ్యవసాయరంగానికి ఉచిత విద్యుత్తు, బోరుబావుల ఏర్పాటు ఇతర ప్రయోజిత అంశాలపై సీఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసినట్లు ప్రభుత్వ సమాచార,ప్రసార మాధ్యమాల శాఖ. తొమ్మిది గంటలపాటు పగటి సమయాల్లో ఉచిత విద్యుత్తును అందిస్తామన్న వాగ్దానాన్ని కచ్చితంగా అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.

ఇప్పటికే అమలులోకి వచ్చిన ఈ వాగ్దానాన్ని నిరాటంకంగా ముందుకు తీసుకుని పోతామన్నారు.ఈ దశలోనే నాణమైన విద్యుత్తును అందించడానికి కీలక చర్యలు చేపట్టామన్నారు. ఉచిత విద్యుత్తు, మోటార్లు బిగింపు,రైతులకు అవగాహన తదితర అంశాలపై ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు అనుగుణంగా వ్యవహరించాలని అధికారులకు సీఎం జగన్ కీలక ఆదేశాలను జారీ చేసారు.10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ పనులు వేగవంత కావాలన్నారు. పవన విద్యుత్తును వినియోగించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు.తద్వారా వ్యవసాయానికి ఎటువంటి ఆటంకం తలెత్తకుండా విద్యుత్తును అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు,రైతులకు గత ప్రభుత్వం విద్యుత్తు రాయితీని భారీ మొత్తంలో పెండింగ్ పెట్టిందన్నారు.తమ ప్రభుత్వం రూ.8655కోట్లు విద్యుత్తు రాయితీలను రైతులకు చెల్లించిందన్నారు. ≫2



ఆదివారం మహారాష్ట్ర డిప్యూటీ సిఎంగా ప్రమాణంచేసిన అజిత్ పవార్‌తో గవర్నర్ రమేష్ బైస్, సిఎం షిండే, డిప్యూటీ సిఎం ఫడ్నవీస్

### శరద్ పవార్‌పై అజిత్ తిరుగుబాటు
# షిండే కేబినెట్‌లో డి.సిఎంగా ప్రమాణం

**మరో 8 మంది అజిత్ గ్రూపు ఎన్సీపి ఎమ్మెల్యేలకు సైతం మంత్రి పదవులు**

**మహారాష్ట్రలో ఆకస్మిక రాజకీయ పరిణామాలు** 2లో

**అజిత్‌ను ద్రోహిగా అభివర్ణించిన శరద్**

## తెలంగాణలోనూ కర్ణాటక ఫలితాలు
# ఖాయం




- బిఆర్ఎస్ ముమ్మాటికి బిజెపి బి టీం
- ఆ పార్టీని పిలిస్తే మేం రామని ముందే చెప్పాం
- అందుకే విపక్ష భేటీకి కెసిఆర్‌ను ఆహ్వానించలేదు
- కాంగ్రెస్ రాగానే రూ. 4వేలు పింఛన్
- పార్టీని వీడినవారు తిరిగి రావచ్చు
- ఖమ్మం జనగర్జన సభలో రాహుల్

**ఖమ్మం, జులై 2, ప్రభాతవార్త ప్రతినిధి:** భారతీయ రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ముమ్మాటికీ బిజెపికి బంధువుల పార్టీనేనని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. బిజెపికి బీ టీమ్‌గా బీఆర్ఎస్ మారిందని అందుకే ఇటీవల జరిగిన విపక్షాల సమావేశానికి ఆ పార్టీని ఆహ్వానించలేదని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన తెలంగాణ జనగర్జన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన విపక్షాల సమావేశానికి బిఆర్ఎస్‌ను ఆహ్వానిస్తే ఆ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ హాజరుకాబోదని తేల్చి చెప్పామని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని తన జాగీరుగా మార్చుకొని రాజుగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన ప్రతీ అక్రమానికి ప్రధాని మోడీ ఆశిస్సులు మెండుగా ఉన్నాయని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాల నుండి లిక్కర్ స్కామ్ వరకు అన్నీ తెలిసి కూడా మోడీ కెసిఆర్‌ను కాపాడుతుండడం వారి స్నేహానికి నిదర్శనమన్నారు. మోడీ చేతిలో రిమోట్‌లా కెసిఆర్ మారారని రైతు బిల్లు విషయంలో పార్లమెంట్ సాక్షిగా ఇది రుజువైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేయూత పేరుతో వృద్ధులకు, వితంతువులకు రూ.4వేలు పింఛను ఇస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు. పోడు భూములన్నీ పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. కర్ణాటకలో మాదిరిగా తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. భారత్ జోడో యాత్ర తర్వాత తెలంగాణకు రావడం సంతోషంగా ఉందన్నారు. దేశాన్ని ఏకం చేసేందుకు జోడో యాత్ర చేశానని, ప్రజల్లో విద్వేషం తొలగించే ప్రయత్నం చేశానని తెలిపారు. అది కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమన్నారు. బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన పొంగులేటి శ్రీనివాసరెడ్డిని స్వాగతిస్తున్నామన్నారు. పొంగులేటి పులిలా పోరాడుతున్నారని కొనియాడారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఖిల్లా అని, ఇక్కడి ప్రజల మనసుల్లో , రక్తంలో కాంగ్రెస్ ఉందన్నారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేసి ప్రజల కష్టాలు తెలుసుకున్న భట్టి విక్రమార్కకు అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కావాలని తెలంగాణ.. పేదలు, రైతులందరికీ స్వప్నమన్నారు. తొమ్మిదేళ్ల పాటు ఆ కలను బీఆర్ఎస్ ధ్వంసం చేసిందన్నారు. బిఆర్ఎస్ అంటే బిజెపి ≫2

# 12న రాష్ట్ర కేబినెట్ భేటీ

**విజయవాడ, జులై 2, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం ఈనెల12న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధ్యక్షతన జరుగుతుంది, సచివాలయంలోని మంత్రివర్గ సమావేశ ప్రాంగణంలో ఉదయం 11గంటలకు మంత్రి వర్గం బేటీ అవుతుంది.

సమావేశంలో అజెండాలో చేర్చాల్సిన అంశాలకు సంబంధించిన ప్రతిపాదనల్ని ఈ నెల 10 ఉదయం 11గంటల్లోగా సాధారణ పరిపాలనాశాఖలోని సంబంధిత విభాగానికి అందజేయాలని వివిధ శాఖ ముఖ్యకార్యదర్శులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఆదేశాలు జారీ చేసారు.ఈ అంశాలలో గత నెల 7వ తేదిన జరిగిన పలు తీర్మానాలకు సంబంధించి ఆర్డినెన్స్ జారీతో పాటు,వివిధ నూతన సంక్షేమ పథకాలకు సంబంధించిన తీర్మానాలను చేసే అవకాశం ఉందంటున్నారు.పాలనా పరంగా పలు అంశాలపై చర్చించే అవకాశం ఉంది.






## నడక మార్గంలో భక్తులకు
# మరింత భద్రత

### చిరుతలకదలికలపై 500 సిసి ట్రాప్‌కెమెరాలు
### భక్తులు గుంపులుగా నడిచేలా చర్యలు

**పి.పద్మనాభమ్/తిరుమల:**

నిత్యం కాలినడకన తిరుమలకు వచ్చే భక్తుల భద్రతకు తిరుమల తిరుపతి దేవస్థానం పూర్తిస్థాయి రక్షణ చర్యలు చేపట్టింది. తిరుమలకు చేరుకునే నడకమార్గాలు శేషాచలం అటవీప్రాంతంలో కొండలకు ఆనుకుని వుండటంతో ఏనుగులు,చిరుత పులుల సంచారంతో భక్తులు హడలిపోతున్నారు. తరచూ భక్తులపై దాడిచేస్తున్న సందర్భాలు ఉన్నాయి. గతనెలలో కర్నూలు ఆదోనిపట్టణానికి చెందిన మూడేళ్ల కౌశిక్ తల్లిదండ్రులు, కుటుంబసభ్యులతోకలసి అలిపిరి మెట్లమార్గంలో నడచివస్తుండగా ఏడవ మైలు వద్ద అటవీప్రాంతం నుండి వచ్చిన ఏడాదివయస్సున్న చిరుతపులిపిల్ల బాలుడిపై దాడిచేసి లాక్కెళ్ళడం, స్థానికులు,పోలీసులు కేకలతో రాళ్లతో దాడిచేస్తూ వెంబడించడంతో చిరుత బాలుడ్ని వదిలిపరారైన విషయం సంచలనం రేకెత్తించింది. చిరుత దాడిలో తీవ్రంగా గాయపడిన బాలుడికి టిటిడి పద్మావతి హృదయాలయంలో మెరుగైన వైద్యం అందించి డిశ్చార్జ్ చేశారు. బాలుడిపై దాడిచేసిన చిరుతను కొన్ని గంటల వ్యవధిలోనే బంధించారు. అయితే కాలినడక మార్గంలో చిరుతపులుల బారి నుండి భక్తులను రక్షించడానికి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రత్యేకచొరవ తీసుకున్నారు. గతంలో చిరుతలు దాడిచేసిన ఘటనలు, ఏసందర్భంలో,ఎటునుంచి వచ్చాయనేది అధ్యయనం చేశారు. తరచూ చిరుతలు దాడిచేయడాన్ని తీవ్రంగా ≫2

## నేడు బెంగళూరుకు
# రాష్ట్రపతి రాక

### గిరిజన మహిళలతో భేటీ

**బళ్లారి, జూలై2, ప్రభాతవార్త :** భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్మ్ము సోమవారం కర్ణాటక పర్యటనకు రానున్నారు. రాష్ట్రపతి రాక కోసం ఇప్పటికే అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. రాష్ట్రంలో విశేష దుర్భర గిరిజన సముదాయాల అభివృద్ధికై కర్ణాటక రాష్ట్రంలోని మైసూరు, చామరాజనగర్, కొడగు, ఉడిపి, దక్షిణ కన్నడ జిల్లాలలో ఉన్న గిరిజనతెగకు చెందిన మహిళలతో వారు సాధించిన సాధనల గురించి భేటీలో రాష్ట్రపతి పాల్గొంటారని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి, యువజనసేవలు, క్రీడాశాఖ మంత్రి, బళ్లారి జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.నాగేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. బెంగళూరులోని రాజభవన్ బ్యాంక్వెట్ హాలులో సోమవారం సాయంత్రం 7 గంటల నుంచి 7.30 గంటల వరకు రాష్ట్రపతి ద్రౌపదిముర్మ్ము గిరిజన మహిళామణులతో సంవాద కార్యక్రమంలో పాల్గొని వారి సంప్రదాయం, ఆచార వ్యవహారాలు, జీవనవిధానం, ప్రకృతి, పరిసరాలు కాపాడేతీరు గురించి రాష్ట్రపతి తెలుసుకుంటారని మంత్రి నాగేంద్ర తెలిపారు. ఇదొక విశిష్ట కార్యక్రమం అని, స్వయంగా రాష్ట్రపతి కర్ణాటకలోని గిరిజనులతో మమేకమై వారితో ఇష్టపూర్వకంగా కలిసిమెలిసి సమాలోచనలు జరుపుతారని, కర్ణాటక గిరిజన ప్రజలకు ఇదొక సువర్ణావకాశమని తెలిపారు. ఇదే సందర్భంలో కర్ణాటక రాష్ట్ర గిరిజన పరిశోధన సంస్థ నుంచి పలు విశేషతలను రాష్ట్రపతికి వివరిస్తారని, జేనుకురుబ, కొరగ సమాజానికి చెందిన కొందరిని కూడా ఈ రాష్ట్రపతితో జరిగే చర్చాగోష్టిలో పాల్గొనేందుకు అవకాశం కల్పించినట్లు చెప్పారు. రాష్ట్రంలో 2011 జనాభా లెక్కల ప్రకారం అతి దుర్భర సముదాయాలైన జేనుకురుబ, కొరగ సమాజానికి చెందిన సుమారు 50,870 మంది ఉన్నారు. వారి సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్ర యోజనలతో ఎస్టీవర్గాల సంక్షేమశాఖ అనేక యోజనలు రూపొందించడం జరిగిందన్నారు.

03-07Pg2exHMNWJQE:Layout 1 7/3/23 11:48 PM Page 1





ఆదివారం సబర్మతివద్ద 'అక్షర్ రివర్ క్రూయిజ్'ను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# విజయవాడ డివిజన్‌లో 23 రైలు స్టేషన్లు మూసివేత

**విజయవాడ,జులై2,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో 23 రైలు స్టేషన్లు మూతపడ్డాయి. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఈ రైల్వే స్టేషన్లు నుంచి కనీస స్థాయిలో ప్రయాణికులుండక పోవడం,తగిన ఆదాయం తగ్గిపోవడంతో రైల్వేశాఖ ఈ నిర్ణయం తీసుకుంది.ఈ నిర్ణయంతో ఎన్టీఆర్ విజయవాడ, కృష్ణా,ఉమ్మడి గోదావరి జిల్లాలోని 23 స్టేషన్లు మూతపడ్డాయి.వీటిలో విజయవాడ డివిజన్‌లో ఎన్‌ఎస్‌జి-6 సిక్స్ క్యాటగిరిలో 16 స్టేషన్లు ఇప్పటికే మూతపడ్డాయి. తెలప్రోలు,వట్లూరు, శ్రీవెంకటేశ్వరపురం, తలమంచి. పెన్నాడ అగ్రహారం, అల్లూరురోడ్డు, ముస్తాబాద్, చాగల్లు, బయ్యావరం, నవాబు పాలెం, రావికంపాడు,పెద్దఔటుపల్లి, దెందులూరు,బాదంపూడి,హంసవరం, రైల్వేస్టేషన్లు ఇప్పటికే మూసేసారు.తాజాగా నేటి నుంచి చింతపర్లు, కొలనుకొండ, బలబద్రపురం, వీరవల్లి, ఉంగుటూరు. తిమ్మాపురం, బ్రాహ్మణగూడెం రైల్వేస్టేషన్లు మూసివేసారు.గతంలో మాదిరిగా మూసివేసిన రైల్వే స్టేషన్లులో పాసింజరు రైళ్లు ఆగవు.ఈ స్టేషన్లు అన్ని ఆయా గ్రామాలకు కనీసంగా రెండు కిలో మీటర్లు దూరంగా అందుబాటులో ఉండటం, దాదాపు ప్రతి గ్రామానికి రోడ్డు రవాణా సదుపాయాలు విస్తృతం కావడంతో ప్రయాణికులకు రైలు ప్రయాణంపై ఆసక్తి తగ్గింది.ఈ పరిస్థితుల నడుమ మే1 నుంచి జూన్1 వరకు విజయవాడ డివిజన్ పరిధిలోని 23 రైల్వే స్టేషన్లు డ్రాఫ్ట్ నోటిఫికేషన్ జారీ చేసారు.వచ్చిన అభ్యంతరాలు చాలా,చాల తక్కువగా ఉన్నాయి.రైల్వే అధికారులు రైల్ స్టేషన్లు మూసివేయాలని నిర్ణయం తీసుకున్నారు.



ఆదివారం న్యూఢిల్లీలో బాలల హక్కులపై సదస్సును జోతి వెలిగించి ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ

# ప్రభుత్వ ఖర్చుతో బోర్లు

≫ పగటి పూట నాణ్యమైన విద్యుత్తును తొమ్మిదిగంటల పాటు,నిరంతరాయంగా సరఫరా చేయడం కోసమే మీటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ విషయంపై రైతులకు అధికారులు అవగాహన కలిగించాలన్నారు.దీని వలన క్షేత్ర స్థాయిలో లోపాలు చోటుచేసుకుంటే గుర్తించవచ్చు నన్నారు. ఉచిత సరఫరా,మీటర్లు అమరిక తదితరంశాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగా హన కలిగించాలని అధికారులను ఆదేశించారు.వ్యవసాయానికి అవసరమైన విద్యుత్తు విషయంలో మరో మూడు,నాలుగ దశాబ్దాల పాటు ఇబ్బందులు లేకుండా మనం చర్యలు తీసుకుంటు న్నామన్నారు. 10వేల మెగా వాట్ల సౌర్యవిద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటుకు సంబందించిన ప్రణాళిక, ఏర్పాట్లు చురుగ్గా ముందుకు సాగాలన్నారు.మనం ఒక పథకాన్ని ప్రకటించిన తరువాత కార్యచరణలో జాప్యం ఉండకూడదన్నారు.తమ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా రైతులందరికి పగటి పూట వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదిగంటల పాటు నిరాటంకంగా విద్యుత్తును సరఫరా చేస్తుందన్నారు.

గత ప్రభుత్వం రైతులకు రాత్రి సమయాల్లో వ్యవసాయ అవసరాలకు విద్యుత్తును సరఫరా చేస్తామ్తని ప్రకటించి అందుకు విరుద్ధంగా వ్యవహా రించిందన్నారు.. చిన్న, మధ్య తరహా రైతులకు 1.5లక్షల పంప్‌సెట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకు న్నట్లు వివరించారు.దీని వలన మూడు లక్షల రైతులు ప్రయోజనం పొందుతారని అంచనా అన్నారు.5లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంద న్నారు.బోర్ వేయాలని ఏ రైతు దరఖాస్తు చేసినా,ఎప్పుడు ఆ బోర్ వేస్తామన్నది స్పష్టంగా చెప్పాలన్నారు.అందుకోసం ఎస్ఓపీ ఖరారు చేయాలన్నారు.ఇచ్చిన తేదిని ఖచ్చితంగా బోరు వేయాలన్నారు.ఆ తేదీ మాత్రం ఎట్టి పరిస్థితుల్లోను తప్పిపోకూడదన్నారు.

బోరు వేయడంతోనే సరిపోదన్నారు.నీరు పడిన తరువాత ఖచ్చితంగా నెల రోజుల లోపు విద్యుత్తు కనెక్షన్ ఇచ్చి, పంపుసెట్ బిగించాలన్నారు. సొంతంగా బోర్లు వేసుకున్న రైతులు ఎవ్వరైనా పంప్‌సెట్‌లు కోరితే వారికి ఇవ్వాలన్నారు.ఆ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఇంధన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయా లన్నారు. బోర్లు లోతుపై ఉన్న నిబంధనలు సడలించి,జియాలజిస్టులు పరీక్ష చేయాలన్నారు. ఎంత లోతు వరకు బోరు వేయవచ్చు అంటే,అంత వరకు వెళ్లండన్నారు. ప్రతి నియోజకవర్గంలో నెలకు కనీసం 20 బోర్లు వేయాలన్నారు.అదే అధికారులు లక్ష్యంగా తీసుకోవాలన్నారు. గ్రామీణ మంచినీటి సరఫరా వ్యవస్థలో జల్‌జీవన్ మిషన్ (జెజెఎం) ద్వారా చర్యలు చేపట్టాలన్నారు.జగనన్న కాలనీల్లో కుడా మంచినీటి వసతి ముఖ్యం కావాలన్నారు. వ్యవసాయాన్ని రాష్ట్రానికి ప్రధాన ఆదాయ వనరుగా భావిస్తోందన్నారు.అందుకే రైతు భరోసా కేంద్రాలు,వాటి అనుసంధానంగా బహుళ ప్రయోజన కేంద్రాలను అమలులోకి తీసుకుని వచ్చామన్నారు. పార్లమెంటు నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటిన్నింటి కార్యా చరణలో సఫలీకృతం చేసే దిశలో అధికారులు సహకరించాలన్నారు.

## కర్ణాటక ఫలితాలు ఖాయం

≫ రిష్తేదార్ పార్టీ(బిజెపి బంధువుల పార్టీ) ధ్వజమెత్తారు. సీఎం కేసీఆర్ తెలంగాణకు రాజుగా భావిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ జాగీర్ అనుకుంటున్నారన్నారు. ధరణితో భూములు ఎలా దోచుకుంటున్నారో భారత్ జోడో యాత్ర సందర్భంగా ప్రజలు చెప్పారని వివరించారు. ఈ భూములు కేసీఆర్‌వి కావని, ప్రజలవన్నారు. మిషన్ భగీరథలో రూ.వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్లు దోచుకున్నారన్నారు. సమాజంలో అన్ని వర్గాలను కెసిఆర్ దోచుకున్నారని తెలిపారు. పార్లమెంట్‌లో బిజెపికి బిఆర్ఎస్ బీ టీంగా పనిచేసిందన్నారు. రైతుల బిల్లును కాంగ్రెస్ వ్యతిరేకిస్తే.. బిఆర్ఎస్ మద్దతు పలికిందని తెలిపారు. కెసిఆర్ రిమోట్ ప్రధాని మోడీ చేతిలో ఉందని ఆరోపించారు. వరంగల్‌లో కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్, హైదరాబాద్‌లో యూత్ డిక్లరేషన్ ప్రకటించింద న్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఒక అవినీతి పార్టీని ఓడించిందని తెలిపారు.

కర్ణాటకలో రైతులు, ఆదివాసీలు, పేదలు అందరూ కాంగ్రెస్ పక్షాన నిలిచారన్నారు. తెలంగాణలో కూడా ఇదే జరగబోతోందని చెప్పారు. తెలంగాణలో బిజెపి పని అయిపోయిందన్నారు. మొదట్లో ఇక్కడ ముక్కోణపు పోటీ అనుకున్నారని కానీ, బీజేపీ బీటీమ్ బీఆర్ఎస్, కాంగ్రెస్‌మధ్యే పోటీ ఉంద న్నారు. కర్ణాటకలో బిజెపిని ఓడించిన విధంగానే తెలంగాణలో బిజెపి బీటీమ్‌ను ఓడించబోతుందని తెలిపారు. బీఆర్ఎస్‌తో కాంగ్రెస్‌కు ఎలాంటి ఒప్పందమూ ఉండదని స్పష్టం చేశారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:02/07/23

DAY - SINGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 372195
2nd Prize Rs.7000/- 70152
3rd Prize Rs.3500/-
04240 09166 51293 62462 69683
77583 79573 86707 92860 94454
4th Prize Rs.200/-
0051 0440 0811 1139 2334 3984 4022
5323 7741 8973
5th Prize Rs.100/-
1463 2042 3809 3812 3853 5370 5703
8100 9137 9608
6th Prize Rs.50/-
0333 1660 2973 4490 5490 6840 8169
0369 1853 2989 4522 5625 6974 8244
0515 1883 3038 4747 5709 6979 8248
0556 1916 3056 4806 5875 7172 8344
0793 2149 3211 4813 5894 7226 8718
0810 2153 3368 4820 5950 7241 8938
0880 2255 3444 4824 6170 7306 9117
0927 2449 3545 4840 6311 7443 9642
0940 2696 3562 4869 6331 7446 9767
1014 2713 3567 4926 6384 7522 9828
1187 2747 3583 4996 6542 7529
1259 2812 3623 5012 6546 7682
1260 2899 3884 5132 6660 7688
1372 2921 4210 5393 6805 7958
1592 2943 4489 5432 6820 7978

DAY - KUIL SERIES Dr No:193
1st Prize Rs.100000/- 751155
2nd Prize Rs.7000/- 53959
3rd Prize Rs.3500/-
01363 14126 14130 19415 44278
49820 70329 79399 80567 95555
4th Prize Rs.200/-
0521 2264 4004 5854 6777 7281 7289
7637 9260 9568
5th Prize Rs.100/-
2738 3635 4434 4597 5448 6462 6971
8266 8707 9178
6th Prize Rs.50/-
0015 1268 2900 3839 5162 7368 8663
0051 1436 2968 3843 5259 7455 8804
0093 1450 2971 4042 5662 7550 8917
0344 1462 2978 4070 5666 7633 9115
0401 1538 3060 4187 5740 7845 9215
0415 1832 3140 4224 5869 7847 9294
0826 1862 3169 4231 5973 7930 9496
0867 2094 3234 4360 6258 7949 9894
0905 2104 3241 4509 6264 8248 9921
0933 2153 3263 4697 6778 8328 9983
0934 2400 3532 4833 6828 8384
1018 2476 3632 4911 6849 8396
1093 2533 3664 4992 6919 8474
1141 2734 3815 5009 7080 8489
1265 2868 3831 5136 7206 8600

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:02/07/23

DAY - ROSA SERIES Dr No:193
1st Prize Rs.100000/- 894678
2nd Prize Rs.7000/- 11999
3rd Prize Rs.3500/-
08296 10409 19629 20572 23606
31719 44255 44973 72783 84370
4th Prize Rs.200/-
0262 2231 2357 2592 3853 5452 6811
7307 8563 9508
5th Prize Rs.100/-
1151 2630 4071 6006 6291 7040 7818
8565 9243 9298
6th Prize Rs.50/-
0035 0854 2476 4365 5886 7808 9109
0068 1038 2727 4678 5914 7856 9231
0266 1039 2815 4695 6045 7860 9317
0312 1153 3041 4714 6073 7901 9330
0411 1334 3106 4748 6174 8015 9540
0422 1485 3306 5036 6394 8067 9554
0457 1537 3359 5106 6530 8104 9580
0514 1605 3687 5245 6724 8163 9721
0553 1697 3712 5382 6741 8469 9750
0571 1748 3737 5440 6838 8499 9778
0624 1855 3971 5515 7037 8568
0660 2335 3983 5559 7496 8641
0737 2338 4074 5738 7610 8653
0818 2388 4138 5793 7645 8821
0829 2452 4279 5805 7804 9074

DAY - DEAR SERIES Dr No:193
1st Prize Rs.100000/- 693162
2nd Prize Rs.7000/- 06608
3rd Prize Rs.3500/-
15666 34781 37374 41794 45658
58121 71522 71895 78719 99240
4th Prize Rs.200/-
1898 2882 4640 4687 5467 6088 6200
7921 8615 9899
5th Prize Rs.100/-
1740 1864 1909 2907 3421 3975 4850
6316 7054 7266
6th Prize Rs.50/-
0484 1399 2932 5282 6304 7822 8766
0532 1400 3059 5285 6525 7878 9070
0568 1571 3330 5310 6582 8096 9160
0606 1783 3465 5328 6771 8231 9200
0668 1890 3562 5363 6879 8237 9307
0701 1948 3575 5435 7003 8240 9391
0807 2070 3577 5568 7088 8272 9423
0880 2122 3769 5609 7161 8402 9512
0896 2190 4397 5649 7188 8504 9622
0911 2330 4487 5702 7224 8538 9783
1019 2373 4571 5744 7387 8556
1097 2537 4691 5946 7648 8603
1125 2538 4767 6097 7715 8697
1186 2691 4878 6108 7760 8708
1343 2693 5072 6288 7795 8710

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:02/07/23

DAY - THANGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 247537
2nd Prize Rs.7000/- 35112
3rd Prize Rs.3500/-
05168 37886 47211 55116 56270
58158 71525 81196 86290 90831
4th Prize Rs.200/-
0455 3181 3679 4017 5176 5249 6459
7553 7771 9381
5th Prize Rs.100/-
0169 0494 3227 4358 4364 6497 6983
7165 7656 8346
6th Prize Rs.50/-
0040 1509 3013 5132 6229 7705 9060
0396 1677 3131 5173 6653 7808 9102
0525 1683 3151 5413 6703 7979 9233
0576 1965 3212 5443 6790 8028 9309
0634 2077 3339 5449 6826 8037 9328
0694 2175 3455 5494 6866 8251 9371
0775 2182 3461 5538 6969 8329 9630
0817 2220 3537 5589 7016 8423 9701
0839 2288 4064 5696 7109 8653 9736
0915 2321 4220 5716 7135 8800 9803
1222 2602 4301 5779 7145 8812
1225 2872 4302 5827 7335 8881
1228 2880 4318 6055 7396 8939
1236 2892 4423 6069 7574 8970
1372 2911 4969 6152 7581 8991

DAY - VAIRAM SERIES Dr No:52
1st Prize Rs.50000/- 927483
2nd Prize Rs.7000/- 48153
3rd Prize Rs.3500/-
01449 08133 15676 43583 50833
70060 78886 79550 88503 98688
4th Prize Rs.200/-
4976 5092 5808 6141 6685 8261 9222
9285 9316 9330
5th Prize Rs.100/-
0142 0285 0386 1296 2646 3189 4244
5439 5657 7360
6th Prize Rs.50/-
0139 1443 3070 4495 5946 7595 8752
0247 1480 3105 4668 6204 7802 8828
0284 1622 3215 4749 6275 7836 9049
0446 1835 3286 4914 6358 7972 9054
0545 1898 3349 5016 6652 7997 9068
0618 1974 3401 5023 6735 8139 9227
0693 2006 3715 5069 6784 8152 9504
0728 2091 3849 5145 6844 8206 9745
0782 2444 4032 5148 6866 8246 9882
0848 2457 4038 5172 7068 8284 9968
1238 2618 4062 5238 7077 8479
1256 2712 4156 5670 7365 8556
1262 2831 4168 5789 7443 8649
1275 2871 4218 5796 7563 8653
1372 2897 4314 5884 7579 8657

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:02/07/23

DAY - NALLANERAM SERIES Dr No:193
1st Prize Rs.50000/- 869445
2nd Prize Rs.7000/- 09426
3rd Prize Rs.3500/-
01416 09283 23806 27110 34405
35177 50416 59268 69212 73775
4th Prize Rs.200/-
0564 0802 2068 2624 2904 6484 6745
7681 8038 9060
5th Prize Rs.100/-
1210 2360 2966 5304 7922 7940 8123
8313 8875 9754
6th Prize Rs.50/-
0122 1496 2912 4627 5992 7914 9607
0276 1675 3026 4841 6016 8071 9629
0581 1688 3177 4902 6039 8314 9684
0654 1847 3308 5031 6388 8549 9735
0883 1978 3381 5248 6603 8668 9738
0938 1995 3523 5391 6877 8804 9772
0980 2061 3657 5512 6905 8963 9882
0993 2152 3685 5516 6911 8994 9923
1102 2259 3719 5522 7101 9024 9974
1174 2440 3732 5649 7130 9026 9993
1177 2477 4074 5654 7207 9099
1213 2741 4185 5690 7230 9107
1261 2747 4320 5778 7245 9154
1273 2819 4327 5845 7307 9251
1343 2864 4510 5919 7491 9514

DAY - MANI SERIES Dr No:52
1st Prize Rs.50000/- 849565
2nd Prize Rs.7000/- 17284
3rd Prize Rs.3500/-
05505 13763 20235 33874 38351
45164 71537 81408 95935 97826
4th Prize Rs.200/-
0156 0580 0855 2868 3711 5520 6236
6507 7407 8500
5th Prize Rs.100/-
1034 1717 2400 4690 5180 5434 7051
7831 8779 9470
6th Prize Rs.50/-
0021 1361 2920 3999 5381 7613 9432
0117 1371 3058 4089 5422 7618 9485
0129 1933 3066 4221 5824 7732 9594
0548 2035 3089 4229 5949 7761 9744
0586 2089 3131 4245 6024 7782 9745
0617 2112 3146 4267 6462 8113 9892
0659 2297 3148 4302 6597 8222 9909
0673 2337 3263 4349 6721 8288 9924
0679 2487 3303 4527 6810 8595 9991
0763 2570 3327 4554 6896 8794 9996
0792 2610 3447 4589 6985 8814
0896 2635 3496 4725 7073 8879
1001 2638 3539 4938 7317 9009
1172 2639 3792 5010 7344 9047
1202 2810 3898 5379 7548 9335

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:02/07/23

DAY - KUMARAN SERIES Dr No:193
1st Prize Rs.50000/- 334629
2nd Prize Rs.7000/- 28908
3rd Prize Rs.3500/-
19713 25868 29199 34240 37588
60711 60864 67216 86838 91440
4th Prize Rs.200/-
0376 0546 1027 3293 6316 6395 6689
6715 7344 8064
5th Prize Rs.100/-
0992 2049 3442 3892 4565 4707 5011
5499 5939 6867
6th Prize Rs.50/-
0083 1447 2565 4182 6063 7735 9443
0131 1486 2635 4197 6338 7976 9471
0257 1530 2765 4242 6416 8016 9544
0332 1620 2799 4651 6526 8091 9585
0339 1866 2815 4714 6875 8192 9636
0378 1867 2889 4753 6991 8246 9733
0431 1985 2965 4756 6998 8315 9781
0513 2038 3166 5028 7143 8440 9850
0814 2082 3224 5084 7213 8562 9938
0911 2130 3402 5181 7274 8574 9996
1019 2137 3867 5368 7420 8660
1125 2175 3894 5451 7482 8965
1154 2266 3916 5953 7525 9152
1319 2355 4137 5961 7537 9233
1389 2452 4146 6055 7558 9303

DAY - VISHNU SERIES Dr No:193
1st Prize Rs.50000/- 645738
2nd Prize Rs.7000/- 75941
3rd Prize Rs.3500/-
05499 07391 09684 32786 43793
44666 54769 61250 64090 95120
4th Prize Rs.200/-
2074 3535 4056 6343 7151 7623 8701
8758 8805 9419
5th Prize Rs.100/-
0407 2344 3206 4227 4274 4449 5564
6415 7744 9113
6th Prize Rs.50/-
0165 1722 3011 3766 5665 7467 8947
0261 1827 3072 3912 5927 7508 8961
0303 1889 3101 3939 6239 7655 9090
0377 1899 3193 3998 6288 7990 9216
0378 2352 3194 4156 6505 8005 9265
0380 2387 3279 4205 6727 8121 9523
0482 2494 3299 4313 6784 8130 9598
0556 2518 3320 4414 6961 8269 9738
0561 2585 3373 4608 6972 8284 9756
0562 2661 3381 4656 6989 8461 9958
0835 2675 3469 5000 7030 8590
0845 2711 3483 5025 7235 8639
0978 2895 3546 5164 7276 8707
1023 3002 3673 5260 7457 8709
1267 3003 3745 5598 7464 8822

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:02/07/23

SWARNALAXMI SERIES Dr No:193
1st Prize Rs.50000/- 218127
2nd Prize Rs.7000/- 42445
3rd Prize Rs.3500/-
18702 29986 31841 53694 64279
75160 86134 86917 97626 97859
4th Prize Rs.200/-
1452 1605 2165 2512 3413 3434 5701
5903 7633 9847
5th Prize Rs.100/-
1317 2228 3390 4450 4493 5407 7227
8188 8312 8379
6th Prize Rs.50/-
0033 2115 3451 4889 6382 7906 8942
0191 2349 3553 4897 6416 7907 9008
0200 2354 3555 4975 6484 8142 9086
0347 2393 3647 5085 6608 8174 9297
0478 2441 3671 5087 6950 8255 9367
0799 2566 3755 5158 7012 8317 9405
1277 2579 3770 5222 7052 8331 9699
1364 3027 3793 5451 7135 8356 9708
1386 3084 3916 5515 7273 8422 9850
1408 3091 3963 5644 7357 8449 9937
1493 3129 4055 5699 7441 8484
1832 3134 4164 5794 7521 8503
1871 3135 4632 6006 7758 8581
2044 3381 4747 6162 7807 8663
2098 3397 4825 6364 7821 8850

DAY - LION SERIES Dr No:52
1st Prize Rs.50000/- 417274
2nd Prize Rs.7000/- 41893
3rd Prize Rs.3500/-
17733 28398 39384 41305 52251
63312 74233 74975 85729 96160
4th Prize Rs.200/-
0402 0578 0959 1029 1375 2087 4443
6540 7465 8331
5th Prize Rs.100/-
0005 2057 2191 4015 4917 4981 5558
7719 9427 9541
6th Prize Rs.50/-
0115 1428 3136 4572 6187 8032 9429
0189 1474 3497 4688 6203 8039 9500
0215 1574 3514 4739 6239 8116 9600
0332 1579 3562 4758 6266 8134 9627
0463 1696 3730 4762 6366 8231 9633
0503 1835 3955 4809 6720 8390 9647
0569 2286 4007 4819 7037 8453 9731
0625 2670 4141 4935 7155 8456 9792
0761 2845 4197 4999 7214 8512 9882
0851 2935 4219 5195 7252 8618 9978
0860 2977 4268 5262 7310 8621
0867 3038 4290 5341 7329 8937
0948 3051 4379 5348 7602 9149
1040 3123 4402 5594 7822 9196
1233 3125 4550 5764 7838 9308

## శరద్ పవార్‌పై అజిత్ తిరుగుబాటు

# షిండే కేబినెట్‌లో డి.సిఎంగా ప్రమాణం

**ముంబయి,జులై 2:** మహారాష్ట్ర రాజకీయాల్లో పెనుప్రకంపనలు సంభవిస్తున్నాయి. మొదటిసారి విఫలం అయిన ఎన్‌సిపి సీనియర్‌నాయకుడు మాజీ మంత్రి డిప్యూటీ సిఎంగాపనిచేసిన అజిత్‌పవార్ ఎన్సీపీ అధినేతపై తిరుగుబాటు ప్రకటించారు. ఇటీవల పార్టీని ప్రక్షాళన చేసేక్రమంలో రాష్ట్ర అధ్యక్షపదవిని తనకు కేటాయించకపోవడంపై తాను గుర్రుగానే ఉన్నారు. పార్టీపదవి ఇవ్వాలని, శాసనసభ పక్షనేతపదవి తనకు వద్దని బాహాటంగానే చెప్పిన అజిత్‌పవార్ రెండోసారి తిరుగుబాటును ప్రకటించారు. తన వర్గం ఎమ్మెల్యేలుగా మొత్తం 29 మందిని తనతోపాటు తీసుకునివెళ్లి గవర్నర్‌ను కలిసారు. ఎన్సీపీలో చీలిక తెచ్చేందుకు బిజెపిచేసిన ప్రయత్నాలు మళ్లీ ఫలించాయి. విపక్ష కూటమిలో చేరడం పవార్ రాజకీయంగా వ్యూహాలు వేయడం, పార్టీ విపక్ష కూటమి యంత్రాంగానికి సహకరిస్తుండటం వంటివి బిజెపికి సుతరాము నచ్చడంలేదు. పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఏ పార్టీకి సొంత మెజార్టీరాని సమయంలో ఎన్సీపీలో చీలిక తెచ్చి అజిత్‌పవార్‌ను డిప్యూటి సిఎంగా ప్రకటించి పదవీప్రమాణం కూడా చేయించారు. కానీ తన వర్గంమద్దతును కూడగట్టడంలో విఫలం కావడంతో ఎంవిఎ కూటమి నేతృత్వంలో ఉద్ధవ్‌థాకరే సీఎంగా పదవీప్రమాణంచేయడం ఆ తర్వాత ఎంవిఎనుంచే ఏక్‌నాథ్‌షిండే తిరుగుబాటుప్రకటించి బిజెపికి మద్దతుప్రకటించి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంచేయడం చకచకా జరిగిపోయిన సంగతి తెలిసిందే.ఇపుడు మళ్లీ రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలోపెట్టుకుని బిజెపి తన వ్యూహాలకు పదునుపెట్టింది. శరవేగంగా మారే రాజకీయాలకు పెట్టిందిపేరు మహారాష్ట్ర. అందులోనూ రాజకీయాల్లో ఉద్దండపండితులందరూ మహారాష్ట్రనుంచి వచ్చినవారే. హటాత్తుగా ఆదివారం అజిత్‌పవార్‌తోపాటు ఆయన వర్గం ఎమ్మెల్యేలు తొమ్మిది మంది మహారాష్ట్ర ప్రభుత్వంలోచేరారు. డిప్యూటి సిఎంగా అజిత్‌పవార్ ప్రమాణస్వీకారం చేయ డంతోపాటు, తొమ్మిదిమంది కీలక నాయకులు, శరద్‌పవార్‌కు విధేయులుగా ఉన్నవారు కూడా మహారాష్ట్ర కేబినెట్‌లో మంత్రులుగా ప్రమాణస్వీకారంచేసారు. ముఖ్యమంత్రి షిండేతో భేటీ అనంతరం తన మద్దతుదారులు తొమ్మిది మందితోకలిసి గవర్నర్‌ను కలిసారు. వెంటనే మంత్రిగా, ఉపముఖ్యమంత్రిగా ప్రమాణంచేసారు. ఆయనతోపాటే చగన్‌భుజబల్, దిలీప్‌వాల్సే పాటిల్, దర్మారావ్ అత్రాం, సునీల్ వాల్సడే, అదితి తాక్రే, హసన్ ముష్రిఫ్ ధనుంజయ్ ముండే, అనిల్‌పాటిల్‌లు మంత్రులుగా ప్రమాణ స్వీకారంచేసారు. అంతకుముందు పార్టీ ఎమ్మెల్యేలునాయకులతో విడివిడిగా అజిత్‌పవార్ తన స్వగృహం దేవగిరిలో చర్చలుజరిపారు. ఈ సమావేశంలో శరద్‌పవార్‌కుమార్తె సుప్రియాసూలే, ప్రఫుల్‌పటేల్‌సహా పలువురుఎన్సీపీ నాయకులు కూడా పాల్గొన్నారు. సమావేశంనుంచి సుప్రియా అర్థాంతరంగా వెళ్లిపోయారు. అనంతరం అజిత్‌పవార్ రాజ్‌భవన్‌కు తరలివెళ్లగా సిఎం ఏక్‌నాథ్‌షిండేసైతం అక్కడికి చేరారు. ఈ క్రమంలోనే అజిత్‌కు ఉపముఖ్యమంత్రిపదవిని కట్టబెడతారన్న వార్తలకు వాస్తవరూపం లభించింది. ఎన్సీపీకి కీలకనేతగా ఉన్న అజిత్‌పవార్ 2019 మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తర్వాత బిజెపితో చేతులుకలిపారు. దేవేంద్రఫడ్నవిస్ సీఎంగాను, అజిత్‌పవార్ డిప్యూటీ సిఎంగాను ఆఏడాది నవంబరు 23న ఉదయాన్నే గవర్నర్ కార్యా లయంలో ప్రమాణ స్వీకారంచేయడం అందరినీ షాక్‌కు గురిచేసింది. ఈ వ్యవహారం మహారాజకీయాల్లో సంచలనంగా మారింది. తర్వాత కొద్దిరోజులకే ఆ ప్రభుత్వం కుప్పకూలింది. ఈ క్రమంలో విపక్షనేతగా ఉన్న అజిత్ అనూహ్యనిర్ణయంతో ప్రభుత్వానికి మద్దతు తెలపడం విశేషం.మహారాష్ట్ర అసెంబ్లీలో ఎన్సీపీకి ప్రస్తుతం 53 మంది సభ్యులున్నారు. వారిలో దాదాపు 30 మంది అజిత్‌పవార్‌కు మద్దతు తెలుపుతున్నట్లు అజిత్‌ప్రకటించుకున్నారు.

**షిండే రియాక్షన్**

అజిత్‌పవార్ తన మద్దతుదారులతో తమ ప్రభుత్వంలో చేరడంపై మహారాష్ట్ర సిఎం షిండే స్పందించారు. మహారాష్ట్రకు మేలు జరుగుతుందన్నారు. అధికారంలో ఉన్న బిజెపి ఏక్‌నాథ్‌షిండే సారథ్యంలోని శివసేనకి ప్రజావ్యతిరేకత ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రధానంగా ఏక్‌నాథ్‌షిండే వ్యవహారశైలి ప్రజలకు నచ్చడం లేదని తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో గతంలో శివసేనను కలిగి ఉన్న ఉద్ధవ్‌థాక్రేవైపు ప్రజలుచూస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సమయంలో బిజెపితో కలిసి ముందుకెళ్లేందుకు ఎన్సీపీనేత అజిత్‌పవార్‌కూడా కసరత్తులు చేస్తున్నట్లు తేలింది. అయితే శరద్‌పవార్‌కి నచ్చలేదని తెలుస్తోంది. ఈ వివాదమే పార్టీలో ఇపుడు చిచ్చు రేపింది. అజిత్‌పవార్ మరోసారి తిరుగుబాటుకు దారితీసింది. ఒకదశలో ఎన్సీపీ అధినేత పార్టీఅధ్యక్ష పదవికి రాజీనామా చేయాలనినిర్ణయించారు. ప్రతి ఒక్కరూ రాజీనామా నిర్ణయాన్ని వ్యతిరేకించారు. ఆయన రాజీ నామా వెనక్కితీసుకోవాలని పార్టీ బాధ్యతలుచేపట్టాలని డిమాండ్‌చేయడంతో పవార్ తన రాజీనామా వెనక్కితీసుకున్నారు. తర్వాత వర్కింగ్‌ప్రెసిడెంట్లుగా సుప్రియాసూలే, ప్రఫుల్‌పటేల్‌లను నియమించారు. తనకు ప్రాధాన్యత లేదని తేలిపోవడంతో అజిత్‌పవార్ ఇక తిరుగుబాటువైపే మొగ్గుచూపించారు. అజిత్ పవార్ వాస్తవానికి శరద్‌పవార్ అన్నకుమారుడు. ఎన్సీపీ ఆరంభంనుంచే పార్టీలోక్రియాశీల బాధ్యతలు నిర్వర్తిస్తూ వచ్చారు. రానురాను తనకు ప్రాధాన్యత తగ్గిస్తున్నారన్న భావన పెంచుకున్న అజిత్‌పవార్ షిండేవర్గంలో చేరినట్లు తెలుస్తోంది.

**నాకు ఎలాంటి సమాచారంలేదు: శరద్‌పవార్**

ఎన్సీపీలో మహారాష్ట్ర రాజకీయాల్లో వేగంగా పరిణామాలుచోటుచేసుకుంటున్నా ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ చేస్తున్న వ్యాఖ్యలు విచిత్రంగా ఉంటున్నాయి. అజిత్ నివాసంతో ఎన్సీపీ నేతలు సమావేశం కావడంపై తనకు ఎలాంటి సమాచారం లేదని అన్నారు. ఎమ్మెల్యేలను అజిత్‌పవార్ ఎందుకుపిలిచారో తనకు తెలియదుకానీ మహారాష్ట్ర అసెంబ్లీలోప్రతిపక్ష నేతగా ఉన్నందున వారిని భేటీకి పిలిచే హక్కు అజిత్‌కు ఉంటుందని అన్నారు. తీరా డిప్యూటీగా ప్రమాణ స్వీకారంచేసిన సమాచారం తెలుసుకున్న అజిత్‌పవార్‌ను ఎన్సీపీ ద్రోహి అని శరద్‌పవార్ వ్యాఖ్యానించారు.

## నడక మార్గంలో భక్తులకు మరింత భద్రత

≫తీసుకున్నారు. ప్రతిరోజూ తెల్లవారుజామున 3గంటల నుండి అర్ధరాత్రి 12గంటల వరకు తిరుపతి అలిపిరి నడకమార్గంలో భక్తులను అనుమతిస్తున్నారు. ఈ మార్గంలో చాలావరకు అడవిలోనే భక్తులు నడకసాగించాల్సి వస్తుంది. ముఖ్యంగా గాలిగోపురం నుంచి మొదటిఘాట్‌కు అనుసంధానమయ్యే లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వరకు అడవిలోంచి చిరుతలు నడకమార్గంలోకి జొరబడే ప్రమాదం ఉందని ఇటీవల టిటిడి అధికారులు గుర్తించారు. అటవీశాఖ ఉన్నతాధికారులతో కలసి అటవీప్రాంతంలోని నడక మార్గాన్ని పరిశీలించారు. వన్యప్రాణులు భక్తుల నడకమార్గాల్లోకి రాకుండా కట్టడిచేయడానికి సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేశారు. అయితే రిజర్వుఫారెస్టులో అడవిజంతువులకు గోడల ఎత్తుపెంచడం, కంచె ఏర్పాటుచేయడం వంటివిచేయలేమని స్పష్టం చేశారు. దీంతో భక్తుల భద్రతకు తిరుమల తిరుపతి దేవస్థానం మరింత ప్రత్యేక దృష్టి సారించింది.

తిరుపతి నుంచి తిరుమలకు చేరుకునే అలిపిరి కాలినడక మార్గం సుమారు 8కిలోమీటర్లు ఉంది. ఈ మార్గంలో గాలిగోపురం నుంచి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు ఐదుకిలోమీటర్లు వరకు భక్తులకు ఇబ్బంది కలిగినా వెంటనే భద్రత, వైద్యఆరోగ్యవిభాగం అధికారులు కూడా చేరుకోవడానికి క్లిష్టంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో నడకమార్గంలో భక్తులకు వన్యప్రాణుల నుంచి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకునేందుకు ఉపక్రమించారు. నడకమార్గాలను ఆనుకుని ఉన్న అడవిలో చిరుతల సంచారాన్ని గుర్తించేం దుకు 500 ట్రాఫ్ కెమెరాలు ఏర్పాటుచేశారు. ఈ కెమెరాలను పూర్తిగా శేషాచలం అటవీప్రాంతంవైపు ఉంచారు. అడవిలో అలజడి రేగినా, వన్యప్రాణులు సంచరించినా క్షణాల్లో గుర్తించి అక్కడ భద్రత సిబ్బందిని అప్రమత్తం చేసే వీలుంటుంది. అంతేగాక నడకమార్గంలో రెండువైపులా రెండు మీటర్ల వరకు చెట్లు లేకుండా చూడటం, టిటిడి బ్రాడ్‌కాస్టింగ్ ద్వారా నిరంతరాయంగా భక్తులను అప్రమత్తం చేస్తూ సమాచారం ప్రసారం చేయడం, గాలిగోపురంనుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయంవరకు భక్తులను గుంపులుగా అనుమతిస్తుం డటం, నడకమార్గంలో అటవీప్రాంతం వైపు ఫోకస్‌లైట్లు ఏర్పాటుచేసి వన్యప్రాణులు ఇటు రాకుండా చూడటం వంటి చర్యలు తీసుకుంటున్నారు. భక్తులు కూడా గుంపులు గుంపులుగా నడచివచ్చేలా చూస్తున్నారు. సాధా రణరోజుల్లో నడకమార్గంలో 15నుండి 20వేలమంది వరకు భక్తులు చేరుకుంటుండగా వారాంతం,ప్రత్యేక పర్వదినాల్లో ఈ సంఖ్య 25వేలమంది వరకు కూడా ఉంటుంది. ఆ దిశగా టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి ప్రత్యేక చొరవతీసుకుని నడకమార్గం భక్తులకు భద్రత కల్పించడంలో అన్ని చర్యలు తీసుకున్నారు. భక్తులు ప్రశాంతంగా ఇష్టదైవమ్ వెంకన్నపై భక్తివిశ్వాసంతో తిరుమలకు చేరుకునే అవకాశం కలిగింది.



## గన్నవరంలో రాహుల్‌కు ఘన స్వాగతం

**గన్నవరం(కృష్ణా), జులై 2, ప్రభాతవార్త :** అఖిలభారత కాంగ్రెస్‌పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి గన్నవరం విమానాశ్రయంలో పలువురు కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు. ఖమ్మంలో ఆదివారం జరగనున్న జనగర్జన భహిరంగసభలో పాల్గొనేందుకు న్యూఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో ఆదివారం సాయంత్రం ఆయన గన్నవరం విమానాశ్ర యానికి చేరుకున్నారు. పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, కాంగ్రెస్‌పార్టీ తెలంగాణా కార్యదర్శి మాణిక్యరావు ఠాకరే, మాజీకేంద్ర మంత్రి జే.డి.శీలం, రాజ్యసభ మాజీ సభ్యులు కె.వి.పి.రామచంద్రరావు, ఏఐసిసి నాయకులు సుంకర పద్మశ్రీ తదితరులు గన్నవరం విమా నాశ్రయంలో రాహుల్‌గాంధీకి స్వాగతం పలి కారు. అనంతరం ఆయన ప్రత్యేక హెలికాప్టర్‌లో ఇక్కడినుండి ఖమ్మం వెళ్లారు. భహిరంగసభ అనంతరం రోడ్డుమార్గాన గన్నవరం చేరుకుని విమానంలో ఢిల్లీ వెళతారు.

### వారం - వర్జ్యం

**3-7-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తె ఆరుద్ర
పూర్ణిమ సా.05-22; మూల ఉ.11-33
వర్జ్యం ఉ.10-00 ల 11-33
తిరిగి వర్జ్యం రా.08-38 ల 10-08
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

### వార్తాఫలం

**మేషం:** కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. ఉద్యోగులకు ఉన్నతాధికారం లభిస్తుంది.

**వృషభం:** ప్రయాణ సూచనలున్నాయి. విలువైన వస్తువులు కొనుగోలు.

**మిథునం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**కర్కాటకం:** ఉద్యోగులకు స్థానచలనం. కుటుంబ సమస్యలు పరిష్కారం.

**సింహం:** సామాన్యంగా ఉంటుంది. పేరు ప్రతిష్టలు లభిస్తాయి.

**కన్య:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. సామాజిక సంఘర్షణకు లోనవుతారు.

**తుల:** భోజన సౌఖ్యం. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** కుటుంబ గౌరవం పెంపొందు తుంది. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**ధనుస్సు:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. శుభ వార్తలు వింటారు.

**మకరం:** ఖర్చులు అధికం. వ్యాపారులకు సమస్యలు పరిష్కారమవుతాయి.

**కుంభం:** సంతానాభివృద్ధి సంతృప్తి నిస్తుంది. శత్రువులపై విజయం.

**మీనం:** పనులు పూర్తవుతాయి. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

- **పాలకుర్తి సంతోష శర్మ**, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నేటి నుంచి రైల్వే కారిడార్ పనులు

## రైళ్ల నిర్వహణకు అంతరాయం

**గుంతకల్లు రైల్వే, జులై 2 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ మధ్య రైల్వే విజయవాడ, గుంటూరు డివిజన్‌లలో రైలు మార్గాల అభివృద్ధి పనులలో భాగంగా చేపట్టిన రోలింగ్ క ఆరిడార్ బ్లాక్ పనులు విజయవాడ, గుంటూరు డివిజన్‌లలో ఈ నెల (నేటి) నుంచి 16 వరకు, జరుగుతున్నందున ఈ డివిజన్‌లలో రైళ్ల నిర్వహణకు అంతరాయం ఏర్పడింది.

**విజయవాడ డివిజన్‌లో రద్దు చేసిన రైళ్లు :**
విజయవాడ-బిట్రగుంటల మధ్య తిరిగే నెంబర్ 07978 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 08 వరకు రద్దు చేశారు. అలాగే బిట్రగుంట- విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 07977 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 03 నుంచి 09 వరకు, బిట్రగుంట-చెన్నై-బిట్రగుంటల మధ్య తిరిగే నెంబర్ 17237/38 డైలీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 03 నుంచి 07వరకు, రాజమండ్రి- విశాఖపట్నం-రాజమండ్రిల మధ్య తిరిగే నెంబర్ 07466/67 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, కాకినాడ పోర్ట్-విశాఖపట్నం-కాకినాడ పోర్ట్‌ల మధ్య తిరిగే నెంబర్ 17267/68 మెమో ఎక్స్‌ప్రెస్ రైళ్లను, గుంటూరు నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 17239 సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 03 నుంచి 09 వరకు రద్దు చేశారు. అలాగే విశాఖపట్నం నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17240 సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 04 నుంచి 10 వరకు రద్దు చేశారు. విశాఖపట్నం- విజయవాడ-విశాఖపట్నంల మధ్య తిరిగే నెంబర్ 22701/02 ఉదయ్ ఎక్స్ ప్రెస్‌ను ఈ నెల 03నుంచి 09వరకు రద్దుచేయగా, విజయ వాడ-ఒంగోలు-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 07461/07576 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 03న, విజయవాడ నుంచి గూడూరు వెళ్లే నెంబర్ 07500 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 04, గూడూరు నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 07458 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 05న రద్దు చేశారు.

**దారి మళ్లించిన రైళ్లు :**
ధాన్‌బాద్ నుంచి అల్లాపూజా వెళ్లే నెంబర్ 13351 ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 04, 07, 08 తేదీల్లో హాటియ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 12835 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 04న, టాటా నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 12989 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 07న, హాటియ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 18637 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 08న నిడదవోలు, భీమవరం టౌన్, గుడివాడ, విజయవాడల మీదుగా మళ్లించారు.

**గుంటూరు డివిజన్‌లో రద్దు చేసిన రైళ్లు :**
గుంటూరు-డోన్ (ద్రోణాచలం)-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 17228/27 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నేటి (ఈ నెల 03) నుంచి 09 వరకు రద్దు చేశారు. అలాగే కాచిగూడ-నడికుడి-కాచిగూడల మధ్యతిరిగే నెంబర్ 07791/92 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను, విజయవాడ- గుంటూరు- విజయవాడల మధ్యతిరిగే నెంబర్ 07783/88 ప్రత్యేక పాసింజర్‌రైళ్లను,గుంటూరు-మాచెర్ల- గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 07779/80 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైళ్లను, మాచెర్ల-నడికూడి- మాచెర్ల మధ్య తరిగే నెంబర్ 07580/79 ప్రత్యేక పాసింజర్ రైళ్లను, తెనాలి-రేపల్లె-తెనాలిల మధ్య తిరిగే నెంబర్ 07875/76 ప్రత్యేక పాసింజర్ రైళ్లను, నర్సాపూర్-గుంటూరు-నర్సాపూర్‌ల మధ్య తిరిగే నెంబర్ 17282/81 ప్రత్యేక పాసింజర్ రైళ్లను నేటి (ఈ నెల 03) నుంచి 09 వరకు రద్దు చేశారు. గుంటూరు నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17251 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 06 నుంచి 09 వరకు, కాచిగూడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17252 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 07 నుంచి 10 వరకు, కాచిగూడ-మెదక్-కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 07577/78 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 07 నుంచి 10 వరకు రద్దు చేశారు.
రేపల్లె-మార్కాపురం-రేపల్లెల మధ్య తిరిగే నెంబర్ 07889/07890 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 03 నుంచి 09 వరకు గుంటూరు- మార్కాపురం-గుంటూరుల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.



## నేడు పెదజీయర్‌స్వామి చాతుర్మాస్యదీక్ష

**తిరుమల, జులై 2ప్రభాతవార్త ప్రతినిధి:** రామానుజాచార్యుల వంశపారంపర్య ఆచారంలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం హెచ్‌హెచ్ పెదజీయర్‌స్వామి చాతుర్మాస్య దీక్ష సంకల్పం సోమవారం చేపడుతున్నారు. హైందవ సనాతన వైదిక ధర్మంలో ఈ చాతుర్మాస దీక్షలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. శ్రావణ, భాద్రపద,ఆశ్వయుజ, కార్తీక పవిత్ర మాసాలలో ఆచార్యపురుషులు స్నాన, జప,హోమ, వ్రత దానాదులను లోకకల్యాణార్థం నిర్వహించడం ఆనవాయితీ.
ఇందులో భాగంగా పెద్దజీయర్‌స్వామి నేతృత్వంలో చాతుర్మాస్య దీక్ష సంకల్పం అత్యంత వైభవంగా చేపడతారు. వ్యాస పూర్ణిమ మరుసటిరోజు నుండి ఈ చాతుర్మాస్య దీక్ష సంకల్పం చేయడం విశేషం. తిరుమల క్షేత్ర సాంప్రదాయాన్ని పాటిస్తూ ముందుగా పెద్దజీయంగారు తిరుమలలో బేడి ఆంజనేయస్వామి ఆలయం పక్కన ఉన్న జీయంగారు మఠంనుంచి చిన్నజీయంగారు శిష్యబృందంతో కలసి ముందుగా వరాహస్వామి ఆలయాన్ని, స్వామిపుష్కరిణి దర్శించిన అనంతరం ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఆలయానికి విచ్చేస్తారు. ఇక్కడ ఆలయ మహాద్వారం వద్ద టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు మర్యాదపూర్వకంగా పెద్దజీయంగారు, చిన్నజీయంగారు శిష్యులను ఆహ్వానిస్తారు.
జీయంగార్లు వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న తరువాత రంగనాయకుల మండపంలో పెద జీయర్‌కి మేల్‌ఛాట్‌వస్త్రాన్ని, చిన్నజీయర్‌కి నూలుచాటువస్త్రాన్ని బహుకరిస్తారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేస్తారు. ఈ శాస్త్రోక్త కార్యక్రమంతో చాతుర్మాసదీక్ష ప్రారంభిస్తారు.



## లోకం సుభిక్షంగా ఉండాలి

### శ్రీవారి సేవలో వేదవర్ధన్నతీర్థస్వామి

**తిరుమల,జులై 2ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో లోకం సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ఉడిపి శిరూర్‌మఠం మఠాధిపతి వేదవర్ధన్నతీర్థస్వామి తెలిపారు. ఆదివారం ఉదయం శిష్యులతో కలసి ఆలయం వద్దకు చేరుకున్న స్వామికి టిటిడి అర్చకులు, అధికారులు ఆలయ సాంప్రదాయంతో స్వాగతం పలికారు. వెంకన్న దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# షార్‌లో మళ్లీ రాకెట్ ప్రయోగాల సందడి

## పదిరోజుల వ్యవధిలో రెండు ప్రయోగాలు



చంద్రయాన్-3 బృందాన్ని ఇటీవల అభినందిస్తున్న ఇస్రో ఛైర్మన్, మాజీ ఛైర్మన్లు తదితరులు

**శ్రీహరికోట (తడ), జులై 2 ప్రభాతవార్త:** శ్రీహరికోటలో మళ్లీ రాకెట్ ప్రయోగాల సందడి నెలకొంది. ఈ నెలలోనే రెండు రాకెట్లను ప్రయోగిస్తున్నారు. ఈ నెల 13న చంద్రయాన్-3ని ఎల్‌విఎం3 రాకెట్ ద్వారా ప్రయోగిస్తుండగా, 23న పిఎస్‌ఎల్‌వి సి-56 రాకెట్‌ను షార్ నుంచి ప్రయోగిస్తున్నారు. ఈ రాకెట్ ద్వారా సింగపూర్ తదితర దేశాలకు చెందిన కమర్షియల్ ఉపగ్రహాల ప్రయోగం ఉంటుంది. షార్‌లో రెండు కీలక ప్రయోగాల నేపథ్యంలో శాస్త్రవేత్తలు బిజీ అయ్యారు. ముఖ్యంగా చంద్రయాన్-3 ప్రయోగం సరికొత్త పరిశోధనలకు అడ్డాగా మారనుంది. చంద్రునిపై విభిన్న పరిశోధనల నేపథ్యంలో ఇప్పటికి ప్రయోగించిన చంద్రయాన్-1, చంద్రయాన్-2ల ద్వారా ఆశించిన ఫలితాలు రాకపోవడంతో ఈసారి చంద్రయాన్-3ని ప్రతిష్టాత్మక ప్రయోగంగా భావిస్తున్నారు.
ఈ ప్రయోగం విజయవంతమైతే భవిష్యత్‌లో చంద్రునిపై కాలు మోపే వ్యోమగాములను సైతం మన రాకెట్ల ద్వారా ప్రయోగించుకునే సామర్థ్యాన్ని మెరుగుపరచుకుంటామని ఇస్రో ధీమాగ ఉంది. చంద్రయాన్-3కి సంబంధించి వివిధ పరిశోధనలు, పరీక్షలలో పాల్గొన్న దేశంలోని శాస్త్రవేత్తల బృందాన్ని ఇప్పటికే ఇస్రో ఛైర్మన్‌తో పాటు మాజీ ఛైర్మన్లు, వివిధ ఇస్రో కేంద్రాల డైరెక్టర్లు అభినందించి ఉన్నారు.
ఈ ప్రయోగం తర్వాత సరిగ్గా పదిరోజుల్లో శ్రీహరికోట నుంచి జరగనున్న పిఎస్‌ఎల్‌వి సి-56 ప్రయోగంద్వారా ఇస్రో మళ్లీ వాణిజ్య ఆదాయానికి తెరలేప నుంది. ఇప్పటికే వివిధ దేశాల అంతరిక్ష పరిశోధన సంస్థలు ఉపగ్రహాలను రూపొందించుకొని మన రాకెట్లద్వారా ప్రయోగించడానికి ఎదురు చూస్తున్నాయి. ఇటీవల చంద్రయాన్-3, ఆదిత్య ఎల్-1, గగన్‌యాన్ వంటి ప్రయోగాలపై దృష్టిపెట్టిన ఇస్రో వాణిజ్య ప్రయోగాలను కొంత తగ్గించింది. తిరిగి పిఎస్‌ఎల్‌వి-సి56 రాకెట్ ద్వారా ఆ కొరతను తీర్చుకోవడానికి ప్రయత్నిస్తోంది.

# తండ్రితో పిల్లలు ఇష్టపూర్వకంగా ఉంటే అది నిర్బంధం కాదు: హైకోర్టు

**విజయవాడ,జూలై2,ప్రభాతవార్త ప్రతినిధి:** తండ్రితో పిల్లలు ఇష్టపూర్వకంగా ఉంటే అది నిర్భందం కాదని హైకోర్టు స్పష్టం చేసింది. తండ్రి పిల్లలకు సహజ సంరక్షకుడని, ఆ బాధ్యతను ఆయననుంచి బలవంతంగా తీసుకోలేమని వ్యాఖ్యానించింది. తల్లిదండ్రుల నడమ వివాదాలు తలెత్తినప్పుడు పిల్లలు తమకు సమ్మతమై తండ్రితో ఉండటానికి ఇష్టపడితే దానిని కాదనలేమని తెలిపింది. హాస్టల్‌లో ఉంచిన తన పిల్లల్ని తండ్రి కిడ్నాప్ చేసి తీసుకుని వెళ్లిపోయారని, వారిని కోర్టు ముందు హాజరపరిచేలా పోలీసులను ఆదేశించాలని కోరుతూ చిత్తూరుకు చెందిన మహిళ హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్‌ను వేసారు.ఈ సందర్భంగా హైకోర్టు విచారణ చేస్తూ హెబియస్ పిటిషన్ అక్రమ నిర్భందమే పరమావది అని పేర్కొంటూ తల్లివేసిన పిటిషన్‌ను కొట్టివేసింది.ఈ కేసు విచారణ సందర్భంలో హైకోర్టు పిల్లలతో మాట్లాడగా తండ్రి వద్ద తాము ఇష్టపూర్వకంగా ఉంటున్నామని వారు చెప్పడంతో తల్లిదాఖలు చేసిన పిటిషన్ను కొట్టేసారు.ఆ పిల్లలను తన కస్టడీ కావాలని తల్లి భావిస్తే సివిల్ కోర్టును ఆశ్రయించాలని న్యాయమూర్తి సూచించారు.ఈ కేసు వివరాలను న్యాయస్థాన వర్గాలు వెల్లడించాయి.



## వెంకన్నను దర్శించుకున్న జస్టిస్ శ్యామ్‌సుందర్

**తిరుమల,జులై 2ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ శ్యామ్‌సుందర్ కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు స్వాగతం పలికి వెంకన్న దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ధర్మరాజుల స్వామి ఆవరణలో పోటెత్తిన భక్త జనం

## పొంగళ్లతో తీర్చుకున్న మొక్కులు



ధర్మరాజుల స్వామి ఆలయ ప్రాంగణంలో పొంగళ్లు పెడుతున్న దృశ్యాలు

**శ్రీకాళహస్తి, జులై 2 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం చుట్టుపక్కల గ్రామాలకు చెందిన మహిళలు, పట్టణానికి చెందిన పలు ప్రాంతాలకు చెందిన మహిళలు తండోపతండాలుగా తరలివచ్చారు. ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలంటే చుట్టపక్కల గ్రామాల ప్రజలకు తిరునాళ్ళుగా ప్రసిద్ది చెందింది. ప్రతి ఏడాది ఇక్కడ దుర్యోధన దుశ్శాసనవధ సందర్భంగా పొంగళ్లు పెట్టడం ఆనవాయితి. ఈ ఏడాది వేలాది మంది మహిళలు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. తమను చల్లంగా చూడాలని పంటలు విస్తారంగా పండి గాదెలు నిండాలని,వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుకుంటూ పొంగళ్ళు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా వేల సంఖ్యలో కోళ్ళను బలి ఇచ్చారు. ఆవరణలోని మైదానంలో కనీసం ఒక్కసారికి వెయ్యిమంది పొయ్యలు ఏర్పాటు చేసి మొక్కులు తీర్చుకున్నారు. దీంతో ఆలయ ప్రాకారం అంతా రక్తసిక్తమైంది.ఈ ఏడాది సరిగ్గా వర్షాలుకురవక పోవటంతో జనం పొంగళ్ళు పెట్టటానికి సుముఖత చూపారు. పొంగళ్ల సందర్భంగా ఆలయాధికారులు ముందుజాగ్రత్తగా పలు ఏర్పాట్లు చేశారు. మహిళాభక్తులు ఇబ్బందులు ఎదుర్కొకుండా ఈ సారి వినోదాలందించుటకు వచ్చిన రంగుల రాట్నాల్ని ఆవరణకు దూరంగా ఏర్పాటు చేశారు. అడుగడునా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు జాగ్రత్తలు తీసుకున్నారు. ఎవ్వరికి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసారు. భద్రతను ఏర్పాటు చేసారు. ఇక మజిలి దుకాణాల్ని ఏర్పాటు చేసుకునే వ్యాపారులకు వివిఎంసి సర్కిల్ నుంచి ఆలయం వరకు రోడ్డుపక్కవ ఏర్పాటుకు అనుమతించారు. ఇక పోలీసు అధికారులు ముందుజాగ్రత్తగా పిచ్చాటూరు నుంచి వచ్చే బస్సుల్ని ప్రభుత్వ డిగ్రీకళాశాల గ్రౌండ్ వద్ద చెన్నై వైపు నుంచి వచ్చే వాహనాల్ని సాయిబాబా సన్నిధి నుంచి ఆర్‌టిసి బస్టాండుకు మళ్ళించారు. వివిఎంసి సర్కిల్ నుంచి ఎలాంటి వాహనాల్ని అనుమతించలేదు.

# అక్టోబరు2న ఎంఎస్‌ఎంఇ యూనిట్లు ప్రారంభించాలి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి



**విజయవాడ,జూలై 2,ప్రభాతవార్త ప్రతినిధి:** సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ ఎం)ల యూనిట్లను క్లస్టర్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా అక్టోబరు2 నుంచి ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.ఈ ఏడాది 50వేల ఎంఎస్‌ఎంఈ యూనిట్లు నెలకొల్పి 7.50 లక్షల మందికి ఉపాధి కల్పించే దిశలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందుకు సంబంధించి తమ క్యాంపుకార్యాలయంలో ఎంఎస్‌ఎంఈ అధికారులతో సీఎస్ జవహర్‌రెడ్డి సమీక్షను నిర్వహించారు.ఇందుకు సంబంధించిన సమాచార పత్రాన్ని ఐఅండ్‌పీఆర్ అధికారులు విడుదల చేసారు.ఈ పరిశ్రమలు ఏర్పాటుకు అవసరమైన భూములను గుర్తించా లన్నారు.మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయా లని అధికారులను సీఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు.'ఒక జిల్లా, ఒక ఉత్పత్తి" విధానంలో ప్రతిజిల్లానుంచి కనీసం రెండు, మూడు ఉత్పత్తులను గుర్తించి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని పరిశ్రమలు, చేనేత జౌళిశాఖల అధికారులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి ఆదేశాలు జారీ చేసారు. గుంటూరు, విశాఖ, కాకినాడ జిల్లాలనుంచి ఇప్పటికే కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు పరిశ్రమల శాఖ కమీషనర్ ప్రవీణ్ కుమార్ సమావేశంలో సీఎస్ జవహర్‌రెడ్డికి వివరించారు. సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్‌ఎం)ల యూనిట్లను అభివృద్ధి చేసే విష యంలో సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు వేగవంతంగా ఉండాలని సీఎస్ జవహర్ రెడ్డి పేర్కొన్నారు.

# ప్రభంజనంలా సాగిన లోకేష్ పాదయాత్ర

**నెల్లూరు జూలై 2, ప్రభాతవార్త-వైద్యం:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర ఆదివారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని కాకుపల్లికి చేరుకుంటున్న తరుణంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో గుర్రాలు, కీలుగుఱ్ఱాలు, బొమ్మ ఏనుగులు, డీజేలతోపాటు నారాయణ మెడికల్ కళాశాల ప్రాంతం నుండి రూరల్ నియోజకవర్గంలోని లోకేష్ బసచేసిన కాకుపల్లి వరకు టిడిపి కార్యకర్తలు, అభిమానులు, నాయకులతో తరలివచ్చిన జనాలతో రోడ్డు కిక్కిరిసిపోయింది. నగరంలోని మినిబైపాస్‌లో ఉన్న అనిల్ గార్డెన్స్ నుంచి రోడ్లకు ఇరువైపులా నారా లోకేష్, కోటంరెడ్డి బ్రదర్స్ కలిసి ఉన్న ఫ్లెక్సీలను రోడ్ల మధ్యలో పసుపుపచ్చ జెండాలను కాకుపల్లి వరకు ఏర్పాటు చేశారు. కాకుపల్లిలో లోకేష్ విడిది చేసిన దగ్గర భారీగా బాణాసంచా పేల్చి, మేళతాళాల మధ్య సాంప్రదాయ పద్ధతిలో పూర్ణకుంభంతో వేదపండితుల మంత్రోచ్ఛరణలతో లోకేష్‌కు ఘనంగా స్వాగతం పలికారు. మొక్కజొన్న పొత్తులతో ప్రత్యేకంగా తయారు చేసిన 30 అడుగుల భారీ గజమాలను క్రేన్‌తో లోకేష్‌కు వేశారు. యువగళం పాద యాత్ర కోటంరెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో ఎవరూ ఊహించని విధంగా జనసంద్రమైంది. దారి పొడవునా కేరళ నృత్యాలు, 108మంది మహిళలచే లోకేష్‌కు దిష్టి తీసే కార్యక్రమం, క్రేన్లతో 5 రకాల గజమాలల సత్కారాలు, ప్రత్యేక ఆకర్షణగా దిష్టిమాల, పేపర్‌బాంబ్స్, ప్రత్యేక డీజే వ్యాన్, కొమ్ము కోయల నృత్య స్వాగతాలతో అబ్బురపరచే కళాజాతా లతో సింహపురి చరిత్రలో నిలిచిపోయేలా పాదయాత్ర నడిపించారు. కోటంరెడ్డి బ్రదర్స్‌తోపాటు ఆనం రామనారాయణరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆనం వెంకటరమణా రెడ్డి, తదితరులు లోకేష్‌కు స్వాగతం పలికారు.



### శాస్త్రోక్తంగా ముగిసిన

## గోవిందరాజుని జ్యేష్టాభిషేకం

**తిరుమల,జులై 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలో ఉన్న గోవిందరాజస్వామి ఆలయంలో మూడు రోజుల పాటు శాస్త్రోక్తంగా నిర్వహించిన జ్యేష్టాభిషేకం ఆదివారం సాయంత్రం తిరిగి బంగారుకవచం ధారణతో ముగిశాయి. ఉదయం శ్రీదేవిభూదేవి సమేత గోవిందరాజస్వామి ఉత్సవమూర్తులకు కల్యాణమండపంలో పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలంతో విశేషస్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులకు తిరిగి బంగారుకవచాలు ధరింపజేశారు. ఆదివారం మధ్యాహ్నం శతకలశస్నపనం, సాయంత్రం ఉత్సవమూర్తులను మంగళవాయిద్యాల నడుమ వీధి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెదజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

# కదం తొక్కిన శివభక్తులు: శివనామస్మరణతో పునీతం



శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి నిరీక్షిస్తున్న భక్త జనం

## రూ.కోట్లతో అతిథి గృహాలు: సమాచారం లేక వెలవెల

**శ్రీకాళహస్తి,జూలై 2 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం కిట కిట లాడింది. రెండు రోజులుగా ఆలయానికి భక్తులు పోటేత్తారు.శనివారం త్రయోదశి,ఆదివారం, సోమవారం గురుపౌర్ణమి కావటంతో భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు.దాంతో ఎటు చూసినా భక్తులే భక్తులు అన్నట్లు మారింది.శివనామస్మరణతో ఆలయ పరిసరాలు పునీతమయ్యాయి. భక్తి శ్రద్దలతో ఇక్కడకు వస్తున్న భక్తులకు అన్ని పుణ్యక్షేత్రాల్లోలాగే సమస్యలు ఎదురౌతున్నాయి.వచ్చిన భక్తులకు సమాచార లోపం. మరో వైపు ఆలయ అస్తవ్యస్త విధానాలు, పట్టించుకోని అధికారులతో వ్యవస్థ గందరగోళంగా మారింది. ఆలయం పరిసరాల్లోఎటు చూసినా 'దళారుల దందా'తో వచ్చిన భక్తులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. దోపిడికి గురౌతున్నారు.

**కోట్లు వెచ్చించారు. ప్రచారం మరిచారు:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తుల సంఖ్యను పరిగణలోకి తీసుకొని గత ప్రభుత్వ హయాంలో లోబావిలో రూ.12కోట్లతో 125గదుల సత్రాలను నిర్మించారు. ఏడాది క్రితం ఈసత్రాలను అంగరంగ వైభవంగా ప్రస్తుత పాలకులు ప్రారంభించారు. అయితే ఈ సత్రాలు పట్టణానికి దూరంగా ఉంటాయి. కానీ అన్ని సదుపాయాలతో ఉన్న ఈ సత్రాలకు సంబంధించిన సమాచారం అందించటంలో దేవాదాయశాఖ అధికారులు విఫలమౌతున్నారని చెప్పవచ్చు. పట్టణ నడిబొడ్డులోని కృష్ణారెడ్డి మండపం వద్ద సెంట్రల్ రిసెప్షన్ ఏర్పాటు చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ పట్టణంలోని ప్రైవేటు లాడ్జిల వ్యాపారులకు లాభం చేకూర్చుతున్నారు. దాంతో రాత్రి వేళల్లో వచ్చే యాత్రికులు ప్రైవేటు లాడ్జిల మోసాల్లో నష్టపోతున్నారు.
శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. సాయంత్రం రాహుకాల సమయంలో రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.ఆదివారం ఓ వైపు సామాన్య భక్తుల తాకిడి మరోవైపు అతిథులతో కళ కళ లాడింది.రాహుకేతుదోష నివారణ పూజలుసుమారు 5వేలు పైగాజరిగాయి.

**30వేల మంది దర్శనం: 5వేలు దాటిన పూజలు:**
తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కడలి తరంగాల్లా కదలివచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఇఒ కెవి సాగర్‌బాబులు తమ సిబ్బందికి దిశ దేశ నిర్దేశం చేసారు.ఆదివారం 30వేలకు పైగా భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలు 5వేలు దాటాయి. అభిషేకాలు వంద, మహాన్యాసపూర్వక ఏకాదశ 30 మృత్యుంజయ అభిషేకాలు 6జరిగినట్లు ప్రకటించారు.

# తిరుమలకు భారీగా పెరిగిన భక్తులు



**తిరుమల,జులై 2 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి సెలవులు ముగింపునకు చేరుకోవడం... వారాంతం కలసి రావడంతో ఆదివారం ఉదయానికి కలియుగ వైకుంఠం తిరుమల భక్తజనసంద్రంగా మారింది. వారాంతపు సెలవులతో శని, ఆదివారాలు వెంకన్న దర్శనానికి దేశంనలుమూలలనుంచి భక్తులు భారీగా తరలివచ్చారు.దివ్యదర్శనం, టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్ల కోసం భక్తులు తెల్లవారు జామున నుండే బారులుతీరారు. సాధారణ సర్వదర్శనంలో కూడా అనుమతినిస్తుండటంతో వేలాదిగా భక్తులు వైకుంఠమ్ 2కు చేరుకుంటున్నారు. ఆదివారం ఉదయానికి వైకుంఠం2లోని క్యూకాంప్లెక్స్‌ల వెలుపల ఏటిసి వరకుక్యూలైన్లలో బారులుతీరారు. దీంతో స్వామివారి సర్వదర్శనానికి 24గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఆరు గంటలపైగానే భక్తులునిరీక్షిస్తున్నారు.

# పెళ్లైన మూణ్ణాళ్లకే మృత్యుఒడిలోకి

**నెల్లూరు క్రైమ్, జూలై 2, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ పరిధిలోని నారాయణ మెడికల్ కళాశాలలో హౌస్ సర్జన్ చేస్తున్న చైతన్య అనే విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసుల కథనం ప్రకారం.. శ్రీకాకుళంజిల్లా పలాసకు చెందిన చైతన్యకు మూడు నెలల క్రితం వివాహం జరిగింది. చైతన్య భర్త విజయనగరంలోని వైద్యశాలలో పీజీ చేస్తున్నారు. భార్యభర్తలమధ్య ఇటీవల మనస్పర్ధలు చెలరేగాయి. ఈ నేపథ్యంలోనే శనివారం రాత్రి ఫోన్‌లోనే ఇరువురి మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వివాదం జరిగినట్లు తెలిసింది. భర్తతో తాను వేగలేకపోతున్నానని, అందువల్లే తాను ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు పలాసలోని తల్లికి ఫోన్ ద్వారా చైతన్య తెలియజేసింది.
దీంతో కంగారుపడిన తల్లి వెంటనే చైతన్య స్నేహితులకు సమాచారం ఇచ్చింది. స్నేహితులు చైతన్య గదివద్దకు వచ్చి తలుపులు తట్టినా ఎంతసేపటికి తెరవకపోవడంతో హాస్టల్ వార్డెన్‌తో పాటు సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు తలుపులు పగలగొట్టి చూడగా అప్పటికే ఫ్యాన్‌కు ఉరివేసుకుంది. వెంటనే చైతన్యను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించగా మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. చైతన్య ఫోన్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు వాటిలో వివరాల ఆధారంగా విచారణ చేపట్టారు.

3-7Pg4 :Layout 1 7/3/23 11:51 PM Page 1



వార్త

మేధావి అంటే ఆశ్చర్యపడేవాడు కాదు, ఆశ్చర్యపరిచేవాడు.

-డేవిడ్ మెకాల్నే

# పుతిన్ పొగడ్తల ఆంతర్యం!

ఉక్రెయిన్‌పై దండయాత్రతో ప్రపంచ వ్యాప్తంగా తీవ్రనిరసనలు ఎదుర్కొన్న దంతోపాటు పాశ్చాత్యదేశాలనుంచి ఆంక్షలు ఎదుర్కొంటున్న రష్యాఅధ్యక్షుడు పుతిన్ ఒక్కసారిగా భారత ప్రధాని నరేంద్రమోడీని ప్రశంసలతో ముంచెత్తడం ఇపుడు చర్చనీయాంశం అయింది. అంతేకాకుండా మోడీ తనకు గొప్ప స్నేహితుడని, భారత్‌లో ప్రధాని మోడీ చేపట్టిన మేకిన్ ఇండియా అద్భుత విజయం సాధించిందని, ప్రపంచదేశాల్లో అభివృద్ధికి మార్గదర్శకం అయిందని కూడా మోడీని పుతిన్ పొగడ్తలతో ముంచెత్తారు. అయితే ఈ ప్రశంసల్లో అంతుబట్టని రహస్యవైఖరి కూడా దాగి ఉందనిపిస్తోంది. మోడీ ఇటీవలే మూడురోజులపాటు అమెరికాలోపర్యటించారు. పర్యటించిన ప్రతిచోటా భారత ప్రధానికి నీరాజనాలు అర్పించారు. ప్రవాసభారతీయుల నుంచి అమెరికాలోని బడా పారిశ్రామిక వాణిజ్యవేత్తల నుంచి అంచనాలకు మించిన ప్రశంసలు లభించాయి. శ్వేతసౌధంలో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ దంపతులు ఇచ్చిన అధికారిక విందులో పాల్గొనేందుకు అమెరికా వ్యాప్తంగా ప్రముఖులు పోటీపడ్డారు. ఇక ఆ సంగతి అటుంచితే ఉభయసభలనుద్దేశించి మోడీ చేసిన ప్రసంగానికి చట్టసభలనుంచి అపూర్వస్పందన లభించింది. మోడీ చేసిన ప్రసంగ ప్రతులను ఆయన సంతకంచేసిన కాపీలను చేజిక్కించుకునేందుకు ఎంపిలే పోటీపడ్డారు. దీనితో మోడీ ప్రతిష్ట అంతర్జాతీయంగా మరింతగా ఇనుమడించింది. తనబద్ధశత్రువు అమెరికాతో తన ఆప్తమిత్రుడు చేరువయిపోతున్నాడనుకున్నాడో ఏమోకానీ పుతిన్ మాత్రం అమాంతం ఒక్కసారిగా ప్రధానిపైనా, భారత్‌పైనా అత్యంత ప్రేమను కుమ్మరించారు. వాస్తవానికి 1950 ప్రాంతంనుంచే భారత్ రష్యాలమధ్య సంబంధాలు కొనసాగుతున్నాయి. రక్షణ, చమురు, అణుశక్తి అంతరిక్ష రంగాల్లో రెండుదేశాలమధ్య పరస్పర సహకారం ఉంది. కానీ చైనాకు రష్యా దగ్గరవుతుండటంతో ఇపుడు భారత్ రష్యా దౌత్యబంధంపై అనుమానాలుపెరిగాయి. ఉక్రెయిన్‌తో యుద్ధం తర్వాత చైనాకు రష్యా మరింతగా చేరువయిందని నిష్కర్షగా చెప్పవచ్చు. కానీ పూర్వకాలంలో అనేక సమయాల్లో రష్యా తన వీటోను కూడా ఉపయోగించి భారత్‌కు మద్దతుగా నిలిచింది. భారత్ పాకిస్థాన్‌లమధ్య యుద్ధ విరమణకు మధ్యవర్తిగా సోవియట్ వ్యవహరించింది.పాకిస్థాన్‌తో మరోసారి భారత్ యుద్ధం చేసినపుడు ఐక్యరాజ్యసమితిలో భారత్‌కు మద్దతుపరంగా సోవియట్ తన వీటో అధికారాలు ఉపయోగించింది.వాస్తవానికి ఆరుదశాబ్దాలక్రితం చైనాతో జరిగిన యుద్ధం తర్వాత సోవియట్‌రష్యాతో భారత్ రక్షణబంధం మరింతగా బలపడింది. భారత రక్షణ రంగంలో సోవియట్‌తయారీ ఆయుధాలు 70శాతంగాను, ఎయిర్‌ఫోర్స్‌లో 80శాతం, నౌకాదళంలో 85శాతంగా ఉంది. విమాన వాహక నౌకను మొదటిసారి రష్యానుంచే కొనుగోలుచేసింది. వీటన్నింటినేపథ్యంలో రెండుదేశాల మధ్య శాంతి,స్నేహం, సహకారపరంగా త్రైపాక్షిక ఒప్పందాలుకూడా జరిగాయి. సోవియట్‌యూనియన్ కుప్పకూలిన సమయంలో ఇండోరష్యన్ స్నేహబంధం సహకార బంధంగా మారింది. ఈ ఒప్పందాలపై ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ సంతకాలుచేసారు. యుద్ధంలో ఆయుధ సహకారంతోపాటు దౌత్యపరమైన మద్దతుకూడా ఇస్తామని భారత్‌కు అండగా సోవియట్‌నిలిచింది. అప్పటినుంచి రష్యాభారత్ బంధాలు విడదీయలేనివిగా మారిపోయాయి. అదే తీరుతో భారత్‌కూడా ఐక్యరాజ్యసమితిలో ఉక్రెయిన్ యుద్ధంపై ఓటింగ్ జరిపితే భారత్ ముందుకు రాలేదు. రష్యా చేస్తున్న దండయాత్రను కూడా భారత్ ఇప్పటికీ విమర్శలుచేయలేదు. జి20,జి7 దేశాల సదస్సుల్లో కూడా భారత ప్రధానికి ఉక్రెయిన్ యుద్ధంపై ప్రశ్నల పరంపర ఎదురైనా ఇది యుద్ధాలయుగం కాదని, చర్చలు సామరస్యవాతావరణంలో సంప్రదింపులే పరిష్కారవేదికలని వ్యూహాత్మకంగా మోడీ బదులిచ్చారు. వీటన్నింటి నేపథ్యంలో మేకిన్ ఇండియాను ప్రస్తావిస్తూ రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్‌తో తమబంధం ఇప్పటిది కాదని, దశాబ్దాలుగా విడదీయలేనిదన్నారు. అంతేకాకుండా మోడీ తనకు లభించిన గొప్ప స్నేహితుడని కూడా ప్రశంసలతో ముంచెత్తారు. భారత్‌చేపట్టిన స్థానిక తయారీ విధానం ఎంతో గొప్పదని తయారీ రంగం, ఉత్పత్తుల అసెంబ్లింగ్ వంటివాటితో భారత్ స్థానికంగానే అభివృద్ధికి వేదిక అవుతున్నదన్నారు. మేకిన్ ఇండియా భారత ఆర్థికవ్యవస్థపై ఎంతోప్రభావం చూపించిందని, ఎవ్వరికీ హాని కలుగని రీతిలో మేకిన్ ఇండియాను ప్రవేశపెట్టి విజయవంతంగా తన మిత్రుడు అమలుచేసాడని ప్రశంసలు కురిపించారు. ఇతర దేశాలు కూడా భారత్ చేపట్టిన మార్గాలను అనుసరించాలనిసూచించారు. పశ్చిమదేశాల ఆంక్షలు ఎదురవుతున్నా రష్యాలో కూడా అపార అవకాశాలున్నాయని పుతిన్ ఇన్వెస్టర్లను ఊరించే యత్నంచేసారు. ఉక్రెయిన్‌పై దండయాత్రను కొనసాగిస్తున్నా, పశ్చిమదేశాల ఒత్తిడి ఉన్నప్పటికీ భారత్ రష్యానుంచి ముడిచమురును కొనుగోలుచేసింది. భారత్ చమురు దిగుమతుల్లో 46శాతం రష్యానుంచే వచ్చాయి.వీటన్నింటి దృష్ట్యా భారత్,రష్యాల మైత్రీబంధం ఎంతో పటిష్టమైనదని చెప్పేందుకే పుతిన్ ఈ ప్రయత్నం చేసినట్లు కనిపిస్తోంది. అంతేకాకుండా దేశరాజధానిలోని రష్యా రాయబారి సైతం భారత్ రష్యాకు వ్యూహాత్మక మిత్రుడని భారత్‌లో డిమాండ్ ఉన్నంత వరకూ రష్యా చమురు సరఫరా చేస్తామని చెప్పారు. చైనాతోబంధం బలపడుతున్నదన్న అపోహలు పెరుగుతున్నా, భారత్‌తో తమబంధం చెక్కుచెదరదని చెప్పుకొచ్చారు. అయితే పుతిన్‌ప్రశంసలు మాత్రం మోడీ అమెరికా పర్యటన నేపథ్యంలో చేయడంతో అమెరికాకు ఎక్కడ చేరువవుతున్నారోనన్న భావనతో వ్యూహాత్మకంగా వ్యవహరించారని తెలుస్తోంది.వాణిజ్యపరంగా భారత్‌ను ఉదహరిస్తూ ఇన్వెస్టర్లకు గేలంవేసేందుకుకూడా పుతిన్‌చాకచక్యంగా వ్యవహరించారని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.

ప్రజల భాషలో మాట్లాడాలి, మేధావుల ఒరవడిలో ఆలోచించాలి.



అరిస్టాటిల్

బహిరంగంగా కనిపించే మురికి గుంటలకన్నా, మనసులో మాలిన్యంగల వ్యక్తుల వల్లే జాతికి ప్రమాదం.



డా॥ రాధాకృష్ణన్

# కుంగుబాటుతో కుదేలవుతున్న యువత

**దేనికైనా ఓపిక ఉండాలి. సమస్యలు లేని మనిషి లేడు. మనిషికే కాదు భూమిపైన ఉన్న ప్రతిప్రాణికి కూడా దేని సమస్య దానికుంది.కష్టాలు వచ్చినప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలి. గుండెను సైతం బండరాయి చేసుకోవాలి. కొన్నింటిని వదిలేయాలి. కొన్ని త్యాగాలు చేయాలి. ప్రతి సమస్యకి పరిష్కారం ఉంటుంది. కాబట్టి ఆ దిశగా ప్రయత్నంచేస్తే ఎంతపెద్ద సమస్య అయినా నీ ముందు చిన్నదిగానే కనిపిస్తుంది. మహామహులకే తప్పలేదు అవమానాలు, అవరోధాలు, ఆటంకాలు అలాంటివారు ఎలా పైకెదిగారు అనేది ఆలోచించాలి. మన టార్గెట్ ఏదైతే అనుకొంటామో ఆ టార్గెట్ మీద మనసుపెడితే జీవితం హాయిగా, ప్రశాంతంగా ముందుకుసాగుతుంది.**

మోటె చిరంజీవి

నేటి సమకాలీన ప్రపంచంలో ఆత్మహత్యలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. దీనికి కారణా లేంటి? దీనికి కారణం ఎవరు? ఆత్మహత్య చేసుకోవడానికి, ఆ దిశగా ఆకర్షితులు కావడానికి ఎవ రైనా ప్రేరేపిస్తున్నారా అనేది ఒకసారి దీనిని మననం చేసుకోవాల్సి న అవ సరం ఎంతైనా ఉంది. ఇందులో ముఖ్యంగా ఆత్మహత్యలతో ఎక్కువగా ఉంటున్న వారిలో యువత శాతం ఎక్కువగా ఉంటుంది. ఉక్కునరాలు, ఇనుపకండరాలు కలిగిన యువతే దేశానికి ప్రధానం అంటారు స్వామి వివేకానంద. కాని అలాంటి యువతే ఎక్కువగా ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. యువతలో మానసిక ఉద్రేకంతో ఎక్కువగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ కాలంలో యువతలో ధైర్యం సడలి, సమస్యలను ఎదుర్కోలేక, తల్లిదండ్రులకు కొన్ని విషయాలను చెప్పుకోలేక తమలో తాము మదనపడుతూ కృంగి,కృశించి క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాల వల్ల ఆత్మహత్యలు చేసుకొంటున్నారు.వీటిలో లవ్ ఎఫైర్స్ ఎక్కువగా కనిపిస్తాయి. కొందరిలో ప్రేయసి మోసం చేసిందని, ప్రియుడు మోసం చేశాడని, మార్కులు తక్కువగా వస్తున్నాయని అయితే మరికొందరిలో తల్లిదండ్రులు మందలించారని ఉపాధ్యాయులు మందలించారనే ఉద్దేశ్యంతో ఇలాంటి బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. నేటికాలంలో ఎక్కువగా మానసిక కుంగుబాటుతో ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. ఇందులో ఎక్కువగా 25-35 ఏళ్లలోపు వారు 33 శాతం, 15-25 ఏళ్ల వయసుగలవారు 23 శాతం, 35-45 ఏళ్లవయసుగలవారు 21 శాతం ఉండటం ఆందోళన కలిగించే అంశం. అలాగే ఆత్మహత్యలకు పాల్పడేవారిలో 10-15 శాతం మంది క్షణికావేశంతో నిర్ణయం తీసుకుంటున్నారు. మరికొంత మందిని పరిశీలిస్తే పెళ్లిళ్లు చేసుకొని చాలీచాలని జీతాలతో వారి జీవితాలను చీకటిపాలు చేసుకొంటున్నారు. ఆర్థిక పరిస్థితులు మెరుగుపరుచుకొనే ఆలోచన లేక, ఆధారం లేక, ఎవరి ఆసరా దొరకక అప్పుల ఊబిలో చిక్కుకొని చనిపోతున్నారు. మన దేశానికి వెన్నముక రైతు అంటారు. అలాంటి రైతు నడ్డివిరిగే పరిస్థితి వచ్చింది. పంట దిగుబడి రావాలంటే పైరుకు ఎరువులు, మందులను అప్పులు తెచ్చి కొడితే చివరకు మార్కెట్లోకి పంటను తీసుకెళ్తే గిట్టుబాటు ధర రాక, చేసేది ఏమీ లేక దిగులు చెంది ఉరితాళ్లకు ఊగుతున్నారు. ఇక వృద్ధుల విషయానికొస్తే అంటే 40పై చిలుకు వయస్సున్న వారిలో అత్త కోడలు పోరు, అవ్వబిడ్డల పోరు, అయ్యకొడుకుల తగాదాలు, అన్నదమ్ముల తగాదాలు ఇలా ఉన్నాయి. భూమికొరకు తగాదాలు, ఆస్తి కొరకు అల్లరులు, నీడలేని నిరుద్యోగ యువకులు, అనాథల ఆర్తనాదాలు, ఆకలి కేకలు, ఇవన్నీ కూడా క్షణికావేశంలో మానసిక కృంగుబాటుతో ఆత్మహత్యలకు గురవుతున్నారు. జీవితంలో ఎన్నో రకాలైన ఒత్తిళ్లకు లోనవుతుంటాడు మానవుడు. రోజువారీ జీవన ప్రయాణంలో అందరూ వివిధ సమస్యలను ఎదుర్కొంటున్నవారే. అయితే కొందరు మాత్రం వీటిని భూతద్దంలో పెట్టి చూసి తీవ్ర మానసిక వేదనకు గురై ఇక తనువు చాలించాలని అనుకుంటారు. డిప్రెషన్‌కు గురైనప్పుడు మానసికంగానే కాక, శరీర అవయవాల్లోనూ మార్పులు జరిగి శారీరక సమస్యలకు కూడా కారణం అవుతోంది. ఉదాహరణకు తలనొప్పి, తలతిరుగుట, అతిగా తినడం, పూర్తిగా తిండి మానేయడం, అజీర్ణం,సరైన సమయానికి నిద్రపట్టకపోవడం, అతిగా నిద్రపోవడం, శక్తి తగ్గి నీరసించడం, లేదా శారీరక రుగ్మతలు తగ్గకపోవడం వంటి లక్షణాలు తలెత్తుతాయి. అయితే ఇందు



లోంచి బయటపడాలంటే కొన్ని సూచనలను పాటించాల్సిందే. మనసు ప్రశాంతంగా ఉంచుకోవడం, పుస్తక పఠనం అలవాటు చేసుకోవడం, బాధ కలిగించే విషయాల నుంచి మనసును మళ్లించే ప్రయత్నం చేయడం, పిక్నిక్ వంటి వాటికి హాజరు కావడం, చిన్న విషయాల గురించి అనవసర ఆందోళనను వదిలిపెట్టడం, ప్రశాంత వాతావరణంలో సమస్యలను పరిష్కరించుకోవడం, బ్రీతింగ్ వ్యాయామాలు చేస్తుండటం, తరుచు పిల్లలతో బయటకు వెళ్లి సరదాగా గడపడం, ఇష్టమైన పనులు చేయడం, వంటివి చేస్తే దాదాపు డిప్రెషన్ నుంచి విముక్తులు కావచ్చని నిపుణులు చెబుతున్నారు. కొందరిలో శ్రమ అధికమవడంతోపాటు ఏదో సాధించాలనే తపన ఒక్కోసారి మానసిక స్థిమితం లేకుండా చేయడం, ఏదో జరిగిపోతున్నట్లు అనిపించడం, ఎంత ప్రయత్నించినా అందులోంచి బయటికి రాలేకపోతున్నట్లు ఉండడం, దీనికితోడు ఆత్మన్యూనతాభావం, శారీరక సమస్యలు మరింత దిగజార్చుతాయి. ఇలాంటి పరిస్థితి ఒత్తిడి అని చెప్పవచ్చు. కొన్ని రకాల లక్షణాలను అంచనా వేసి వాటి తీవ్రతను బట్టి డిప్రెషన్‌ను గుర్తించవచ్చు. అలాగే డిప్రెషన్ ఏ స్థాయిలో ఉందో కూడా తెలుసుకోవచ్చు. ఉదాహరణకు నీరసం, చికాకు, నిరాశ, అభద్రతాభావం, అంతా శూన్యమైపోతున్నట్లుగా అనిపించడం, తప్పు చేస్తున్నట్లు మనసుకు అనిపిస్తుండడం, ఏకాగ్రత కోల్పోవడం,జ్ఞాపకశక్తి లోపం, చెడు జరుగుతుందేమోనని భయాందోళనకు గురికావడం, ఇష్టపడుతున్న వాటిని అయిష్టపడటం వంటి మానసిక పరమైన అంశాలు డిప్రెషన్‌కు లోనయ్యారని చెప్పడానికి లక్షణాలు.ఇలాంటి ఆలోచన ఉన్నవారు నిద్రపోరు, తెల్లవారు జామున 3-4గంటలకే లేచి కూర్చుంటారు.ఆహారం సక్రమంగా తీసుకోరు. క్రమేణ బరువు తగ్గుతుంటారు. ఏపనిలోనూ ఉత్సాహం చూపరు.పనులువాయిదా వేస్తుంటారు.ఒంటరిగా గడిపేం దుకు ఇష్టపడతారు. నేను చేయలేను, ఇది నావల్ల కాదు, నాతోనే ఇంట్లో ఉన్నవారికి కష్టాలు,ఈ జీవితం దండగ, చనిపోతే బాగుండు అనే ఆలోచనతో తమ అమూల్యమైన జీవితాన్ని అబాసుపాలు చేసుకుంటున్నారు. ఇది ఇలావుంటే తాగుడుకు బానిసై, చెడు వ్యసనాలకు బానిసై భార్య, పిల్లలను పోషించక, మీ మానాన మీరు బతకండి అన్నప్పుడు ఆ తల్లి,పిల్లలు కూడా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. పురుగుల మందు తాగో, తినో తాను తనపిల్లలు కానరాని లోకాలకు వెళ్తున్నారు. కొంతమందిలో సూటి పోటి మాటలు వినడం ఇష్టం లేక, పడడం లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఎక్కువ మంది మానసిక వైకల్యం, కుంగుబాటు, ఆందోళన, దురలవాట్లకు బానిసవడం వంటి వాటితోనే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వీరిలో ఆత్మహత్య అనే ఆలోచన అప్పటికప్పుడు రాదు. ఏదో ఒక సందర్భంలో సన్నిహితులు, స్నేహితులు, కుటుంబ సభ్యుల వద్ద వారు పడుతున్న కష్టాలను వేదనను, వారి దృష్టికి తీసుకు వచ్చినప్పుడు వారి మాటలను ఇతరులు తేలికగా తీసుకోవడం వల్ల అది ఆచరణ వరకువస్తుంది. దీనికి ఇతరులు అప్పుడే ధైర్యం చెప్పిఅండగా ఉంటే ఆత్మహత్యలు చేసుకునేవారి సంఖ్య ఉండనే ఉండదు.దేనికైనా ఓపిక ఉండాలి. సమస్యలు లేని మనిషి లేడు. మనిషికే కాదు భూమిపైన ఉన్న ప్రతిప్రాణికి కూడా దేని సమస్య దానికుంది.కష్టాలు వచ్చినప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలి. గుండెను సైతం బండరాయి చేసుకోవాలి. కొన్నింటిని వదిలేయాలి. కొన్ని త్యాగాలు చేయాలి. ప్రతి సమస్యకి పరిష్కారం ఉంటుంది. కాబట్టి ఆ దిశగా ప్రయత్నంచేస్తే ఎంత పెద్దసమస్య అయినా నీ ముందు చిన్నదిగానే కనిపిస్తుంది. మహా మహులకే తప్పలేదు అవమా నాలు, అవరోధాలు, ఆటంకాలు అలాంటివారు ఎలా పైకెదిగారు అనేదిఆలోచించాలి. మన టార్గెట్ ఏదైతే అనుకొంటామో ఆ టార్గెట్ మీద మనసుపెడితే జీవితం హాయిగా, ప్రశాంతంగా ముందుకుసాగుతుంది. అందుకే ఆత్మహత్యలు వద్దు, అప్యాయత, అనురాగాలతో జీవించాలి. ఇలాగే అన్నింటినీ భరిస్తూ ఒడిదుడుకులను ఎదుర్కొని జీవితాన్ని ముందుకు సాగించాలి. అప్పుడే జీవితానికి ఒక సార్థకత వస్తుంది. ●

# అభివృద్ధి పథంలో భారత్,ఈజిప్ట్ సంబంధాలు!

డాక్టర్ కోలాహాలం రామ్‌కిశోర్

ఈజిప్ట్ పర్యటనలో ప్రధాని మోడీ ఆదేశ గ్రాండ్ ముఫ్తీ షాకీ ఇబ్రహీం అబ్దుల్ కరీమ్‌తో భేటీ అయ్యారు. ఉగ్రవాద నిరోధక చర్యలతోపాటు సామాజిక సామరస్యం, రాడికలిజం, పలు అంశాలలో పరస్పర సహకారం వంటి కీలక విషయాలపై చర్చించారు. ఈజిప్ట్ సామాజిక న్యాయశాఖ ఆధ్వర్యంలో ఇస్లామిక్ న్యాయ పరిశోధన కోసం దార్-అల్-ఇఫ్తాలో భారతదేశం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ ఐటి' ఏర్పాటు చేస్తుందని మోడీ ఈ సందర్భంగా వెల్లడించారు. భారతదేశంలో మోడీ పరిపాలన అద్భుతంగా ఉందని, భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అల్లామ్ వ్యాఖ్యానించారు. భారతదేశానికి గొప్ప సంస్కృతి ఉందని, ఇటీవల తాను భారత్‌లో పర్యటించినప్పుడు ప్రత్యక్షంగా చూశానని చెప్పారు. 'అల్లామ్'ను కలుసుకోవడం అత్యంత గౌరవంగా భావిస్తున్నానని మోడీ అన్నారు. భారత్-ఈజిప్ట్ దేశాల మధ్య సంబంధాలపై ప్రజల మధ్య ఉన్న సంబంధాలపై లోతైన చర్చలు జరిపారు. అంతేకాకుండా భారత్-ఈజిప్ట్ సంస్కృతి, ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలపై చర్చించారు. అదే విధంగా మోడీతో భేటీ కావడం తనకి ఎంతో సంతోషంగా ఉందని అల్లామ్ పేర్కొన్నారు. కాగా గత నెలలో గ్రాండ్ ముఫ్తీ భారత్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా తమ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పెంచుకోవాలని ఈజిప్టు భారతదేశ అధినేతలు సంకల్పించారు. ఇందుకు సంబంధించిన అనేక రంగాల్లో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఈజిప్ట్ దేశ అధ్యక్షుడు అబ్దుల్ పత్తా ఎల్‌సిసి ఆహ్వానం మేరకు రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పెంచుకునేందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆ దేశంలో రెండు రోజులు పర్యటించారు. ఈ సందర్భంగా వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ,భద్రత, పునరుత్పాదక ఇంధనం, సంస్కృతి రంగాల్లో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. భాగస్వామ్యాన్ని పెంచేందుకు ఇద్దరు అధినేతలు కట్టుబడి ఉన్నారు. ఎల్‌సిసితో సమావేశమైన సందర్భంగా ద్వైపాక్షిక, వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందాలపై మోడీ సంతకాలు చేశారు. వ్యవసాయం, పురావస్తు, తత్వశాస్త్రం, పోటీ చట్టానికి సంబంధించి మూడు అవగాహన ఒప్పందాలతోపాటు చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగాల్లోనూ భారత్ ఈజిప్ట్ మధ్య ఒప్పందాలు జరిగాయి. ఈజిప్టులో ఎంతో ప్రతిష్టాత్మక అవార్డు 'ఆర్డర్ ఆఫ్ ది నైల్'తో మోడీని అబ్దుల్ సత్తా ఎల్‌సిసి సన్మానించారు. 1915లో ప్రారంభించిన ఈ పురస్కారాన్ని మానవాళికి విశేష సేవలు అందించే దేశాధినేతలు, రాజులు ఉపాధ్యక్షులకు అందిస్తూ ఉంటారు. అంతర్జాతీయ స్థాయిలో మోడీకి ఇది 13వ పురస్కారం. కైరోలోని 1000 నాటి 13,560 చదరపు మీటర్లలో విస్తరించిన పురాతన అల్ హకీమ్ మసీదును ప్రధానమంత్రి మోడీ సందర్శించారు. మసీదు గోడలు తలుపులపై చెక్కిన శాసనాలను పరిశీలించారు. 11వ శతాబ్దానికి చెందిన ఈ మసీదులో ఇటీవల చేపట్టిన పునరుద్ధరణ పనులను దావూదీ బోహ్రా వర్గానికి చెందిన మతపెద్దలు మోడీకి వివరించారు. కైరోలోని అల్ హకీమ్ మసీదును సందర్శించడం చారిత్రాత్మకం. ఈజిప్టు గొప్ప వారసత్వం, సంస్కృతికి గొప్ప చిహ్నం అని మోడీ అనంతరం ప్రకటించారు. మొదటి ప్రపంచ యుద్ధ వీరుల స్మారకమైన కైరోలోని హెలియో పోలీసువార్ సిమెట్రీని సందర్శించి అమరులకు మోడీ నివాళులర్పించారు. ప్రపంచంలోని ఏడు వింతలో ఒకటేనా గ్రేట్ పిరమిడ్స్ ఆఫ్ గీజాను ప్రధాని మోడీ సందర్శించారు. గీజా పిరమిడ్‌కు సంబంధించిన విషయాలను మోడీ అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు కైరో ఈజిప్టు ప్రధాని ముస్తఫా మడ్ బౌలీతో భేటీ అయ్యారు. అలాగే ఈజిప్ట్‌లోని ప్రముఖ వాణిజ్యవేత్త హసనఅల్లంతోనూ ఫలప్రదంగా చర్చలు జరిపారు. పునరుత్పాదక ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో సహకారాన్ని పెంచుకునేందుకు ఉన్న అవకాశాలపై ఇద్దరు చర్చించారు. ఈ మేరకు హరిందమ్ బాగ్చీ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. తొలుత విమానాశ్రయంలో దిగిన మోడీకి ఈజిప్ట్ ప్రధాని ముస్తఫా ఆత్మీయ స్వాగతం పలికారు. మోడీ అనంతరం సైనిక గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఇరు దేశాలవ్యూహాత్మక భాగస్వామ్యం ద్వైపాక్షిక సంబంధాలు వాణిజ్య పెట్టుబడులు, ఇంధనం, రక్షణవంటి అంశాలపై చర్చకు సంబంధాలను మరింత పెంపొందించుకునే వ్యూహాత్మక భాగ స్వామ్యం ఒప్పందంపై సంతకాలు చేశారు. ప్రముఖ మేధావి పెట్రోలియం కర్త తారీకుహగ్గీతో ప్రపంచ రాజకీయాలు, ఇంధన భద్రత వంటి అంశాలపై మోడీ చర్చించారు. 26ఏళ్లలో భారత ప్రధాని ఈజిప్టులో పర్యటించడం ఇదే తొలిసారి. ●

# ఎమ్మెల్యేగా పోటీ చేయాలని తహతహలాడుతున్న ఎంపిలు!



అన్నవరపు బ్రహ్మయ్య

ద్వితీయశ్రేణి నాయకులలో చాలా మందికి మంత్రికావడం ఒక కల. అయితే మంత్రి కావాలంటే ముందు ఎమ్మెల్యే (శాసనసభ్యుడు)గా ఎన్నిక కావాలి. మంత్రి సంగతి ఎలా ఉన్నప్పటికీ ఎమ్మెల్యే అయితే చాలు. చాలా కార్యక్రమాలను చక్కబెట్టవచ్చు. విచిత్రమేమిటంటే పార్లమెంటు సభ్యులు కూడా కొంత మంది శాసన సభ్యులుగా పోటీ చేయాలని తహతహలాడుతున్నారు. ఎందుకంటే రాష్ట్రంలో ముఖ్యమంత్రిదే తిరుగులేని అధికారం. ఆ ముఖ్యమంత్రికి కూడా మెజారిటీ శాసన సభ్యుల మద్దతు కావాలి. అందువల్ల ముఖ్యమంత్రి దృష్టిలో శాసన సభ్యులే కీలకం. ఒక్కమాటలో చెప్పాలంటే ముఖ్యమంత్రి దృష్టిలో ప్రథమ ప్రాధాన్యం శాసనసభ్యులే, ఆ తర్వాతే ఎవరైనా. ఉదాహరణకి రాజ్యాంగపరంగా శాసనసభ్యుని హోదా కంటే పార్లమెంటు సభ్యుని హోదా పెద్దది. కానీ ముఖ్యమంత్రికి పార్లమెంటు సభ్యుల మద్దతు అవసరం లేదు. ఈ కారణంగానే లోక్‌సభ సభ్యులు, రాజ్యసభ సభ్యులు హోదా పెద్దది అయినప్పటికీ ముఖ్యమంత్రిగాని, ఉన్నతాధికారులు వారికి ప్రాధాన్యత ఇవ్వరు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రులు శాసనసభ్యులు చెప్పినట్టు వ్యవహరించాలని అనధికారిక ఉత్తర్వులు జారీచేస్తారు. ఉద్యోగులు, అధికార బదలీలు, కాంట్రాక్టులు, లీజులు, లైసెన్స్ వంటి పనుల కేటాయింపు విషయంలో శాసనసభ్యుల మాటే చెల్లుబాటు అవుతుంది. అందుకే ఎన్నికలలో శాసనసభ్యునిగా పోటీ చేయాలని తహతహలాడుతున్నారు. తమ అవసరాల రీత్యా ముఖ్యమంత్రులు తమ పార్టీ శాసనసభ్యుల మాట వినాలని వివిధ సమావేశాలలో మౌఖికంగా వివిధ శాఖల అధికారులకు చెబుతున్నారు. దాంతో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే అటెండర్లు, క్లర్క్ మొదలుకొని గజిటెడ్, జిల్లాస్థాయి అధికారులు వరకు ఎవరిని బదలీ చేయాలన్నా, ప్రమోషన్ పొందాలన్నా స్థానిక శాసనసభ్యుని ఆమోదం పొందడం అనివార్యంగా మారింది. ఈ అంశాన్ని ఆసరా చేసుకొని కొంతమంది శాసన సభ్యులు ప్రభుత్వఉద్యోగులు, అధికారాలను తమ చెప్పుచేతల్లో పెట్టుకొంటున్నారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు కూడా ప్రతి అంశంలో అంటే లీజులు లైసెన్సులు, కాంట్రాక్ట్ తరహా పనులకే కాకుండా గృహాల కేటాయింపు, పింఛన్లు మంజూరు, రేషన్‌డీలర్లు, అంగన్‌వాడి కార్యకర్తల నియామకం వంటి సాధారణ అంశాలలో కూడా శాసనసభ్యులు చెప్పినట్టుగా అధికారులు వ్యవహరించాల్సి వస్తోంది. లేదంటే ఇతర ప్రాంతాలకు బదలీకి సిద్ధం కావాలసి వస్తోంది. భారత రాజ్యాంగంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా నిర్వహించే అంశాల గురించి నిర్దిష్టంగా వివరించాలి. కేంద్రప్రభుత్వ అధికారాలు,



విధులకు సంబంధించిన చట్టాలను పార్లమెంటులోని లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు రూపొందిస్తారు. రాష్ట్రాలకు సంబంధించి ప్రజారోగ్యం, పోలీసు, స్థానిక సంస్థల నిర్వహణ, జైళ్లు వంటి 66 అధికారాలు, విధులకు సంబంధించిన అంశాలను రాష్ట్రాల్లోని శాసనసభ, శాసన మండలి సభలు రూపొందిస్తారు. ఉమ్మడికి సంబంధించిన 47 అధికారాలు, విధులకు సంబంధించిన చట్టాలను పార్లమెంటుతోపాటు రాష్ట్రాలకు చెందిన చట్టసభలు ఆమోదించాల్సి ఉంటుంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏ చట్టాలు చేసినా రాజ్యాంగానికి లోబడే చూడాలి. చట్టాలు చేయడంలో ఒకరికొకరు మరొకరి అధికారాలలో జోక్యం చేసుకోవడం ద్వారా తలెత్తే అంశాలను సుప్రీంకోర్టుతోపాటు కొన్ని సందర్భాలలో రాష్ట్రాలకు చెందిన హైకోర్టు పరిష్కరిస్తాయి. రాజ్యాంగం ప్రకారం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన చట్టాలు, విధానాలు రూపొందించడం చట్టసభలకు చెందిన సభ్యుల బాధ్యత. వాటిని అమలు చేసే బాధ్యత కార్యనిర్వాహక వ్యవస్థది. ఉదాహరణకి ఒక నదిపై వంతెన నిర్మించాలా,వద్దా అనేది శాసనసభ్యులు నిర్ణయిస్తారు. నిర్ణయం చేసిన తర్వాత వంతెన నిర్మించే బాధ్యత కార్యనిర్వాహక వ్యవస్థది. నిర్మాణం ప్రారంభం అయిన తర్వాత, పనులు ఎలా జరుగుతున్నాయి? నాణ్యత వంటి అంశాలను స్వయంగా పరిశీలించవచ్చు. ఇక కార్యనిర్వాహక విభాగం విషయానికి వస్తే వివిధ శాఖలకు సంబంధించి ప్రభుత్వం రూపొందించిన పథకాలను ఆయా శాఖల అధికారులు అమలు చేయాలి. అదేవిధంగా గనుల లీజు, లైసెన్స్‌ల మంజూరు వంటి అనేక పాలనా అంశాలన్నీ ఆయా శాఖల అధికారులు నిర్వహించాలి.కానీ ప్రస్తుతం కార్యనిర్వాహక వ్యవస్థకు సంబంధించి ఇంచుమించు అన్ని వ్యవహారాల్లో శాసనసభ్యులు జోక్యం చేసుకొంటున్నారు.చివరికి వివిధ శాఖలలో అధికారుల, ఉద్యోగుల బదలీలు, ప్రమోషన్లు వంటి అంశాలలో కూడా చొచ్చుకువస్తున్నారు.శాసనసభ్యులకు గతంలో అంటే2000 సంవత్సరానికి ముందు నియోజకవర్గంలో శాసనసభ్యులకు ప్రత్యేకంగా కార్యాలయాలు ఉండేవికావు. శాసనసభ్యుల నివాస గృహాలే కార్యాలయాలుగా ఉండేవి కావు. శాసన సభ్యునితో ఏదైనా పని ఉంటే స్థానికంగా ఉండే నాయకుడిని వెంటపెట్టుకొని ఎమ్మెల్యే ఇంటిలో ఆయనను కలిసి పనులు చేయించుకోనేవారు. అయితే 2000 సంవత్సరం నుంచి శాసనసభ్యులకు డిప్యూటేషన్‌పై సీనియర్ అసిస్టెంట్ స్థాయి ప్రభుత్వ ఉద్యోగిని పర్సనల్ అసిస్టెంట్‌గా నియమించడం ప్రారంభించారు. ఆ అంశాన్ని ఆసరా చేసుకొని మెజారిటీ శాసనసభ్యులు తమ నియోజకవర్గ కేంద్రంలో కార్యాలయాలను ప్రారంభించారు. ప్రభుత్వంకేటాయించే ఉద్యోగితోపాటు తన సొంతంగా మరో ప్రైవేట్ సెక్రటరీ,అటెండర్లను నియమించుకొంటున్నారు.ప్రభుత్వ ఉద్యోగిఅధికార కార్యక్రమాలను చూస్తుంటే, ప్రైవేట్ వ్యవహారాలను సొంతంగా నియమించుకొన్న సెక్రటరీ చూస్తున్నారు. ఇదేసమయంలో నియోజకవర్గంలో జరిగే ప్రతి అంశానికి శాసనసభ్యుని ఆమోదంఉండాలనే నిబంధన నేపథ్యంలో ఆయా నియోజకవర్గాలలోని ప్రజలు వివిధపనుల నిమిత్తం తహశీల్దారు, మండలపరిషత్ కార్యాలయాలకు వెళ్లినట్టుగా శాసన సభ్యుల కార్యాలయాలకు కూడా క్యూ కడుతున్నారు. ఈ నేపథ్యంలో పార్లమెంటు సభ్యుల నుంచి సామాన్యుల వరకు శాసన సభ్యునిగా పోటీచేయాలనే తపనలో ఉన్నారు. ●

(రచయిత: సీనియర్ పాత్రికేయులు)

# ప్రజావాక్కు



## బీటీ రోడ్డు నిర్మించండి

యాదాద్రి జిల్లా రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామం నుంచి నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి (జాతీయ రహదారి-65) వరకు రెండు దశాబ్దాల క్రితం బీటీ రోడ్డు నిర్మించారు. పదేళ్ల క్రితం నుంచి పూర్తిగా ఈ రోడ్డు ధ్వంసమై,కంకర తేలి ప్రయాణాలకు ఇబ్బందిగా మారింది. ఈ దారిలో దాదాపు 8గ్రామాల ప్రజలు హైదరాబాద్, చౌటుప్పల్‌కు వెళ్లడానికి అనుకూల మార్గంగాఉంది. అంతేకాకుండా చుట్టుపక్కల కర్మాగారాల్లో, జీఎంఆర్ టోల్‌గేట్ పంతంగి వద్ద పనిచేయడానికి కార్మికులు ఎంతోమంది వెళ్తుంటారు.ఈ రోడ్డులో ఒకానొక సమయంలో ప్రయాణం చేస్తున్నప్పుడు ద్విచక్ర వాహనదారులు కిందపడి తీవ్రగాయాలైన సందర్భాలూ ఉన్నాయి. రోడ్డు నిర్మాణంకోసం ప్రభుత్వం గత యేడాది రూ.1.46 కోట్ల నిధులు మంజూరు చేసింది. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా సమస్యను తీర్చడం లేదు.నకిరేకల్ ఎమ్మెల్యేచిరుమర్తి లింగయ్యకు,ఆయా గ్రామాల సర్పంచ్‌లకు విజ్ఞప్తిచేసినా సమస్య పరిష్కారం కావడం లేదు.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

## భ్రూణహత్యలు నివారించాలి

ఇటీవలకాలంలో మనదేశంలో ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల్లో పుట్టబోయేది ఆడపిల్ల అని తెలుసుకొని తల్లిదండ్రులు డాక్టర్ల ద్వారా ఆడవాళ్లకు గర్భస్రావాలు చేయిస్తున్నారు. స్త్రీ, పురుషులు సృష్టికి అవసరం. నారుపోసిన ఆ భగవంతుడు నీరుపోస్తాడు. ఆడపిల్లల శాతం తగ్గిపోతే సమాజానికి పెనుముప్పు. ప్రైవేట్ ఆస్పత్రుల వారు ఈ గర్భస్రావాలు ఎక్కువగా చేస్తున్నారు.సైన్సు అభివృద్ధిచెంది వెర్రితలలు వేస్తుంది. ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

## మేధావులు నోరువిప్పాలి

రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. నానా ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఉద్యోగుల వేతనాలుజమకాక ఆందోళనచెందుతున్నారు. బిల్లులురాక గుత్తేదార్లు వైకాపా నేతలు మాత్రం దోపిడీలో తమకు సరైన వాటా దక్కక మోసపోయామని గగ్గోలు పెడుతున్నారు. స్థూలంగా రాష్ట్ర పరిస్థితిఇది.గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా అయినదానికి కాని దానికిప్రతిచిన్న విషయానికి రాద్ధాంతం చేసిన మేధావులు నోరు విప్పడంలేదు. ఇది వారి భావ దారిద్ర్యానికి పరాకాష్ట. ఇంకా ఉన్నామంటూ నీతి సూత్రాలు చెప్పడానికి మీడియా ముందుకు వస్తారు మహానుభావులు.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

## ఆహార ధరలను అదుపు చేయాలి

దేశవ్యాప్తంగా ఆహార పదార్థాల ధరలు వేగంగా పెరుగుతూ సామాన్యులకు భారమవుతున్నాయి. గతనెలలో టమోట ధర కన్నా ఈ నెల రెండింతలై 100 రూపాయలైంది. (ఇదే టమోట మార్కెట్‌లో రూపాయి కూడా పలకనందుకు రెండు నెలల క్రితం రైతులు పొలాల్లోనే వదిలేయడం ఒక బాధాకర దృశ్యం. అలాగే పప్పులు,పాలు, కూరగాయలు ఇతర నిత్యావసర ధరలన్నీ పైపైకే చూస్తున్నాయి. వాతావరణ మార్పుల్ని ముఖ్యంగా తగ్గిన వర్షాల్ని చూస్తే రానున్న ఖరీఫ్ కాలంలో కూడా దిగుబడి తగ్గబోతోంది. ఉన్నంతలో ప్రభుత్వం సరైన చర్యలు తీసుకుంటే సామాన్యులపై తిండి ధరల భారం తగ్గుతుంది. లేదంటే సరైన తిండికి, పోషకాహారానికి ఎక్కువ మంది ప్రజలు దూరమవుతారు. గతంతో పోల్చినప్పుడు జనంలో వ్యక్తిగతంగా చేసే ఆహారవ్యయం తగ్గినట్టు గణాంకాలుచెప్తున్నాయి.అంటే దానర్థం తక్కువ ఖర్చుతో తిండి గడుస్తున్నట్లు కాదు. తిండి తగ్గించడం ద్వారా ఆహారం కోసం తక్కువ ఖర్చు చేస్తున్నట్టు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## తలసరి ఆదాయం ఎలా పెరిగింది?

రాష్ట్రంలో తలసరి ఆదాయం పెరిగిందంటూ పాలకులు యధావిధిగా ప్రజల ముందుకు దొంగ లెక్కలు తీసుకువచ్చారు. పలు కారణాలతో వ్యవసాయ రంగం పూర్తిగా కుదేలు అయింది. 70 శాతం ప్రజలు వ్యవసాయరంగం మీద ఆధారపడి జీవిస్తున్నారు. మరోవైపు కొత్తగా ఉద్యోగాలు వచ్చింది లేదు. పరిశ్రమలు మూతపడుతున్నాయి.బతుకుతెరువుకోసం ప్రజలు పెద్ద సంఖ్యలో రాష్ట్రం వదిలిపోతున్నారు. ఉన్నఉద్యోగుల వేతనాలు పెరగలేదు. దేశమంతా ద్విచక్రవవాహనాల కొనుగోళ్లు పెరుగుతుంటే మన రాష్ట్రంలో తగ్గిపోతున్నాయి మరి తలసరి ఆదాయం ఎలా పెరిగింది. తలసరి ఆదాయం అంటే మంత్రుల ఆదాయమా?

-జి.రామకృష్ణ, కృష్ణాజిల్లా

## ఆదేశాలు ప్రచారం కోసమే

వైద్య, ఆరోగ్యశాఖలో ఖాళీలను నాలుగు వారాల్లోగా భర్తీ కావాలని ముఖ్యమంత్రితాజాగా మరోసారి ఆదేశాలుజారీ చేశారు.ఈ విధమైన ఆదేశాలు గతనాలుగు సంవత్సరాలుగా తరచూ ఇస్తూనే ఉన్నారు. అయినా ఖాళీల సంఖ్య పెరగడమే కానీ తగ్గింది లేదు.ఫ్యామిలీ డాక్టర్ అంటూ ఒసంవత్సరం పాటు ఊదరగొట్టారు. ఫలితం చూస్తే ప్రచార ఆర్భాటం, ప్రకటనల హోరు తప్పితే ఒక్క కుటుంబానికి కూడా ఈ ఫ్యామిలీ డాక్టర్ సేవలు అందిన దాఖలాలు లేవు. పైగా ఇప్పుడు పటిష్టంగా అమలు చేయాలని ఆదేశాలు ఇస్తున్నారు.

-పొన్నాల నరహరి, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

03-07Pg5:Layout 1 7/3/23 11:54 PM Page 1



# మూడు రాష్ట్రాల్లో ఎన్ఐఏ సోదాలు



**న్యూఢిల్లీ, జులై 2:** తీవ్రవాద గ్రూప్ ఘజ్వా-ఇ-హిందీతో సంబంధం ఉన్న మూడు రాష్ట్రాల్లోని పలుచోట్ల ఆదివారం జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) దాడులు నిర్వహించింది. ఈ ఉగ్ర సంస్థ పాకిస్థాన్‌కు చెందిన అనుమానితులు నిర్వహిస్తున్నారు. కాగా ఎన్ఐఏ బిహార్‌లోని దర్భాంగతోపాటు పాట్నాలోని రెండు చోట్ల, యుపిలో బెల్లారిలో, గుజరాత్‌లోని సూరత్‌లో మొత్తం ఐదు చోట్ల ఎన్ఐఏ సోదాలు నిర్వహిం చింది. ఈ సందర్భంగా ఎన్ఐఏ ఆయా ప్రాంతాల్లో డిజిటల్ పరికరాలు, సిమ్ కార్డులు, డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నది. బిహార్ పోలీసులు పాట్నాలోని ఫుల్వారీషరీఫ్‌కు చెందిన వ్యక్తి మార్ఘూబ్ అహ్మద్ డానిష్ అక తాహీర్‌ను అరెస్టు చేయడంతో ఈ కేసు వెలుగులోకి వచ్చింది. గతయేడాది జులై 14న ఇతనిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కాగా, ఈ కేసు దర్యాప్తును ఎన్ఐఏ 8 రోజుల తర్వాత చేపట్టింది. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం, ఐపిసిలోని వివిధ నిబంధనల కింద జనవరి 6న మార్ఘూబ్‌పై పోలీసులు చార్జిషీటు దాఖలు చేశారు.కాగా, ఎన్ఐఏ దర్యాప్తులో నిందితుడు మార్ఘూబ్ ఘజ్వా-ఇ-హిందీ సభ్యుడని తేలింది. దేశంలోని యువతను ఈ ఉగ్రవాద సంస్థలో చేరేదిశగా నిందితుడు ప్రేరేపిస్తున్నాడని, అలాగే సదరు ఉగ్ర సంస్థను దేశంలో నెలకొల్పేలా యువతను రెచ్చగొడుతున్నాడని ఆదివారం ఎన్ఐఏ ఒక ప్రకటనలో పేర్కొన్నది. అంతేగాకుండా నిందితుడు.. ఘజ్వా-ఇ-హిందీ శీర్షికతో వాట్సాప్ గ్రూప్‌ను కూడా నిర్వహిస్తున్నాడు. అయితే ఈ గ్రూప్‌ను పాకిస్థాన్ జాతీయుడు జాయిన్ ఏర్పాటు చేశాడు. ఈ గ్రూప్‌లో అతడు ఎంతోమంది భారతీయులతోపాటు పాకిస్థానీయులు, బంగ్లాదేశీయులు, యెమన్ జాతీయులను కూడా జత చేశాడు. అయితే వీరందరినీ స్లీపర్‌సెల్స్‌గా మార్చి దేశంలో ఉగ్రవాద కార్యకలాపాలను కొనసాగించాలనేది ఈ గ్రూప్ ఉద్దేశమని ఎన్ఐఏ వివరిం చింది. ఆదివారం ఎన్ఐఏ మూడురాష్ట్రాల్లోని ఆయా ప్రాంతాల్లోని అనుమానిత స్లీపర్‌సెల్స్ ప్రాంగణాల్లో సోదాలు నిర్వహించింది.

# శృంగారానికి సమ్మతి వయసు 16కు తగ్గించాలి

## గ్వాలియర్ హైకోర్టుబెంచ్ కేంద్రానికి సూచన



**గ్వాలియర్, జులై 2:** సామాజిక పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో శృంగారానికి సమ్మతి తెలిపే వయసును బాలికలకు 18 నుంచి 16 ఏళ్లకు తగ్గించాలని మధ్య ప్రదేశ్ హైకోర్టు గ్వాలియర్ ధర్మాసనం అభిప్రాయం వ్యక్తంచేసింది. కిశోరప్రాయం అంటే టీనేజి బాలురను చట్టపరమైన చర్యలనుంచి కాపాడవచ్చని కేంద్ర ప్రభు త్వానికి సూచిం చింది. 2020లో ఒక బాలికను పదేపదే మానభంగంచేసి గర్భవతిని చేశాడంటూ ఒక యువకుడిపై దాఖలయిన ఎఫ్ఐఆర్‌ను హైకోర్టు జూన్ 27న కొట్టివేసింది.ఈ సందర్భంగా కేంద్రానికి ఈసూచనను పంపించింది. ప్రస్తుత కేసు లో ఫిర్యాది 2020లో ఒకబాలిక. అప్పట్లో ఆమె ఒక వ్యక్తివద్ద విద్యాపరమైన శిక్షణ పొందేది. అతడు ఒకరోజు మత్తుమందు కలిపిన పానీయం ఇచ్చి తనను అత్యాచారంచేసేవాడని దాన్ని విడియోతీసి బెదిరిస్తూ పదేపదే తనను లొంగదీసుకుంటున్నాడని ఆరోపించింది. తర్వాత ఆమెకు ఒక సన్నిహిత బంధువుతోనూ శారీరక సంబంధం ఉన్నట్లు తేలిందని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఈరోజుల్లో సామాజిక మాధ్యమాలు ఇంటర్నెట్‌వల్ల బాలబాలికలకు 14ఏళ్ల వయసులోనే పెద్దరికం వస్తోందని,బాలికలు 14 ఏళ్లకే యవ్వన దశకు చేరుకుంటున్నారని హైకోర్టు న్యాయమూర్తి దీపక్‌కుమార్ అగర్వాల్ అన్నారు.యుక్తవయసులోనే బాలబాలికలు పరస్పర శారీరక ఆకర్షణలకు లోనవుతున్నారని తెలిపారు. ఇందులో ఇద్దరి తప్పిదం ఉన్నప్పటికీ బాలురు నేరారోపణలను ఎదుర్కొనాల్సి వస్తున్నదని అన్నారు. ఈ పరిస్థితిలో రతికి సమ్మతి తెలిపే వయసును 18నుంచి 16 ఏళ్లకు తగ్గించాలని సూచించారు. నిజానికి భారతీయ శిక్షాస్మృతి(ఐపిసి)కి సవరణ చేయకముందు ఈవయసు 16 ఏళ్లుగానే ఉండేదని తెలిపారు. దీన్ని పునరుద్ధరించడం ద్వారా బాలురకు అన్యాయం జరగకుండా కాపాడవచ్చని తెలిపారు.

# మణిపూర్ హింసలో విదేశీ హస్తం

## సిఎం బీరేన్‌సింగ్



**ఇంఫాల్,జులై 2:** మణిపూర్‌లో మెయిటీ, కుకీ తెగలమధ్య రగులుతున్న హింసాకాండలో విదేశీ శక్తుల హస్తం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ సందేహం వ్యక్తంచేసారు. ముందస్తు ప్రణాళిక ప్రకారమే ఈ హింసాకాండను అమలుచేసి ఉంటారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీపై కూడా బీరేన్‌సింగ్ విమర్శలుచేసారు. ఒపక్క మణిపూర్ కల్లోలం అవుతుంటే హస్తం పార్టీమాత్రం రాజకీయ లబ్ధికి ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ రాజకీయ అజెండాతోనే మణిపూర్‌లోపర్యటించారని ఆరోపించారు. దేశానికి సరిహద్దున ఉన్న రాష్ట్రం కారణంగా విదేశీశక్తుల కుట్రలతో మణిపూర్ అతలా కుతలం అవుతోందని బీరేన్‌సింగ్ ఆందోళన వ్యక్తంచేసారు. మయన్మార్‌తో మణి పూర్ సరిహద్దులు పంచుకుంటోందని, చైనా కూడా 398 కిలోమీటర్ల దూరంలోనే ఉందని ఆయన అన్నారు. మణిపూర్ సరిహద్దులు పూర్తిగా తెరిచే ఉంటున్నాయని, అక్కడ సైనిక బందోబస్తు కూడా తక్కువేనన్నారు. మణిపూర్ సరిహద్దుల్లో సైనిక బలగాలున్నప్పటికీ విశాలమైన ప్రాంతాన్ని అణువణువునా పర్యవేక్షించడం సాధ్యం కాదన్నారు. ప్రస్తుతం మణిపూర్‌లో జరుగుతున్న హింసాత్మక ఘటనలకు సంబంధించి ముందస్తు వ్యూహంతోనే జరుగుతున్నట్లు బీరేన్‌సింగ్ స్పష్టంచేసారు. ఇప్పటికే కుకీ సోదరసోదరీమణులతో మాట్లాడానని జరిగిన దానికి క్షమించి వదిలేయాలని కోరినట్లు మణిపూర్ సిఎం తెలిపారు. మరోవైపు మణిపూర్‌లో హింస ఎక్కడా ఆగడంలేదు. అర్ధరాత్రి జరిగిన హింసలో కుజుమా ఆదివాసి గ్రామంలో మైటీ వర్గానికి చెందిన ముగ్గురిని కుకీ మిలిటెంట్లు కాల్చి చంపేసారు. ఆగ్రామంలో భారీగా పోలీసు బలగాలు మకాంవేసాయి. చనిపోయిన మృతదేహాలను ఇంపాల్ తీసుకొచ్చి ఆందోళన చేయాలని కుటుంబసభ్యులు భావించారు. తీవ్ర ఆగ్రహానికి గురయిన మైయిటీలు డుంప్‌కీ కుకీగ్రామాన్ని మొత్తం దహనం చేసారు.

# దేశంలో కరోనా తాజా కేసులు-53, ఒకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై1:** భారత్‌లో కరోనా వైరస్‌వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 53 కేసులు నమోదయ్యాయి. ఒకరు మృతి.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,94,281కుచేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబసంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటివరకు 4,44,60,884 మంది కోలుకోగా 1490 మంది దేశంలోని వివిధఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,907కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతందేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81శాతంగాఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 81,69,838కి చేరగా, 80,21,202మందివరకు కోలుకున్నారు.1,48,554మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,988కి చేరింది.అందులో 68,34,002మంది కోలుకున్నారు. 71,943 మంది మరణించారు.

# కేబినెట్ ప్రక్షాళనపైనే అందరి ఫోకస్

**న్యూఢిల్లీ,జులై 2:** కేంద్ర కేబినెట్‌ప్రక్షాళన ఉంటుందన్న ఊహాగానాల నేపథ్యంలో సార్వత్రిక ఎన్నికలకుముందు మోడీ మంత్రివర్గసమావేశం నిర్వహిస్తున్నారు. సోమవారం ప్రగతిమైదాన్‌లో కొత్తగా నిర్మించిన కన్వెన్షన్ హాలులో ప్రధాని మోడీ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. బిజెపి పార్టీపరంగాను ప్రక్షాళనకు శ్రీకారం చుడుతోంది. కేబినెట్ సమావేశానికిముందే మోడీ పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా, సం స్థాగత వ్యవహారాల ఇన్‌ఛార్జి కెఎల్ సంతోష్, హోంమంత్రి అమిత్‌షా తదితరులతో సుదీర్ఘ భేటీ నిర్వహిం చారు. ఇపుడు కొత్తగా మహారాష్ట్రలో ఎన్సీపీ కూడా బిజెపితో చేతులు కలిపింది. ప్రభుత్వంలో చేరింది. డిప్యూటీగా అజిత్ పవార్‌తోపాటు మరో ఎనిమిది మంది మంత్రివర్గంలో చేరారు. దీనితో ఇపుడు మిత్రపక్షంగా ఎన్సీపీ అజిత్ వర్గానికి కూడా కేంద్రంలో బెర్త్‌కేటాయించాల్సి ఉంది. పవార్‌కు అత్యంత విధేయుడుగా కొనసాగిన ప్రఫుల్‌పటేల్ మంత్రిగా సుదీర్ఘ అనుభవం ఉన్న నేత కావడంతో కేంద్రంలో ఇపుడు ఎన్సీపీ అజిత్‌వర్గానికి బెర్త్ ఖాయం అని అదే జరిగితే ప్రఫుల్‌పటేల్ మంత్రివర్గంలోకి వస్తారన్న అంచనాలున్నాయి. బిజెపి సంస్థాగతంగా కూడా మిత్రపక్షాలకు కేబినెట్‌లో స్థానం కల్పించాలని నిర్ణయించినట్లు చెపుతున్నారు. సార్వత్రిక ఎన్నికలు వచ్చే ఏడాదిజరగనున్నందున అటు పార్టీ బలోపేతం తోపాటు, ఇటు మిత్రపక్షాలతో బంధాన్ని కూడా పటిష్టంచేసుకునేందుకు బిజెపి నిర్ణయించింది. ఇందులోభాగంగానే ఇపుడు కొత్తగా కలిసిన పార్టీలకు కేంద్రకేబినెట్ లోస్థానం కల్పించాలనినిర్ణయించినట్లు సమాచారం. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఈనెల 20వ తేదీనుంచి ప్రారంభం కాబోతున్నాయి. సార్వత్రిక ఎన్నికలకు ముందు జరిగే ఈ కేబినెట్ మార్పులుచేర్పులు ఇక ఇదే చివరి విడత అవుతుంది.



ఎన్సీపీ ఎంపి ప్రఫుల్‌పటేల్ కేబినెట్‌లోకి?

ఎవరికి ఉద్వాసన?

మరెవరికి కేబినెట్ పదవి?

నేడు మోడీ అధ్యక్షతన పూర్తి కేబినెట్ సమావేశం

ఇక పార్టీపరంగా కొన్ని రాష్ట్రాల్లో చీఫ్‌లను కూడా మార్చే యోచనతో ఉంది. సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి వారికి కీలక బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించింది. గతనెల 28వ తేదీనే ప్రధానిమోడీ పార్టీ అధ్యక్షుడు జెపినడ్డా, హోంమంత్రి అమిత్‌షాలతో సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. సంస్థాగతంగాను, పార్టీని పటిష్టంచేసేప్రక్రియను కూడా ఇపుడు బిజెపి ఏకకాలంలో చేపట్టింది. అలాగే ఈ ఏడాదిచివరిలో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇపుడు బిజెపి ఫోకస్ అంతా వీటిపైనే ఉంది.

రాజస్థాన్, చత్తీస్‌ఘర్, మధ్యప్రదేశ్, తెలంగాణ, మిజోరం రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగనున్నాయి. ఇపుడు కేబినెట్‌లో ఈ రాష్ట్రాల ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ లేని రాష్ట్రాలకు కల్పిస్తారన్న ప్రచారంకూడా ఉంది. మూడు రాష్ట్రాల్లో బిజెపికి ప్రతిపక్ష కాంగ్రెస్ గట్టిపోటీనిచ్చే స్థాయిలో ఉంది. అందుకోసమే ఇపుడు కేబినెట్ ప్రక్షాళన వ్యూహంతోపాటు పార్టీ పటిష్టతవైపు కూడా బిజెపి హైకమాండ్ దృష్టిసారించింది. కాగా మోడీ కేబినెట్ సమావేశం అనంతరం జరిగే మార్పులపైనే ఇపుడు పార్లమెంటుఎంపిల్లోను, ప్రస్తుత కేబినెట్ సభ్యుల్లోను ఉత్కంఠగా ఉంది. కేబినెట్‌ప్రక్షాళన రూపంలో ఎవరికి గండం ఉంటుందో, మరే ఇతర కొత్తముఖాలకు స్థానం కల్పిస్తారన్నది సోమవారంతో స్పష్టం అవుతుంది. ఇపుడు కేబినెట్ సభ్యులంతా కూడా మోడీ కేబినెట్ మీట్‌పైనే ఎక్కువ ఆసక్తితో ఉన్నారు.

# మొత్తం ఎన్సీపీయే నాకు మద్దతిస్తోంది..

**ముంబయి,జులై 2:** ఎన్సీపీ అధినేత శరద్‌పవార్‌పై తిరుగుబాటు ప్రకటించిన అన్నకొడుకు అజిత్‌పవార్ మొత్తం ఎన్సీపీ తనతోనే ఉందని ప్రకటించారు. ఇటీవలే నాగాలాండ్‌లో మా ఎన్సీపీ ఎమ్మెల్యేల సాయంతోనే బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, ఇపుడు తాను మహారాష్ట్ర ప్రభుత్వానికి మద్దతు పలకడంలో తప్పేముందని స్పష్టంచేసారు. డిప్యూటీ సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. గడచిన రెండున్నరేళ్లకాలం లో తాము అధికారంలో ఉన్నపుడు తాము అభివృద్ధిపై దృష్టిసారించాలని నిర్ణయించామని, అనేకమంది ప్రజలు తమను విమర్శించారని, మేం వాటికి స్పందించబోమని అన్నారు. ఇపుడు అభివృద్ధితోనే రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళతామన్నారు. మెజార్టీ ఎన్సీపీ ఎమ్మెల్యేలు మొత్తం పార్టీకూడా ప్రభుత్వంలో చేరేందుకు సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. అదేపార్టీగుర్తుతో తాము ఎన్నికల్లోపోటీచేస్తామని ప్రకటించారు. రాజ్యాంగంలోని పదవ అధికరణం ప్రకారం తిరుగుబాటు ఎమ్మెల్యేలను అనర్హతవేటువేస్తే ఎన్నికల్లో పోటీచేసి మరీ గెలుస్తామని అన్నారు. అయితే మొత్తం ఎన్సీపీయే తనకు మద్దతి స్తోందని, అధికార కూటమిలో చేరా లని తనపై ఒత్తిడితీసుకు వచ్చిందని, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ప్రభు త్వంలో చేరినట్లు తెలిపారు. పార్టీ సీనియర్‌నాయకుడు జయంత్‌పాటిల్ స్పందిస్తూ ఎన్సిపి బిజెపిని ఎట్టిపరిస్థితుల్లోను మద్దతి వ్వదని, మా ఉత్తర్వులు ఆదేశాలు పాటించకుండా మంత్రులయిన వారితో తమకు ఎలాంటి సంబంధం ఉండదని ప్రకటించారు. చాలాకాలం నుంచే ఈప్రయత్నాలు జరుగుతున్నాయని అనుమానం వ్యక్తం చేసారు. మహారాష్ట్ర ప్రజల మద్దతుతోను, తన సహ చరులు, ఎన్సీపీ పార్టీ సీనియర్ల ఆశీస్సులతోను, వారునాపై ఉంచిన నమ్మకం తోనే తాను డిప్యూటీ ముఖ్యమంత్రిగా నేడు ప్రమాణస్వీకారం చేసినట్లు ప్రకటించారు. ప్రజల సంక్షేమంకోసమే నా పదవి హక్కులు అధికారాలను వినియోగి స్తానన్నారు. మహారాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తామన్నారు.



పార్టీపేరు, గుర్తుపైనే ఎన్నికల్లో పోటీ

డిప్యూటీ సిఎం అజిత్‌పవార్ స్పష్టీకరణ

# ఇపుడు మాది ట్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వం

## మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే



**ముంబయి,జులై 2:** మహారాష్ట్ర ప్రభుత్వంలో ఎన్సీపీనేత అజిత్ పవార్ వర్గం చేరడంతో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే హర్షం ప్రకటించారు. ఇపుడు మా ప్రభు త్వం డబుల్ ఇంజిన్ ప్రభుత్వం కాదని, ట్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వమని పేర్కొన్నారు. మహారాష్ట్ర అభివృద్ధి కోసమే అజిత్‌పవార్‌తో చేతులు కలిపామని ఇందులో మా ప్రోద్బలం ఏమీ లేదని, ఆయనంతట ఆయనే వచ్చి మాతో చేతులు కలిపారని షిండే అన్నారు. అజిత్ తోపాటు వచ్చినవారిలో తొమ్మిది మంది ఎమ్మెల్యేలకు షిండేప్రభుత్వంలో మంత్రులుగా స్థానం లభించింది. ఇపుడు ఒక సిఎం ఇద్దరు డిప్యూటీలతో మహారాష్ట్ర ప్రభుత్వం మరింత బలోపేతం అయింది. సార్వత్రిక ఎన్నికలకుముందు చోటుచేసుకున్న ఈపరిణామం తమకు ఎంతో లాభిస్తుందని బిజెపి, ఎన్‌డిఎ వర్గాలు భావిస్తున్నాయి.

# నాకివేమీ కొత్తకాదు.. ఎన్నోచూశాను..

## కఠిన చర్యలు తప్పవు: ఎన్సీపీ అధినేత శరద్‌పవార్



**ముంబయి,జులై 2:** ఎన్సీపీలో చీలిక తెచ్చి ప్రఫుల్‌పటేల్ వంటి సీనియర్లతో వెళ్లి మహారాష్ట్ర షిండే ప్రభుత్వంలో చేరిన అజిత్‌పవార్‌పై ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇలాంటివి తన రాజకీయ జీవితంలో చాలా చూసానని పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడినవారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. పవార్ ఎన్సీపీ వర్గీయులు మీడియాతోమాట్లాడుతూ పార్టీ ధిక్కరణకు పాల్పడినవారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. నాకు ఇలాంటివి కొత్తేమీ కాదని, 1980లో కూడా ఇలాగే 58 మంది ఎమ్మెల్యేలు ఉన్న మా పార్టీకి కొంతమంది వెన్నుపోటు పొడిచారు. ఆరోజునాతో ఆరుగురు మాత్రమే మిగిలి ఉన్నపుడు కూడా నేనుభయపడకుండా మళ్లీపార్టీనియధాస్థితికి తీసుకువచ్చాను. అప్పుడు నన్ను విడిచి వెళ్లినవారంతా వారినియోజకవర్గాల్లో ఓటమి పాలయ్యారని గుర్తుచేసారు. పార్టీ అభీష్టానికి వ్యతిరేకంగా వ్యవహరించిన ప్రతి ఒక్కరిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని, పార్టీని పునర్నిర్మించుకుంటామని పవార్ చెప్పారు. పార్టీని విడిచివెళ్లినవారిలో కొంతమందిపై బిజెపి ప్రభుత్వం అవినీతి ఆరోపణలు కూడాచేసింది. అందువల్లనే ఈనిర్ణయం తీసుకున్నారని పవార్ ఆరోపించారు. అయితే నాతోపాటు చాలాకాలం కలిసి పనిచేసి నేను వర్కింగ్‌ప్రెసిడెంట్లుగా నియమించిన ప్రఫుల్‌పటేల్, సునీల్ తత్కరే కూడా వారితో వెళ్లడమే నన్ను బాధిస్తోందని అన్నారు. అజిత్ పవార్ పార్టీద్రోహి అని ఆయన అన్నారు. కాగా రెండురోజులక్రితమే ప్రతిపక్ష నాయకుడి పదవికి రాజీనామాచేసిన అజిత్‌పవార్ ఆదివారం 40 మంది ఎమ్మెల్యేలతో షిండేప్రభుత్వానికి మద్దతు తెలిపి డిప్యూటీ సిఎంగా ప్రమాణస్వీకారం కూడాచేసారు. దీనితో హుటాహుటిన ఒకచోటచేరిన ఎన్సీపీ వర్గాలు పార్టీధిక్కారణకు పాల్పడ్డారని ఆరోపించారు.

# మొసలితో మేయర్‌కు వివాహం

## దక్షిణ మెక్సికోలో వింత ఆచారం

**మెక్సికో సిటీ, జులై 2:** ప్రపంచంలోని విభిన్న ప్రాంతాల్లోవిభిన్న ఆచారాలు వెలుగులోకి వస్తుంటాయి. ఓప్రాంతంలో ప్రజలంతా కలిసి పట్టణ మేయర్‌కు ఒక మొసలితో కలిసి వివాహంజరిపించడం వింత ఆచారంగా కనిపించింది. దక్షిణ మెక్సికోలోని శాన్‌పెడ్రో హువామెలులా అనే పట్టణంలో ఈ ఆచారం సాంప్రదాయాలుకొనసాగుతున్నాయి. విక్టర్ హ్యూగోసోసా అనే మేయర్ చొంటల్ హువే అనే రెండు సమూహాలమధ్య శాంతిని ఇలాగే కొనసాగించాలనే లక్ష్యంతో అలీసియా ఆడ్రియానా అనే ఆడ మొసలిని వివాహంచేసుకున్నారు. 230 ఏళ్లుగా తమ పూర్వీకులనుంచి ఈ ఆచారాన్ని పాటిస్తున్నారు. ఈ వివాహం తమ ప్రాంత ప్రజలకు మరింత అదృష్టం తెస్తుందని వారి నమ్మకం ప్రజలు పెళ్లికుమారుడిని చొంటల్‌రాజుగాను, మొసలిని రాణిగాను భావిస్తారు. అయితే ఈ వేడుకకు ముందుప్రజలు మొసలిని తమ ఇంటికి తీసుకువెళ్లిప్రత్యేక నృతనయంచేస్తారు. అనంతరం మొసలిని పెళ్లివస్త్రాలతో అలంకరిస్తారు. భద్రతకోసం దాని ముకుక్కు తాడును కట్టేస్తారు. మత్స్యకారులు వలలతో నృత్యాల్లో పాల్గొంటారు. ఈ వేడుకలను ఒక పెద్ద పండగగా నిర్వహిస్తారు.



వరుడు వధువును ఎత్తుకుని నృత్యంచేసి నుదుటిపై ముద్దుపెట్టడంతో వేడుక ముగుస్తుంది. మేం ఒకరినొకరు ప్రేమించుకుంటున్నాం. నేను నాభార్యపట్ల బాధ్యతగా వ్యవహరిస్తానని మేయర్ సోసా తెలిపారు.

# ప్రపంచం మొత్తం పుతిన్‌ను చంపాలనుకుంటోంది..!

## ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్స్కీ



**క్యీవ్,జులై 2:** తమ దేశంపై యుద్ధం కారణంగారష్యా రిరాయిసైన్యం వాగ్నార్‌గ్రూప్ భారీగా దెబ్బతిన్నదని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్స్కీ అన్నారు. అంతేకాకుండా ప్రపంచం ఇపుడు పుతిన్‌ను చంపాలనుకుంటున్నదని తీవ్రమైన వ్యాఖ్యలుచేసారు. స్పెయిన్ ప్రధాని పెడ్రోశాంచెజ్ క్యీవ్‌పర్యటన సందర్భంగా జెలెన్స్కీ స్పానిష్‌పత్రికలతో మాట్లాడుతూ ఈ యుద్ధంలో కిరాయి సైన్యం భారీగా నష్టపోయింది. మా దళాలు దాదాపు తూర్పు ఉక్రెయిన్ లోనే 21 వేలమంది వాగ్నార్‌సైనికులను హతమార్చాయి. మరో 80వేల మంది ఆగ్రూపు సైనికులు తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. వాగ్నార్ పిఎంసి భారీగా నష్టపోయిందని, రష్యాసైన్యం ప్రేరేపిత మూకగా మేం వారినిచూస్తామని, వారంతా ఖైదీలని వారిద్ద కోల్పోడానికి ఏమీలేదని అన్నారు. పుతిన్‌పై వాగ్నర్ బాస్ ప్రిగోజిన్ తిరుగుబాటుచేసిన వారంతర్వాత జెలెన్స్కీ చేసిన వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. మీకు ప్రాణభయం లేదా అన్న ప్రశ్నపై స్పందిస్తూ నిజం చెప్పాలంటే ప్రస్తుతపరిస్థితి ఇనాకంటే పుతిన్‌కే ఎక్కువ ప్రమాదకరంగా పరిణ మిస్తోంది. కేవలం రష్యాలోమాత్రమే నన్ను చంపాలనుకుం టున్నారు కానీ ప్రపంచం మొత్తం పుతిన్‌ను చంపాలనుకుంటు న్నదని జెజెలెన్స్కీ అన్నారు. ఇదిలా ఉంటే సుమారు 12రోజుల తర్వాత రష్యా మరోసారి ఉక్రెయిన్‌పై విరుచుకుపడింది. డ్రోన్లతో రాజధాని కీవ్‌పై దాడులుచేసినట్లు ఉక్రెయిన్ అధికా రులు ధృవీకరించారు. తమ ఎయిర్‌డిఫెన్స్ వ్యవస్థ వాటినికూల్చివేసిందని తెలిపారు.మరోసారి శతృవులు కీవ్‌పై దాడిచేసారు. ఈసారి ఎలాంటి ఆస్థినష్టం ప్రాణనష్టం లేదని కల్నల్ సెర్హీ పాప్కోవ్ టెలిగ్రామ్ ఛానెల్‌లో వెల్లడించారు. స్పెయిన్‌ప్రధాని పర్యటనలో ఈ దాడులుజరగడం గమనార్హం.



# ఫ్రాన్స్ సఫ్రాన్ సంస్థతో భారత్ ఒప్పందం

**పారిస్, జులై 2:** ఫ్రాన్స్ జాతీయ దినోత్సవం సందర్భంగా ఈనెల 14న ప్యారిస్ వెళుతున్న ప్రధాని మోడీ పర్యటనకు ముందే ఇరుదేశాలమధ్య కీలక ఒప్పందం జరిగింది. ఫ్రాన్స్ ప్రభుత్వ ఆహ్వానంపై ప్రధాని మోడీ విశిష్ట అతిథిగా ఈ వేడుకలకు హాజరవుతున్నారు. మోడీ అమెరికా పర్యటన సందర్భంగా ఎంతోకీలకమైన జెట్ ఇంజన్ ఒప్పందం కుదిరింది. ఆధునికయుద్ధ విమానాలకు గుండెకాయ వంటి జిఇ414 ఇంజన్లను ఇకపై భారత్‌లోనే తయారుచేసేందుకు అవసరమైన టెక్నాలజీని అమెరికా 100శాతం బదిలీచేస్తోంది. ఇపుడు భారత్ ఫ్రాన్స్‌మధ్య కుదిరిన ఒప్పందంకూడా అలాంటిదే. ఫ్రాన్స్‌కు చెందిన అగ్రగామిసంస్థ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజన్ తయారీసంస్థ సఫ్రాన్ భారత్ చేపడుతున్న అడ్వాన్స్‌డ్ మల్టీరోల్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టులో పాలుపంచుకోనుంది. ఈమేరకు సంయుక్తభాగస్వామ్యానికి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఆమోదం తెలిపారు. ప్రధాని మోడీ ఫ్రాన్స్ పర్యటనకు ముందే ఈఒప్పందం తెరపైకి వచ్చింది.ఇది కార్యరూపందాల్చితే 100కె కిలోల న్యూటన్‌ఇంజన్ పూర్తిగాభారత్‌లోనే తయారవుతుంది.దీనిపై కేంద్రప్రభుత్వ పరంగా ఎలాంటి అధికారిక ప్రకటన జారీ చేయలేదు.అంతా గోప్యంగానే ఉంచారు.

# మాసైన్యానికి శిక్షణ ఇవ్వండి

## ప్రిగోజిన్‌కు బెలారస్ అధ్యక్షుడు లుకాషెంకో పిలుపు



**మిన్స్క్(బెలారస్),జులై 2:** రష్యాలో తిరుగుబాటుచేసి తాజాగా బెలారస్‌లో తలదా చుకున్న వాగ్నార్‌ప్రైవేటు సైన్యానికి కొత్త టెండర్ లభించింది. తమ దేశ సైనికులకు వాగ్నార్ సైనికులు శిక్షణ ఇవ్వాలని బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకో సూచించారు.ఇటీవల బెలారస్ ఇండిపెండెంట్స్‌డే కార్యక్రమంలో లుకాషెంకో మాట్లాడుతూదురదృష్టవశాత్తూ వాగ్నార్ శిక్షకులు ఇక్కడలేరు. నేను ఇప్పటికీ వారికి ఒక సమాచారం చెప్పా. వారి శిక్షకులు వచ్చి మన సైన్యానికి శిక్షణ ఇస్తే స్వీకరిస్తామని చెప్పాను అని అన్నారు.ఈ సమాచారం బెలారస్ అధికారపత్రిక బెల్టాన్యూస్‌ఏజెన్సీ ప్రకటించింది.తాను వాగ్నార్ సభ్యులనుచూసి భయపడటంలేదని లుకాషెంకో అన్నారు. వారు తనకు చాలా రోజులనుంచి తెలుసన్నారు.ప్రపంచవ్యాప్తంగా సాధారణపరిస్థితులు నెలకొల్పేందుకు ఈబృందాలు పోరాడాయని అన్నారు. పశ్చిమదేశాలు మాత్రమే వీరిని ద్వేషిస్తాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా సైనిక రాజకీయ సంక్షోభం ఏర్పడుతోందని లుకాషెంకో ఆందోళన వ్యక్తం చేసారు. పశ్చిమదేశాలు చర్చల అవసరాన్ని గుర్తించడం లేదన్నారు.రష్యాలో తిరుగుబాటును విరమించిన తర్వాత వాగ్నార్ అధిపతి ప్రిగోజిన్ బెలారస్‌కువెళ్లారు.ఇకమిగిలిన వాగ్నార్‌దళ సభ్యులు రష్యాలో చేరడంకానీ, ఇళ్లకువెళ్లిపోవడంకానీలేదా బెలారస్‌లో తలదాచుకోవడం వంటి అవకాశాలు పొందారు.

# మేయర్ ఇంటిని దగ్ధం చేసిన నిరసనకారులు

## మేయర్, భార్య, కుటుంబసభ్యులకు గాయాలు

**పారిస్, జులై 2:** 17 ఏళ్ల నాహెల్ అనే యువకుడిని పోలీసులు కాల్చి చంపిన ఘటనతో ఫ్రాన్స్‌లో మొదలైన అల్లర్లు రానురానుహింసాకాండగా మారిపోయాయి. 1400 మంది ఆందోళనకారులను అరెస్టుచేసిన ప్రభుత్వం అణిచివేతకు ఏకంగా 45వేల మంది పోలీసులను నియమించింది. భాష్పవాయుగోళాలు, లాఠీఛార్జి వంటి ప్రయోగాలుచేపడుతున్నా నిరసనకారులు ఎక్కడా తగ్గడంలేదు. పలుచోట్ల హింసాత్మక ఘటనలు మళ్లీ కొనసాగుతున్నాయి. పారిస్ శివారులోని ఒక పట్టణ మేయర్ ఇంటిపై దాడికి పాల్పడ్డారు. మేయర్ కుటుంబం నిద్రిస్తున్న సమయంలో వారి ఇంట్లోకి ఒక మండుతున్న కారును పంపించి నిప్పంటించారు. ఈ ఘటనలో మేయర్‌తోపాటు ఆయన భార్య, కుమారుడు గాయాలపాలయ్యారు. స్పందించిన



మేయర్ ఆందోళనకారులది పిరికిపంద చర్య అన్నారు ఐదోరోజు కూడా ఫ్రాన్స్ ఆందోళనలతో అట్టుడుకుతోంది. పారిస్, మార్సెయిల్, లియాన్‌సహా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వేల సంఖ్యలో ఆందోళనకారులు వీధుల్లోకి వచ్చి విధ్వంసం సృష్టిస్తూనే ఉన్నారు. వీరిని అదుపుచేసేందుకు 45వేల మంది పోలీసులతోపాటు ఇతర సాయుధ సిబ్బందికూడా రంగంలోకి దిగారు. అయినా రెచ్చిపోయిన ఆందోళనకారులు పది షాపింగ్‌మాళ్లు, 200కిపైగాసూపర్‌మార్కెట్లు, 250 బ్యాంకు సేవా కేంద్రాలతోపాటు ఇతరషాపులు,వీధి విక్రయశాలలపైనా దాడులుచేసిలూటీ చేసారు. ఇప్పటివరకూ సుమారు రెండువేలమందిఆందోళనకారులను పోలీసులు అరెస్టు చేసారు.ఆదివారం ఉదయం ఒక్కరోజే 719 మందిని అరెస్టుచేసినట్లు ప్రకటించారు. 17ఏళ్ల నాహెల్ అనే యువకుడు ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగించాడన్న నేరాలతో అత్యంతరద్దీగా ఉన్న కూడలిలో పోలీసులు ఛేదించారు. అయినా తప్పించుకుని పోతున్నాడని ఆతనిపై అనుమానాలు వ్యక్తంచేసి అతడిని అదుపులోకి తీసుకుని హింసకు గురిచేయడంతో ఆతడు చనిపోయినట్లు నిరసనకారులు ఆగ్రహంతో ఊగిపోయారు. గడచిన పదిరోజులుగా ఫ్రాన్స్ మొత్తం అల్లర్లతో అట్టుడికిపోతోంది.

# హనుమాన్‌మందిర్, దర్గాల కూల్చివేత

## భజన్‌పురాచౌక్‌లో స్థానికుల ఆగ్రహం

**న్యూఢిల్లీ,జులై 2:** దేశరాజధాని నగరంలోని షహరాన్‌పురా ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. రహదారి మార్గంలో ఉన్న హనుమాన్ ఆలయం, ఒక ముస్లిం దర్గాను అధికారులు కూల్చివేసారు. భజన్‌పురా చౌక్‌లోఢిల్లీప్రజాపనుల విభాగం ఈ కూల్చివేతలు కొనసాగించింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పెద్దఎత్తున పోలీసులు, సిఆర్‌పిఎఫ్ సిబ్బందిని బందోబస్తుకు నియమించారు. షహరాన్‌పురా జాతీయ రహదారి విస్తరణచేసేందుకు నిర్ణయించిన అధికారులు అడ్డుగా ఉన్న హనుమాన్ ఆలయం దర్గాను కూల్చివేసారు. కూల్చివేత



కార్యక్రమం శాంతియుతంగా సాగుతున్నట్లు ఢిల్లీ నార్త్ ఈస్ట్ డిసిపి జోయ్ ఎన్ టిర్కీ తెలిపారు. హనుమంతుని ఆలయం, మసీదు కూల్చివేతకు ముందు మత పెద్దల కమిటీ అనుమతులు తీసుకు న్నామని అన్నారు. రెండింటినీ మతసామరస్యం తోనే అక్కడినుంచి తొలగించామన్నారు. అయితే స్థానికుల్లో కొంత ఉద్రిక్తత చోటుచేసుకోవడంతో భారీ ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేసామని డిసిపి వెల్లడించారు.

03-07Pg6exHMNWJQE:Layout 1 7/3/23 11:55 PM Page 1





ఊర చెరువు ఆధునీకరణ పనులు పరిశీలిస్తున్న ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను.

# ప్రముఖ పర్యాటక కేంద్రంగా జగ్గయ్యపేట

## ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జులై 2, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా, మేటి పట్టణంగా తీర్చిదిద్దుతున్నట్లు ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను ప్రకటించారు. జగ్గయ్యపేట పట్టణంలోని ఊర చెర్వు ఆధునీకరణ పనులను ఆదివారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదన్నారు. సిఎం జగన్మోహనరెడ్డి పాలనలో అభివృద్ధి-సంక్షేమం రెండు కళ్ళుగా ప్రగతిపథంలో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. రూ. 5కోట్లతో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ మాదిరిగా ఖమ్మంలోని లకారం పార్కువలె జగ్గయ్యపేట చెర్వును ఆధునీకరిస్తూ సుందరీకరణ పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, గ్రీనరీ, బోటు షికారు, విద్యుదీకరణ తదితర హంగులతో సుందరవనంగా మారుస్తున్నామన్నారు. జిల్లాలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా జగ్గయ్యపేట సుందరీకరణ పనులు జరుగుతున్నాయన్నారు. కాగా ఉదయభాను పర్యటనలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు పలువురు వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

# తాళపత్రాల్లోని జ్ఞానాన్ని భావితరాలకు అందించేందుకు కృషి: టిటిడి జెఇఒ సదాభార్గవి

**తిరుమల,జులై2 ప్రభాతవార్త ప్రతినిధి:** తాళపత్రాల్లో నిక్షిప్తంచేసిన జ్ఞానాన్ని భావితరాలకు అందించేందుకు టిటిడి విశేషంగా కృషిచేస్తోందని జెఈవో సదాభార్గవి తెలిపారు. ఎస్వీ వేదవిశ్వవిద్యాలయంలో రెండు రోజులుగా జరుగుతున్న మాన్‌స్క్రిప్ట్ జాతీయ సదస్సు ఆదివారం ముగిసింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ టిటిడి వద్దగల తాళపత్రాలను డిజిటైజ్ చేసి అందరికీ అందుబాటులో ఉంచేదుకు ఏడాది క్రితం మాన్‌స్క్రిప్ట్ ప్రాజెక్టును ప్రారంభించారని వివరించారు. అనంతరం వేదసురభి అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదా మూర్తి, తాళపత్రాల దాత రాజేంద్రప్రసాద్ దయామా, ఆచార్యపివి వాసుదేవ, ప్రాజెక్టు ప్రత్యేకాధికారి విజయలక్ష్మి, వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య రాధేశ్యామ్,తాళపత్రాల పరిశోధకులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీకి జై కొట్టిన ప్రజలు

## ఘన విజయం సాధించనుందని సర్వేలు వెల్లడి: ఎంపీ విజయసాయిరెడ్డి



**విశాఖపట్నం, జులై 2, ప్రభాతవార్త:** జాతీయస్థాయి ప్రముఖ మీడియా సంస్థ టైమ్స్ నౌ- నవభారత్ నిర్వహించిన సర్వేలో రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే వైఎస్ఆర్సీపీ ఘన విజయం సాధించడం ఖాయమని సర్వేలో వెల్లడైందని రాజ్యసభసభ్యులు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి చెప్పారు. పలు అంశాలపై ఆయన ఆదివారం సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్ సీపీకి ప్రజలు జై కొట్టారని, 51% ఓట్లతో 24 నుంచి 25 లోక్‌సభ స్థానాలు పార్టీ గెలుపొందనుందని ఈ సర్వే వెల్లడించిందని చెప్పారు. ఈ ఎన్నికల్లో టిడిపి ఓటమి ఖాయమని, టీడీపీ కేవలం 36% ఓట్లకే పరిమితం కానుందనన్నారు. ఉద్యమంగా సాగుతున్న జగనన్న సురక్షఅర్హులు ఏ ఒక్కరూ మిగిలిపోకుండా ప్రభుత్వ సేవలు అందించడమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమం సాగుతుందని చెప్పారు. రాష్ట్రంలో 1,305 సచివాలయాల వద్ద శనివారం నుంచి జగనన్న సురక్షా క్యాంపులకు శ్రీకారం చుట్టారని, ఈ కార్యక్రమం ఈనెల 31 వరకు జరగనుందని తెలిపారు. తొలి రోజే 3.69 లక్షలకు పైగా వినతులు పరిష్కారం అయ్యాయని వెల్లడించారు. వర్షాకాల సంక్రమించే వ్యాధులతో అప్రవత్తంగా ఉండాలి వర్షాకాలంలో సంక్రమించే వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని ఆయన చెప్పారు. వర్షాకాలం ప్రారంభమయ్యే కొద్దీ మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, బ్లాక్ జార్, జపనీస్ ఎన్‌సేఫాలైటిస్ వంటి వెక్టార్ ద్వారా సంక్రమించే వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు తమ ఇళ్లలో, చుట్టు పక్కల ప్రాంతాల్లో ఈగలు, దోమలు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ వ్యాధులను నయం చేయడానికి నివారణ ఉత్తమ మార్గమని ప్రజలకు ఆయన సూచించారు.

## సర్పంచ్‌ల సంతకం లేకుండా దారి మళ్లించిన

# రూ. 8660కోట్ల పై పంచాయితీ రాజ్ కమిషనర్ సమాధానం చెప్పాలి

## ఎపి పంచాయితీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య

**తిరుపతి కలెక్టరేట్, జులై 2, ప్రభాతవార్త:** సర్పంచుల సంతకం లేకుండా దారి మళ్లించిన రూ. 8660 కోట్ల పై పంచాయితీ రాజ్ కమిషనర్ సమాధానం విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై ఒకటో తారీఖున ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఎ. సూర్యకుమారి 2022 - 2023 సంవత్సరానికి 15వ ఆర్థిక సంఘం నిధులు 2010 కోట్ల రూపాయిలకు గాను 988 కోట్ల రూపాయిలు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందని వాటిని త్వరలో సర్పంచుల పిఎఫ్ఎంఎస్ ఖాతాలో జమ చేస్తామని, రెండవ విడత నిధులకు ప్రతిపాదనలు పంపుతామని కమిషనర్ లిఖిత పూర్వక సమాధానం విడుదల చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. 2022 - 2023వ ఆర్థిక సంవత్సరం పూర్తయి కూడా నాలుగు నెలలు పూర్తయింది. రెండు సంవత్సరాల క్రితం పంపాల్సినటువంటి ప్రతిపాదనలు ఇప్పుడు పంపడం అంటే రాష్ట్ర అభివృద్ధి పైన, గ్రామాల ప్రజల పట్ల సర్పంచుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి అభిప్రాయం ఉందో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు. సర్పంచుల సంతకం లేకుండా 8660 కోట్ల రూపాయిలు రాష్ట్ర ప్రభుత్వం దొంగలించి దారి మళ్లించిన నిధులను వెంటనే మా సర్పంచుల పిఎఫ్ఎంఎస్ ఖాతా నందు జమ చేయాలన్నారు. గత ఆర్థిక సంవత్సరం 2022 - 2023కు గాను రావాల్సినటువంటి 15వ ఆర్థిక సంఘం నిధులు 2010 కోట్లు వెంటనే సర్పంచుల పిఎఫ్ఎంఎస్ ఖాతాలో జమ చేయాలన్నారు. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం 2023 - 24 సంవత్సరానికి గాను 15వ ఆర్థిక సంఘం నిధులు 2020 కోట్ల రూపాయిలు వెంటనే సర్పంచుల పిఎఫ్ఎంఎస్ ఖాతాలో జమ చేయాలన్నారు. మొత్తం రాష్ట్ర ప్రభుత్వం దొంగలించి దారి మళ్లించిన 8660 కోట్లు 2022 - 23 ఆర్థిక సంవత్సరం రావాల్సిన నిధులు 2010 కోట్లు, 2023 - 24 ఆర్థిక సంవత్సరం రావాల్సినటువంటి నిధులు 2020 కోట్లు మొత్తం ఇప్పటి వరకు ఆర్థిక సంఘం ద్వారా సర్పంచులకు హక్కుగా రావాల్సిన 12690 కోట్ల రూపాయిలు సర్పంచుల ఖాతాలో జమ చేసేంత వరకు రాజీలేని పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. భవిష్యత్ ఆందోళన కార్యక్రమాల కార్యాచరణకు త్వరలో రాష్ట్ర కార్యవర్గం సమావేశమై భవిష్యత్ ఆందోళన కార్యక్రమాలను రూపొందిస్తుందని తెలియజేస్తున్నామన్నారు.

# శ్రీకాళహస్తిలో దుర్యోధన, దుశ్శాసన వధ

## ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శనలు



దుర్యోధన,దుశ్శాసన వధ దృశ్యం

**శ్రీకాళహస్తి, జులై 2 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధమైన ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్యోధన, దుశ్శాసన వధ కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నేటి తరానికి భారత,భాగవతం, ఇతిహాసాలంటే ఏమిటో తెలియని ఆయోమయ పరిస్థితి చోటు చేసుకుంది. ఈ తరుణంలో ప్రతి ఏటా శ్రీకాళహస్తీశ్వరాలయం నిర్వహించే ధర్మరాజుల స్వామి తిరునాళ్ళ సందర్భంగా భారతం అంటే ఏమిటి? సారాంశం ఏమిటి? ఎందుకు యుద్ధాలు చేశారనే అంశాన్ని కళ్ళకు కట్టినట్లు వివరించే రంగస్థల నాటక బృందాలతో ప్రదర్శిస్తున్నారు. దాంతో కొంత వరకు అయినా భారతం గురించి యువతకు అవగాహన రావటానికి ఎంతో దోహద పడుతుంది. సత్యం, న్యాయమే ఎప్పటికి గెలుస్తుందనే సారాంశాన్ని భారతం బోధిస్తుంది. ధర్మాన్ని ఆచరించే వారికి ఎన్ని కష్టాలు, నష్టాలు ఎదురైనా అవమానాల్ని ఎదుర్కొన్నా చివరకు విజయం వారిదే అనే విషయాన్ని చక్కగా అవగాహన కల్పించేందుకు దోహద పడుతుంది.

**ఆకట్టుకున్న దుర్యోధన దుశ్శాసన వధ:** భారత పఠనంలో ఆదివారం చివరి ఘట్టాలు దుర్యోధన దుశ్శాసన వధ వచ్చింది. ఈ కార్యక్రమాల్ని తిలకించుటకు చుట్టుపక్కల నుంచే కాకుండా ఆదివారం కావటంతో పట్టణానికి చెందిన వేలాది మంది భక్తులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు. దాంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిట కిట లాడింది. ఆలయ ఆవరణలోని ఓ మూల దుర్యోధనుడు, దుశ్శాసనుని మట్టివిగ్రహాల్ని ఏర్పాటు చేశారు. నాడు భారత యుద్ధంలో దుర్యోధనుడు నీటి మడుగులో దాక్కోటం, ఆతన్ని బయటకు రప్పించుటకు భీముడు ప్రయత్నించటం గదా యుద్ధంలో శ్రీకృష్ణుడు గడ్డిపరకను చీల్చి అటుఇటు వేయటం లాంటి సన్నివేశాల్ని ఎంతో చక్కగా ప్రదర్శించి భక్తుల మన్ననల్ని అందుకున్నారు. ప్రదర్శనలో కళాకారులు నాడు భీముడు, దుర్యోధనుడు ఎలా యుద్ధం చేశారో ఏమో కాని ఆదివారం సాక్షాత్తు భారతంలో వారి యుద్ధం ఇలా జరిగిందా అనే విధంగా ప్రదర్శించారు. పాటలే అర్థం కాని నేడు కళాకారులు గ్రామీణ భాషలో రాగం రూపంలో ఆలపించటం ఆకట్టుకుంది. తమ్ముళ్ళుందరూ యుద్ధంలో మరణించగా ఏమి చేతును అని దుర్యోధనుడు మానసిక వేదనకు గురైన దృశ్యాల్ని చక్కగా ప్రదర్శించారు. దుర్యోధన,దుశ్శాసనుని చంపిన భీముడు ద్రౌపదీదేవి శపథం నేరవేర్చుటకు వారి రక్తంతో ఆమె సిగముడివేసే సన్నివేశాల్ని ఆకట్టుకునేటట్లు ప్రదర్శించారు. దుర్యోధనుని చంపిన తరువాత మట్టివిగ్రహాల్ని భక్తులు తొక్కి ఆ మట్టిని చల్లటం జరిగింది. కార్యక్రమాల్ని ఆలయ కార్యనిర్వహణాధికారి కె వి సాగర్‌బాబు ఆదేశాలతో ఆలయ సిబ్బంది పూజలు ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఆద్యంతం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వారి సహచరులు ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నారు. వచ్చిన భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ డెప్యూటీ ఇఒ వెంకటసుబ్బయ్య, ఎఇఒ లోకేష్ రెడ్డి, అధికారులు శానిటరీ ఇన్స్పెక్టర్ రఘునాధ్‌రెడ్డి, ఆలయ ఇన్‌చార్జి వెంకటస్వామి, ఉత్సవాల ఇన్‌చార్జి దుర్గా ప్రసాద్, వేదపండితుడు అర్ధగిరి పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న ద్రౌపదీ అమ్మవారి అలంకారం:** ఆదివారం భారతంలో దుర్యోధన దుశ్శాసన వధ ఘట్టాలు రాగా ద్రౌపదీ అమ్మవారిని చక్కగా ముస్తాబు చేసి సిగ విరబోసుకొని అలంకరించారు. ఆలయ పూజారి దయానందం, పురుషోత్తం చక్కగా అమ్మవారిని అలంకరించారు. ఆలయంలో ప్రదక్షిణలు జరిపిన తరువాత ఆవరణలోకి చేర్చారు. ఏర్పాట్లను ఆలయ నిర్వాహకులు, ఉత్సవాల పర్యవేక్షకులు, ఇఇ నూకరత్నం, ఇన్‌చార్జి వెంకటస్వామి, లోకేష్‌రెడ్డి వారి సిబ్బంది పర్యవేక్షించారు.

**తండోపతంగాలుగా భక్త జనం:** శ్రీకాళహస్తిలో జరిగే ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో చివరి రోజు ఉదయం నుంచి ఆలయం వద్ద భక్తుల సందడి చోటు చేసుకుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చారు. దాంతో ఎటు చూసినా ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది. మజిలి దుకాణాలు, రంగుల రాట్నాలు కనువిందు చేశాయి.

# నేటితో శాకాంబరి ఉత్సవాలు ముగింపు

## నేడు పౌర్ణమి గిరి ప్రదక్షిణ, బంగారు బోనాలతో తెలంగాణ బోనాల మహంకాళి ఉమ్మడి ఆలయాల కమిటీ, భక్తులకు ఉచిత చెప్పుల స్టాండ్ ప్రారంభం



అమ్మవారికి ఆషాడం సారె అందిస్తున్న బ్రామ్మణ కార్పొరేషన్ కమిటీ సభ్యులు, ప్లానింగ్ కమిషన్ చైర్మన్ బృందం, ఆశీర్వచన మండపంలో మహంకాళి బోనాల ఉమ్మడి ఆలయాల కమిటీ బంగారు బోనాలు స్వీకరిస్తున్న ఆలయ ఇఒ

**ఇంద్రకీలాద్రి, జులై 2, ప్రభాతవార్త :**శ్రీదుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో ఆషాఢ మాస శాకాంబరి ఉత్సవాలు రెండవ రోజైన ఆదివారం ఉదయం 8.00గంటలకు సప్తశతీ పారాయణం, మహావిద్యా పారాయణం మరియు హోమాలు, సాయంత్రం 5 గంటలకు మూలమంత్ర హవనాలు, మండప పూజ, హారతి, మంత్రపుష్పము, ప్రసాద వితరణ గావించారు. సోమవారం ఉదయం 8 గంటలకు సప్తశతీ పారాయణ, మహావిద్యా పారాయణ మరియు హోమాలు, శాంతి పౌష్టిక హోమాలు, మండప పూజ అనంతరం ఉదయం 10 గంటలకు మహా పూర్ణాహుతి, కలశోద్వాసన, మార్జనము, ప్రసాద వితరణతో శాకాంబరి ఉత్సవ పరిపూర్తి అవుతుందని, ఈ మూడు రోజులు భక్తులకు శాఖములతో చేయబడిన ప్రత్యేక కదంబ ప్రసాద వితరణ జరుగుతుందని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలియచేశారు. అలాగే ఆదివారం లోకరక్షణార్థం ఆలయ వేద పండితులు అరుణం, సౌరం మంత్ర యంత్ర పూర్వక పారాయణలతో, సూర్య నమస్కారములతో సూర్యభగవానుని ఆరాదించి, భక్తులకు గోధుమ పాయసం ప్రసాదంగా అందచేశారు. **పౌర్ణమి గిరి ప్రదక్షిణ :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానము పౌర్ణమి సందర్భంగా శ్రీ దుర్గామల్లేశ్వరులు వెలసిన ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ ఉదయం 5 గంటల 55 నిముషాలకు ప్రారంభమై కుమ్మరిపాలెం, నాలుగు స్తంబాల సెంటర్, కబేళా సెంటర్, మిల్క్ ఫ్యాక్టరీ, చిట్టి నగర్, శ్రీనివాస మహల్, బ్రాహ్మణవీధు'ల మీదుగా శ్రీ అమ్మవారి ఆలయానికి గిరి ప్రదక్షిణ చేయుటకు ఏర్పాట్లు చేసినట్లు, ఈ గిరి ప్రదక్షిణలో భక్తులెల్లరూ విరివిగా పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకుపాత్రులయ్యేఅవకాశమును వినియోగించుకోవలసినదిగా ఈవో తెలిపారు.

**ఆషాడమాస పవిత్ర సారె :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో అమ్మవారికి ఆషాడమాస పవిత్ర సారె సమర్పించుటకు ఆదివారం ఆల్ ఇండియా బ్రాహణ ఫెడరేషన్ మరియు కృష్ణాజిల్లా బ్రాహ్మణ సంఘం మరియు రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, 35వ డివిజన్ కార్పోరేటర్ శర్వాణి మూర్తి సారె సమర్పణకు రాగా ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ వేద పండితుల వేదాశీర్వచనాల నడుమ ఆలయ మర్యాదలతో స్వాగతించి అమ్మవారి సారె సమర్పణలో పూజలు నిర్వహించారు, వీరికి స్వామి అమ్మవార్ల దర్శనానంతరం ప్రసాదము, శేష వస్త్రము, చిత్రపటము అందచేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు నంబూరి రవి, ఇండియా బ్రాహ్మణ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ద్రోణంరాజు రవికుమార్, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త పుల్లేటికుర్తి కామేశ్వరరావు తదితర బృందం పాల్గొన్నారు. తెలంగాణ బోనాల మహంకాళి ఉమ్మడి ఆలయాల కమిటీ వారు బంగారు బోనాలు తలపై వుంచుకొని 500 మంది పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు.

**అమ్మవారి సేవలో ప్రముఖులు :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి రాగా ఆలయ మర్యాదలతో ఈవో దర్భముళ్ల భ్రమరాంబ స్వాగతించి, అమ్మవారి దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రం అందచేశారు. వీరితో పాటు కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు నంబూరి రవి, దేవిశెట్టి బాలకృష్ణ'లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో ఫుల్ జోష్

- ఇప్పటికే రైతు, యూత్ డిక్లరేషన్‌లు
- ఖమ్మం సభలో వృద్ధులు, వితంతువులకు నెలకు రూ.4,000 పెన్షన్ ప్రకటించిన రాహుల్
- బహిరంగ సభతో నేతల్లో పెరిగిన నూతనోత్సాహం
- కాంగ్రెస్‌లోకి మళ్లీ వలసలు మొదలు?



ఆదివారం జరిగిన ఖమ్మం సభలో వేదికపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, గద్దర్

**హైదరాబాద్, జులై 2, ప్రభాతవార్త:** కాంగ్రెస్ నేతల్లో ఉత్సాహం పెరిగింది. ఖమ్మంలో నిర్వహించిన భారీ బహిరంగ సభ తరువాత అధికారంలోకి వచ్చేది తామే అన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు. ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఆలోచనలు మొదలయ్యాయి. ఇప్పటికే పలువురు నేతలు కాంగ్రెస్ నేతలతో టచ్ ఉన్నారన్న ఊహాగానాలు వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఖమ్మం బహిరంగ సభ మరింత ఊతం కానుంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టిన తరువాత ఖమ్మంలో నిర్వహించిన బహిరంగ సభకు హాజరు అయ్యారు. ఈ సభలో రాహుల్‌గాంధీ ప్రసంగం, హామీలు నేతలతో పాటు కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ప్రధానంగా ఖమ్మం సభను కాంగ్రెస్ నేతలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించి విజయవంతంగా నిర్వహించారు. గత నెలలో బిజెపి ఆధ్వర్యంలో ఖమ్మంలో సభ నిర్వహించాలని నిర్ణయించారు. కానీ సభను రద్దు చేసుకున్నారు. జూన్ 15వ తేదిన బిజెపి ఖమ్మంలో భారీ సభకు ప్లాన్ చేసింది. ఈ సభకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరు అవుతారని నేతలు ప్రకటించారు. ఖమ్మంలో సత్తా చాటలని ఏర్పాట్లు చేశారు. పలు కారణాల దృష్ట్యా సభను రద్దు చేసుకున్నారు. ఆ తరువాత అక్కడ సభ నిర్వహించేందుకు బిజెపి ఆలోచన చేయలేదు. ఇదే అదనుగా భావించిన కాంగ్రెస్ సభ నిర్వహించి విజయవంతం అయింది. ఆదివారం కాంగ్రెస్ నిర్వహించిన సభ విజయవంతం కావడంతో ఇతర పార్టీల నేతల్లో గుబులు మొదలైంది. ఇంటి పోరుతో సతమతం బిజెపికి ఖమ్మ సభ తలనొప్పిగా మారింది. తాము నిర్వహిస్తే బాగుండేది అన్న ఆలోచనల నేతలు అంటున్నారు. ఖమ్మంలో కాంగ్రెస్ సభ విజయవంతంగా నిర్వహించారు. ఖమ్మంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు ఊహించిన దానికంటే జనం వచ్చారు. దీంతో కాంగ్రెస్ నేతల్లో ఉత్సాహం రెట్టింపు అయింది. రానున్నది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వమే అన్న ధీమాకు నాంది పలికింది. వచ్చేది తమ ప్రభుత్వమేనని దీనికి ఈ సభ ఉదాహరణ అంటూ కాంగ్రెస్ నేతలు వ్యాఖ్యానించుకోవడం కనిపించింది.

ఇప్పటికే రాహుల్‌గాంధీ వరంగల్ సభలో రైతు డిక్లరేషన్‌ను ప్రకటించారు. తాము అధికారంలోకి వస్తే రైతులకు భరోసా ఇస్తామంటూ పేర్కొంటూ డిక్లరేషన్‌ను వెల్లడించారు. రైతులకు మద్దతు ధర, పోడు భూములు తదితర వాటి విషయంలో రైతులకు మద్దతు ఇస్తామని రాహుల్‌గాంధీ ప్రకటించారు. రైతు డిక్లరేషన్ తరువాత మరో అగ్రనేత ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్‌ను ప్రకటించారు. యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి తదితర వాటి విషయంలో స్పష్టమైన హామి ఇచ్చారు. తాజాగా రాహుల్‌గాంధీ ఖమ్మం సభలో వృద్ధులు, వితంతువులకు నెలకు రూ. 4000 పెన్షన్ ప్రకటించారు. ఒక్కొక్క హామి ఇస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు దగ్గరవుతుందని చెప్పొచ్చు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తీవ్ర స్థాయిలోనే కసరత్తు చేస్తున్నారనే చెప్పచ్చు. నేతల మధ్య సయోధ్య కుదర్చడంతో పాటు గట్టిగా వార్నింగ్ సైతం ఇస్తున్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర పూర్తయిన తరువాత టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేపట్టారు. తాజాగా సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క సైతం పాదయాత్రలు చేపట్టారు. వరంగల్ సభ, భారత్ జోడో యాత్ర, ఖమ్మం సభకు రాహుల్‌గాంధీ హాజరయ్యారు. నేతల్లో ఉత్సహాన్ని నింపుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే నేతల మధ్య సయోధ్య ఉంటే సాధ్యమన్న వాదన వినిపిస్తుంది. అయితే నేతలు బహిరంగ విమర్శలు మానుకుంటే మంచిదని కార్యకర్తలు అంటున్నారు. అంతేకాకుండా పార్టీలో ఉన్న ప్రాధాన్యత ఇవ్వాలని, ఉత్సాహం నింపాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు ప్రకటించిన రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, వృద్ధులు, వితంతువులకు సంబంధించి నెలకు రూ. 4000 పెన్షన్‌లను క్షేత్రస్థాయిలోకి తీసుకుని వెళ్లే కాంగ్రెస్ పార్టీకి మరింత మైలేజ్ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**పలువురు నేతలకు రాహుల్ షాక్**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పలువురు సీనియర్‌లకు షాక్ ఇచ్చారు. రాష్ట్రంలో పొత్తులపై స్పష్టత ఇచ్చారు. టిఆర్ఎస్‌తో పొత్తు ఉండబోదని స్పష్టం చేశారు. విపక్షాల సమావేశాలకు టిఆర్ఎస్ వస్తే తాము హాజరు అయ్యేది లేదని చెప్పామన్నారు. తాజాగా ఖమ్మం బహిరంగ సభలో టిఆర్ఎస్‌తో పొత్తు ఉండబోదని స్పష్టత ఇచ్చారు. గతంలో పలువురు నేతలు టిఆర్ఎస్‌తో పొత్తు ఉంటుందంటూ పలు రకాలుగా సంకేతాలు ఇచ్చారు. అదే సమయంలో రేవంత్‌రెడ్డి పొత్తు ఉండదని ప్రకటించిన నేపథ్యంలో పలువురు నేతల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. తాజాగా రాహుల్‌గాంధీ ప్రకటన నేతలకు షాక్ ఇచ్చింది. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఒంటరిగానే పోటీ చేయనుందన్న పరోక్ష సంకేతాలను రాహుల్‌గాంధీ ఇచ్చారు.

# వివేకా హత్య కేసులో కీలక పరిణామం

## సుప్రీంకోర్టును ఆశ్రయించిన దస్తగిరి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 1:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అప్రూవర్‌గా మారిన మాజీ డ్రైవర్ దస్తగిరి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన ఆర్థిక స్తోమత అంతంత మాత్రమేనని, అందుకే తన న్యాయ సహాయం అందించాలని సుప్రీంకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీకి విజ్ఞాపన పంపాడు. వివేకా హత్య కేసులో తనను బాధితుడిగా పరిగణించాలంటూ ఆయన పిఏ కృష్ణారెడ్డి సుప్రీంకోర్టులో పిటీషన్ వేసిన సంగతి తెలిసిందే.

వివేకా హత్యపై మొదట ఫిర్యాదు చేసింది తానే గనుక బాధితుడిగా చూడాలని కోరారు. కానీ కృష్ణారెడ్డి అభ్యర్థనను వివేకా కుమార్తె సునీత వ్యతిరేకించారు. అదే సమయంలో సిబిఐకి.అప్రూవర్‌గా మారిన దస్తగిరికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసుల నేపథ్యంలోనే దస్తగిరి స్పందిస్తూ తనకు న్యాయ సహాయం అందించాలని అర్థించాడు. సుప్రీంకోర్టులో తన తరఫున న్యాయవాదిని నియమించుకునేంత ఆర్థిక స్తోమత తనకు లేదని దస్తగిరి తెలిపాడు.

అందుకే తనకు న్యాయ సహాయం కల్పించాలని అత్యున్నతి న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశాడు. మరోవైపు దస్తగిరి అప్రూవర్‌గా మారటాన్ని వివేకా హత్య కేసులో నిందితుడు శివశంకర్‌రెడ్డి సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ ఎం.ఆర్.షా ధర్మాసనం... ఈ పిటీషన్‌ను డిస్మిస్ చేసింది. నిందితులకు ఇలాంటివి కోరే హక్కు లేదని స్పష్టం చేసింది.

# లారీ ఢీకొని ఇద్దరు యువకులు దుర్మరణం

**షాద్‌నగర్, జులై 2, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పరిధిలోని పరిగిలోని ఎలికట్ట గ్రామ శివారులో లారీఢీకొని ఇద్దరు యువకులు మృత్యువాత పడ్డారు. స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం.. ఫరూఖ్‌నగర్ మండలం మాల్ ఎలికట్ట గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు, షాద్‌నగర్‌కు చెందిన మరో యువకుడు ముగ్గురు బైక్‌పై వెళుతూ పరిగి రోడ్డులో యూటర్న్ తీసుకుం టుండగా లారీ ఢీకొట్టింది. ఎలికట్టకు చెందిన రాజు (16) ఘటనాస్థలంలోనే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఎలికట్టకు చెందిన మరో యువకుడు మధు(19) మృతి చెందాడు. మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదం జరిగిన సమాచారాన్ని తెలుసుకున్న షాద్‌నగర్ సీఐ ప్రతాప్ లింగం, ఎస్సై విజయ్, పోలీస్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని పరిశీలించారు.

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
26
వార్త
సోమవారం, 3 జూలై 2023


# వైఎస్ఆర్ సీపీకి జై కొట్టిన ఏపీ ప్రజలు

## జగన్ పార్టీ ఘన విజయం సాధించనుందని సర్వేలు వెల్లడి

### ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, జూలై 2, ప్రభాతవార్త

జాతీయస్థాయి ప్రముఖ మీడియా సంస్థ టైమ్స్ నౌ-నవభారత్ నిర్వహించిన సర్వేలో రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే వైఎస్ఆర్సీపీ ఘన విజయం సాధించడం ఖాయమని సర్వేలో వెల్లడైందని రాజ్యసభ సభ్యులు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి చెప్పారు. పలు అంశాలపై ఆయన ఆదివారం సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్ సీపీకి ప్రజలు జై కొట్టారని, 51% ఓట్లతో 24 నుంచి మిగతా 11లో



మాజీ మంత్రి, విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదివారం శ్రీ వరాహలక్ష్మీనరసింహ స్వామి వారి గిరిప్రదక్షిణ సందర్భంగా ఎంవిపి కాలనీలో గల అల్వార్ దాస్ పబ్లిక్ స్కూల్ వద్ద హెల్పింగ్ హాండ్స్ సేవాసంస్థ ఆధ్వర్యంలో గిరిప్రదక్షిణ చేయుచున్న భక్తులకు సంస్థ వారు ఏర్పాటు చేసిన బిస్కెట్లు, పానీయాలు పంపిణీ చేశారు. (విశాఖపట్నం-ప్రభాతవార్త)



గిరిప్రదక్షిణ పురస్కరించుకొని ప్రదక్షిణ చేయు భక్తులకు నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణయాదవ్ పాల్గొని భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీస్వామివారి కృప భక్తులకు తమకు అన్ని విధాలుగా కాపాడాలని కోరుకున్నారు. (విశాఖపట్నం-ప్రభాతవార్త)

# అడుగులో అడుగేస్తూ ... ఓం నమో నరసింహాయ అంటూ నామస్మరణ చేస్తూ గిరి ప్రదక్షిణ

- తెల్లవారుజామున నుంచే ప్రారంభం కిక్కిరిసిన రహదారులు - అడుగడుగునా సౌకర్యాలు
- జిల్లాకలెక్టర్ డాక్టర్ మల్లిఖార్జున, పోలీస్ కమిషనర్ త్రివిక్రమ్ వర్మ ఆదేశాల మేరకు సేవలు భేష్











11లో

# బొడ్డేడ ప్రసాద్‌కు ఘన స్వాగతం

-ప్రసాద్‌ను అభినందించిన మంత్రి అమర్నాథ్ -కార్యకర్తలలో పెల్లుబికిన నూతనోత్సాహం - వేలాదిమందితో బైక్ ర్యాలీ
- ర్యాలీలో పాల్గొన్న పార్టీ పెద్దలు నాయకులు, కార్యకర్తలు





11లో

## గిరిప్రదక్షిణ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్న కలెక్టర్, కమిషనర్



11లో





శ్రీవరహానృసింహ స్వామి గిరిప్రదక్షిణ సందర్భంగా హెచ్‌బి కాలనీ దరి రోడ్డు పై సి.ఎం.ఆర్ అధినేత మావూరి వెంకటరమణ ఆధ్వర్యంలో గిరిప్రదక్షిణలోని భక్తులకు భారీఎత్తున సేమియా, ప్రసాదం, మజ్జిగ వితరణ ప్రసాద పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఎంఆర్ ప్రతినిధి మాడా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. (విశాఖపట్నం-ప్రభాతవార్త)

## భక్తులకు పులిహోర, మజ్జిగ పంపిణీ చేసిన మేయర్

# గిరిప్రదక్షిణలో సొంత నిధులతో సేవ



11లో

# ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

## గురుపౌర్ణమి వేడుకల్లో ఆడారి



11లో

# ఘనంగా స్వాతి ప్రమోటర్స్ 17వ వార్షికోత్సవం

## వైభవంగా చైర్మన్ స్వాతి కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

11లో

# గిరిప్రదక్షిణ భక్తులకు స్వామివారి ఆశీస్సులు కోరుకున్న కాయల





విశాఖపట్నం, జూలై 2, ప్రభాతవార్త

సింహాద్రి అప్పన్న గిరి ప్రదక్షిణ కోటి జన్మల పుణ్యఫలం అని గిరి తిరుగుతున్న భక్తులకు శ్రీవరహానృసింహస్వామి దివ్యఆశీస్సులు ఉండాలని భక్తులను ఆ స్వామి సర్వదా కాపాడాలని కోరుకుంటూ వున్నామని కెవిఆర్ మేనేజింగ్ పార్టనర్ కాయల సూరారెడ్డి, కెవిఆర్ కుటుంబ సభ్యులు 14, 24, 25 వార్డుల మండల ఇంచార్జిలు కర్రి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





ఈస్ట్ పాయింట్ షిర్డీసాయి మందిరంలో సోమవారం గురుపౌర్ణమి సందర్భంగా ఆదివారం సాయిబాబా ఆలయాన్ని విశేషంగా అలంకరించారు. వివిధ రకాల పూలతోను పండ్లతోను విశేషంగా గుడిని తయారుచేసి భక్తుల దర్శనార్థం శ్రీ స్వామివారికి అభిషేకాలు నిర్వహించడానికి ఏర్పాట్లు గావించారు. (విశాఖపట్నం-ప్రభాతవార్త)

# మద్యం సేవించి.. మితిమీరిన వేగంతో...!







- తెలుగు తల్లి ఫ్లైఓవర్‌పై బీభత్సం - రెండుకు చేరిన మృతుల సంఖ్య - బైకులను ఢీకొన్న సఫారీ వాహనం
- బ్రిడ్జిపై నుంచి కిందకు పడిపోయిన వ్యక్తి - చికిత్స పొందుతున్న మూడో వ్యక్తి పరిస్థితి విషమం

11లో



## వైసిపి నూతన జిల్లాఅధ్యక్షులు ప్రసాద్‌కు స్వాగతం పలికేందుకు వెళ్ళిన పేట వైసిపి నాయకులు

పాయకరావుపేట, జూలై 2 ప్రభాతవార్త



అనకాపల్లిజిల్లా వైసిపి నూతన అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్‌కు స్వాగతం పలికేందుకు ఆదివారం పాయకరావుపేటనుండి జిల్లావ్యవసాయసలహామండలి చైర్మన్ చిక్కాల రామారావు ఆధ్వర్యంలో వైసిపినాయకులు కార్ ర్యాలీగా అనకాపల్లి బయలుదేరి వెళ్లారు. ఈసందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ మంచి నాయకత్వలక్షణాలు ఉన్న బొడ్డేడ ప్రసాద్‌ను అనకాపల్లిజిల్లా అధ్యక్షపదవి ఇవ్వడం ఆనందాయకంగా తెలిపారు. ఆయన పార్టీ అభివృద్ధికి ఎంతో కృషిచేస్తారన్న నమ్మకం ఉందన్నారు. ఆయన అడుగు జాడల్లో నడుచుకుంటూ పార్టీని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో వైసిపినాయకులు వంగలపూడిరాము, వడలాసోమన్నదొర, రాజేష్‌ఖన్నా, నరసింహమూర్తి పలువురు వైసిపినాయకులు పాల్గొన్నారు.

## మాలమహానాడు అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా గారా విజయబాబు ఏకగ్రీవంగా ఎంపిక పట్ల వడ్లమూరి కృష్ణస్వరూప్ అభినందనలతో సన్మానం

పాయకరావుపేట, జూలై 2 ప్రభాతవార్త



మాలమహానాడు అనకాపల్లి జిల్లాఅధ్యక్షులుగా పాయకరావుపేటకు చెందిన గారావిజయబాబును ఏకగ్రీవంగా ఎంపికచేసారు. రాంబిల్లిమండలం కొత్తూరులోని జెనికల్ లా ఛాంబర్ వద్ద రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంటు జెసిరామకృష్ణ అధ్వర్యంలో జరిగిన జిల్లాకమిటీ సమావేశంలో జిల్లాశాఖ అధ్యక్షులుగా పాయకరావుపేట పట్టణానకు చెందిన గారావిజయబాబు ఎన్నిక కావడంతో ఆదివారం సాయం త్రం పాయకరావుపేట అంబేద్కర్ పరివర్తనా నిలయం వద్ద దళితబహుజనపార్టీ జాతీయఅధ్యక్షులు వడ్లమూరికృష్ణస్వరూప్ సన్మానంచేసి అభినందించారు. ఈసందర్భంగా కృష్ణస్వరూప్ మాట్లాడుతూ మాలల హక్కులకోసం పోరాటం చేస్తున్న నాయకుల పక్షాన పార్టీతరుపున మద్దతు ఉంటుందని తెలిపారు. దోపిడీకులాల మనువాద దోపిడీ పార్టీలకు రాజకీయప్రత్యామ్నాయంగా మాలలు ఎదగాలని కృష్ణస్వరూప్ పిలుపుఇచ్చారు.

## బీదలకు బిర్యానీ అందజేత

పాయకరావుపేట, జూలై 2 ప్రభాతవార్త



పాయకరావుపేటలో ఆదివారం బీదలైన నిర్భాగ్యులు నిరుపేదలకు శ్రీరెడ్డికిషోర్‌కుమారుసంఘం అధ్యక్షులు కర్రికిషోర్‌రెడ్డి సంఘసభ్యులు వీరంతా బిర్యానీపొట్లాలు అందచేసారు. బిర్యానీతోపాటుగా బ్రాహ్మణుడు, కొట్లెలు, బిస్కట్లు ఇచ్చారు. బీదలకు బిర్యానీ తినాలన్న కోరికను తీర్చేందుకే ఈరోజున బిర్యానీ వారికి అందచేయడం జరిగిందని సంఘం అధ్యక్షులు కిషోర్‌రెడ్డి తెలిపారు. అలాగే పట్టణంలో అప్పలకొండ అనేవృద్ధమహిళ నివాసించే పూరిపాక నివాసయోగ్యంగా ఉండకపోవడంతో పాక నిర్మాణం నిమిత్తం కిషోర్‌రెడ్డి కొంతసొమ్ము ఆర్థికసహాయంగా అందచేసారు. శ్రీసర్వసేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు నిత్యానందరావ గొర్లెకిశోరకుమార్ వృద్ధమహిళ కష్టాలను ప్రత్యక్షంగా చూసి చలించిపోయి ఇటువంటి అనాదలను ఆదుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## అల్లూరి జయంతి వేడుకలకు కరపత్రాల ఆవిష్కరణ

పాయకరావుపేట, జూలై 2 ప్రభాతవార్త



ఆజాదీకా అమృతమహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మన్యంవీరుడు అల్లూరిసీతారామరాజు 125వ జయంతిని పురస్కరించుకుని జూలై 4వతేదీన పాయకరావుపేట నియోజకవర్గం ఎస్.రాయవరంమండలం దిమ్మపాలెం గ్రామంలో విగ్రహావిష్కరణ పలుకార్యక్రమాలను చేపట్టనున్నట్లు బిజెపి ఉత్తరాంధ్ర కిసాన్‌మోర్చా ఇంఛార్జి పోతలపాటిరవిరాజు తెలియచేసారు. ఆదివారం ఇందుకు సంబందించిన స్టిక్కర్లును, కరపత్రాలను కృష్ణదేవిపేటలో విడుదల చేసినట్లు చెప్పారు. ఆజాదీకా అమృతమహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా విప్లవవీరుడు గొప్పతనాన్ని చాటిచెప్పేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రవిరాజు ఈసందర్భంగా తెలియచేసారు.

## మిత్రబంధాన్ని నిరూపించిన స్నేహితులు

మాకవరపాలెం జూలై 2 ప్రభాతవార్త



పేగుబంధం కంటే స్నేహబంధం మిన్న అన్న చందంగా మాకవరపాలెం యువకులు తన స్నేహితుడు కుటుంబానికి తనవంతు బాసటగా నిలిచారు. ఈమేరకు మాకవరపాలెం మండలం రాచపల్లి చెందిన బేతా గోవింద్(36) మే నెల 18వతేదిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో ఇతని భార్య ఇద్దరు పిల్లలగల కుటుంబానికి పెద్దదిక్కును కోల్పోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న గోవిందు కుటుంబానికి అతని స్నేహితులు అండగా నిలవాలని నిర్ణయించారు. తమ వంతు సహకారంగా స్నేహితులందరూ పూనుకొని గోవిందు భార్య నాగమణికి రూ,50వేలు నగదును అందజేసారు. రక్త సంబంధం ప్రేగుబంధం ఉన్నవారే తనవారు కష్టాల్లో ఉన్నాంటే తనకేమీ పట్టనట్లు వ్యవహరించే మనుషులు ఉన్న సమాజంలో ఇటువంటి స్నేహితులు ఉండడం గోవిందు అదృష్టంగా భావించవచ్చు. వందమంది కుటుంబం ఉన్న మనిషి కంటే నలుగురు స్నేహితులు ఉన్న వ్యక్తి అత్యంత అదృష్టవంతుడని అందుకే నిరూపించారు. గోవిందు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మిత్రులు బోకెం శ్రీనివాసరావు గోవింద బంగారుబాబు దొర చిరంజీవి రమేష్ తదితరులు ఉన్నారు.

## తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావాలంటూ గిరిప్రదక్షిణ

మాకవరపాలెం జూలై 2 ప్రభాతవార్త



రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని టిడిపి అధికార ప్రతినిధి సీనియర్ నాయకులు అల్లు రామునాయుడు అన్నారు. ఈమేరకు ఆదివారం సింహాచలంలో జరుగుతున్న గిరిప్రదక్షిణంలో మండల టిడిపి నాయకులు పాల్గొని సంహాలేసుని ప్రార్థిస్తున్నారు. అల్లు రామునాయుడు అధ్వర్యంలో మండల టిడిపినాయకులు గిరిప్రదక్షిణలో పాల్గొని తనవంతు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా అల్లు రామునాయుడు మాట్లాడుతూ రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధిలేకుండా కుటుంబదించని దీన్ని సరిచేయాలంటే చంద్రబాబునాయుడు వంటి అనుభవం ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి కావడమేనే ఏకైక మార్గమన్నారు. రాష్ట్రంలో పాలన మార్పుకు దైవానుగ్రహం ఉండాలని భావించి మండల టిడిపి తరుపున గిరిప్రదక్షిణలో పాల్గొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తామరం టిడిపి నాయకులు కోసూరు శ్రీను సింహాద్రి పాపయ్యపాలెం నుంచి తాతబాబు శెట్టిపాలెం టిడిపి అభిమానులు యువకులు పాల్గొన్నారు.

## రక్తదానమే మహోన్నతమైన పరోపకారం

### మర్రిపాలెంలో అల్లూరి యువగిరి జనసేవా సంఘం 'రక్తదాన శిబిరం'

కొయ్యూరు, జూలై 2, ప్రభాతవార్త



రక్తదానానికి మించిన పరోపకారం మరొకటిలేదని, మనమిచ్చే ప్రతీరక్తపుబొట్టు మరొకరి ప్రాణాన్ని కాపాడుతుందని ఎంపిపి బడుగురమేష్‌బాబు అభిప్రాయపడ్డారు. మల్లవరం అల్లూరి యువగిరిజ నసేవాసంఘం, హెల్పింగ్‌హ్యాండ్స్ సంయుక్త ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 125 జయంతి సందర్భంగా ఆదివారం మర్రిపాలెం మహిళా డిగ్రీకళాశాల వేదికగా రక్తదానశిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 50మంది దాతలు పాల్గొని రక్తదానం చేశారు. దీనికి ముఖ్యఅతిథులుగా, ప్రారంభకులుగా పాల్గొన్న ఎంపిపి బదుగు రమేష్‌బాబు, జెడ్పీటిసి వారా నూకరాజు, ఎంపిటిసి బిడిజలపర్రారావు, మూలపేట సర్పంచ్ రావుల వెంకటలక్ష్మి, ఉమా నారాయణ ఆసుపత్రి వైద్యులు డా.పుల్లేటికుర్తి మల్లికార్జున్, అమ్మహాస్పిటల్ వైద్యులు డా.జీవరాజు, ఆర్థోపెడిక్ డా.రాజు, గిరిజనోద్యోగుల సంఘ అధ్యక్షులు సమిరెడ్డి ధనార్జున్, రిటైర్డ్‌ప్రిన్సిపాల్ కుమారిబాబు, తుని మదర్‌బ్లడ్‌బ్యాంకు అధినేత గుప్తా తదితరులు రక్తదానం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో అల్లూరి యువ గిరిజనసేవాసంఘం అధ్యక్షులు టి.మల్లేష్, సభ్యులు పి.సన్యాసిరావు, పి.నూకరాజు, పి.రామారావు, ఎస్.చిట్టయ్య, దాశరథి, మల్లయ్య, బిడిమెల సింహాచలం, కుమార్, శరత్, పి.చిట్టయ్య, యువి, సన్ని, రాజ్‌కిరణ్ అలాగే సర్వేపల్లి ఉద్యోగులసంఘం టీంసభ్యులు ధర్మ, శ్రావణ్, బుజ్జిబాబు, బాలకృష్ణ, హెల్పింగ్‌హ్యాండ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన జగనన్న సురక్ష

### అర్హులైన వారికి ధృవపత్రాలు పంపిణీ - దేశం గర్వించదగ్గ వ్యక్తి జగనన్న

### మరోసారి సీఎంను చేద్దాం : గ్రామ సచివాలయ సభలో ఎమ్మెల్యే బాబూరావు

నక్కపల్లి, జూలై 2, ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమం మండల పరిషత్ ప్రత్యేకాధికారి ఎస్.త్రినాధరావు ఆధ్వర్యంలో రెండు విభాగాలుగా ఏర్పాటైన ఎండివో దెందుకూరి సీతారామరాజు, ఉప తహశీల్దార్ నీరజ, తహశీల్దార్ అంబేద్కర్, ఇవో ఆర్డీ వెంకటనారాయణ సారధ్యంలో మండలంలోని కాగిత, వేంపాడు సచివాలయాల్లో శనివారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ గ్రామాల్లో ప్రారంభమైన గ్రామ సభలను పాయకరావుపేట శాసనసభ్యులు రాష్ట్ర అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్లబాబూరావు చేతుల మీదుగా ఎంపీపీ ఏసుగుపల్లిరత్నం, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, మాజీ డీసీఎంఎస్ ఉపాధ్యక్షులు అయినంపూడి మణిరాజు, సర్పంచ్‌లు పోతంశెట్టి రాజేష్, ఏడిద నూకరత్నం, రెడ్డి వరహాలు, వెదుళ్ళ వెంకటలక్ష్మి ల సారధ్యంలో ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్లబాబూరావు మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టిన విధంగా ఏ ధృవపత్రానికి కార్యాలయాల చుట్టూ తిరగకుండా నేరుగా గడప వద్దకే ఆ ధృవపత్రం అందించేటట్లు ఆది కూడా ఉచితంగా ఎవరు చేస్తారని ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని, ఇటువంటి ముఖ్యమంత్రి ఏ దేశంలో చూడలేమని దేశం గర్వించదగ్గ ముఖ్యమంత్రియని ఆయన అన్నారు.



ఒక్క ధృవపత్రాలే కాదు ఏ సమస్య ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావచ్చనని, ఆ సమస్య పరిష్కారం దొరికే వేదికని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచించే వ్యక్తియని, మన రాష్ట్రంలో ఏ ఒక్క పేదవాడికి ధృవపత్రం లేక ప్రభుత్వ పథకం పొందలేక పోయాను అనే మాట రాకూడదనే ఏకైక లక్ష్యంతో ఈ జగనన్న సురక్ష కార్యక్రమంతో నూతన పద్ధతికి నాంది పలికారని ఎమ్మెల్యే చెప్పారు. అర్హత ఉండి పింఛన్లు పొందలేక ఆధార్‌లో ఇబ్బందులు వీటన్నింటిని గుర్తించి అవకాశం ఉన్న మేరకు ఆధార్‌లో మార్పులు చేసి పింఛన్ పొందేటట్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పాయకరావుపేట నియోజకవర్గంలో పింఛన్ లేదనే మాట వినకుండా చర్యలు చేపడతానన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఇంటింటికి కుళాయి కనెక్షన్ తద్వారా 24 గం.లు నీటి సరఫరా పేద వాడికి గృహ నిర్మాణాలు ఈ విధంగా ముందుకు పోతున్నామని, ఇప్పటికే పది వేల గృహాలు అదనంగా తీసుకొచ్చామన్నారు. నక్కపల్లి మండలంలోనే కాకుండా పాయకరావుపేట నియోజకవర్గంలో తూర్పు కాపులుగా గత ధృవపత్రాలు ఉంటే ఆటువంటి వారికి బిసిడి ధృవ పత్రం అందజేయాల్సిందేనని, ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే చెప్పాలని ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు. రానున్న ఎన్నికల్లో మరో మారు ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించుకుంటే నవరత్నాలతో అందరూ సంతోషంగా ఉంటారని, ఆ విధంగా దీవించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వేంపాడు కాగిత సచివాలయాల్లో పలు ధృవపత్రాలకు దరఖాస్తు చేసుకున్న సుమారు 1370 మందికి ఎమ్మెల్యే గొల్లబాబూరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు రాజు (కొసంగ్) నాగభూషణం (ఆర్‌డబ్ల్యుఎస్), ఆర్‌ఐ శివ, మండల జెసిఎస్ కన్వీనర్ చిట్టయ్య శ్రీను, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జీ, సీనియర్ వైకాపా నాయకులు శీరం నర్సింహమూర్తి, వెదుళ్ళ పాపారావు, రమణి, పోతం శెట్టి బాబ్జీ, దేవవరపు, అయినంపూడి సురేష్‌రాజు, ఏడిద సూర్యనారాయణ, మొల్లి శ్రీను, పంచాయితీ కార్యదర్శులు, నర్సింహారాజు, మజ్జి శ్రీను, వీఆర్వోలు రమేష్, శ్రీనివాసరావు, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు లోడగల చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు

పీఎం పాలెం, జూలై 2, ప్రభాతవార్త



శిల్పారామం, విశాఖపట్నం నందు నిర్వహించు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సాయంత్రం 6గం.కు జోష్ డాన్స్ అకాడమీ, విశాఖపట్నం వారిచే శాస్త్రీయ, జానపద నృత్యాలు, కోలాటం ప్రదర్శించడం జరిగిందని శిల్పారామం పరిపాలన అధికారి టి.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు.

## పైపులైన్ పనులను పర్యవేక్షించిన పీవీ సురేష్

గాజువాక, జూలై2, ప్రభాతవార్త



జీవీఎంసీ 60వ వార్డు పరిధిలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మంచినీటి పైపు లైన్ల పనులను వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఛైర్ పర్సన్ పీవీ సురేష్ ఆదివారం పర్యవేక్షించారు. కాంట్రాక్టర్ నుంచి పనులు చేపడుతున్న పనుల తీరు ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ కొండవాలు ప్రాంతం అధికంగా కలిగిన తమ వార్డు పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను జీవీఎంసీ కౌన్సిల్‌లో అడుగుపెట్టిన తొలిరోజే బలంగా వినిపించడం ద్వారా ఈ ప్రాజెక్టును సాధించుకున్నామన్నారు. గతంలో కోట్లాది రూపాయలు ప్రజాధనంతో చేపట్టిన 24గంటల మంచినీటి పైప్ లైన్ల పనులు మధ్యలోనే విడిచిపెట్టిన నేపధ్యంలో నడుస్తున్న సమస్యను కౌన్సిల్‌లో వినిపించగా మేయర్ హరివెంకటకుమారి, నాటి జీవీఎంసీ కమిషనర్ స్పందించి సమస్యకు పరిష్కారం చూపే విధంగా ఈ ప్రాజెక్టును మంజూరు చేసిన మేయర్ హరివెంకటకుమారి, నాటి జీవీఎంసీ కమిషనర్ సృజనలకు తమ వార్డు ప్రజలంతా ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఫార్మిక్రామిక ప్రాంతంలో నిరుపయోగంగా పడిఉన్న మూడు మంచినీటి ట్యాంకులు వినియోగంలోకి రావడం ద్వారా కొండవాలు ప్రాంతాల ప్రజల దాహార్తి తీరనున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు నారాయణరావు, చిన్నారెడ్డి, సత్తిబాబు, రమణ, భవానీరాజు, అనిల్, సంతోష్, నాగూర్, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత

గాజువాక, జూలై2, ప్రభాతవార్త



జీవీఎంసీ 75వ వార్డు నెల్లిముక్కులో ఇటీవల కేన్సర్ వ్యాధితో మరణించిన మునగపాటి శ్రీనివాసరావు కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకుని గాజువాక శిష్టకర్ణాల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బలివాద సత్యారావు, బొంగని తిరుపతిరావు, రాష్ట్ర ప్రతినిధులు అప్పుడుమానితారావు, బుద్ధిమహంతి వెంకటరావు, గాజువాక ప్రతినిధులు కె.గౌరీప్రసాదరావు, ప్రతాప్‌రావు, శ్రీనివాసరావు, ఎస్.వెంకటేశ్వరరావు, పి.ఫణీంద్రులు వెళ్లి మృతుడి కుటుంబాన్ని ఓదార్చి తమ వంతు సహాయంగా 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు సంఘ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## 71వ వార్డులో భవిష్యత్ గ్యారంటీ మీదే- మా గౌరవం కార్యక్రమం

గాజువాక, జూలై2, ప్రభాతవార్త



తెలుగుదేశం శిష్టకర్ణ బీసీ సాధికారిక సమితి రాష్ట్ర కన్వీనర్ అప్పుమహంతి రాజా ఆధ్వర్యంలో విశాఖ టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సారథ్యంలో గాజువాకలోని 71వ వార్డు పరిధిలో భవిష్యత్ గ్యారంటీ మీదే మా గౌరవం కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా శిష్టకర్ణాల కుటుంబాలను సందర్శించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ భవిష్యత్‌లో శిష్టకర్ణ జాతి అభ్యున్నతికి తమ పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని కావున మీరంతా తెలుగుదేశం పార్టీని గెలిపించి రాష్ట్ర ఉజ్వల భవిష్యత్‌కు సహకరించమని కోరారు. కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ కన్వీనర్లు బలివాద సత్యారావు, ప్రతాపరావు, శ్రీనివాసరావు, బొంగని తిరుపతిరావు, ఎస్. ఫణీంద్ర, డి. హరికుమార్, ఎస్. వెంకటేశ్వరరావు, కె. గౌరీప్రసాదరావు, ఎంఎస్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలను తాళ్లపాలెం తరలించడం తగదు

### టిఎన్ఎస్ఎఫ్ మండలాధ్యక్షుడు పోటుకూరి సన్యాసిరావు

కొయ్యూరు, జూలై 2, ప్రభాతవార్త



ప్రస్తుతం కొయ్యూరు గురుకుల పాఠశాలలో బాలురు, చింతపల్లి ఏకలవ్యలో బాలికలుగా నిర్వహించబడుతున్న ఏకలవ్య పాఠశాలను రాజవొమ్మంగి మండలంలోని తాళ్లపాలెం తరలించే ప్రయత్నాలు అధికారులు విరమించుకోవాలని, మండలంలోనే బాలురాలో నిర్మాణమవుతున్న భవనాలు పూర్తయ్యేవరకు యధావిధిగా ఏకలవ్య పాఠశాలను కొయ్యూరులోనే కొనసాగించాలని టిఎన్ఎస్ఎఫ్ మండలాధ్యక్షుడు పోటుకూరి సన్యాసిరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అధికారులు తరలించాలని చూస్తున్న తాళ్లపాలెం గ్రామానికి సరైన రవాణాసదుపాయంలేదని, దీనివలన విద్యార్థులు అనారోగ్యం పాలైనప్పుడు ఇబ్బందులు పడాల్సి వస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నట్లు ఆయన వివరించారు. బాలురాలో భవనాల నిర్మాణాలు వేగవంతం చేయాలని, ఏకలవ్య పాఠశాల సీట్లుసంఖ్య పెంచాలని, హెల్త్‌అసిస్టెంట్లను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.

## చింతలపూడి జన్మదినోత్సవ కార్యక్రమంలో వీసం

నక్కపల్లి, జూలై 2, ప్రభాతవార్త



గాజువాక మాజీ ఎమ్మెల్యే పాయకరావుపేట నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు చింతలపూడి వెంకట రామయ్య జన్మదినోత్సవం సందర్భంగా పట్టణ, మున్సిపల్ అడ్మినిస్ట్రేటర్ ప్రభుత్వ డైరెక్టర్ వీసం రామకృష్ణ శుభాకాంక్షలు తెలిపి జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

## సమస్య చెప్పారు... క్షణాల్లో పరిష్కారానికి సిద్ధమైన అధికారులు

### జగనన్న సురక్షలో చోటు చేసుకున్న సంఘటన

నక్కపల్లి, జూలై 2, ప్రభాతవార్త



ప్రతిష్టాత్మకంగా మండలంలోని ప్రారంభమైన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఒక మహిళ సమస్యను సభలో కన్నీరు పెట్టుకుని చెప్పడంతో ఆ వేదికపైన ఉన్న అధికారులు ఒక్కసారిగా అప్రమత్తమై ఆ సమస్యను క్షణాల్లో తెలుసుకున్న అధికారులు క్షణాల్లో పరిష్కారానికి సిద్ధమవ్వడంతో సభలో ఆశ్చర్యపోయారు. మండలంలోని కాగిత సచివాలయం పరిధిలో ప్రారంభమైన సభలో చిట్టుమూరి లక్ష్మి అనే మహిళ ఇంటికి విద్యుత్ సౌకర్యం లేదని, ఇళ్ల మంజూరు చేయలేదని, త్రాగడానికి మంచినీటి సౌకర్యంలేదని చెప్పడంతో ఈ విషయాన్ని ప్రత్యేకాధికారి త్రినాధరావు హుటాహుటిన ఆమె ఇంటికి సంబంధిత అధికారులను పంపించి ఆమెకు ఏ విధంగా సహాయం అందించగలమో వెంటనే అందించడానికి చెప్పడంతో అధికారులు సిద్ధమయ్యారు. ఇదిలా ఉండగా ఓటిఎస్ ద్వారా పదివేలు తీసుకున్నారని, ఇంటికి పట్టా ఇవ్వలేదని కట్టా అప్పలకొండ చెప్పడం, మరో మహిళ పింఛన్ చిట్టుమూరి లక్ష్మి రాలేదని చెప్పగా కార్యదర్శి నర్సింహారాజు ఇంటి పట్టా సిద్ధంగా ఉందని, కొద్ది రోజుల్లో ఇస్తామని, లక్ష్మికి పింఛన్ మంజూరుయ్యిందని చెప్పడంతో సర్పంచ్ పోతంశెట్టి రాజేష్‌ను గ్రామస్తులు అభినందించారు. ప్రత్యేకాధికారి త్రినాధరావు మాట్లాడుతూ ఏ సమస్య ఉన్న సభ దృష్టికి తీసుకురావచ్చని చెప్పారు. వైఎస్ జగనన్న సురక్ష కార్యక్రమం విశిష్టతను జెసిఎస్ కన్వీనర్ చిట్టయ్య శ్రీనివాసరావు వివరించగా ఉచిత ధృవపత్రాలు విషయమై తహశీల్దార్ అంబేద్కర్ పూర్తిస్థాయిలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏసుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, ఇవో ఆర్డీ వెంకటనారాయణ, జెఇలు, ఏఇలు రాజు, కృష్ణ, నాగభూషణం, ఆర్ఐ శివ, సర్పంచ్‌లు రెడ్డి వరహాలు, వెదుళ్ళ వెంకటలక్ష్మి, వెదుళ్ళ పాపారావు, రమణి, పోతంశెట్టి బాబ్జీ, దేవవరపు శివ, అనపర్తి పాండు, గుమ్మళ్ల గోవిందరావులు ఉన్నారు.

## నక్కపల్లిలో కొప్పిశెట్టి జన్మదినోత్సవ వేడుకలు

నక్కపల్లి, జూలై 2, ప్రభాతవార్త



టీడీపీ మండల శాఖ అధ్యక్షులు, సీనియర్ పార్టీ నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్ జన్మదినోత్సవం సందర్భంగా శనివారం ఆ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని ఆయన ఇంటివద్ద వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## శ్రీ పడమటమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

కశింకోట, జూలై 2 ప్రభాతవార్త



ఆదివారం కశింకోట మండలం, విస్సన్నపేటలో పడమటమ్మ లోవ లోని శ్రీ మడమటమ్మ తల్లి అమ్మవారిని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాయల మురళి, మళ్ల సురేంద్ర, పొలరపు త్రినాథ్, బొడ్డపు ప్రసాద్, సిరిరెడ్డి శ్రీనివాసరావు, వేగి గోపీకృష్ణ, చిదిరెడ్డి శ్రీను, సత్తిబాబు, సూర్యనారాయణ, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 4అడుగుల విషసర్పం.. 4గురుకు తప్పిన ప్రాణాపాయం

పాయకరావుపేట, జూలై 2 ప్రభాతవార్త



జనసంచారం ప్రదేశంలో ఒకవిషసర్పం ప్రవేశించింది. 4అడుగులు పొడవున్న కట్లపాము కారణంగా 4గురుకు ప్రాణాపాయం తప్పింది. వివరాలలోనికి వెళితే పాయకరావుపేట పట్టణ గౌతమ్ జంక్షన్ వద్ద ఉన్న జనసంచార ప్రదేశం ఒకపాపు మూలగ ఒక కట్లపాము మట్టచుట్టుకుని పడుకుని ఉంది. అయితే అప్పటికే 4గురు వ్యక్తులు కట్లపాము ప్రక్కనే మాట్లాడుకుంటున్నప్పటికీ పాము ఉన్న సంగతి తెలుసుకులేకపోయారు. కొంతసమయం అనంతరం 4గురులో ఒకవ్యక్తి మట్టచుట్టుకుని ఉన్న విషసర్పంను గుర్తించడంతో పామును చూసిన 4గురు ప్రాణభీతితో ప్రక్కకు జరిగారు. ప్రాణాపాయం తప్పినందుకు వీరంతా ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం విషసర్పంను అక్కడినుండి తొలగించారు. భారీపొడవు ఉన్న కట్లపామును చూసిన వారంతా జనావాసంలోనికి కూడా పాములు చొరబడుతున్నాయని దీంతో అంతా అప్రమత్తంగా ఉండాలని అంటున్నారు. భయంకరమైన సర్పాలలో కట్లపాము ఒకటని ఇది కరిస్తే శరీరం అంతా భరించలేని బాధతో వ్యక్తి చనిపోతాడని ఈపామునుగురించి తెలిసినవారంతా తమఅభిప్రాయాలను వ్యక్తంచేసారు.

## ఘనంగా వంగవీటి మోహన్ రంగ జయంతి వేడుకలు

కశింకోట,జూలై 2 ప్రభాతవార్త



మండలంలోని తాళ్లపాలెం రామాలయం ఆవరణలో ఆదివారం వంగవీటి మోహన్‌రంగ జయంతి వేడుకలను పురస్కరించుకుని కశింకోట కాపు సేవా సంఘ కమిటీ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ క్యాంప్ నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన అందించిన సేవలను స్మరించు కున్నారు.50 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారిని సన్మానించి, సర్టిఫికెట్ అందజేసారు. కార్యక్రమంలో నిర్వాహకులు పాల్గొన్నారు.

## పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి పోటెత్తిన భక్తులు- భక్తులకు ప్రసాదం పంపిణీ

పాడేరు,జూలై 2,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు పోటెత్తారు. అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు ఆదివారం ఉదయం నుంచే ఆలయానికి రావడంతో ఆలయం లోపల, బయట భక్తులతో కోలాహలంగా మారింది. అలాగే అమ్మవారి దర్శనానికి భక్తులు బారులు తీరారు.శ్రీ మోదకొండమ్మ అమ్మవారికి మొక్కులు తీర్చుకోవడానికి ఘటాలతో డప్పు వాయిద్యాలతో మంది గుండు సాహాగ్ర కల్యుతూ అమ్మవారి ఆలయానికి చేరుకుంటూ భక్తులు, ఘటాలతో మహిళలు రావడంతో భక్తులతో ఆలయం కిటకిటలాడింది. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుళ్లి సింహాచలంనాయుడు, సభ్యులు కొట్టగుళ్లి రామారావు పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు చేసారు.



### భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ:-

పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు విద్యుత్ శాఖ లైన్‌ఇన్‌స్పెక్టర్ డబ్బా శ్రీనివాసరావు భార్య గంగాభవానీ దంపతులు ప్రసాదం వితరణ చేశారు. దీంతో అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రసాదాన్ని ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుళ్లి సింహాచలంనాయుడు, కొట్టగుళ్లి రామారావు, బాలన్నమాస్టార్, నవర గోవిందరావు, బ్లెస్సీ, కారుడుముడి అందజేయగా అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం పాడేరు శ్రీ మోదకొండ అన్నదాన ట్రస్ట్ చైర్మన్ శివరాత్రి శ్రీనివాస్‌కుమార్ పర్యవేక్షణలో జరిగింది.

## 9వ తేదీన శాఖాంబరి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్న పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారు

పాడేరు,జూలై 2,ప్రభాతవార్త



ఆషాఢ మాసం పురస్కరించుకుని ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి 'వార్షిక శాఖాంబరి మహోత్సవం(ఐక్యరోజు పండుగ)ను ఈనెల 9వ తేదీన(ఆదివారం) అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని పాడేరు ఎమ్మెల్యే, ఆలయ కమిటీ ఛైర్‌పర్సన్ కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుళ్లి సింహాచలంనాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భక్తులకు శాఖాంబరి అమ్మవారిగా దర్శనం ఇవ్వనున్నారన్నారు. ఆరోజు ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఆలయంలో నిర్వహించనున్నామని వారు తెలిపారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఉదయం ప్రసాదం, మధ్యాహ్నం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించనున్నామని కావున భక్తులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి చల్లని దీవెనలు, ఆశిస్సులు పొందాలని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, కొట్టగుళ్లి సింహాచలంనాయుడు విజ్ఞప్తి చేసారు.

# అప్పన్న గిరిప్రదక్షిణ దృశ్యాలు








## గిరిప్రదక్షిణ రహదారి పరిశీలించిన కె కె రాజు

విశాఖపట్నం, జూలై 2, ప్రభాతవార్త



గిరిప్రదక్షణ పురష్కరించుకొని నరసింహనగర్ జంక్షన్ వద్ద నుంచి కైలాసపురం ఎన్‌జీజీఓఎస్ కోలనీ మాధవధార ఆర్ అండ్ బి జంక్షన్ వరకు రహదారి పనులను విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆదివారం వెళ్లి రహదారి నిర్మాణ పనులను నేరుగా పరిశీలించారు. అదేవిధంగా ఆయా ప్రాంతాల్లో రాకపోకలు సాగించే భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన స్టాల్స్ లను పరిశీలించారు. ప్రతి ఏడాదిలా ఈ ఏడాది గిరి ప్రదక్షిణ పురష్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు 32 కిలోమీటర్ ప్రదక్షిణ చేయనున్న భక్తులు సౌకరా ్యర్థం పలు శాకలు అధికారులు విత్రృత ఏర్పాట్లు చేశారని కె కె రాజు అన్నారు. ముఖ్యంగా ఈ ఏడాది గిరి ప్రదక్షిణను ఎకో ఫ్రెండ్లీ గిరి ప్రదక్షిణగా ప్లాస్టిక్ రహితంగా నిర్వహించేందుకు జీవీఎంసీ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్, రాజు వావిలపల్లి ప్రసాద్ రెయ్యి వెంకటరమణ, ఆళ్ల లీలావతి, శ్రీనివాసరావు, కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, ఈఈ శ్రీనివాస్, డిఈ భరణి, ఏఈ అర్చన రవనమ్మ రాష్ట్ర నాయకులు పేడాడ రమణికుమారి కిరణ్, రాజు వార్డు అధ్యక్షులు పైడి రమణ, నీలి రవి, ఎయిర్ పోరుర్ట అడ్వైజర్ కమిటీ మెంబర్ అంబటి శైలేష్ డైరెక్టర్లు పైడి శ్రీను, దిడ్డి రమేష్, పాండవ శ్రీను, ఐ రవికుమార్, ప్రసన్నరెడ్డి రాజం రాజు, విశ్వనాధరాజు, వసంతల అప్పారావు కర్రి రామారెడ్డి, శ్రీనివాసరెడ్డి, జి వసంతల అప్పారావు, హరికృష్ణ, ఏవిఎన్ రాజు సుకుమార్, వరలక్ష్మీ, వెంకటేష్, సంతోష్, రాంమోహన్, సాయి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గిరి ప్రదక్షిణ భక్తులకు మందుల పంపిణీ

ఆరిలోవ, జూలై 2, ప్రభాతవార్త



సింహాగిరి ప్రదక్షణ చేసే భక్తులకు స్థానిక 12వ వార్డు పెదగదిలి జంక్షన్‌లో ఆదివారం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ఇజ్జాడ సత్యనారాయణ ఆధ్వర్యంలో మెడికవర్ ఆసుపత్రి సౌజన్యంతో భక్తులకు ఉచితంగా మందులు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్, అక్కరమాని వెంకటరావు, గొలగాని శ్రీనివాస్, ఆంధ్రరాష్ట్ర సాంస్కృతిక విభాగం డైరెక్టర్ దూళి రఘు హాజరై వాళ్ళు చేతుల మీదుగా గ్యాస్టిక్ టాబ్లెట్స్, పెయిన్ కిల్లర్లు తదితర సంబంధిత మందులను భక్తులు అందజేశారు. గిరి ప్రదక్షణలో పాల్గొన్న భక్తులకు ఉచితంగా మందులను అందించడం చాలా సంతోషంగా ఉందని మేయర్ తెలిపారు.

## సాంప్రదాయ కళలను ప్రోత్సహించాలి

జగదాంబ, జూలై 2, ప్రభాతవార్త



డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో సత్యరాజ్ సంగీతాలయం వ్యవస్థాపకులు డాక్టర్ వై. బాలగణేష్ సారథ్యంలో సంగీతంపై నిర్వహించిన కార్యశాల పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆంధ్ర విశ్వకళాపరిషత్ సంగీత విభాగం హెచ్ఓడి డాక్టర్ ఎ. అనూరాధ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. సభాధ్యక్షులుగా వ్యవహరించిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం. వి. రాజశేఖర్ సభికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ భారతీయ సంప్రదాయంలో భాగమైన కళలను ప్రోత్సహించాలని అని అన్నారు. మనభారతదేశం సాంప్రదాయాలకు కళలకు నిలయమని పేర్కొన్నారు. సంగీత కళాకారిణి పివిస్ లక్ష్మి కెలిపికారెడ్డి ప్రసంగించారు. అతిధులను ఘనంగా సత్కరించి విజేతలైన విద్యార్థులకు అతిధుల చేతుల మీదుగా జ్ఞాపికలు ప్రశంసాపత్రాలు అందచేసారు.

## శభాష్ పోలీస్

### ఆటోలో నగదును మరిచిపోయిన ప్రయాణికుడు - బాధితునికి అప్పగించిన ఆరిలోవ క్రైం పోలీసులు

ఆరిలోవ, జూలై 2, ప్రభాతవార్త



ఓ ప్రయాణికుడు తన కుమార్తె పరీక్ష నిమిత్తం లీలామహల్ సెంటర్ వద్ద ఆటో ఎక్కి తోటగరువు జిల్లా పరిషత్ పాఠశాల వరకు ఆటోలో ప్రయాణించాడు. ఆటో దిగినంతరం తన దగ్గర ఉన్న బ్యాగ్‌ను ఆటోలో మరిచిపోయాడు. కొంత సమయం తరువాత ఆటోలో తన బ్యాగ్‌ను మరిచిపోయినట్లు గుర్తిచేసుకోవడంతో వెంటనే ఆరిలోవ క్రైం పోలీసులకు పిర్యాధి చేసి బ్యాగ్‌లో లక్ష రూపాయులు ఉన్నట్లు తెలిపారు. దీంతో రంగంలోకి దిగిన క్రైం ఎస్.ఐ రుకమాంగదరావు ప్రయాణికుడు ఉబెర్ ద్వారా ఆటోను బుక్ చేసుకున్నట్లు తెలుసుకుని వెంటనే ఆటోను..ఆటో డ్రైవరును గుర్తించారు. ఆటోలో మరిచిపోయిన లక్ష రూపాయుల నగదును బాధితునికి అప్పగించారు. ఆటో డ్రైవరు నిజాయితిని గుర్తించి వేయి రూపాయుల నగదును ఆటో డ్రైవరుకు క్రైం పోలీసులు అందజేశారు.

## పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేత

అనకాపల్లి, జూలై 2, ప్రభాతవార్త



శ్రీ గౌరీ సంఘం ఆధ్వర్యంలో గత 4 సంవత్సరాలుగా సంబంధించిన పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు ఆదివారం శ్రీ గౌరి సేవా సంఘం కొణతాల సుబ్రహ్మణ్యం ఏసీ హాల్ నందు ఉపకార వేతనాలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా మాజీ మున్సిపల్ చైర్మన్ మాజీ గౌరీ సేవాసంఘం అధ్యక్షులు మల్ల సాంబశివరావు చేతుల మీదుగా ఈ ఉపకార వేతనాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వేదికపై గైరీ సేవా సంఘం అధ్యక్షులు బుడ్డోడ సన్యాసినాయుడు బొడ్డేడ కార ్యదర్శి బుద్ధ రామనాజీ కోశాధికారి కర్రీ శివన్నారాయణ పెంటకోట ఉపమహేశ్వరరావు పెంటకోట బాలకృష్ణ, ఆళ్ళ ప్రసాద్ నాయుడు ఎస్ఎల్ జి టి సన్యాసిరావు, ఎల్లపు రమణ, అధిక సంఖ్యలో పాలకవర్గ సభ్యులు ఆహ్వానితులు పాల్గొనడం జరిగింది. ఆదివారం సుమారుగా 200 మందికి ఈ ఉపకార వేతనాలను రూపాయలు 10 లక్షల రూపాయల వరకు ఇవ్వడం జరిగింది. ఈ ఉపకార వేతానాల్లో దాతలు ఇచ్చిన డిపాజిట్లను వచ్చిన వడ్డీతో అదనంగా శ్రీగౌరి సేవా సంఘం ఎక్కువ మొత్తం నిధులను వెచ్చించి మొత్తం సుమారుగా రూపాయలు 10 లక్షల రూపాయలు ఉపకార వేతన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## అత్యంత వైభవంగా శ్రీహరనాథుని జయంతి

జగదాంబ, జూలై 2, ప్రభాతవార్త



మహానగర విశాఖ రాజీవ్ నగర్ శ్రీ కుసుమహరనాథ ఆశ్రమంలో శ్రీహరనాథుని జయంతి అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా షోడషాక్షరీ నామ ఏకాహం సంకీర్ణ నారాయణసేవ నిర్వహించారు. క్యాక్రమంలో ఆశ్రమ అధ్యక్షులు బివి బాబాజీ, కార్యదర్శి ఆర్ వి ఎస్ రమేష్, కోశాధికారి ఎస్. అన్నాజీరావు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం వి రాజశేఖర్, సంయుక్త కార్యదర్శి కె. మంగరాజు అధికసంఖ్యలో భక్తులు పరిసర ప్రాంతవాసులు పాల్గొన్నారు.

## పల్లకీలో సాయిబాబా ఊరేగింపు

రాజవొమ్మంగి, జూలై 2, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి గ్రామవీధులు గుండా ఆదివారం సాయిబాబాను పల్లకీలో ఊరేగింపు కార్యక్రమం జరిగింది. గురుపౌర్ణమి సందర్భంగా కమిటీ, కోలాట బృందాలు సంయుక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు, పాలాభిషేకాలు, పంచామృతాభిషేకాలు, అన్నదాన కార్యక్రమం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. జెడ్డంగి జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి పూజలు, అన్నదాన కార్యక్రమాలను చేస్తున్నట్లు కమిటీ ప్రచార కార్యక్రమాన్ని ఆదివారంననిర్వహించారు.

## నేడు జగనన్న సురక్ష జరిగే సచివాలయాలు ఇవే

రాజవొమ్మంగి, జూలై 2, ప్రభాతవార్త



సోమవారం రాజవొమ్మంగి మండలం కింద్ర, దూసరపాము సచివాలయాల్లో జగన్నన సురక్ష కార్యక్రమాలు జరుగుతాయని యంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. కింద్ర సచివాలయ పరిధిలో 826 సర్వీసు రిక్వస్టులు, దూసరపాము పరిధిలో 351 సర్వీసు రిక్వస్టులు జనరేట్ చేసినట్లు యంపిడిఓ తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు హేమశ్రీ, శ్రీనివాస సుబ్రమణ్యంలు ఆదివారం రాత్రి కూడా అర్జీలను ఆన్‌లైన్ చేసే కార్యక్రమాలను చేసారు. కింద్ర లో యంపిడిఓ, దూసరపాములో తహాశీల్దారు వై. వి. సుబ్రమణ్యాచారి పర్యవేక్షణలో కార్యక్రమాలు జరుగనున్నాయి.

## భక్తులకు ప్రసాద వితరణ

ఆరిలోవ, జూలై 2, ప్రభాతవార్త



సింహిగిరి ప్రదక్షిణ చేసే భక్తులకు స్థానిక 12వ వార్డు పెదగదిలి జంక్షన్ వద్ద టీడీపీ విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు, 9వ వార్డు ఇంచార్జు బుడుమూరి గోవింద్ తన సొంత నిధులతో భక్తులకు ప్రసాదం వితరణ చేపట్టారు. గిరి ప్రదక్షిణ భక్తలు పులిహోర, టీ, బిస్కెట్లు అందజేశారు. ఆయనతో పాటు స్థానిక తెదేపా నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 23న గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యవర్గ ఎన్నికలు

పాడేరు, జూలై 2, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ ఖటధ్వర్యంలో ఉమ్మడి విశాఖ జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం ఆదివారం పాడేరు తలారిసింగి సిహెచ్ పాఠశాలలో జరిగింది. ఈ సమావేశంలో ఉపాధ్యాయుల సమస్యలపై సమీక్షించారు. భవిష్యత్ ప్రణాళికలపై చర్చించారు. ప్రస్తుత ఉమ్మడి జిల్లా శాఖ కాలపరిమితి ముగిసనందున ఈ నెల 23వ తేదీన పాడేరు తలారిసింగి పాఠశాలలో ఎన్నికలు నిర్వహించడానికి తీర్మాణించారు. అలాగే బంధవీది ఆశ్రమ పాఠశాలలో సోషల్ టీచర్‌గా పనిచేస్తున్న ఎల్. ప్రభావతి అనారోగ్యంతో మృతి చెందటంపై సమావేశంలో ప్రగాఢ సంతాప సానుభూతి సంఘం తెలియజేసింది. ఈ సమావేశానికి ప్రస్తుత జిల్లా శాఖ అధ్యక్షులు కుర్తాడ రామారావు అధ్యక్షతర జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర శాఖ అధ్యక్షులు రేగం సూర్యనారాయణ, ప్రత్యేక ఆహ్వానితుగా రాష్ట్ర శాఖ అసోషియేట్ అధ్యక్షులు పలాసి కృష్ణారావు, గౌరవ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాసపడాల్, హెచ్ఎంల సంఘం గౌరవ అధ్యక్షులు రీమలి జాన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జివివి ప్రసాద్, సలహాదారు సీదరి సన్యాసిరావు, మాజీ అధ్యక్షులు మర్రిచెట్టు అప్పారావు, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖిశేషాద్రి, జిల్లా సంఘం ప్రధానకార్యదర్శి కె. నీలకంఠం, గౌరవ అధ్యక్షులు బాణం శ్రీనివాసదొర, రాష్ట్ర కార్యదర్శి ఎస్. సింహచలం, పిడిల సంఘం జిల్లా అధ్యక్షులు పి. సింహాచలం, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రెండు నెలల్లో విఆర్ పేటలో ఇంటింటికి కొళాయిలు

### రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి

అనకాపల్లి, జూలై 2, ప్రభాతవార్త



రెండు నెలల్లో విఆర్ పేట గ్రామంలో ఇంటింటికి కొళాయిలు ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలియజేశారు. అనకాపల్లి మండలం విఆర్ పేట, పెద్ద అక్కిరెడ్డిపాలెం గ్రామాలలో ఎంపీపీ గొర్లి సూరిబాబు ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అమర్నాథ్ పాల్గొన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలను లబ్ధిదారులకు అందజేశారు ప్రతి ఇంటికి వెళ్లి పథకాలు సక్రమంగా అందుతున్నాయి? లేదా? అని అడిగి తెలుసుసుకున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి వృద్ధుల వద్దకు వెళ్లినప్పుడు జనవరి నుంచి మూడు వేల రూపాయలు పెన్షన్ అందుకుంటూ అంటూ, వారి భుజం తట్టారు. స్థానికులు గ్రామంలో కాలువల సమస్య తీవ్రంగా ఉందని చెప్పడంతో సంబంధిత అధికారులను పిలిచి రెండు మూడు నెలల్లో గ్రామంలో పూర్తిస్థాయిలో కాలువ నిర్మాణం జరగాలని ఈ కాలువలను ప్రధాన కాఉలవకు అనుసంధానం చేయాలని మంత్రి అమర్నాథ్ ఆదేశించారు. సుమారు నాలుగు గంటల పాటు సాగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి వెంట వేలాది మంది మహిళలు నడిచారు కాగా అనకాపల్లి కసింకోట, మునగపాక, గ్రామాలకు అవసరమైన తాగునీటిని అందించే 20కిలో లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంక్‌ను మంత్రి ప్రారంభించారు. అలాగే తొమ్మిది లక్షల రూపాయలతో నిర్మించిన కాలవులను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రజల సద్వినయోగం చేసుకోవాలని సూచించారు. ఎంతటి ఆర్థిక ధారాన్నైనా భరించి పేద ప్రజలకు బడుగుప బలహీన, ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ వర్గాల వారికి అంతరాయం లేకుండా పథకాలు అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మేనిఫెస్టోను తూచా తప్పకుండా అమలు చేస్తున్న జగన్మోహన్‌రెడ్డి దేశంలోని మిగిలిన ముఖ్యమంత్రిలకు ఆదర్శంగా నిలిచారని మంత్రి అమర్నాథ్ చెప్పారు. ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అట్టడుగు స్థాయిలో కూడా సమస్యలు లేకుండా చేయాలన్నదే ఈ కార్యక్రమం లక్ష్యమని ఆయన చెబుతూ అధికారులు కూడా ముఖ్యమంత్రి లక్ష్యాన్ని గుర్తించి అందుకు అనుకూలంగా పనిచేసే ప్రజలకు మేలు చేయాలని ఆయన సూచించారు.

## హోమియో సృష్టికర్త డాక్టర్ హానిమన్ 180వ వర్ధంతి

విశాఖపట్నం, జూలై 2, ప్రభాతవార్త



ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోమి యోపతిక్ ఫిజీషియన్స్ విశాఖ జిల్లా శాఖ నందలి హోమియో వైద్యులు ఆదివారం సిరిపురం దరి బాయ్‌హోల్ (నాల్గవ ఫ్లోర్, హోటల్ ట్రైకూన్ బిల్డింగ్) నందు జరిగిన సర్వసభ సమావేశంలో హోమియో సృష్టికర్త డాక్టర్ శ్యామ్యూల్ హానిమన్ 180వ వర్ధంతి కార్యక్రమాలు అధ్యక్షుడు డాక్టర్ పి రాఘవేంద్ర రావు, కార్యదర్శి డాక్టర్ రాజా శ్రీకాంత్, కన్వీనర్ డాక్టర్ వి హేమలత, డాక్టర్ యమ్, శివకాంతి, డాక్టర్ యస్ సుధాకర్, డాక్టర్ సౌజన్య నిర్వహించారు. అధ్యక్షులు డాక్టర్ రాఘవేంద్ర రావు మాట్లాడుతూ హానిమాన్ సమాధిపై వ్రాసిన మాటలు నా జీవితం వృధా కాలేదు అని తెలుపుతూ ఆ మహోన్నతి వ్యక్తి మన ప్రపంచ మానవళికి అందించిన దివ్యాషధంగా హోమిఎఆపతిని ఒక విశిష్ట వరంగా భావించాలని తెలిపారు. హాజరైన వైద్యులు తమ హోమియో దైవానికి పూలతో శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జరిగిన నిరంతర వైద్య విద్యా కార్యక్రమంలో భాగంగా పిల్లలలో వచ్చే ఆటిజమ్ వ్యాధి, హోమియో వైద్యం అనే అంశంపై నిర్వహించిన వర్క్‌షాప్ లో సంస్థ జాతీయ సంయుక్త కార్యదర్శి డాక్టర్ జి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఆటిజమ్ అనునది తల్లి గర్భంలోను మరియు పుట్టిన తర్వాత మెదడులో మార్పులు జరుగుతాయని ముఖ్యంగా రెండవ సంవత్సరం వయుస్సు లోపు పిల్లలు మనపై దృష్టి కేంద్రీకరించక పోవటం వారి పేరును పిలిచినప్పుడు పలకక పోయినా చెప్పిన పనులకు స్పందించిన లక్షణాలను ఆటిజమ్ గా గుర్తించి సకాలంలో హోమియో చికిత్సలు చేయాలన్నారు. వ్యాధి తీవ్రత ఫలితంగా వారి ప్రవర్తన, పేలవమైన భావోద్వేగాలను వ్యక్తిపరచడం అర్థం చేసుకునే సామర్థ్యం లేకపోవడం పునరావృత్తమైన చేష్టలు గట్టిగా అరవడం అందరిలో కలవక వేరే ప్రపంచం సృష్టించు కొవడం మొదలగు లక్షణాలు కలిగి ఉంటారని అన్నారు తర్వాత డాక్టర కె శర్మ, డాక్టర్ వెంకటేష్, ఆటిజమ్ లో శాస్త్రీయ పరిశోధనలను ఆధునిక చికిత్సలను వివరించారు. డాక్టర్ జి రాధిక ప్రవర్తన నిర్వహణ భాషా థెరపీ న్యూట్రిషన్ సామాజిక నైపుణ్యాలు హోమియోతో వైద్యానికి అనుసంధావించువచ్చని తెలిపారు. ఈ ఆటిజమ్ పై భవిష్యత్తులో ఉచిత హోమియో శిబిరాన్ని నిర్వహిస్తామని అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రాఘవేంద్ర డాక్టర్ రాజా శ్రీకాంత్‌లు ఒక ప్రకటనలో తెలిపారు.

## షెడ్యూల్ ప్రాంతంలో నియమించబడిన గిరిజనేతరులను వెనక్కి పంపాలి

### అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం డిమాండ్

పాడేరు, జూలై 2, ప్రభాతవార్త



షెడ్యూల్ ప్రాంతంలో నియమించబడిన గిరిజనేతర ఉపాధ్యాయులను వెనక్కి పంపాలని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి, జిల్లా ప్రధానకార్యదర్శి బోయపల్లి సింహాచలం డిమాండ్ చేసారు. ఆదివారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ జిఒ నంబర్3సుప్రీంకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ సంఘాలు రివ్యూ పిటీషన్ వేసినందున కోర్టులో కేసి నడుస్తున్నందున 1998 డిఎస్సీ ద్వారా నియమించబడిన 288 మంది గిరిజనేతర ఉపాధ్యాయులను, 2023 బదిలీల్లో ప్రవేశం పొందిన 400 మంది గిరిజనేతర ఉపాధ్యాయులను వెంటనే వెనక్కి పంపించాలని అల్లూరి జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. అలాగే ప్రభుత్వం అస్పష్టవిధానంతో తీసుకువచ్చిన జిఒ నెం117 మూలంగా షెడ్యూల్ ప్రాంతంలో ప్రాథమిక. ప్రాథమికోన్నత పాఠశాలల్లో ను సుమారు 360 మంది ఉపాధ్యాయులు పోస్టులను కోల్పోతున్నందు వలన షెడ్యూల్ ప్రాంత ఆదివాసీలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. దాని మూలంగా గిరిజన ఉపాధ్యాయులు సుదీర ప్రాంతాలకు మైదాన ప్రాంతాలకు తప్పని సరి పరిస్థితుల్లో వెళ్లవలసి వస్తుందన్నారు. ప్రభుత్వం ఏ విధాన పరమైన నిర్ణయాలు తీసుకున్నా 5వ షెడ్యూల ప్రాంతాల్లో ఉన్న ఆదివాసీలకు అన్యాయం జరగకుండా మినహాయింపు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన జిఒ 60 ప్రకారం ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో 30 కన్నా ఎక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో ముగ్గురు పాఠశాల సహాయకులు అవసరం ఉన్నందున జిఒ నంబర్ 117 మూలంగా అన్యాయం జరిగిన గిరిజన ఉపాధ్యాయులకు మరల మాన్యువల్ కౌన్సిలింగ్ చేపట్టి షెడ్యూల్డ్ ప్రాంతంలో పనిచేసుకోవడానికి అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్నిగిరిజన ఉద్యోగుల సంఘం డిమాండ్ చేస్తున్నట్టు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ముఖి శేషాద్రి, బోయపల్లి సింహాచలం అన్నారు. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు రేగం అనీల్‌కుమార్, వి. కొండలరావు, డి. బుచ్చేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- ఇంటర్ లేదా డిగ్రీ
- స్థానికంగా నివాసం
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

తగరపువలస, ఆనందపురం, పద్మనాభం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 08-07-2023 శనివారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
ఎన్‌ఆర్‌ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్లు: 8500297996

## మహిళా వాకర్స్ ఉచిత దంత వైద్య శిబిరానికి విశేష స్పందన



మాధవధార, జూలై 2, ప్రభాతవార్త

మహిళా వాకర్స్ క్లబ్, మాధవధార ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఈస్ట్ పార్క్‌లో వి డెంటల్ హాస్పిటల్ గాజువాక వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వాకర్స్ ఇంటర్నేషనల్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ డిడి నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన ఈ శిబిరంలో వి డెంటల్ హాస్పిటల్ డాక్టర్ హర్షిత, మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్, వైద్య సిబ్బంది ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వి డెంటల్ హాస్పిటల్ సీఈఓ వరలక్ష్మి ప్రసంగిస్తూ దంత సంరక్షణ – పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మహిళా వాకర్స్ సభ్యులకు వి డెంటల్ హాస్పిటల్ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఎం.శేషమని, కార్యదర్శి ఎస్.పుష్పలత, కోశాధికారి సిహెచ్.లక్ష్మీ, ఉపాధ్యక్షులు సిహెచ్. వరలక్ష్మి, జాలీవాకర్ ఏ. మాధవీలత, పూర్వ అధ్యక్షులు కె.మాధవి, డి.శిరీష, డైరెక్టర్ శుభాషిణి, భాను, సభ్యులు అప్సర్ ఖాన్, ఈశ్వరి, జె.వి.లక్ష్మి, బి.జయలక్ష్మి, సుగుణ, స్వాతి, వాకర్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపాటి శ్రీనివాస రాజు పాల్గొని ఈ వైద్య శిబిర నిర్వహణలో సహకారమందించారు. డాక్టర్ డే సందర్భంగా డా.డి.డి. నాయుడు, డా.హర్షిత, వరలక్ష్మి తదితర దంత వైద్య సిబ్బందిని నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

## ఘనంగా వరసిద్ధి వినాయకుని ఆలయ వార్షికోత్సవం...





నక్కపల్లి, జూలై 2, ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఉన్న వరసిద్ధి వినాయకుని 14వ ఆలయ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ మేరకు తెల్లవారుజాము నుంచి అభిషేకాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన హోమం, అభిషేకాలకు కుటుంబాలు సైతం పాల్గొన్నారు. అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమాలలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు.

## గ్రామాల్లో జగనన్న సురక్షితపై ఎండిఓ పరిశీలన





నక్కపల్లి, జూలై 2, ప్రభాతవార్త

ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న జగనన్న సురక్షిత కార్యక్రమంపై నర్సీపట్నం ఎండిఓ దెందుకూరు సీతా రామరాజు ఆదివారం పరిశీలించారు. ముందుగా ఆయన నక్కపల్లి మండలం ఉద్దండపురం, గుడిచర్ల, దేవవరం గ్రామ సచివాలయం తనిఖీ చేశారు. జగనన్న సురక్ష కార్యక్రమం పైన సచివాలయ సిబ్బందితో చర్చించారు. ఏ ఒక్కరు నిర్లక్ష్యం ఉండకుండా ఇంటింటి సర్వే టోకెన్లు, సర్వీసెస్, సర్టిఫికెట్స్, వంటి పలు సేవ కార్యక్రమాలు సక్రమంగా జరగాలని ఆదేశించారు. జూలై 3న జరిగే రెండో రోజు జగనన్న సురక్ష కార్యక్రమం పైన ప్రధానంగా సభలు జరిగే ఉద్దండ పురం, డిఎల్ పురం గ్రామాల్లో చర్చించారు. మండలంలో జరిగే సభలకు సంబంధించి ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, తాసిల్దార్ అంబేద్కర్, ఈఓపిఆర్డి జయలక్ష్మిలో వివరించారు. ఆయనతోపాటు కార్యదర్శి మజ్జి శ్రీను, గ్రామ రెవిన్యూ, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఇల్లు పంపిణీ కార్యక్రమం విజయవంతం

యలమంచిలి, జూలై 2, ప్రభాతవార్త



నేడు యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో ఎర్రవరంలో నిర్మాణం పూర్తయిన టిడ్కో గృహ సముదాయాన్ని సుమారు 432 మందికి లబ్ధిదారులకు ఇల్లు పంపిణీ చేసే కార్యక్రమం విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని టిడ్కో చైర్మన్ ప్రసన్న కుమార్ తెలిపారు. ఆదివారం టిడ్కో గృహాల సముదాయాన్ని సభ ఏర్పాటులను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి రాజన్న దొర, ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, రాష్ట్ర పరిశ్రమల, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్పర్సన్ సుభద్ర, ప్రభుత్వం కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మున్సిపల్ చైర్పర్సన్ రమకుమారి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపాలిటీ పరిధిలోగల లబ్ధిదారులతో పాటు ప్రజలు కూడా ఈ పండుగ వాతావరణం ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడ్కో సూపరింటెండెంట్ ఇంజనీర్ డి.నరసింహమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధాకర్, మున్సిపల్ కమిషనర్ వీరయ్య, సీపీలెని, కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## లైన్మెన్ మురళి సేవలు అమోఘం



యలమంచిలి, జూలై 2, ప్రభాతవార్త

లైన్మెన్ మురళి సేవలు అమోఘమని విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసేవారని ఎప్పుడూ నవ్వుతూ కనిపించే వారిని పలువురు ప్రశంసించారు. యలమంచిలి పట్టణంలో స్థానిక ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పివి మురళి మోహన రావును ఘనంగా సత్కరించారు. ఎంపీపీ బోదుపు గోవింద్ పాల్గొన్నారు. యూనియన్ పూర్వపు రాష్ట్ర అదనపు కార్యదర్శి కే ఎం ఎస్ పాత్ర ఈపీడీసీఎల్ మాజీ అధ్యక్షులు జేఆర్ ప్రసాద్ జిల్లా అధ్యక్షులు ఏ సూరరాజు జిల్లా కార్యదర్శి చిరంజీవి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పిఎస్ దొర యలమంచిలి సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## డా.ప్రదీప్ కుమార్ వేగికి ఆసియా ఔట్ స్టాండింగ్ రీసెర్చర్ అవార్డు

యలమంచిలి, జూలై2, ప్రభాతవార్త



అస్త్రఆ రీసెర్చర్ అవార్డు 2023 రిప్రొడక్టివ్ ఇమ్యునాలజీ విభాగంలో ఆసియా ఔట్ స్టాండింగ్ రీసెర్చర్ అవార్డును డా.ప్రదీప్ కుమార్ వేగి అందుకున్నారు. ప్రీక్లాంసియా, గర్భ ధారణ సమయంలో రక్తపోటు, మూత్రంలో అధిక ప్రొటీన్ పోవడం ఈ వ్యాధి ప్రధాన లక్షణాలని ప్రీ ఎక్లాంప్సియా బారినపడుతున్న మహిళల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నదని సర్వేలు చెబుతున్నాయి. అమెరికాలో ఈ తీవ్రత 2–6 శాతం ఉంటే, మనదేశంలో 8–10 శాతం వరకూ నమోదు అవుతుందని సాధారణంగా వ్యాధి ప్రభావం 34 వారాల తర్వాత ఎక్కువగా కనిపిస్తుందని దాని మీద జననికి పరిశోధన చేసి ఆసియాలో పేరుపొందిన జర్నల్ అఫ్ రీప్రొడక్టివ్ ఇమ్యునాలజీలో పబ్లిష్ చేసి ఆసియా అవుట్ రీసెర్చర్ అవార్డును అందుకున్న ప్రదీప్ కుమార్ వేగికి శుభాకాంక్షలు తెలిపారు.

## చైతన్య రథయాత్రను విజయవంతం చేసిన వారికి ధన్యవాదాలు

### భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి కోరాడ రాజబాబు

భీమునిపట్నం, జూలై 2, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గంలో నిర్వహించిన భవిష్యత్తుకు గ్యారెంటీ మ్యానిఫెస్టో ప్రచారంలో భాగంగా చేపట్టిన చైతన్య రథయాత్ర విజయవంతం చేయడానికి కృషిచేసిన ముఖ్య అతిథులు పోలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి కిమిడి కళా వెంకట్రావు, మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణ మూర్తి, విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, ఎస్ కోట ఇన్‌చార్జ్ కోళ్ల లలిత కుమారి విశాఖ సౌత్ ఇన్‌చార్జ్ గండి బాబ్జీ భీమిలి నియోజకవర్గ పరిశీలకులు కొర్ని బాలాజీ, అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, విజయనగరం పార్లమెంట్ అధ్యక్షులు కిమిడి నాగార్జున, మాడుగుల నియోజకవర్గ ఇన్‌చార్జ్ పీజి కుమార్, యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, విశాఖ పార్లమెంట్ జనరల్ సెక్రెటరీ పాసర్ల ప్రసాద్ లకు, రాష్ట్ర కమిటీ, అనుబంధ కమిటీ వాళ్లకు ఉత్తరాంధ్ర నియోజకవర్గాల నాయకులకు విశాఖ పార్లమెంట్ కమిటీ, అనుబంధ కమిటీ నాయకులకు, జీవీఎంసీ కార్పొరేటర్లకు వార్డు పార్టీ ప్రెసిడెంట్లకు, జనరల్ సెక్రెటరీలకు సర్పంచ్‌లకు ఎక్స్ సర్పంచ్‌లకు ఎంపీటీసీలకు ఎక్స్ ఎంపిటిసిలకు గ్రామ పార్టీ ప్రెసిడెంట్లకు జనరల్ సెక్రటరీలకు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, పోలీసువారికి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అభిమానులకు పార్టీ కుటుంబ సభ్యులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నని కోరాడ రాజబాబు తెలిపారు.

## ఘనంగా డాక్టర్ తమర్బ నర్సింగరావు జన్మదిన వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న ఎంపి, ఎమ్మెల్యే, ఎస్టీ కమీషన్ చైర్మన్, జెడ్పీ చైర్పర్సన్, జిసిసి చైర్పర్సన్





పాడేరు,జూలై2,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు, నూతనంగా నియమించబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ యాంటీ క్వకేరీ కమిటీ చైర్మన్ డా.తమర్బ నర్సింగరావు జన్మదిన వేడుకలు ఆదివారం గుంటూరులో ఘనంగా జరిగాయి. ఆంధ్రప్రదేశ్ ఎస్టి కమిషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబు, శైలజ దంపతులు, అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి, పాడేరు శాసనసభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, మూర్తి దంపతులు, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జీసిసి)చైర్ పర్సన్ డా.శోభా స్వాతి రాణి సమక్షంలో ఈ వేడుకలు జరిగాయి. డా.నర్సింగరావు చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డా.నర్సింగరావు ఆయురారోగ్యాలతో నిండునూరేళ్లు జీవించాలనీ, గిరిజనులకు మెరుగైన వైద్య సేవలందిచడంతో కీలకభూమిక పోషించాలని ఈ సందర్భంగా వారంతా కోరుకున్నారు. ఎస్టి కమిషన్ సభ్యురాలు రామలక్ష్మి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ తడబారికి సురేష్ కుమార్, అల్లూరి సీతారామరాజు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులుగొడ్డేటి మహేష్, కూడా సుబ్రమణ్యం, చంద్రబాబు, వెంకటరావు, కూడా కాసులమ్మ పాల్గొన్నారు.

## కుల ధృవీకరణ పత్రాల జారీ దొంగలకు రాజా మార్గం

### జగనన్న సురక్ష సేవల్లో దొంగలు దూరే అవకాశముంది జాగ్రత్త

### ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటి జిల్లా కన్వీనర్ రామారావు దొర

పాడేరు, జూలై 2, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా అందించనున్న జగనన్న సురక్ష ఉచిత సేవల్లో కుల ధృవీకరణ పత్రాల జారీ దొంగలకు రాజా మార్గంలా ఉందని, ఇతర కులాల వారు ఎస్టీ జాబితాలోకి దూరే అవకాశం మెండుగా ఉందని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటి ఎఎస్సార్ జిల్లా కన్వీనర్ రామారావు దొర పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం ముందస్తు ఎన్నికల సన్నాహక కార్యక్రమల్లో భాగంగా ఈ నెల 1,2, 3 తేదీలలో అందించనున్న ఉచిత సేవల్లో కుల ధృవీకరణ పత్రాల జారీ అక్రమ మార్గంలో ఎస్టీ జాబితాలోకి చొరబడానికి మంచి అవకాశం కల్పిస్తుందని, ఏజెన్సీ ప్రాంతల రెవెన్యూ యంత్రంగం అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. మరి ముఖ్యనంగా దొంగ ఎస్టీ సర్టిఫికేట్లు పెరిగిపోవడం వలన ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, ఆర్థిక రంగాలలో అవకాశాలు కోల్పోయిన, కోల్పోతున్న ఆదివాసి యువత దొంగ ఎస్టీ సర్టిఫికేకెట్ల విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటికే కొయ్యూరు, ఆరుకులోయ, పాడేరు వంటి నాన్ ట్రైబల్స్ వలసలు పెరిగిపోయిన మండలాలలో బోగస్ సరిఫికెట్లు పెరిగిపోయిందని, తండ్రి కులం కాకుండా తల్లి కులం పేరిట లేదా నాన్ ట్రైబల్స్‌ను వివాహం చేసుకున్న ఆదివాసి స్త్రీల ఇంటి పేర్లతో ఈ దొంగ ఎస్టీ సర్టిఫికెట్లు ఎక్కువ జారీ అవుతున్నందున అటువంటి నమోదుల విషయంలో రెవిన్యూ యంత్రంగం నిశితంగా పరిశీలించాలనీ రామారావు దొర కోరారు. ఈ ఉచిత సేవలు ప్రజలకు మేలు చేసేవిగా ఉన్నప్పటికీ, తప్పుడు ధృవీకరణ పత్రాలు జారీ అయితే ఆదివాసులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని దొర కోరారు. అలాగే మండల స్థాయి జెఎసి బృందలు ఇటువంటి కేసులను గుర్తించి రెవిన్యూ శిబ్బందికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యమానికి జెఎసి నాయకులు సోనాయి గంగరాజు, తామర సురేష్, కిషోర్, మాధవ్‌లు పాల్గొన్నారు.

## 10, 11 తేదీలలో అంగన్వాడి సమస్యలపై కలెక్టర్ వద్ద 36 గంటల ధర్నా



పాడేరు,జూలై 2,ప్రభాతవార్త

అంగన్వాడి వర్కర్స్‌కి తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10, 11 తేదీల్లో అల్లూరి జిల్లా కలెక్టరేట్ ముందు 36గంటలు ధర్నా జయప్రదం చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.భాగ్యలక్ష్మి తెలిపారు. ఆదివారం పాడేరు కేంద్రంలో డిమాండ్స్‌తో కూడిన గోడ పత్రికను విడుదల చేశారు అనంతరం జిల్లా కార్యవర్గం సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఐసిడిఎస్ పరిరక్షణ కోసం అంగన్వాడి ఉద్యోగ భద్రత కోసం వేతనాలు పెంపు కోసం గత కొంతకాలంగా ఉద్యమిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఆమె ఆరోపించారు. అఖిలభారత కోర్కెల దినం సందర్భంగా 36గం.లు నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు భాగ్యలక్ష్మి చెప్పారు. రోజురోజుకు నిత్యవసర ధరలు పెరిగిపోతున్నాయి జీతాలు సరిపోడులేదని పని ఒత్తిడి పెరుగుతుందని తెలిపారు వైసిపి అధికార రాకముందు జగన్ పాదయాత్రలో అంగన్వాడీలకు మెరుగైన సౌకర్యాలు వేతనాలు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వం చివరి దశకు వచ్చిన హామీ నెరవేర్చడం లేదని అందుకే ఉద్యమాన్ని ఉధృతం చేదల్చుకున్నామని తెలిపారు. సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టి నప్పనుండి ఐసిడిఎస్ బడ్జెట్ కుదిస్తున్నారని ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేయాలని కుట్ర పందుతున్నారని తెలిపారు అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాట్యూటీ ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఆదేశాలు చేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని అన్నారు 1972 చట్టం ప్రకారం అంగన్వాడీలు గ్రాట్యుటీకి అర్హులని తెలిపారు ఐసిడిఎస్ ప్రైవేటుకరించాలని కుట్రలో భాగంగా రకరకాలు యాప్లు తెచ్చి పని భారం పెంచుతున్నారని అన్నారు. అంగన్వాడి ఉద్యమానికి సిఐటియు అండగా ఉంటుందని తోటి ప్రజా సంఘాలు మద్దతు కూడగొట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కేక్ కళావతి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ ఆఫీస్ బేరర్స్, పి.వెంకటలక్ష్మి, కే.కొండమ్మ, పెంటమ్మ, కొండమ్మ, మంజుల పాల్గొన్నారు.

## పాడేరు పట్టణంలో గుడివాడ ఓటరు వెరిఫికేషన్

### రాష్ట్ర ఎస్.టి.సెల్ కార్యదర్శి గబ్బాడ సింహాచలం

పాడేరు,జూలై2,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం పాడేరు పట్టణంలో గుడివాడ పరిధిలోగల ఏడు వార్డులలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి ఆయా ఓటరు కార్డు తీసుకొని ఓటరు వెరిఫికేషన్ చేసినట్టు తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గబ్బాడ సింహాచలం పేర్కొన్నారు. అలానే ఆయా వార్డు పరిధిలో ఇదివరకు ఓటు కలిగిన వాళ్లు ఇప్పుడు ఓటు లేకుండా ఉందని అన్నారు. ఇప్పుడు ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటు ఎక్కడైతే వేయాలో అక్కడ లేకుండా సుదూర ప్రాంతాలైన జి.మాడుగుల చింతపల్లి క్లస్టర్లో ఓటు మార్పు చేయడం జరిగిందన్నారు. తద్వారా ఓటు హక్కు కలిగిన ప్రజలు ఓటు వినియోగించుకోవడానికి శ్రద్ధ చూపించారన్నారు. బ్రతికి ఉన్న వాళ్లను కూడా చనిపోయారని ఓటు వేయకుండా చేశారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా అలాంటి ఇబ్బంది లేకుండా క్షుణ్ణంగా ఓటరు జాబితాను పరిశీలించడం జరుగుతుందని ఎస్టి సెల్ రాష్ట్ర కార్యదర్శి గబ్బాడ సింహాచలం అన్నారు. ఈ వెరిఫికేషన్ కార్యక్రమంలో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, తనతో ఎన్నో బాధలు చెప్పుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డుల ఓటర్ల సేవా మిత్రలు పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాల భవనంను వేగవంతంగా పూర్తి చేయండి

### బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు

అరకులోయ, జూలై 2, ప్రభాతవార్త



అరకులోయ మండలంలోని గన్నెల గ్రామంలో 18 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మాణం జరుపుకుంటున్న ఏకలవ్య పాఠశాల భవనంను త్వరితగతిన పూర్తిచేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు నిర్మాణ కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఆదివారం బిజెపి పార్టీ మండల అధ్యక్షులు రామచందర్, జిల్లా ఉపాధ్యక్షులు దొంబు నాయుడు తదితరులతో కలిసి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా భవనం నిర్మాణ కాంట్రాక్ట్ మరియు సిబ్బందికి కలిసి పాఠశాల భవనమును త్వరగతిగా పూర్తిస్థాయిలో పూర్తి చేసి, విద్యాశాఖకు అప్పగించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కాకరి చిన్నయ్య, జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కీల్లో ఆనంద్, జిల్లా గిరిజన మోర్చా కోశాధికారి ఎం.సహదేవ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్ని బాధితులకు పైలా ఆర్థిక సాయం



మాడుగుల, జూలై 2, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల కె.కోటపాడు మండలం ఎ.భీమవరం గ్రామంలో ఈనెల 1వ తేదీన పినిశెట్టి అచ్చిబాబు తర్రా సోమునాయుడు కల్లం దగ్గర రెండు గడ్డి వాములు పాకలు, ధాన్యం, ప్రమాదవసత్తు కాలి పోవడం జరిగింది. భారీ ఆస్తి నష్టం జరిగింది. ఆదివారం వీరిని మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రొంగాలి మహేష్, మేడిచర్ల సర్పంచ్ పూడి నారాయణ మూర్తి, వైస్ సర్పంచ్ కొమర ధనుంజయ, తెలుగు యువత కార్యదర్శి పెదగాడి శివ, తాడి ధనుంజయ, తర్రా అప్పారావు, కొమర గంగునాయుడు, పూడి శ్రీను, వెలగల పైడం నాయుడు,బొడ్డు అక్కునాయుడు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అరబిందో అంబులెన్స్‌ల మూడవ వార్షికోత్సవం

### 104, 108, 102 అంబులెన్స్ సిబ్బందికి ఆటల పోటీలు



హుకుంపేట, జూలై 2, ప్రభాతవార్త

నిత్యం అనారోగ్యాలకు గురైన సామాన్య, మధ్యతరగతి, నిరుపేద ప్రజలకు 24 గంటలు సేవలందిస్తున్న అర బిందో ఎమర్జెన్సీ మెడికల్ సంస్థ మూడవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆ సిబ్బంది ఆధ్వర్యంలో మండలంలో ఆదివారం 108, 104, 102 అంబులెన్స్ పైలెట్లు, టెక్నీషి యన్స్, డేటా ఆపరేటర్లకు క్రికెట్, షటిల్ కాక్, చైర్ ఆటలను నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన వారికి అరబిందో కంపెనీ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. అనంతరం అరబిందో ఎమర్జెన్సీ మెడికల్ సంస్థ అల్లూరి సీతారామ రాజు జిల్లా మేనేజర్ మురళి మాట్లాడుతూ నిత్యం ప్రతిరోజు 24గం.లు ప్రజలకు సేవలు అందిస్తున్న అంబులెన్స్ సిబ్బందికు కొంత ఉపశమనం కలగడంతో పాటు వారిని ప్రోత్స హించే విధంగా ఉండడానికి సంస్థ ఆధ్వర్యంలో ఈఆటల పోటీలను నిర్వహిస్తున్నమన్నారు. ఎప్పటి కప్పుడు ప్రజల ఆరోగ్యం కోసమే 108, 104, 102 అంబులెన్స్ సిబ్బంది పరితపిస్తూ రాత్రి అయిన పగలైనా ఏ సమయంలోనైనా 24గం.లు ఫోన్ ద్వారా సమాచారం అందించిన వెంటనే వారి దగ్గరికి వెళ్లి హాస్పిటల్లో చేర్పించి వారికి సేవలందిస్తున్నారన్నారు. అటువంటి సేవలందిస్తున్న అంబులెన్స్ సిబ్బందికు ఈ ఆటలు పోటీలు నిర్వహించడం వల్ల వారు మరింత ఉత్సాహంగా పనిచేయడానికి ఆస్కారం ఉంటుందనే ఉద్దే శంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఆ సమస్త ఒఇ రామసూరి, 108 ఒఇ ఇబ్రహీం, అరబిందో అంబులెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వారపు సంతలో పోలవరం బాధితులకు సంఘీభావ నిధి వసూలు

అరకులోయ, జూలై 2, ప్రభాతవార్త



అరకులోయ మండలంలోని సుంకరమెట్ట గ్రామంలో ఆదివారం జరిగిన వారపు సంతలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పోలవరం బాధితులకు సంఘీభావ నిధి వసూలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు జూన్ 20 నుండి జూలై 4 వరకు 15 రోజులపాటు 400 కిలోమీటర్లు వందలాదిమందితో మండుట ఎండలో గడపగడపకి వెళ్లి పోలవరం బాధితుల కష్టాలు తెలుసుకుంటున్న సందర్భంగా అరకులోయ సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సంఘీభావ నిధి వసూలు చేస్తున్నామని చెప్పారు. పోలవరం బాధితులకు మేము సైతం వారి కష్టాల్లో ఉంటామని ప్రజలు స్పందించి తమ వంతు సహాయం చేస్తున్నారని తెలిపారు. సిపిఎం పార్టీ తరపున పోలవరం బాధితులకు అనేక విధాలుగా సహాయ సహకారాలు ఉంటాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వలన పోలవరం బాధితులు తీవ్ర అన్యాయానికి గురి అవుతున్నారని చెప్పారు. ప్రస్తుతం పోలవరం బాధితులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం అందించవలసిన సహాయం అందించకుండా ఆ ప్రాంత అభివృద్ధి మొత్తం జల సమాధి చేసి రాష్ట్ర అభివృద్ధి చేస్తామన్న ప్రభుత్వ ఆలోచన పై సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. పోలవరం నిర్మాణం కొరకు కేంద్ర ప్రభుత్వం అరకొర నిధులు ప్రకటించి పోలవరం ముంపు ప్రాంతంలో ఉన్న ఆదివాసి గిరిజనులకు తీవ్ర అన్యాయం చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. వారపు సంతలో సంఘీభవ నిధి కింద 3 వేల 180 రూపాయలు వసూలు చేశామని తెలియజేశారు. ఈ సంఘీభావ నిధి వసూలు కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు, పొద్దు బాలదేవ్, పద్మాపురం ఉప సర్పంచ్ జన్ని భగత్ రామ్, సిపిఎం పార్టీ సుంకర మెట్ట పంచాయతీ నాయకులు పాంగి నానిబాబు, సిహెచ్, గురుమూర్తి, మండల నాయకులు పాంగి రామన్న, గత్తుం బుజ్జిబాబు, జి.సత్యా రావు, టి.జోషి, కె.బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## పేదలంటే అంత నిర్లక్ష్యం ఎందుకు ..?



మాడుగుల, జూలై 2, ప్రభాతవార్త

పేదలంటే అంత నీర్లక్షం ఎందుకని సిపిఎం జిల్లా కార్యదర్శి కె,లోకనాధం ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిం చారు. ఆదివారం వి.మాడుగుల మండలం వమ్మలి ప్రాంతంలోని ఉర్లలోవ కొండ రెవెన్యూ పరిధిలోని ప్రాంతాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి.వెంకన్న జిల్లాకార్య వర్గసభ్యులు కె.గోవిందరావుతో కలిసి పరిశీలించారు. అనంతరం ఈప్రాంతంలో 2013 సంవత్సరంలో వమ్మలి గ్రామంలో మంజూరు చేసిన పట్టాదార్లుతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సంవత్సరాలు తరబడి జీడి తోటలు వేసుకొని వాటిపై ఆధార పడిజీవిస్తున్న పేదలను పాలకులు మోసం చేసారని మండి పడ్డారు పట్టాలు పాస్ బుక్కులు ఇచ్చి పది ఎళ్ళు అవుతున్న ఇప్పటి వరకు సర్వే నెంబర్లు సరిచేసి ఆన్లైన్ చేయక పోవడం అత్యంత దుర్మార్గమన్నారు. వమ్మలి గ్రామంలో 150 మంది దళితులు ఇతర పేదలకు ఉర్లలోవ రెవిన్యూ పరిధిలో 2013లో సంవత్సరంలో ఐదు ఆరు విడతల్లో 200 ఎకరాలకు వరకు డి,పట్టాలు పంపిణీ చేశారని 2014 వెబ్ ల్యాండ్ రికార్డు నమోదు అయిన తర్వాత ఉర్లోవ రెవెన్యూ విలేజ్ మ్యాప్ ఉందని కాని సెటిల్మెంట్ రికార్డ్ లేదన్నారు. దీంతో వెబ్లాండ్ రికార్డులో ఈ రెవెన్యూ విలేజ్ నమోదు కాలేదన్నారు. దీంతో అన్ సెటిల్ విలేజ్‌గా ఉండిపో యిందని దీనితో పట్టాలు ఇచ్చిన ఫలితం లేకుండా పోయిందన్నారు. గత 70సం.ల నుంచి జీడి మామిడి తోటలపై ఆధారపడుతున్నటువంటి పేదలు ధలిత రైతులకు ప్రభుత్వం వ్యవసాయానికి అనే సౌకర్యాలు కల్పిస్తుందని. ప్రభుత్వ యెక్క సంక్షేమ పథకాలు అందాలంటే వెబ్ లాండ్‌లో ఈ రెవిన్యూ విలేజ్ నమోదు అయ్యి ఉండాలని తెలిపారు. కానీ పట్టాలు ఉన్నా గాని వెబ్లాంట్ రికార్డులో నమోదు కావకపోడం వల్ల. డి పట్టాలు ఎందుకు పనికి రాకుండా ఉన్నాయని తెలిపారు. ఇదే ధనవంతులకు జరిగితే పాలకులు చూస్తూ ఊరుకుంటారా! అని ప్రశ్నించారు? దీనిపై జాయింట్ కలెక్టర్ స్వయాన విచారణ చేసి డి పట్టా సాగుదారు లందరినీ వెబ్లాంట్ రికార్డులు సెటిల్మెంట్ చేసి రికార్డులో నమోదు చేసి. ప్రభుత్వం ఇస్తున్నటు వంటి అన్ని సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మీ భూమి మా హామీ, కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న ఉర్లవ రెవెన్యూ అన్ సెటిల్డ్ విలేజ్ అవ్వడంతో సాగుదార్లుకు తీవ్ర అన్యాయానికి గురి అవుతున్నారని తెలిపారు. అభివృద్ధి పేరు చేప్పి మైనింగ్ కంపెనీలకు లీజులిస్తున్నారని లీజులిస్తున్న ఏరియాలో పేదలు జీడి తోటలకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. మైనింగ్ కంపినీలు ధళితులను పేదలను అన్యాయంగా నెట్టివేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఉర్లలోవకొండ చుట్టూ పేదలకు ఇచ్చిన పట్టాలు సర్వే నెంబర్లు సరి చేసి వెంటనే ఆన్లైన్ చేయాలని సాగులో ఉన్నవారి అందరికీ పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమం లో వి.మాడుగుల మండలం సిపిఎం నాయకులు కె భవాని దళితులు పాల్గొన్నారు.

## నూతన వైసీపీ జిల్లా అధ్యక్షులకు అభినందనలు తెలిపిన అనురాధ

మాడుగుల, జూలై 3, ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా నూతన పార్టీ అధ్యక్షులుగా బొడ్డేడ ప్రసాద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం వారిని అనకాపల్లి పార్టీ కార్యాలయంలో మహిళ విభాగం అధ్యక్షురాలు అనురాధ మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి గుడివాడ అమర్నాథ్ తదితర నాయకులు కార్యకర్తలు ప్రజ ప్రతినిధులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి టిడిపి మాజీ కౌన్సిలర్‌కి

## ఆర్థిక సహాయం మంజూరు చేసి అందజేసిన ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం, జూలై 2, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నర్సీపట్నం నియోజకవర్గం, నర్సీపట్నం మున్సి పాలిటీ పెద బొడ్డేపల్లికి చెందిన టీడీపీ మాజీ కౌన్సిలర్ రెడ్డి అప్పలనాయుడు సన్ ఆఫ్ సూరిబాబు, నూకాలమ్మ వీధి, నర్సీపట్నం రూ.7లక్షలు, వారి భార్య రెడ్డి లోవలక్ష్మి వైఫ్ ఆఫ్ చిననూకరాజు, నూకాలమ్మ వీధి, నర్సీపట్నం వారికీ రూ.3లక్షలు కలిపి పది లక్షల రూపాయాలను సిఎంఆర్ఎఫ్ నుండి మంజూరు చేయించి వైఎస్ఆర్ పార్టీ ఆఫీసులో ఈరోజు ఎమ్మెల్యే గణేష్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అదేవిధంగా కొత్తూరు శేషుబాబు, వేములపూడి, నర్సీపట్నం వారికీ రూ.45వేలు పులిబంటి సునిత, నర్సీపట్నం మునిసిపాలిటి వారికీ రూ.18వేలు మొత్తం రూ.10,63,000 పది లక్షల అరవై మూడు వేల రూపాయలను శాసన సభ్యులు పెట్ల ఉమా శంకర్ గణేష్ ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంజూరు చేయడం జరిగింది. పైన పేర్కొన్న 4 మంది లబ్దిదారులకు ఈ రోజు నర్సీపట్నం శాసన సభ్యులు పెట్ల ఉమా శంకర్ గణేష్ చేతులమీదుగా లబ్దిదారులకు స్వయంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే గణేష్ పార్టీలతో పని లేకుండా ముఖ్యమంత్రి సహాయ నిది తెలుగుదేశం పార్టీ వర్గీయులకు కూడా ఇవ్వ డం జరిగిందని అది వైఎస్సార్ పార్టీ ఘనతని అన్నారు. కష్టంలో ఉన్నప్పుడు ఆదుకోవడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, వైఎస్ఆర్ ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. సదరు బాధిత కుటుంబములకు ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం మంజూరు చేసి వారి కుటుంబానికి భరోసా కల్పించిన ముఖ్యమంత్రి అందుకు కృషి చేసిన నర్సీపట్నం శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర్‌గణేష్‌కు లబ్దిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ బోడపాటి సుబ్బలక్ష్మి, నర్సీపట్నం మునిసిపాలిటీ ప్రజా ప్రతినిధులు వైఎస్సార్‌సీపీ నాయకులు, కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

# అడుగులో అడుగేస్తూ ... ఓం నమో నరసింహాయ అంటూ నామస్మరణ చేస్తూ గిరి ప్రదక్షిణ

సింహాచలం, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామివారి దేవస్థానం, సింహాచలం పుణ్యక్షేత్రంలో ఆషాడ పౌర్ణమి నాడు గిరి ప్రదక్షిణ (గురుపున్నమి) ఉత్సవం అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యింది. ఆశేషంగా తరలివచ్చిన భక్తజన సందోహం నడుమ జిల్లా పోలీసు కమిషనర్ త్రివిక్రమ్ వర్మ, ఇవో వి.త్రినాధ్‌రావు, జెడి లక్ష్మీనారాయణ, 98వ వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం తొలిపావంచా వద్ద కొబ్బరికాయ కొట్టి గిరిప్రదక్షిణను ప్రారంభించారు. ఈ ఉత్సవంలో భాగంగా పూల రథం ఊరేగింపు మరింత ఆకర్షనీయంగా భక్తులను ఆకట్టుకుంది. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు స్వామి నిజనిత్య రూపాలతో కూడిన పుష్పరథంను అనువంశిక ధర్మకర్త పి.అశోక్‌గజపతిరాజు, కార్యనిర్వహణధికారి వి.త్రినాద్‌రావు, ఇఇ శ్రీనివాసరాజు, దేవస్థానం అధికారలు, సిబ్బంది కొబ్బరికాయ కొట్టి ప్రత్యేకపూజలు అనంతరం జెండా ఊపి ప్రారంభించారు. భక్తుల బాధల నుంచి భక్తిబావాలు వైపునకు మళ్ళించడానికి ప్రదక్షిణ తోడ్పడుతుంది. ఈ విధంగా మనస్సును ముందుగా శుభ్రపరచుకొని, పవిత్రమొనరించుటకు ద్వారా తరువాత మూలవిరాటును దర్శించుకొనినప్పుడు, ఇతర ఆలోచనలు లేకుండా పరిపూర్ణమైన మనస్సుతో దైవాన్ని ప్రార్ధించడానికి, దైవంపై మనస్సును సంపూర్ణంగా లగ్నం చేయడానికి ప్రదక్షిణ ఉపకరిస్తుంది. ప్రదక్షిణ అనే పదంలోనే ప్రతి అక్షరానికి భావార్ధం ఉంది. ప్ర, అనగా పాప నాశనమని, ద, అనగా కోరికలను నేరవేర్చుట అని, క్ష, అనగా భవిష్యత్తు జన్మల నుంచి విమోచనం అని ణ, అనగా జ్ఞానం ద్వారా ముక్తిని ప్రసాదించునదని అర్థం. ప్రదక్షణలో సవ్యప్రదక్షణ, అసవ్యప్రదక్షణ అని రెండు పద్ధతులున్నాయి. గడియారంలో ముల్లులు తిరిగే దిశలో చేసే ప్రదక్షణ సవ్యప్రదక్షణ అంటారు. ఈ ప్రదక్షణలో విగ్రహం భక్తుడికి కుడిపక్కన ఉంటుంది. అపసవ్య ప్రదక్షణలో ఎడమ పక్కన ఉంటుంది. శుభకార్యాలలో సవ్య ప్రదక్షణ ఉంటుంది. ప్రదక్షణ ఎన్నిసార్లు చేయాలనేది భక్తుని ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉంటుంది. తక్కువసంఖ్యలో ప్రదక్షణలు చేసేటపుడు సాధారణంగా చేసి సంఖ్యలయిన ఒకసారో, మూడుసార్లు, ఐదుసార్లో, తొమ్మిదిసార్లో, పదకొండుసార్లో చేస్తారు. కొన్ని సందర్భంలో ప్రతిరోజు ఒక నిర్ణత సమయంలో 11 రోజులలో, 40 రోజులు కూడ చేస్తుంటారు. ఏదేని కోరిక నేరవేరడానికి ప్రతిరోజు ఇన్ని ప్రదక్షణలు చొప్పున ఇన్ని రోజులు చేస్తామని మొక్కుకోవడం కూడ జరుగుతుంది. గిరిప్రదక్షణ పదేళ్ల క్రితం వరకు గ్రామిణ ప్రాంతాలకు చెందిన భక్తులే అధికంగా వచ్చేవారు. ఇటీవల కాలంలో అటు దేవస్థానం, ఇటు స్వచ్ఛంధ సంస్థలు విస్తృత ఏర్పాట్లు చేస్తుండడంతో నగరవాసులు యాత్రలో భారీగా పాల్గొంటున్నారు. నడివయస్కులు, యువతీ యువకులు వేలాదిగా గిరిప్రదక్షణ చేస్తున్నారు. అనూహ్యంగా అరవై ఏళ్ల దాటిన వృద్ధులు కూడా గత రెండు, మూడేళ్ళుగా గిరిప్రదక్షిణ పాల్గొంటున్నారు. పల్లెవాసులతో పాటు పట్టణ వాసులు పోటెత్తారు.

### చల్లబడిన వాతావరణం ......

మొన్నా, నిన్న వర్షం భారీగా కురిసినప్పటికీ, ఆ సింహాద్రినాధుని కరుణ కటాక్షం వలన వరుణుడు భక్తులపై కరుణ కురిపించి వలన భక్తుల ఉపశమనం పొందారు. కాళ్లకు చెప్పులు లేకుండా నడిచే భక్తులకు ఎండవల్ల బొబ్బలు ఎక్కే అవకాశాలు అధికం. ఉదయం యాత్ర ప్రారంభించిన భక్తులు మధ్యాహ్నం సగం యాత్ర పూర్తి చేసే సమయానికి వాతావరణం చల్లగా మారిపోవడంతో యాత్ర సులభతరం అయింది.

### ఉత్సవ విశేషాలు

గిరిపౌర్ణమి ఉత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సింహాచలం పరిసరాల భక్తజన ప్రవహన్ని తలపించాయి. గోశాల కూడలి మొదలుకొని అడవివరం ప్రధాన రహదారి, తొలిపావంచా, సింహగిరి మెట్లమార్గం, సింహాచలం కొండ ప్రాంతాలు ఇసుకేసిన రాలనంత భక్త సందోహంతో నిండిపోయాయి. గోశాల కూడలి వద్ద ఆదివారం వేకువజామున నుంచి విపరీతమైన రద్దీ ఏర్పడింది. అతి పెద్ద కూడలి సైతం భక్తులతో నిండిపోయాయి. స్థానికులు పలుచోట్లు భక్తులకు తాగునీరు పంపిణీ చేశారు. వేకువజామున నుంచి తొలిపావంచా ప్రాంతంలో భారీ రద్దీ ఏర్పడింది. భక్తులు కొబ్బరికాయలు కొట్టి మెట్లమార్గంలో సింహగిరికి బయలుదేరారు. గిరిప్రదక్షణ చేసి వచ్చిన భక్తులు అలసిపోయి మెట్ల మార్గంలో తాగునీరు అందక భక్తులు ఇబ్బంది పడ్డారు.

### స్వచ్ఛంధ సంస్థలు సేవలు ప్రశంసనీయం

గిరి ప్రదక్షణ నేపథ్యంలో సింహగిరి చుట్టూ పలు స్వచ్ఛంధ సంస్థలు భక్తులకు పూర్తి స్థాయిలో సేవలు అందిస్తున్నాయి. ఇక్కడ గోశాల జంక్షన్ ఆయుష్మాన్ హస్పటల్ సి.ఈ.ఓ. కర్రి స్వామి ఆధ్వర్యంలో వేలాదిమంది భక్తులకు ఉచిత మందులు, మాజీ ఎమ్మెల్యే కర్రి సీతారాం ఆధ్వర్యంలో పాలు,మజ్జిగ, బిస్కట్లు అందజేశారు. అనంతరం స్వామి మాట్లాడుతూ పేదవారికి వైద్యం అందించడంలో ఎల్లప్పుడు మా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ ఏర్పాటు చేసిన ఉచిత ప్రసాదాలు, బాదంపాలు, మజ్జిగ కౌంటర్లు పలు సంస్థలు ఏర్పాటు చేశాయి. ఈ సందర్భంగా భక్తులు సేవలో స్వచ్ఛంధ సంస్థలు సేవలు ప్రశంసనీయమని భక్తులు కొనియాడారు.

# వైఎస్ఆర్ సీపీకి జై కొట్టిన ఏపీ ప్రజలు

7వ పేజీ తరువాయి

25 లోకసభ స్థానాలు పార్టీ గెలుపొందనుందని ఈ సర్వే వెల్లడించిందని చెప్పారు. ఈ ఎన్నికల్లో టిడిపి ఓటమి ఖాయమని, టీడీపీ కేవలం 36% ఓట్లకే పరిమితం కానుందన్నారు.

### ఉధృతంగా సాగుతున్న జగనన్న సురక్ష

అర్హులు ఏ ఒక్కరూ మిగిలిపోకుండా ప్రభుత్వ సేవలు అందించడమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమం సాగుతుందని చెప్పారు. రాష్ట్రంలో 1,305 సచివాలయాల వద్ద శనివారం నుంచి జగనన్న సురక్షా క్యాంపులకు శ్రీకారం చుట్టారని, ఈ కార్యక్రమం ఈనెల 31 వరకు జరగనుందని తెలిపారు. తొలి రోజే 3.69 లక్షలకు పైగా వినతులు పరిష్కారం అయ్యాయని వెల్లడించారు.

### వర్షాకాల సంక్రమించే వ్యాధులతో అప్రవత్తంగా ఉండాలి

వర్షాకాలంలో సంక్రమించే వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని ఆయన చెప్పారు. వర్షాకాలం ప్రారంభమయ్యే కొద్దీ మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, బ్లాక్ జ్వర్, జపనీస్ ఎన్‌సెఫాలైటిస్ వంటి వెక్టార్ ద్వారా సంక్రమించే వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు తమ ఇళ్లలో, చుట్టు పక్కల ప్రాంతాల్లో ఈగలు, దోమలు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ వ్యాధులను నయం చేయడానికి నివారణ ఉత్తమ మార్గమని ప్రజలకు ఆయన సూచించారు.

# బొడ్డేడ ప్రసాద్‌కు ఘన స్వాగతం

అనకాపల్లి, జూలై 2, ప్రభాతవార్త

పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షునిగా నియమితులైన తర్వాత తొలిసారిగా అనకాపల్లి వచ్చిన బొడ్డేడ ప్రసాద్‌కు పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆదివారం ఉదయం తిరుపతి నుంచి నేరుగా అనకాపల్లి చేరుకున్న ప్రసాద్‌ను రైల్వేస్టేషన్ దగ్గర నుంచి పెద్దఎత్తున అభిమానులు కార్యకర్తలు, నాయకులు, స్వాగతం పలికి అతన్ని అనకాపల్లి పార్టీ కార్యాలయానికి తీసుకువచ్చారు. ప్రసాద్ నేరుగా మంత్రి అమర్నాధ్ కలిసి ఆయనను పూలమాలతో సత్కరించి ఆ తర్వాత పార్టీ కార్యాలయం ఆవరణలో ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి అమర్నాధ్ సుకుమార్ వర్మ దంతులూరి దిలీప్, చిక్కాల రామారావు జెడ్పిటీసీలు ఈర్ల అనురాధ, భీశెట్టి సత్యవతి, శ్రీధర్ రాజు, బాబు గోలవెల్లి శ్రీనివాసరావు, మనసాల కిషోర్, ఎంపీపీ లక్ష్మి గున్నయ్య నాయుడు, ఎంపీపీ గోర్లి సూరిబాబు, కార్పొరేటర్ జాజుల ప్రసన్న రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ పలక యశోద రవి రాష్ట్ర గవర కార్పొరేషన్ ఎంపీటీసీలు జడ్పీటీసీలు, సర్పంచులు, పార్టీలో వివిధ పదవుల్లో ఉన్న నాయకులు, వైసీపీ కుటుంబ సభ్యులు బొడ్డేడ ప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రత్యేక వాహనంపై మంత్రి అమర్నాధ్ బొడ్డేడ ప్రసాద్ పార్టీ కార్యాలయం నుంచి ఊరేగింపుగా బయలుదేరి రింగు రోడ్డు మీదుగా చిన్న నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వేలాదిమంది అభిమానులు బైక్ ర్యాలీతో బొడ్డేడ ప్రసాద్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించడంతో పార్టీ క్యాడర్లో నూతన ఉత్సాహం నెలకొంది.

# గిరిప్రదక్షిణ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్న కలెక్టర్, కమిషనర్

విశాఖపట్నం, జూలై 2, ప్రభాతవార్త

శ్రీవరహాలక్ష్మీ నృసింహస్వామి సింహచల దేవస్థానం గిరి ప్రదక్షిణ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నట్టు జిల్లా కలెక్టర డాక్టర్ ఏ మల్లికార్జున అన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక అప్పుఘర్ వద్ద భక్తులకు చేసిన ఏర్పాట్లను మెడికల్ క్యాంపులను జీవిఎం కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మతో కలిసి కలెక్టర్ డాక్టర్ ఏ మల్లిఖార్జున పరిశీలించారు. అనంతరం వెంకోజిపాలెం వద్ద భక్తుల కోసం ఏర్పాటు చేసిన మంచి నీరు పంపిణీ మెడికల్ క్యాంపును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భీమిలీ రెవెన్యూ డివిజనల్ అధికారి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతి ప్రమోటర్స్ 17వ వార్షికోత్సవం

విశాఖపట్నం, జూలై 2, ప్రభాతవార్త

అమ్మలాంటి అనుబంధం అనే నినాదంతో సంస్థతో అనుబంధం ఉన్న వినియోగదారులకు మార్కెటింగ్ సిబ్బందికి స్వచ్ఛమైన అమ్మలాంటి సేవలు అందిస్తున్న స్వాతి ప్రమోటర్స్ 17వ వార్షికోత్సవ వేడుకలు సంస్థ అధినేత స్వాతి కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు సంస్థ అధినేత స్వాతి కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు బలయ్యశాస్త్రి లే అవుట్‌లోని ప్రధాన కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంస్థ సిబ్బంది ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను చైర్మన్ కృష్ణారెడ్డి కట్ చేసి వేడుకల్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ ఎం డి రమేష్ రెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ రెండు దశాబ్దాలుగా ఆంధ్రా తెలంగాణ ప్రధాన నగరాలలో కస్టమర్లకు తమ వివిధ వెంచర్ల ద్వారా సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు 85 వెంచర్లు అన్ని గవర్నమెంట్ ఆసుపత్రిలలో సకాలంలో కస్టమర్లకు అందజేసినట్టు తెలిపారు ఈ సందర్భంగా సంస్థ 17 వసంతాలు ప్రయాణంలో తమ సంస్థ మీద నమ్మకం ఉంచిన కస్టమర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. తమ సంస్థలో భాగమైన మార్కెటింగ్ ఎడ్మిన్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఈడీ సురేష్‌రెడ్డి డైరెక్టర్ జి.రామారావు అసిస్టెంట్ డైరెక్టర్ ఎం ఎస్ ఎన్ రాజు డీజీఎంలు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య యువజన సంఘం బృందాన్ని అభినందించిన మాజీ జెడి లక్ష్మీనారాయణ

జగదాంబ,జూలై 2,ప్రభాతవార్త

సింహాచలం వరాహ నరసింహస్వామి గిరిప్రదక్షిణ సందర్భంగా ఆర్యవైశ్య యువజన సంఘం విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో సీతమ్మధార మెయిన్‌రోడ్ హెచ్‌బికాలనీ లాస్ట్ బస్ స్టాప్ వద్ద గల బాలాజీ ఫంక్షన్‌హాల్ ఎదురుగా గిరిప్రదక్షిణ చేస్తున్న భక్తులకు ఇడ్లీ, టమాటాబాత్, తీపి బూంది వంటి ఫలహారములు తయారుచేసి అందించారు. ఆదివారం సాయంత్రం 5 గంటల నుండి నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ప్రముఖ న్యాయవాదులు ఎంకె.శ్రీనివాస్, ఎంఎస్ వెంకటేష్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సువారు 125 కేజీల మినపప్పు, సరిపడ ఇడ్లీరవ్వతో తయారుచేసిన సుమారు 15వేల ఇడ్లీలు,25 కేజీల బొంబాయి రవ్వతో తయారుచేసిన టమాటాబాత్, మరియు 30 కేజీల సెనగపిండితో తయారుచేసిన తీపి బూంది భక్తులకు ఫలహారం వితరణ చేసారు. గిరిప్రదక్షిణ చేస్తున్న సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ శ్రీలక్ష్మీనారాయణ ఆ మార్గంలో ప్రయాణిస్తు ఈ శిబిరంలో సేవచేస్తున్న ఆర్యవైశ్యసంఘం సభ్యులను గిరిప్రదక్షిణ చేసు న్న భక్తులకు బలవర్ధకమైన ఫలహారం అందిస్తున్నందుకు అభినందించి కొంతసేపు భక్తులకు ఫలహార పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులునల్లూరి నూకరాజు, కార్యదర్శిపూసర్ల సురేష్‌కుమార్‌లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా గిరి ప్రదక్షి భక్తులకు ఫలహారం పంపిణి కార్యక్రమంచేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమం చైర్మన్ పూసర్ల సుధీర్ మాట్లాడుతూ ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు స్వచ్ఛందంగా విరాళ రూపంలో అందించిన పచారీ సరుకులు, నగదు మొత్తంతో భక్తులకు ప్రసాదం పంపణివేస్తున్నట్టు తెలిపారు. ఫలహార ప్రసాదం గైకొనిన భక్తులు ఆర్యవైశ్య యువజన సంఘాన్ని అభినందించారు.

# పేదరికం నిర్మూలన, ప్రజా శ్రేయస్సు కోసమే సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం, జూలై 2, ప్రభాతవార్త



ప్రజలు ఆర్థిక అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. ఆదివారం నర్సీపట్నం మున్సిపాలిటీ 16వ వార్డు శారద నగర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వార్డ్ లో ప్రజలు తమ గడప ముందు నిలబడి ఘన స్వాగతం పలికారు. హారతులు పట్టి ,పూల వర్షం కురిపించారు. తమ వార్డులో అభివృద్ధి పనులు అమలు చేసిన ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్‌ను, వార్డ్ కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి, చైర్పర్సన్ సుబ్బలక్ష్మిలను ఎక్కడికి అక్కడ ప్రజలు తమ ఇళ్లల్లోకి ఆహ్వానించి సాలువాలు కప్పి సన్మానించారు. జగనన్న నవరత్నాల ద్వారా పేదలు లక్షాధికారులుగా మార్చారని, గడపగడపలోను ఆర్థిక అభివృద్ధి కనిపిస్తుందని, ఇది సామాజిక అభివృద్ధి కాదా అని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు మళ్ళీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని, ఎమ్మెల్యే గణేష్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, మున్సిపల్ సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, శాలివాహన కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ అర్జున, వీరమాచినేని శ్రీనివాసరావు, బోలెం చిరంజీవి ఏఎన్ఎల్ శ్రీను, చిన్నపిల్లల వైద్య నిపుణులు డా.కెవి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆస్తులకి రక్షణ లేకుండా పోయింది

## మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం, జూలై 2, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం నర్సీపట్నంలోని మాజీ మంత్రి చింత కాయల ఈరోజు ఒక వీడియో విడుదల చేశారు. ఆ వీడియోలు వెంకటేశ్వర స్వామికి చెందిన ఆస్తులకి ఈ వైసీపీ ప్రభుత్వంలో రక్షణ లేకుండా పోయిందని అడ్డంగా దోచుకుతింటున్నారని తీవ్ర పదజాలంతో విమర్శించారు. తిరుపతిలోని వెంకటేశ్వర స్వామికి చెందిన ఆస్తులు ఆన్లైన్లో పెట్టాలని కోరారు. వెంకటేశ్వర స్వామి ట్రస్ట్ అనే పేరు పైన 10500 వసూలు చేస్తున్నారని 500 స్వామి వారికి చెందుతని మిగతా పదివేలు ఏమైపోతుందో రసీదు కూడా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి సత్యనారాయణ మొన్న విశాఖపట్నం వచ్చినప్పుడు ఆన్లైన్ రికార్డులు ఉన్న భూమికి మా దగ్గర ఉన్న భూమికి 41,300 ఎకరాలు తేడా వస్తుందని స్వయంగా మంత్రి చెప్పారని దానిపైన ఆ మంత్రి ఏ చర్యలు తీసుకున్నారు చెప్పాలని అన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో దేవుడు ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వారు అనుచరణ గణం ఎక్కడ భూమి కనిపిస్తే అక్కడ దోచుకు తింటున్నారని ముఖ్యంగా దేవాదాయ ధర్మాదాయ శాఖకి సంబంధించిన దేవాలయ భూములు కూడా వదలట్లేదు తీవ్రంగా ఆరోపించారు.

# లోకుల గాంధీ జన్మదినం సందర్భంగా అనాధ పిల్లలకు అన్నదానం

## పాల్గొన్న అల్లూరి సీతారామరాజు జిల్లా కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు దూనబోయిన రమణ

చింతపల్లి, జూలై 2, ప్రభాతవార్త



కీర్తిశేషులు లోకులు గాంధీ 48వ జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలో నల్లబెల్లి చారిటబుల్ ట్రస్ట్‌లో ఉన్న అనాధ పిల్లలకు ఆదివారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ గాంధీ ది తోడు ట్రస్ట్ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో అనేక సేవలు చేశారని ఆయన జన్మదినం గుర్తుండేలాగా ఈ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులని పిల్లల సమక్షంలో ఈ కార్యక్రమం చేయడం గాంధీనీ స్మరించుకోవడం బాధగా ఉన్నా, ఆయన చేసిన కార్యక్రమాలు, సేవలు, గుర్తించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఈరెళ్ళి రాజేష్, ఇందుగ శేఖర్, ఇమ్మంది మెదగిరి, గుత్తుల లోవరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

# కష్టాల్లో పాలుపంచుకుంటున్న పూర్వ విద్యార్థులు



భీమునిపట్నం, జూలై 2, ప్రభాతవార్త

భీమిలి మండలం తాటితూరు వారంతా 2000–2001 తాటితూరు హై స్కూల్ పూర్వ విద్యార్థులు.. వీరంతా నిత్యం సంవత్సరానికి ఒక్కసారి అయినా ఆత్మీయ కలయిక పేరుతో పూర్వ విద్యార్థులందరూ ఒకచోట కలిసేవారు. అయితే ఇప్పుడు కష్టాల్లో కూడా మీ ఉన్నాము అని నిరూపించుకున్నారు..ఈ పూర్వ విద్యార్థులు తమ ఆత్మీయ మిత్రుడు చింతపల్లి వెంకట్రావు అనే మిత్రుడికి వారం రోజుల నుండి బాగులేదు అని, తమ మిత్రుడి కుటుంబ పరిస్థితి కూడా అంతంతమాత్రంగానే ఉన్నదని తెలుసుకొని, నీకు మేము ఉన్నాం అనే భరోసా ఇస్తూ, తన ప్రాణ స్నేహితులు అందరూ తన మిత్రుడిని పరామర్శించి పూర్వ విద్యార్థులందరూ రూ.30వేలు (అక్షరముల 30 వేల రూపాయలు) తమ మిత్రుడికి అందజేయడం జరిగింది. కష్టాల్లో కూడా ఇలాంటి స్నేహితులు ఉంటారా అని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సురాల వెంకట్రావు (కేబుల్ వెంకట్రావు) సరగడ శ్రీను తుపాకుల అప్పల నాయుడు, కారి రమేష్, సతీష్, బంగారు రాజు, పైడ్రాజు, నాగరాజు, సురేష్, రంగనాయకులు, ఈశ్వర రావు, అప్పారావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# గిరిప్రదక్షిణలో మాడుగుల మహిళలు కోలాటం

మాడుగుల, జూలై 2, ప్రభాతవార్త



ఆదివారం సింహాచలంలో జరిగిన గిరి ప్రదక్షిణలో మాడుగులకి చెందిన కోలాట బృందం మహిళలు రథం వద్ద, సింహాచలం వీధుల లోనూ కోలాట నృత్య ప్రదర్శనలు చేశారు. వీరితో పాటు ఇంకా పలు కోలాట బృందాలు గిరి ప్రదక్షణలో కోలాటం ప్రదర్శించి వారి భక్తుని చాటుకున్నారు.

# చోడవరం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డోన్ టు డస్క్




చోడవరం, జూలై 2, ప్రభాతవార్త

చోడవరం వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఉదయస్థమాన కార్యక్రమంలో భాగంగా డాన్ టు డస్ కార్యక్రమాన్ని ఈ సందర్భంగా వివిధ వర్గాల వారికి సేవా కార్యక్రమాలు చేపట్టారు. వాసవి క్లబ్ వనితా క్లబ్, కపుల్స్ క్లబ్, యూత్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన డాన్ టు డెస్క్ కార్యక్రమంలో అంతర్జాతీయ వాసవి క్లబ్ ప్రతినిధి పవిత్ర శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై క్లబ్స్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులకు పథకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని క్లబ్లు కూడా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారు సూచించిన ప్రకారం అన్ని రకాల సేవా కార్యక్రమాలు వాసవి క్లబ్ సభ్యుల ఆర్థిక సహాయ సహకారాలతో పూర్తిగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగు క్లబ్బులకు కూడా ప్రెసిడెంట్ సెక్రటరీ ట్రెజరర్లకు గోల్డ్ మెడల్స్ పొందడం జరిగిందని తెలిపారు.

# భద్రాచలం ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యుడు వెంకయ్యకు ఘన సన్మానం

కూనవరం, జూలై 2, ప్రభాతవార్త



వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కూనవరంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ దుద్దుకూరి వెంకయ్యకు భద్రాచలంలో ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. శనివారం భద్రాచలం పట్టణంలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ వైద్యులతో పాటు పలువురు ప్రముఖులు, ప్రభుత్వ వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చింతూరు డిఎంహెచ్ఓ డాక్టర్ పుల్లయ్య, చింతూరు, కూనవరం ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్ డాక్టర్ కోటిరెడ్డిలు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన కూనవరంలో డాక్టర్ వెంకయ్య 48సం.ల పాటు ఏజెన్సీ ప్రజలకు విశేష సేవలందించారని కొనియాడారు. సీనియర్ డాక్టర్‌గా మంచి పేరు పొందారని ప్రశంసించారు. అనంత రం డాక్టర్ వెంకయ్య దంపతులను శాలువాతో సత్కరించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ చంద్ర ప్రసాద్, డాక్టర్ సుబ్బరాజు, డాక్టర్ జయ భారతి, డాక్టర్ స్పందన తదితరులు పాల్గొన్నారు.

# నేటి జగనన్న సురక్ష కార్యక్రమాల వివరాలు

పాడేరు, జూలై 2, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన జగనన్న సురక్ష కార్యక్రమాలు ఈ నెల మూడవ తేదీన జిల్లాలోని 12 మండలాల పరిధిలో గల 19 సచివాలయాల పరిధిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ఆయా గ్రామస్తులకు అవసరమైన 11 రకాల ధృవపత్రాలు పంపిణీ చేస్తారు.

### షెడ్యూల్ వివరాలు...

అడ్డతీగల మండలంలో అడ్డతీగల 1 చింతపల్లి మండలంలో అన్నవరం, కొయ్యూరు మండలంలోని దేవీపట్నం 2 డుంబ్రిగూడ మండలంలోని అరకు, పోతంగి జి.మాడుగుల మండలంలోని పెదలోచలి, వంతల, గంగవరం మండలంలోని మోహనపురం, హుకుంపేట మండలంలోని భీమవరం, సంతరి, కొయ్యూరు మండలంలో చిట్టెంపాడు, రాజేంద్రపాలెం, కూనవరం మండలంలో రేగులపాడు, మారేడు మిల్లి మండలంలో సున్నంపాడు, రాజవొమ్మంగి మండలంలో దుసరి పాము, కింద్ర, రంపచోడవరం మండలంలో ఫోక్స్ పేట, ఊట్ల సచివాలయ పరిధిలో గల గ్రామాల్లో జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించారు.

# అధిక రక్తపోటుకు బంధవీధి టీచర్ ప్రభావతి మృతి

## తల్లి కూడా ఒకే రోజు మృతితో కొత్తపాడేరులో విషాదం -కొత్తపాడేరులో అంత్యక్రియలు

పాడేరు, జూలై2, ప్రభాతవార్త



జి.మాడుగుల మండలం బంధవీధి ఆశ్రమ పాఠశాలలో సోషల్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న లంపెముకి ప్రభావతి అధిక రక్తపోటుతో విశాఖపట్నం ఆస్పత్రిలో చికత్సపొందుతూ మృతి చెందారు. నాలుగు రోజుల క్రితం అధిక రక్తపోటుతో స్పృహ కోల్పోయి పడిపోయారు. దీంతో అత్యవసర వైద్యం నిమిత్తం విశాఖపట్నం తరలించారు. అపస్మారక స్థితిలో ఉన్న టీచర్ ప్రభావతి విశాఖ ఆస్పత్రిలో అత్యవసర వైద్యం చేస్తుండగా ఆదివారం విశాఖ ఆస్పత్రిలో మృతి చెందారు. టీచర్ ప్రభావతి పార్థివ దేహాన్ని స్వగ్రామమైన కొత్త పాడేరులో తీసుకు వచ్చి భర్త, బంధువులు అంత్యక్రియలు నిర్వహించారు. టీచర్ మృతికి ఉపాధ్యాయ సంఘాలు ప్రగాఢ సంతాప సానుభూతిని ప్రకటించారు. మృతిచెందిన టీచర్ ప్రభావతి పాడేరు శ్రీ మోదకొండమ్మ ఆలయం మోద మాంబ కాలనీలో సొంత ఇల్లు నిర్మించుకుని నివాసం ఉంటున్నారు. ఇదిలా ఉండగా మృతి చెందిన టీచర్ ప్రభావతి తల్లి విశాఖపట్నంలో ఒక అనాధాశ్రమంలో ఉంటూ ఆదివారం మృతి చెందారు. దీంతో ఒకే రోజు ఒకే కుటుంబంలో తల్లి కూతురు మృతి చెందటంతో కుటుంబంలో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఒకే రోజు తల్లి, కూతుర్లకు ఒకరి తర్వాత ఒకరిని అంత్యక్రియలు నిర్వించడంతో విషాదం అలుముకుంది.

# గురు పౌర్ణమి సందర్భంగా అన్న దాన కార్యక్రమం



యలమంచిలి, జూలై 2, ప్రభాతవార్త

నేడు గురు పౌర్ణమి సందర్భంగా యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో సాయిబాబా మందిరాలు వద్ద భారీ ఎత్తున అన్నదాత కార్యక్రమానికి శ్రీకా రం చుట్టారు. ఇందులో భాగంగా సాయిబాబా ఆలయాలను ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. యలమంచిలి జలాల్ వీధిలో గల సాయిబాబా ఆలయం వద్ద 24గం.ల ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం మొదలై గురు పౌర్ణమైన సోమవారం ఉదయం వరకు ఏకాహం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రతినిధులు తెలియజేశారు.

# ద్రావకం సీజ్

యలమంచిలి, జూలై 2, ప్రభాతవార్త

యలమంచిలి జాతీయ రహదారి పురుషోత్తం సమీపంలో రోడ్డు పక్కన 20 లీటర్ల ద్రావకాన్ని సీజ్ చేసినట్లు రూరల్ ఎస్సై సన్నీ బాబు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ ద్రావకం ఏమిటి అన్నది ఎఫ్ఎస్ఎల్ టెస్టులకు పంపుతున్నామని తెలిపారు.

# మద్యం సేవించి.. మితిమీరిన వేగంతో..!

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో శనివారం రాత్రి తెలుగుతల్లి ఫ్లై ఓవర్‌పై జరిగిన బీభత్సంతో భయానక వాతావరణం చోటుచేసుకొంది. ఊహించని రీతిలో జరిగిన ఘోర ప్రమాదంలో మృతుల సంఖ్య రెండుకి చేరుకోక మరో వ్యక్తి ప్రాణాలతో పోరాడుతున్నాడు. టాటా హేరియర్ వాహనం అతివేగంగా దూసుకొచ్చి, ఫ్లైఓవర్ మీద వెళ్తున్న ఓ బైకు, స్కూటీలను ఢీకొట్టడంతో ప్రమాదం చోటుచేసుకొంది. ఈ ఘటనలో బైక్స్‌పై వెళ్తున్న వ్యక్తి ఫ్లైఓవర్ మీద నుండి 30 అడుగుల కిందకి పడిపోయాడు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. టాటా హేరియర్ నడుపుతున్న వ్యక్తి మద్యం మత్తులో వేగంగా వాహనాన్ని నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగింది. అతడ్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

### ప్రమాదం జరిగిందిలా...

చార్విక్ అనే వ్యక్తి సఫారీ వాహనంలో బ్రిడ్జిపై వెళ్తున్నాడు. అప్పటికే ఆయన పూటుగా మద్యం సేవించడంతో అటుగా వెళున్న ద్విచక్ర వాహనాల్ని బలంగా ఢీకొట్టాడు. డిస్కవర్ అనే ద్విచక్ర వాహనంపై హరి కుమార్ అనే వ్యక్తితో కలిసి యశ్వంత్ అనే యువకుడు ప్రయాణిస్తున్నాడు. ఆ బండిని చార్విక్ వాహనం బలంగా ఢీకొనడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ యశ్వంత్ ప్రాణాలు కోల్పోయాడు. అదే సమయంలో స్కూటీ అనే మరో వాహనంపై బోనె జయకృష్ణ ప్రయాణిస్తుండగా తీవ్ర కావడంతో ఆస్పత్రికి గాయాలు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. ఇదిలా ఉంటే హరికుమార్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇదిలా ఉంటే ఘటనా స్థలంలో భయానక దృశ్యాలు జనాన్ని బెంబేలెత్తించాయి. సఫారీ ఢీకొనడంతో ఏకంగా ఆ వాహనం బ్రిడ్జిపై నుంచి కిందకు పడిపోయిన దృశ్యం కళ్లెదుటే కనిపించడంతో అక్కడి వారంతా వాహనాలూ నుజ్జునుజ్జయిపోవడంతో భయపడిపోయారు. ఈ నేపథ్యంలో వాహనాన్ని మద్యం మత్తులో కారుని నడిపిన చార్విక్‌ని అరెస్ట్ చేయడంతో పాటు ఏపి 39 ఎల్ఎఫ్ 5999 నెంబర్ గల టాటా హేరియర్ కారుని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉండగా మురళినగర్‌లో నివాసం ఉంటున్న చర్విక్ రియల్ ఎస్టేట్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నాడు. చర్విక్ స్వస్థలం గన్నవరం శనివారం రాత్రి ఓ పార్టీకి హాజరై పూటుగా మందుకొట్టి కారు నడిపి ప్రమాదానికి కారణం అయినట్టు తెలుస్తోంది.

# నేడు విశాఖ సిటీ పోలీస్ స్పందన కార్యక్రమం రద్దు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో నేడు స్పందన కార్యక్రమ రద్దు చేస్తునట్టు నగర్ పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. జూలై 2,3 తేదీలలో జరగనున్న సింహాచలం దేవస్థానం గిరి ప్రదక్షిణలో ఎటువంటి అపశ్రుతులు జరగకుండా నగర పోలీసులు ప్రణాళికతో పటిష్ట బందోబస్తు చర్యలు చేపడుతున్న దృష్ట్యా సోమవారం జరగవలసిన స్పందన కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని పేర్కొన్నారు. తిరిగి యధావిధిగా ప్రతీ సోమవారం నిర్వహించబడుతుందనీ, ప్రజలు సదరు విషయాన్నీ గమనించగలరని పేర్కొన్నారు.

# ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

విశాఖపట్నం, జూలై 2, ప్రభాతవార్త

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత అని జీవీఎంసీ పరిధి 60వ వార్డు గ్లలపాలెం మార్కెట్ యార్డు లోని సాయిబాబా గుడిలో నిర్వహించిన గురు పౌర్ణమి వేడుకల్లో పశ్చిమ నియోజకవర్గం వైఎస్సార్సీపీ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు వేదమంత్రాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# భక్తులకు పులిహోర, మజ్జిగ పంపిణీ చేసిన మేయర్ గిరిప్రదక్షిణలో సొంత నిధులతో సేవ

విశాఖపట్నం, జూలై 2, ప్రభాతవార్త

గిరి ప్రదక్షిణకు వచ్చే భక్తుల సౌకర్యార్థం విశాఖ మేయర్ గొలగాని హరివెంకటకుమారి మజ్జిగ, పులిహోర పంపిణీ ఏర్పాట్లు చేపట్టారు. అదివారం పెదగదిలిలోని తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన శిబిరంలో భక్తులకు ప్రసాదాలందచేశారు. సింహాద్రి అప్పన్నను దర్శించుకునే భక్తులెవరూ ఆకలితో ఉండకూడదని తీవ్ర ఎండల నేపథ్యంలో జాగ్రత్తలు కూడా తీసుకోవాలని ఈ సందర్భంగా మేయర్ కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాసరావు ఏఎంవోహెచ్ డాక్టర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీరు పారిశుద్ధ్యంపైనే ప్రత్యేక దృష్టి

## జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మ



విశాఖపట్నం, జూలై 2, ప్రభాతవార్త

శ్రీ వరాహ లక్ష్మీనారసింహస్వామి గిరి ప్రదక్షిణకు వచ్చే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూస్తామని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. ఆదివారం అయిన గిరి ప్రదక్షిణ మార్గంలో లోని పలు ప్రాంతాలను సందర్శించారు. ముఖ్యంగా తాగునీరు పారిశుద్ధ్యంపై దృష్టి సారించామని ప్లాస్టిక నిషేదాన్ని పక్కాగా అమలుచేస్తామని తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు, దాతలూ సహకరించాలన్నారు. భక్తులు సులువుగా ప్రదక్షిణ చేసి స్వామి వారిని దర్శించుకునేలా పోలీస్ శాఖ సహాయంతో అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి గిరి ప్రదక్షిణ ప్రారంభం కానుండడంతో పలు ప్రాంతాల్లో 20డ్రోన్ల ద్వారా చిత్రీకరించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఆయా దృశ్యాలన్నీ జివిఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటైన కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానమవుతాయి. దీంతో ఎక్కడెక్కడ ఏఏ లోటుపాట్లున్నాయి. వాటిని అధిగమించడం ఎలా అనే విషయమై పలువురుకి సూచనలిచ్చారు.ప్రదక్షిణ ముగిసేంత వరకు కమాండ్ కంట్రోల్‌లో సిబ్బంది ఉంటారని అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఆదేశించారు. సాయంత్రానికి లైటింగ్ సిద్ధం కావాలని కొన్ని చోట్ల కొత్తగా రోడ్లేయడంతో వాటి పిక్కలు భక్తుల కాళ్లకు తగలకుండా క్రషర్ బూడిద వేయాలని సూచించారు. పర్యటనలో అదనపు కమిషనర్ వి సన్యాసిరావు ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు పట్టణ ప్రణాళిక అధికారి సునీత మంచి నీటి సరఫరా విభాగ ఎస్ఈ వేణుగోపాల్ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ ఆయా ప్రాంతాల జోన్ల కమిషనర్లు పాల్గొన్నారు.

# కడుపుబ్బ నవ్వించిన 'వినోదాల విందు'

జగదాంబ,జూలై 2,ప్రభాతవార్త

ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ ప్రతినెలా నిర్వహించే 'వినోదాల విందు'లో భాగంగా ద్వారకానగర్ లో గల పౌరగ్రంధాలయంలో ఆదివారంసాయంత్రం'కామెడీషో' జరిగింది. దీనలో భాగంగా కామెడీ ఆర్టిస్టులు, జబర్దస్త్‌ప్రకాష్, యం.వి.సుబ్రహ్మణ్యం, రావగోపికృష్ణ, భానుప్రకాష్,శిజ్యోతి, అన్వేషషు, దామోదర్, ఇమంది ఈశ్వర్రావు,జివిత్రినాధ్, బుగత సత్యనారాయణ, శ్రీధర్, పుష్యమి, మల్లిక, పోర్టుశేషులు ప్రదర్శించిన స్కిట్స్'ముగు' 'ఫోన్‌చేసి మరి అడగాలా' 'కుక్క కరిచింది' 'కుక్కని అమ్మేస్తా' 'రక్తం' ఆర్టీసిబస్సు, ఎఫ్4లు ప్రదర్శించి ప్రేక్షకులను నవ్వించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా నందూరి రామకృష్ణ, ఎవి.రామకృష్ణ, దాసరి సాంబశివరావు, తిలక్‌పట్నాయక్,బి.మాల్యాద్రి పాల్గొని కళాకారులకు శాలువ, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. రాజేశ్వరి, అభినవ్, సాయిశివ, కార్తికేయ అతిధులు మాట్లాడుతూ నవ్వునుమరచిపోయారు, హాయిగా నువ్వుకునే రోజూలేదు, ఎప్పటికప్పుడు ఉద్యోగరీత్యా టెన్షన్‌తో ఉండేవారికి, కనీసం ఒక గంటన్నరపాటు నవ్వించడం ఈ క్లబ్ యొక్క ప్రత్యేకత.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## ఉచిత పంటల బీమా నిధులు విడుదల



పాచిపెంట, జూలై 2, ప్రభాతవార్త

2022 ఖరీఫ్ కాలానికి సంబంధించిన నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు తెలిపారు. వాతావరణ ఆధారిత పంటల బీమాగా అరటి పంటను దిగుబడి ఆధారిత పంటల బీమాగా మొక్కజొన్న పంటకు పంటల బీమా విడుదలైందని వ్యవసాయ అధికారి ఆదివారం అన్నారు. పంటల బీమా జాబితాలను విధిగా రైతుభరోసా కేంద్రాలలో ప్రదర్శించాలని గ్రామ వ్యవసాయ సహాయకులను ఆదేశించారు. ఈ సందర్భంగా పాంచాలి, మాతుమూరు రైతుభరోసా కేంద్రాలలో జాబితాలను పరిశీలించారు. మండలంలో మొక్కజొన్న పంటకు 3005 మంది రైతులకు 13824398 రూపాయలు అరటి పంటకు 117 మంది రైతులకు 2395616 రూపాయలు విడుదలయ్యాయని జాబితాలను అన్ని రైతుభరోసా కేంద్రాలలో ప్రదర్శించారని నాల్గవ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ జరుగుతుందని జాబితాలో సమస్యలు ఉంటే సంబంధిత రైతుబరోసా కేంద్రాలకు తెలియజేయాలని కోరారు. జూలై 8వ తేదీన నేరుగా రైతుల ఖాతాలలో నిధులు జమవుతాయని తెలిపారు.

## నవజీవన్‌లో ఉచిత మెగా రక్తదాన శిబిరం



సాలూరు, జూలై 2, ప్రభాతవార్త

సాలూరు పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న నవజీవన్ పూర్ చిల్డ్రన్ హాస్టల్‌లో మేనేజర్ చిక్కాల చినమ్మలు (శాంతి) ఐఆర్‌డిఎస్ ప్రెసిడెంట్ చిక్కాల స్వాతిశ్రీ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆదివారం ఉదయం జరిగిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ వైస్‌చైర్మన్ జరజాపు దీప్తి, టౌన్ సిఐ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో డోనర్స్ ఇచ్చిన సుమారు 16 బ్లడ్ యూనిట్స్ ప్రభుత్వ ఆసుపత్రికి అందజేశారు. మేనేజర్ చిన్నమ్మలు మాట్లాడుతూ తిరుపతి నవజీవన్ ట్రస్టు పౌండర్ కె.శ్రీధర్ ఆచార్య ఆర్థిక సాయంతో పేద విద్యార్థులను చదివించడంతో పాటు వసతిని కల్పిస్తున్నామని చెప్పారు. అలాగే ఉచిత కంటి నేత్ర వైద్య శిబిరం, రక్తదాన శిబిరంలో వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రక్తదానం చేసిన వారందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ డాక్టర్ సాయికుమార్ ల్యాబ్ టెక్నీషియన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ సుందర గోవింద ప్రథమ వర్ధంతి



భోగాపురం, జూలై 2, ప్రభాతవార్త

మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో భోగాపురం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం మహాదానమన్నారు. అనంతరం శ్రీసత్యమహేశ్వరి ఏజెన్సీ పెట్రోల్ బంకును కూడా ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుందర హరీష్, ఉప్పాడ శివారెడ్డి, పడాల శ్రీను, పంచాయతీ ప్రెసిడెంట్ చిక్కాల సాం, వైస్ చైర్మన్ కారుకొండ కృష్ణ, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు




విజయనగరం టౌన్, జూలై 2, ప్రభాతవార్త

స్థానిక పిఎస్ఆర్ కాంప్లెక్స్‌లో ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం సభ్యులకు సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు జరిగింది. ముఖ్య అతిథులుగా విశాఖపట్నం సాగర్ దుర్గ హాస్పటల్ డాక్టర్ చెస్ట్ ఫిజిసియన్ డాక్టర్ మాట్లాడుతూ రెండు వారాలు తగ్గని దగ్గు టీబీ కావచ్చని ప్రతి ఒక్కరూ పల్స్ ఆక్షిమీటర్ నిలైజర్ ఉంచుకోవడం అవసరమన్నారు. బి.పి, సుగర్ ఉన్నవారికి 40 శాతం కిడ్నీ సమస్యలు అవకాశం ఉందని డాక్టర్ ప్రభాకర్ నిప్రాలజిస్ట్ తెలిపారు. సదస్సులో డాక్టర్ నవీన్ సింహా,సలహాదారులు డాక్టర్ ఎస్.ఎల్.రావు, జోనల్ అధ్యక్షుడు జంగం జోషి, జోనల్ గౌరవాధ్యక్షుడు మమ్ముల తిరుపతిరావు, కార్యవర్గ స్యులు గౌరినాయుడు, జిల్లా అధ్యక్షులు చిరంజీవి, కార్యదర్శి కోట్ల పైడిరాజు, కోశాధికారి ఉమాశంకర్, జాయింట్ కార్యదర్శి మక్కువ రమణ, ఇ.గౌరినాయుడు, జిల్లా వ్యాప్తంగా సుమారు 220 మంది గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## కాంస్య విగ్రహ సభకు తరలిరావాలి

విజయనగరం టౌన్, జూలై 2, ప్రభాతవార్త

పట్టణంలో గల శ్రీరాధాకృష్ణ జిల్లా యాదవ కల్యాణ మండలపంలో జిల్లా యాదవసంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముద్దాడ మధుయాదవ్, ముచ్చు రామలింగస్వామి, మురపాల బాలాజీ యాదవ్ మాట్లాడుతూ జూలై 9 తేదీన ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ములయం సింగ్ యాదవ్ కాంస్య విగ్రహావిష్కరణ సభకు మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ హాజరవుతున్నారని కాబట్టి విజయనగరం జిల్లా నుంచి యాదవ సంఘం నాయకులు అభిమానులు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. ఈ సందర్భంగా సభకు సంబంధించిన పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఈ సమావేశంలో మన్యాల కృష్ణ, కొర్నాన ఆదిబాబు, పడగల బంగారురాజు, ఇప్పిలి శ్రీనివాసరావు, జిగులు జనార్ధన్, తదితర యాదవ సంఘం నాయకులు పెద్దఎత్తున హాజరయ్యారు.



## ఆటో బోల్తా ముగ్గురికి తీవ్రగాయాలు




కురుపాం, జూలై 2, ప్రభాతవార్త

ఆటోబోల్తా పడి ముగ్గురుకు తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం జరిగిన ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం మండల ఉనకొండ సమీపంలో ఘాట్‌రోడ్డులో ప్రమాదం జరిగింది. ఘాటీ ఎక్కుతుండగా ఆటో బ్రేక్ ఫెయిలై లోయలో పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. హుటాహుటీన స్థానికులు 108లో చినమేరంగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందించిన వైద్యులు ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులు బలిజిపేట మండలం నారాయణపురం గ్రామానికి చెందిన వి.జయమ్మ , బి.ప్రసాద్, వి.కృష్ణగా గుర్తించారు. మద్యం మానిపించేందుకు పసర ముందు తీసుకోవడానికి దర్మలక్ష్మీపురం గ్రామానికి వెళుతుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. విషయం తెలిసిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సంస్కృతి కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణింపు



విజయనగరం, జూలై 2, ప్రభాతవార్త

ఇటీవల భువనేశ్వర్ ఐఐటిలో ఎఐసిటిఇ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్నోవేషన్, డిజైన్ అండ్ ఎంటర్‌ప్రైజ్‌ప్రెజనర్‌షిప్ బోత్ క్యాంప్‌లో విజయనగరం మహరాజ ప్రభుత్వ సంస్కృత కళాశాల విద్యార్థులు పాల్గొని తమ నూతన ఆవిష్కరణలను, ఆలోచనలను ఆవిష్కరించారు. విద్యార్థులను అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధికై ముందుకు నడిపించుటలో తనదైన శైలిలో నిరంతరం కళాశాల ప్రాచార్యులు డాక్టర్ పి.అనిల్‌కుమార్ విద్యార్థులను ప్రోత్సహిస్తూ వస్తున్నారు. జాతీయ స్థాయిలో జరిగిన ఈ సమావేశానికి ప్రదాన హెచ్ఆర్‌డి ధర్మేంద్ర, ప్రిన్సిపాల్ గౌరీశ్వరరావు, అధ్యాపకులు అబినందించారు.

## ప్రజాసేవలో తరిస్తున్న ప్రజా ప్రభుత్వం జగన్ సర్కారే



గరివిడి, జూలై 2, ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలకు వరంలా నిలుస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. జనం గుండెల్లో జగన్ సర్కార్ ఎల్లప్పుడు నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం మండలంలోని చుక్కవలస, కాపుశంభాం గ్రామాల్లో జరిగింది. గ్రామ సమస్యలు తెలుసుకున్న ఆయన వెనువెంటనే పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. 11 రకాలు సేవల్ని ఈ సందర్భంగా ప్రజలకు తక్షణమే అందించారు. ప్రజల ముంగిటే వారి అవసరాలు తీర్చే ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి నిలువడం, ప్రజల ఆనందానికి అవదుల్లేవన్నారు. ప్రజల కళ్లల్లో సమస్యల పరిష్కారమయ్యాయనన సంతోషం, అవసరాలు తీరాయన్న ఆనందం తొణికసలాడతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజావసరాలు తీర్చే ముఖ్యమంత్రికి ప్రజలు ఆశీస్సులు అందివ్వాలని అండగా ఉండాలని ఆయన కోరారు. పార్టీ రహితంగా అందిస్తున్న సేవల్ని ప్రతీ ఒక్క పౌరుడు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ప్రజాసేవలో తరిస్తున్న ప్రజా ప్రభుత్వం వైకాపా సర్కాలేనని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి మాజీ ఎఎంసి చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు, జెసిఎస్ కన్వీనర్ పొన్నాడ కుమార్, వైస్ ఎంపిపిలు గుడివాడ శ్రీరాములునాయుడు, జి.రామకృష్ణరాజు, మాజీ ఎంపిపి కొణిశి కృష్ణంనాయుడు, కాపుశంభాం పిఎసిఎస్ అధ్యక్షుడు లెంక శ్రీరాములునాయుడు, సర్పంచ్ లెంక సుశీల, రెస్కో మాజీ డైరెక్టర్ వలిరెడ్డి లక్ష్మణ, వైకాపా సీనియర్ నేత కె.వి. సూర్యనారాయణరాజు, తహశీల్దార్ టి.గోవింద్, ఎంపిడిఓ గొర్లె బాస్కరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సమాజసేవలో ఆర్యవైశ్యులు తరించాలి



విజయనగరం, జూలై 2, ప్రభాతవార్త

సమాజ హితం కోసం ఆర్యజాతి ఆవిర్భవించిందని ప్రతీ ఆర్యవైశ్యుడు సమాజసేవలో తరించాలని వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్, వైస్ ప్రెసిడెంట్ కొల్లూరు కామరాజు స్పష్టం చేశారు. విజయనగరం పంచముఖాంజనయస్వామి ఆలయంలో ఆర్యవైశ్య సంఘసమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కొల్లూరు కామరాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జూలై నెలలో ఉదయాస్తమాన సేవలు పేరిట సూర్యోదయం నుంచి సూర్యస్తమయం వరకు సమాజానికి సేవలు చేయాలని ఆయన ఆర్యవైశ్యుల సంఘ ప్రతినిధులకు సూచించారు. ఆర్యవైశ్యులు నిరుపేదల సేవలో తరంచాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా ఆచార్య వాసవిక్లబ్ ఆధ్వర్యంలో గొర్లె తమ్మిరాజుపేటకు చెందిన పైల సత్యంకి దుశ్శాలువతో సన్మానించి యూరియా బస్తా, వస్త్రాలు, వెయ్యి నగదు అందించారు. అలాగే పదిమంది నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేసిన ఆర్యవైశ్య ప్రతినిధులు సెగడం శ్రీను అనే రిటైర్డ్ ఆర్మీ జవాన్‌కు, కొట్లూరు అన్నపూర్ణను సత్కరించి సేవల్ని కీర్తించారు. కార్యక్రమంలో ఆచార్య వాసవిక్ల బ్ అధ్యక్షులు సత్యవరపు ఉమామహేశ్వరరావు, కార్యదర్శి పొట్ట శ్రీనివాసరావు, కోశాధికారి వి.వి.ఎస్.ఎన్.ఎన్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## గురువు సర్వదా పూజ్యనీయుడు : రచయిత్రి చివుకుల శ్రీలక్ష్మి




విజయనగరం టౌన్, జూలై 2, ప్రభాతవార్త

గురువు సర్వదా పూజ్యనీయుడని రచయిత్రి చివుకుల శ్రీలక్ష్మి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక విజ్ఞానభారతి లో జరిగిన గురు పూజోత్సవం వేడుకల్లో రోటరీ సంగీత పాఠశాల అధ్యాపకుడు ఎం.కామేశ్వరరావు, కూచిపూడి గురువు రమణకుమారి, చాగంటి రాజ్యలక్ష్మి తదితరులు శాలువలు, జ్ఞాపికలతో సత్కరించారు. సంస్కార భారతి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రచయిత్రి చివుకుల శ్రీలక్ష్మి గురువు ఔన్నత్యాంపై ప్రసంగించారు. విశిష్ట అతిథి ప్రసాద్ మాట్లాడుతూ జ్ఞాన సంపదను అందించే గురువును సాక్షాత్తూ పరబ్రహ్మ స్వరూపంగా వేదాలు, పురాణాలు చెబుతున్నాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్య ప్రదర్శనలతోను, కవితల పోటీలో విజేతలు కవితా గానంతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథి శేఖర్, రామ్‌కుమార్, సూర్యలక్ష్మి, సుబ్రహ్మణ్యం,శైలజ, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## కడుబండిపై కొనసాగుతున్న అసమ్మతి సెగ

### జగనన్న ముద్దు... కడుబండివద్దు అంటూ వెలిసిన వ్యతిరేక పోస్టర్లు




శృంగవరపుకోట, జూలై 2, ప్రభాతవార్త

ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావుపై అసమ్మతి సెగ చల్లారడంలేదు. ఇప్పటికే వైసీపీపార్టీకి సంభందించి ఎమ్మెల్యే కడుబండి ఎమ్మెల్సీ రఘురాజుల మధ్య గత రెండేళ్లగా విభేదాలు చోటుచేసుకున్న సంగతి అందరికీ తెలిసిందే. దీంతో ఎస్.కోట నియోజకవర్గంలో వైసీపీపార్టీలో ఎమ్మెల్యే ఒకవర్గం




ఎమ్మెల్సీ మరోకవర్గంగా మారి పార్టీలో చీలికలు ఏర్పాడ్డాయి. ఈవర్గ విభేదాలు చీలికలుతో ఎమ్మెల్యే ఎమ్మెల్సీ లమధ్య గట్టిగానే వార్ నడుస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. అంతేకాకుండా ఇటీవల లకవరపుకోట మండలానికి చెందిన మరో వైసీపీపార్టీ సీనియర్ నాయకులు కురాకుల సూర్యారావు(సూరితాత) కూడా ఎమ్మెల్యే కడుబండి తీరుపై మండిపడుతూ ఉత్తరాంధ్ర వైసీపీ కన్వీనర్ వైవి సుబ్బారెడ్డికు అలాగే మంత్రి బొత్స, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి నువాసరావులకు కూడా ఫిర్యాదు చేశారు. ఇలా ఎమ్మెల్యే కడుబండిపై నియోజకవర్గంలో ఇటు ఎమ్మెల్సీ రఘురాజు అటు పలువురు వైసీపీ నేతలు వైసీపీ పెద్ద నాయకులకు ఫిర్యాదులు చేశారు. మళ్లి ఇప్పుడు మండలంలోని వశి గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే కడుబండిపై వ్యతిరేక పోస్టర్లు వెలువడ్డాయి. జగనన్నముద్దు-కడుబండివద్దు అంటూ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా గ్రామంలో ప్రతి ఇంటా పోస్టర్లు అతికించారు. రానున్న ఎన్నికల్లో కడుబండికు టిక్కెట్లు ఇస్తే మేమందరం ఆయనకు సహకరించేది లేదని గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నేతలు తేల్చి చెబుతున్నారు. మొత్తం మీద ఎమ్మెల్యే ఎమ్మెల్సీ లమధ్య వర్గ విభేదాలు కాదుగాని ఎమ్మెల్యే కడుబండిపై అసమ్మతి సెగ తారాస్థాయికి చేరుకుంది.





## చినుకు పడితే చాలు కరెంటు లేనట్టే



మెంటాడ, జూలై 2, ప్రభాతవార్త

మండలంలో పిల్లల నుంచి పెద్దల వరకు, గర్భిణీలు నుంచి ముసలివారి వరకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు కరెంటు అధికారులను తిట్టని వారు లేరంటే గొప ్పఆశ్చర్యకరమే. ఇండియాలోనే అన్ని వ్యవస్థలు అభివృద్ధి చెందుతూనే ఉన్నాయి. కానీ విద్యుత్ వ్యవస్థ మాత్రం అభివృద్ధి చెందటం లేదని అభివృద్ధి చెందిన కాలంలో కూడా విద్యుత్ సమస్యలు ఈ రీతిగా ఏర్పడటం దురదృష్టకరమని మండల వాసులు వాపోతున్నారు. కేవలం చినుకులు పడితే చాలు మండలంలో కరెంటు ఉండకపోవడం ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొనడం, పగలు ఎండ వేడిమిని తాళలేక ఒక ఎత్తు అయితే రాత్రులు దోమలతో పోరాటం చేయడం మరోక ఎత్తుగా ఉందని గ్రామీణులు అంటున్నారు. విద్యుత్ బిల్లులు కట్టించుకోవడంలో ఉన్న శ్రద్ధ కరెంటు సకాలంలో ఉండేలా చూపిస్తే బాగుంటుందని మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు మా బాధలు గుర్తించి మండలంలోని విద్యుత్ సకాలంలో ఉండేలాగా కృషి చేయమని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

## తొలకరిజల్లుతో పులకరించిన రైతన్నలు



పాచిపెంట, జూలై 2, ప్రభాతవార్త

ఆదివారం సాయంత్రం ఉదయం నుంచి కాసిన ఎండలో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్న సమయం తరుణంలో ఒక్కసారిగా వాతావరణం మారి ఉరుములు మెరుపులతో కూడిన వర్సం కురవడం వల్ల ప్రజలు రైతన్నలు ఊపిరి పీల్చుకున్నారు. రైతన్నలు ఈ ఖరీఫ్ సీజన్‌లో వేల రూపాయలు బదులు తెచ్చే తమ తమ పంట పొలాల్లో మెట్టు వ్యవసాయాల అయిన మొక్కజొన్న పత్తినాట్లు మొదటిసారి వేసినప్పటికీ వర్షాలు లేనందున వేలాది రూపాయల వ్యయంతో నాటిన విత్తనాలు నేలపాలయ్యాయని ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ గత వారం రోజుల్లో ఖరీఫ్ సీజన్లో మొక్కజొన్న పత్తి విత్తనాలు నాటినప్పటికీ ఇటీవల గతవారం రోజులుగా ఉష్ణోగ్రతలు పెరగడంతో రైతన్నలకు నిరాశ నిస్పృలు తప్పడం లేదన్న తరుణంలో వరుణుడు కరుణించడంతో కురిసిన వర్షం రైతన్నలకు ఊరట కలిగింది. మండలంలో సాయంత్రం ఐదు గంటల నుంచి 6 గంటల వరకు కురిసిన వర్షం వల్ల పిల్లలు వృద్దులు, గర్భిణీలకి కొంత ఉపశమనం కలిగింది.

## పేద మధ్యతరగతి ప్రజల ఆర్థిక అభివృద్ధి ధ్యేయం



గంట్యాడ, జూలై 2, ప్రభాతవార్త

పేద మధ్యతరగతి ప్రజల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని వసంత గ్రామంలో ఆయన అధ్యక్షతన గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ప్రామాణికంగా పేద మధ్యతరగతి ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధిని పెంచేందుకు, విద్యార్థులు చక్కగా చదువుకుని మంచి ఆరోగ్యవంతంగా ఉండాలని కోట్లాది రూపాయలు వెచ్చించి నాడు-నేడు జగనన్న గోరుముద్ద వంటి పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి హైమావతి, జడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జైహింద్‌కుమార్, ఎ.ఎం.సి చైర్మన్ వేమల ముత్యాలనాయుడు, నాయకులు ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత పుస్తకాలు పంపిణీ



విజయనగరం టౌన్, జూలై 2, ప్రభాతవార్త

తమన్నా పౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక కనపాక నందు నవజీవన్ వృద్ధాశ్రమం, పేదవిద్యార్థుల వసతి గృహంలో ఆదివారం ఉచిత పుస్తకాలు పంపిణీ కార్యక్రమం బొడ్డేపల్లి చాణక్య, కుమారి అనిత గుప్తల సౌజన్యంతో నిర్వహించడమైంది. ముఖ్య అతిథిగా జిల్లా సైనిక సంక్షేమ అధికారి మజిజ కృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థులు మంచి భవిష్యత్‌ను శ్రమించి లక్ష్య సాధనతో పని చేయాలని హితవు పలికారు. విశిష్ట అతిథి సర్జన్ డాక్టర్ నవీన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమ శిక్షణతో ఉంటూ నిరంతరం వ్యాయామంతో పాటు ఆలోచనలు నిర్మలంగా ఉంటే లక్ష్యసాధన సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో వారాణి సంతోష్, నెల్లి పార్వతి, శ్రీరాజ, సైనికులు శంకర్, వసతి గృహం సమన్వయ కర్త శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం సంచాలన పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొడ్డేపల్లి రామకృష్ణారావు నిర్వహించారు.

## మొక్కలు నాటిన సత్యసాయి సేవా సమితి

గజపతినగరం, జూలై 2, ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఆదివారం స్థానిక సత్యసాయి సేవా సమితి సభ్యులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కళాశాల మైదానంలో సుమారు 50 మొక్కలు నాటారు. పురిటిపెంట ఉపసర్పంచ్ మండల సురేష్ చేతుల మీదుగా ముందుగా మొక్కలు నాటి కార్యక్రమాన్ని చేపట్టారు. రానున్న రోజుల్లో మరిన్ని మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామని సమితి కన్వీనర్ ఉమ్మిడాల వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు మెట్ట సత్యనారాయణ, సునీల్ కుమార్‌రథో, టి.పవన్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వరుణుడు కోసం రైతన్నలు ఎదురుచూపులు

గుమ్మలక్ష్మీపురం, జూలై 2, ప్రభాతవార్త



ఏజెన్సీ ప్రాంతంలో గత కొన్ని రోజులుగా వర్షాలు లేకపోవడంతో ఇటు గిరిజన రైతులు, అటు ప్రజలు వర్షాలు రాకకోసం ఎదురుచూస్తున్నారు. జూన్ నెల ముగిసిన జూలై నెల మొదటివారం ప్రవేశించిన వర్షాలు తగినంత లేకపోవడంతో పాటు రోజు వేసవిని తలపించే ఎండలు కాస్తుండటంతో రైతులు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రైతన్నలు తమ పంట పొలాల్లో దుక్కులుదున్ని విత్తులు జల్లగా మరికొన్ని ప్రాంతాల్లో విత్తుల చేస్తున్నారు. ఇప్పటికే రైతన్నలు తమ పంట పొలాల్లో దుక్కులు దున్నీ విత్తులు జల్లగా మరికొన్ని ప్రాంతాల్లో విత్తుల జల్లేందుకు తగినంత పదును లేకపోవడంతో జాప్యం జరుగుతుందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఆరు వేల ఎకరాల్లో చిరుధాన్యాల పంటల సాగుకు రైతులు సన్నాహాలు చేస్తున్నట్లు ఏవో తెలిపారు.

## చోరీ చేసిన మహిళ అరెస్ట్

బొబ్బిలి, జూలై 2, ప్రభాతవార్త

పట్టణంలోని పూల్‌బాగ్‌కు చెందిన రిటైర్డ్ కె.వెంకటరమణమూర్తి ఇటీవల కాలంలో చీపురుపల్లి వీధిలో ఉన్నటువంటి యూనియన్ బ్యాంకుకు వ్యక్తిగత అవసరాల నిమిత్తం తన అకౌంట్ నుంచి డబ్బులు విత్‌డ్రా చేశారు. ఇది గమనించిన ఒక మహిళ సదరు వృద్ధునికి సాయం చేస్తూ, డబ్బులు విత్‌డ్రా చేసుకున్న అనంతరం రిక్షా పిలిపించి సదరు వృద్ధుడు నివసించే ఇంటిదగ్గర దింపి, ఒక్కసారిగా అతనిని ఇంటిలోపలికి తోసి తాళం వేసి వృద్ధుడు వద్ద ఉన్న లక్షా యాభై వేలు రూపాయలు, సెల్‌ఫోన్ లాక్కుని పారిపోయింది. ఈ మేరకు ఆ వృద్ధుడు బొబ్బిలి పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం విచారణ చేపట్టిన పోలీసులు నేర స్థలంలో సిసిటీవీ పుటేజ్‌లు సేకరించి వాటిని వివిధ మాధ్యమాల ద్వారా షేర్ చేసి ప్రచారం చేయడం జరిగింది. ఈ మేరకు సదరు మహిళ ఆ బ్యాగ్‌తో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద తారస పడగా అనుమానంతో ఎస్.ఐ సి.హెచ్ సత్యనారాయణ, బృందం ఆమెను పిలువగా ఆమె పారిపోతుండటంతో ఆమెను పట్టుకున్నారు. విషయం అడుగుగా ఆమె పేరు గొల్లపల్లి శ్రావణి అని గొల్లపల్లి గ్రామమని పేర్కొంది. పిల్లల అమ్మఒడి నిమిత్తం బ్యాంకు వెళ్ళగా అవి రాకపోవడంతో రిటైర్డ్ ఉద్యోగి తారప పడగా ఆయనను అనుసరిస్తూ ఆ సొమ్మును దొంగలించడం జరిగిందని పోలీసులు వద్ద ఆమె చెప్పారు. ఈ మేరకు కోర్టుకు హాజరు పరుస్తామని పోలీసులు తెలిపారు.

## బొబ్బిలి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంటు

బొబ్బిలి, జూలై 2, ప్రభాతవార్త



స్థానిక బొబ్బిలి రాజు కళాశాల గ్రౌండ్‌లో బేబినాయన జన్మదినం సందర ంగా జరుగుతున్న బొబ్బిలి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంటులో ఆదివారం ఫైనల్ మ్యాచ్ రాయగడ, బొబ్బిలి జట్లకు హోరా హోరా పోటీ కొనసాగింది. ఈ మ్యాచ్‌ను ఎ.ఎం.సి చైర్మన్ ధ్యక్షులు పువ్వల శ్రీనివాసరావు టాస్ వేసి ప్రారంభించారు. ఈ మ్యాచ్‌లో రాయగడ జట్టు విజయం సాధించింది. విన్నర్ మెమెంటో యాభై వేల రూపాయలు నగదును గెలుచుకుంది. అదేవిధంగా రన్నర్‌గా బొబ్బిలి జట్టు 25 వేల రూపాయలు నగదును టీడీపీ పార్టీ ఇన్‌ఛార్జి బేబీనాయన చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ నాయకులు రాంబార్కి శరత్‌బాబు, గెంబలి శ్రీనివాసరావు, నంది హరిప్రకాష్, క్రీడాభిమానులు, బొబ్బిలి పురప్రజలు పాల్గొన్నారు.

## బైకు, ఆటో... ఢీ ఒకరికి గాయాలు



వంగర, జూలై 2, ప్రభాతవార్త

గుం ట్రెడ్డి ఉమా మహేష్ అనే వ్యక్తి తన స్నేహితుని ఇంటికి వెళ్ళి తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో మద్దివలస గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న ఆటో ఉమామహేశ్వరరావు బైకును ఎదురెదురుగా ఢీ కొట్టడం వల్ల ఉమామహేశ్వరరావుకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గడపగడప కార్యక్రమంలో వైఎస్సార్ సిపి



లక్కవరపుకోట, జూలై 2, ప్రభాతవార్త

మండలంలోని రెల్లిగైరమ్మపేట సచివాలయం పరిధిలో 22వ ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి గడపకు వెళ్ళి ఈ మూడేళ్ళ కాలంలో అందించిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకి వివరించడంతో పాటు వైసిపి ప్రభుత్వం వచ్చాక కలిగిన మేలును వారికి వివరించి ప్రభుత్వ పనితీరుపై అడుగగా తమకు జగన్ ప్రభుత్వం వచ్చాక చాలా మేలు జరుగుతుందని ఎమ్మెల్యే లబ్ధిదారులు తెలపడం జరిగింది. వారి వద్ద నుంచి ఆశీర్వాదాలు తీసుకున్న ఎమ్మెల్యే మళ్ళీ జగన్‌ను సీఎంగా ఆశీర్వదించాలని కోరారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పేద మధ్య తరగతి ప్రజలు ఇంటి పెద్ద కొడుకుగా, కన్న కొడుకుగా, పెద్ద అన్నగా మీ అందరినీ సాకుతున్నారన్నారు. ఆనాడు సంకల్పయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను 98శాతం నెరవేర్చారని అన్నారు. అలాగే ప్రతి కుటుంబంలో సంతోషం నింపడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, స్థానిక సర్పంచ్ పినిశెట్టి వరలక్ష్మి, వైస సర్పంచ్ డి.సత్యవతి, పినిశెట్టి కృష్ణప్పదొర, పినిశెట్టి నాయుడు, దాలయ్య, తూర్పాటి శివాజీ, స్టేట్ డైరెక్టర్ షేక్ మదీనా, ఎ.ఎం.సి డైరెక్టర్ ఎర్ర శ్రీనివాసరావు, గనివాడ గేదల శంత, మల్లివీడు సర్పంచ్ ఆదిరెడ్డి అరుజన్, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంది విధ్వంసకర, ఆదర్శ, అరాచక, దోపిడీ పాలన



వంగర, జూలై 2, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఆదర్శ, అక్రమ దోపిడీ, దౌర్జన్య, దుర్మార్గ పాలన కొనసాగుతోందని టీడీపీ సీనియర్ నాయకులు మాజీ ఎ.ఎం.సి చైర్మన్ పైల వెంకటరమణ, రాజాం టీడీపీ పార్టీ బి.సిసెల్ ఉపాధ్యక్షురాలు గంట పద్మ, మండల టీడీపీ దేశం పార్టీ సీనియర్ నాయకులు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు బెజ్జిపురపు త్రినాధులు, దేశం నాయకులు లెంక సింహచలం, అప్పలనాయుడులు మండిపడ్డారు. ఆదివారం వీరు వరంగరలో విలేకర్లతో మాట్లాడుతూ ఈ దుర్మార్గుడు, దుష్టుడు పాలనను అంతమొందించాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఇలాంటి సైకో పోయి సైకిల్ పాలన వస్తే తప్ప రాష్ట్రానికి పెట్టిన దరిద్రం పోదని వారు వైసిపి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. వీరిపాలనలో వంటగ్యాస్ పెంచారు, విద్యుత్ బిల్లులు పెంచారు, విద్యుత్ కోతలు విధిస్తున్నారని తీవ్రంగా మండి పడ్డారు. బస్సు చార్జీలను తీవ్రంగా పెంచి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో రోడ్లన్నీ గోతులమయంగా ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో సిమ్మెంటు, స్టీల్, ఇసుక తదితర ధరలు నియంత్రణలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు విమర్శించారు. ఇసుక, మట్టి దోపిడీ చేసి దోచుకుంటున్నారని వారు మండి పడుతున్నారు.

# ఉత్తరాంధ్ర ప్రజల దైవం పైడితల్లి



విజయనగరం, జూలై 2, ప్రభాతవార్త


పైడిమాంబ లేదా పైడితల్లి ఉత్తరాంధ్ర ప్రజల దైవం, పూసపాటి రాజుల ఇలవేల్పు. అమ్మవారి దేవాలయం మూడు లాంతర్లు కూడలి వద్ద నిర్మించారు. అమ్మవారి ఉత్సవాలు 1758లో ప్రారంభమై 250 సంవత్సరాలుగా నిరాటంకంగా కొనసాగుతున్నాయి. సా.శ. 1757 ధాత నామ సంవత్సరం విజయదశమి వెళ్ళిన మంగళవారం నాడు విజయనగరం పెద్ద చెరువులోంచి అమ్మవారి విగ్రహాన్ని పతివాడ అప్పలస్వామి నాయుడు అనే వ్యక్తి పైకి తీశారు. ఆయనే అమ్మవారికి తొలి పూజారి అయ్యాడు. అప్పటినుండి ఇప్పటివరకు ఆ కుటుంబానికి చెందినవారే వంశపారంపర్యంగా పూజారులుగా ఉంటున్నారు. ప్రస్తుత పూజారి బంటుపల్లి బైరాగి నాయుడు ఆరో తరంవాడు. ఈ పూజారే సిరిమానోత్సవంలో సిరిమాను అధిరోహించి భక్తుల్ని ఆసీర్వదిస్తాడు.

### అమ్మవారి ఆత్మకథ ........

చారిత్రాత్మకంగా ఈమె పెద విజయరామరాజు చెల్లెలు. పసిప్రాయం నుండి అధ్యాత్మిక భావాలతో దేవీ ఉపాసన చేసేది. అన్న పొరుగు రాజ్యమైన బొబ్బిలిపై యుద్ధ సన్నాహాలు చేయడం ఆమెను కలతపెట్టింది. బుస్సీ కుట్రకు లొంగిపోయిన విజయరామరాజు చెల్లెలి యుద్ధ నివారణ ప్రయత్నాల్ని లెక్కచేయలేదు. 1757లో బొబ్బిలిపై యుద్ధం ప్రకటించాడు. వెలమ వీరులు తమ పౌరుష ప్రతాపాల్ని ఫణంగా పెట్టి విజయమో వీర స్వర్గమో అన్నట్లు పోరాడారు. కానీ విజయం విజయరామరాజునే వరించింది. ఆ రోజు రాత్రి దేవి కలలో కనిపించి అన్న ప్రాణాలకు వచ్చే ప్రమాదాన్ని ముందే హెచ్చరించింది. ఉపవాసదీక్షలో ఉన్న ఆమె పతివాడ అప్పలనాయుడు, మరికొందరు అనుచరుల్ని వెంటబెట్టుకొని బొబ్బిలి బయలుదేరింది. కొద్ది దూరం వెళ్ళగానే ఆమె అపస్మారక స్థితిలోకి జారుకుంది. తన ప్రతిమ పెద్దచెరువు పశ్చిమ భాగంలో లభిస్తుందని, దాన్ని ప్రతిష్ఠించి, నిత్యం పూజలు, ఉత్సవాలు చేయమని చెప్పి ఆమె దేవిలో ఐక్యమయ్యింది.

### జాతర .....





అమ్మవారి జాతర సందర్భంగా సిరిమానోత్సవానికి చాలా ప్రాముఖ్యముంది. సిరిమాను అనేది భక్తి పూర్వకంగా జరుపుకునే ఒక ఉత్సవం. ఒక పొడుగాటి గడ చివర ఒక పీఠాన్ని తగిలించి ఆ కుర్చీలో పూజారి కూర్చొని గుడికి ప్రదక్షిణ చెయ్యడం ఈ ఉత్సవంలోని ప్రధాన భాగం. అమ్మవారి జాతరలో సిరిమాను సంబరం కీలకమైన ఘట్టం. సిరిమానోత్సవం ఆద్యంతం వీనుల విందుగా సాగుతుంది. ఈ సిరిమాను ఉత్సవానికి అసంఖ్యాకమైన భక్తులు వస్తుంటారు. ప్రతి సంవత్సరం ఇక్కడికి వచ్చే భక్తుల సంఖ్య వేలల్లో పెరుగుతోంది. పేరుకి గ్రామ దేవతే అయినా ఆ తల్లి కీర్తి మండలాలు, పట్టణాలు జిల్లాలు దాటి విశ్వవ్యాప్తమైంది. విజయనగరం, పైడితల్లి మహిమ గురించి ఎక్కడెక్కడ వాళ్లో తెలుసుకుని మరీ సిరిమాను సంబరం రోజున వ్యయప్రయాసల కోర్చి మరీ వస్తుంటుంటారు. ఆశేషమైన భక్తులను విశేషంగా ఆకట్టుకునే సిరిమాను ఉత్సవంలో మొదటి నుంచి చివరి వరకూ అన్నీ రసవత్తరమైన సన్నివేశాలే. సిరిమాను రథం ఊరేగింపులో ఎనిమిది ప్రధానమైన అంశాలుంటాయి. అన్నింటిలో కీలకమైందీ, విశేషమైందీ సిరిమాను సంబరం, సిరిమాను ఉపరితలంపై బిగించే ఇరుసు, దానిపై ప్రధాన పూజారి ఆసనం, అతని చేతిలో విసనకర్ర ప్రత్యేక ఆకర్షణలు, సిరిమాను తిరుగుతున్నంత సేపూ భక్తులు అరటిపళ్లు విసరడం ఆనవాయితీగా వస్తోంది. 33 మూరలు ఉండే సిరిమాను కోసం అంతటి మాను లభించడమే విశేషం. తల్లి మహిమను అదే పెద్ద తార్కాణం చూడముచ్చటగా, అత్యంత శోభాయమానంగా సువర్ణ వర్ణంతో కళకళలాడే సిరిమాను ప్రధాన ఆకర్షణ అయితే సిరిమాను ముందు సాగే బెస్తవారి వల, పాలధార, తెల్ల ఏనుగు, అంజలి రథం చేసేందుకు జనం ఎగబడుతుంటారు.

### బెస్తవారి వల...



పైడితల్లి అమ్మ చరిత్రలో జాలర్లకు విశేషమైన స్థానం ఉంది. లోక పావని, కలియుగంలో ప్రత్యక్ష దైవంగా అలరారుతున్న పైడితల్లి దర్శన భాగ్యాన్ని మనకు కలిగించడంలో జాలర్లకు కీలక పాత్రం పోషంచారు. రెండున్నర శతాబ్దాలకు మునుపు అమ్మతల్లి పెద్ద చెరువు గర్భంలో నిక్షిప్తమై ఉన్నప్పుడు ఆ



తల్లి మూల విరాట్టును బయటకు తీయడంలో స్థానిక యూత వీధికి చెందిన జాలర్ల కృషి అమోఘం. అమ్మను మొదటిసారి చూసే భాగ్యం బెస్తవారికే దక్కింది. అమ్మవారి సేవపూర్వ జన్మసుకృతంగా భావించిన జాలర్లు ప్రధాన పూజారి అప్పలనాయుడిని ఒక కోరిక అడిగారని చరిత్ర చెబుతోంది. ప్రతీ ఏటా జరిగే సిరిమాను సంబరంలో అమ్మవారి సిరిమానుశ్రీన ముందు తమకు చోటు కల్పించాలనే జాలర్ల కోరికను అప్పలనాయుడు మన్నించాడు. ఈ కారణంగానే ఆనాటి నుంచి సిరిమాను సంబరంలో బెస్తవారి వలతో జాలర్లు ఉండటం ఆనవాయితీగా వస్తోంది.

### పాలధార....

జాలరి వల వెనుక ఈటెలతో వచ్చే జనం సాధారణ జనం కాదు. వీరిని పూర్వీకులు మహాశక్తి స్వరూపులుగా పరిగణించారు. పాలధారంగా పిలిచే ఈ జనధార అమ్మవారి సైనిక శక్తిగా ప్రతిరూపంగా చెబుతుంటారు. వీరి చరిత్ర కూడా ఘనమైనదే. పూర్వం కోట వెనుక అడవిలో నివసించే ఆటవికులు కోటరక్షణగా ఉండేవారని కథనం. వారికి గుర్తుగానే సిరిమాను ఉత్సవంలో ఈటెలు ధరించి డప్పులు వాయిస్తూ సిరిమాను ఊరేగింపులో పాల్గొంటారు. వీరిని అమ్మవారి శక్తికి ప్రతిరూపాలుగా భక్తులు విశ్వసిస్తారు.

### తెల్ల ఏనుగు...

సిరిమాను జాతరలో తెల్ల ఏనుగు మరో విశిష్టమైన ఆకర్షణ, గజపతులు వారి ప్రాభవాన్ని ప్రతిబింబించే విధంగా పట్టపుటేనుగును అమ్మవారి సిరిమాను సంబరంలో ఉంచేవారు. అయితే కాలక్రమేణా సంస్థానాలు, రాజ్యాలు పోవడంతో 1956వ సంవత్సరం నుంచి పట్టపుటేనుగును ప్రతిబింబించే విధంగా ఏనుగు ఆకారంలో ఒక బండిని రూపొందించి సిరిమాను ముందు నడిపిస్తున్నారు. ఈ బండి మీద ఏడుగురు స్త్రీ వేషధారులు, ఒక పురుషుడు ఉంటారు. ఈ ఏడుగురు స్త్రీలు పైడితల్లి అక్కచెల్లెళ్లు కాగా పరుషుడు అమ్మవారి ఏకైక సోదరుడు పోతురాజుగా చెబుతుంటారు. అపురూప దేవతలందర్నీ ఒకే వేదికపై మనకు సాక్షాత్కరింపే చేసే ఆ ఏనుగు నిజంగా ఐరావతమే.

### అంజలి రథం....

సిరిమాను సంబరంలో చివరిదైన చిత్రమైన అంశం అంజలి రథం. అమ్మవారి వైభోగానికి ఈ అంజలి రథం ప్రత్యేక నిదర్శనం. ఏలికా, పరిచారికమధ్య, అనుబంధానికి ఈ అంజలి రథం ప్రతీకగా నిలుస్తుంది. అంజలి రథంపై ఉండే ఐదుగురు స్త్రీలు అమ్మవారిని సేవించి ధరించిన పరిచారికలు. నాడు తల్లిపై వాళ్లు చూపించిన భక్తి ప్రవక్తులను నేటికీ గుర్తుకు తెచ్చేలా అంజలి రథంపై స్త్రీ వేషదారులు సిరిమాను ముందు అంజలి ఘటించి కనిపిస్తారు. తరతరాల సేవా నిరతికి భక్తి విశ్వాసాలకు మారుపేరే అంజలి రథం. బెస్తవారి వల, పాలధార, తెల్ల ఏనుగు, అంజలి రథం ముందు నడవగా వేషదారులు భక్తి పారవశ్యంతో కదంతొక్కి పరిగెడుతుండగా లక్షలాది మంది భక్తులు అమ్మవారి వైభవాన్ని తనివితీరా చూసి భక్తి భావంతో మమేకమవుతుంటారు. అమ్మవారు తన గుడి నుంచి బయటకు వచ్చి ముక్తమనోహరంగా అలంకరించిన సిరిమానుపై పూజారి వేశంలో ఆశీనులై ఊరేగుతారు. ఈ సిరిమానే నిదర్శనం సిరిమాను కోసం 33 మూరలు ఉండే వృక్షాన్ని కనిపెట్టడం సామాన్యులకు సాధ్యమయ్యే అంశం కాదు. ప్రతీ ఏటా సిరిమాను సంబరానికి సరిపడే వృక్షం లభించడం కూడా ఒక అద్భుతమైన ఘట్టం. 2021లో సిరిమానును డెంకాడ మండలం, డెంకాడ పంచాయితి పరిధిలోని దొడ్డిబాడువ గ్రామం నుంచి తీసుకు వచ్చారు.



3-7Pg 9cheli :Layout 1 7/3/23 11:56 PM Page 1



# కుంకుడు కాయలు మేలు

ఒకప్పుడు తలస్నానం చేయడానికి కుంకుడుకాయల్ని మాత్రమే వాడేవాళ్లం. సౌకర్యం పేరుతో వాటి స్థానంలోకి ఇప్పుడు షాంపూలను తెచ్చుకున్నాం. కానీ, కుంకుళ్ల ప్రత్యేకత తెలిస్తే.. తిరిగి వాటిని వాడటం ఖాయం. అవేంటంటారా?

❖ కుంకుడు కాయల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాల వల్ల చుండ్రు సమస్య తగ్గుతుంది. జుట్టు ఒత్తుగా, ఆరోగ్యంగా ఎదుగుతుంది. కుంకుడు రసంలో కాస్త మెంతిపిండి కూడా నానబెట్టి తలస్నానం చేస్తే.. కురులు పట్టుకుచ్చుల్లా మారతాయి.



❖ చుండ్రు చాలామందిని ఇబ్బంది పెట్టే సమస్య.. దీనికి కుంకుడు కాయలు చక్కటి ఔషధం ఈ రసంలో మందార ఆకులను నూరి కలిపి రుద్దాలి. ఇలా కనీసం రెండు మూడు రోజులకోసారైనా చేస్తుంటే సమస్య దూరమవుతుంది. మాడు ఆరోగ్యంగా మారి రాలిన జుట్టు తిరిగి వస్తుంది.

❖ కుంకుడుకాయలకు యాంటీ అలర్జీ, యాంటీ బ్యాక్టీరియా లక్షణాలు ఎక్కువ అందుకే దీన్ని చర్మానికి క్లెన్సర్‌గానూ వాడుతుంటారు. ఫలితంగా మొటిమలూ, వాటి తాలూకు మచ్చలూ దూరమవుతాయి. ఇందుకోసం కుంకుడు రసంలో ముంచిన దూదితో ముఖాన్ని శుభ్రం చేస్తే చాలు. రోజూ ఇలా చేస్తుంటే క్రమంగా సమస్య దూరమవుతుంది. ❑

# వందే.. గురు పరంపరాం


**నేడు గురు పూర్ణమ**



గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుదేవో మహేశ్వరః
గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురువే నమః
సదాశివ సమారంభాం శంకరాచార్య మాధ్యమాం
అస్మదాచార్య పర్యంతాం వందే గురుపరంపరాం !!

తల్లిజన్మ నిచ్చి చల్లగా పెంచును
తండ్రి వెంట నిలచి దన్ను నిచ్చు
గురువు విద్యనేర్పి గుణములు గరపును
ప్రకృతి పలుకునిచ్చు ప్రజ్ఞ మనకు !!

మానవ జీవిత చరితార్థానికి, భగవదర్శనానికి బాటలు వేసేవారు గురువులు. గురుపూర్ణిమ, ఆషాడ పూర్ణిమ, వ్యాసపూర్ణిమ ఏదైనా పవిత్రమైనదే. ఈ రోజు వ్యాసభగవానుని జన్మదినము. అష్టాదశ పురణాములను మనకు అందించిన మహనీయుని జన్మదిన కారణంగా గురుస్థానములో ఆ వ్యాసభగవానుని స్మరిస్తూ చేసుకునే పవిత్రమైన రోజు. ఆషాడ పూర్ణిమను గురుపూజతో ఉత్సవం చేయటం మన భారతీయ సంస్కృతిలో భాగమైనది. గురువుని త్రిమూర్తి స్వరూపంగా భావిస్తాము. మానవ చరిత్రలోనే అపూర్వమైన ఆధ్యాత్మిక పర్వదినంగా నిలచినది వ్యాస జన్మతిథి. ముందుగా ఈ తిథికి సంబంధించిన ఒక చక్కని కథను తెలుసుకుందాము.




ఒక శిష్యుడు తన గురువుగారిని వెదుకుతూ చివరికి ఆయన ను కలుసుకుంటాడు. కొంత కాలం తరువాత శిష్యుడు సెలవు తీసుకుంటూ తిరిగి ఎప్పుడు దర్శనమిస్తారు అని గురువుగారిని అడుగుతాడు. అప్పుడు గురువుగారు యిలా చెబుతారు.

**శృణు విప్ర తపేచ్ఛా చేత్ దర్శనార్థం తదా త్వయా**
**పూజనీయో విశేషేణ, కథంవాచయితా స్వయం !**

బ్రాహ్మణోత్తమా! నీవు నన్ను దర్శించాలని కుతూహలంగా ఉన్నావు గనుక విను. ఎవరైనా పురాణగాథలను, వేదగాథలను వ్యాఖ్యానం చేస్తూ వాటి రహస్యాలను ఉపదేశిస్తుంటారో వారే నా నిజ స్వరూపం అని తెలుసుకుని, అతనిని సాక్షాత్తు వ్యాసమూర్తిగా భావించిపూజంప వలసినది. నేను ఎల్లప్పుడూ ఇటువంటి పౌరాణికులందరిలోనూ ఉంటాను అని అంటారు. అందువలన పౌరాణికులు, కథకులు, బోధకులు గురువులుగా పిలవడ౯తారు. పురాణాలలో నిగాఢంగా నిహితం చేయబడిన విషయాలను మానవజాతి జ్ఞానం సంపాదించాలంటే వ్యాస మహర్షి అనుగ్రహం అవసరము. అందుచేత మనం వ్యాస పూర్ణిమ నాడు పౌరాణికులను, మన గురువులను ధూపదీప నైవేద్యాలతో పూజించి తగిన విధంగా సత్కరించాలి. గురువులకు గురువుగా ఖ్యాతి గడించిన మహనీయుడు వ్యాసమహర్షి. అందువలన తెలుసుకోవటానికి ముఖ్యమైన ఆలంబనగా గురువును భావిస్తారు. తమ జీవితాలకు సరైన మార్గ నిర్దేశనం చేయటానికి కావలసిన సాధన సంపత్తి గురువు ద్వారా లభిస్తుందని అందరి విశ్వాసం. గురువులుగా ప్రసిద్ధి గాంచిన, ఆదిశంకరులు, దత్తాత్రేయుడు, శ్రీషిరిడీ సాయినాథుడు మొదలైనవారిని ఈ రోజు కొలుస్తారు.



ఈ గురుపూర్ణిమ ఉత్సవాన్ని శ్రీ ఆదిశంకరులే ప్రారంభించారని కూడా చెబుతారు. ఆజ్ఞనమనే చీకటిని తొలగించి, జ్ఞానమనే జ్యోతిని వెలిగించేవారు గురువు. మనం జన్మించిన తరువాత మన కన్న తల్లిదండ్రులు ప్రథమ గురువులు కాగా, మిగిలిన జీవితం మొత్తం మార్గనిర్దేశనం చేసేవారు గురువు. గురుపూర్ణిమనాడు ఉదయమే మేల్కొంచి, శుచియై తమ ఇంటిలోని పూజామందిరాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇంటి ముఖద్వారానికి చక్కటి మామిడి తోరణాలను అలంకరించాలి. ఒక కొత్త వస్త్రాన్ని పరచి అందులో బియ్యంపోసి, మధ్యలో తమలపాకునుంచి, వాటి మధ్యలో గురు ప్రతిమనుంచాలి. ఉత్తరం వైపుగా కంచు దీపం వెలిగించి, తులసిమాల ధరించి పూజ నిర్వహించాలి. ఆషోడశోపదారములతో పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదములను స్వీకరించాలి. ఈ విధంగా నిర్వహించటం వలన సకల ఈతి బాధలు తొలగిపోతాయని నమ్మకం. ఈ రోజు దేవాలయాలలో కూడా విశేషపూజలు నిర్వహిస్తారు. ఉదయం పాలాభి షేకాలు, అర్చనలు నిర్వహిస్తారు. రోజంతా గురు ప్రార్థనలు చేస్తారు. సాయంకాలం చక్కటి ఆధ్యాత్మిక ప్రసంగాలు ఏర్పాటు చేస్తారు. భక్తులందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో పాల్గొని ఆనంద పరవశులౌతారు. శ్రీ గురుచరిత్ర. సాయిచరిత్ర వంటిపుస్తకాలను, ఉడకబెట్టిన శెనగలను అందరికీ పంచిపెడతారు. పూర్వకాలంలో గురుకులాలుండేవి. శిష్యులందరూ ఈ రోజు అమితమైన భక్తిశ్రద్ధలతో గురువును పూజించి వారి ఆశీర్వాదాన్ని స్వీకరించేవారు. గురువులు కూడా శిష్యులను తమ కన్న పిల్లలవలె చూసుకునేవారు. అందుకే ఆనాటి గురు శిష్య పరంపర, సంబంధ బాంధవ్యాలు అవిచ్ఛిన్నంగా కొనసాగేవి. కాని నేటి తరంలో అటువంటి స్థితిగతులు కానరావటం లేదు. సాక్షాత్తు



దేవదేవుడైనశ్రీరాముడు విశ్వామిత్రుని వద్ద విద్యను అభ్యసిస్తారు. శ్రీకృష్ణు డు కూడా తన చిన్న తనంలో గురు ఆశ్రమంలో విద్యనభ్యసించి, గురువుకు గురుదక్షిణ చెల్లిస్తాడు. ఆయనకు ఆసాధ్యమైనది ఏదీ లేకపోయినప్పటికీ, సర్వం ఆయన సృష్టి అయినప్పటికీ, ఆచారాలను పాటించాలని, అందరకూ మార్గనిర్దేశనం చేయటానికి ఆవిధంగా చేస్తాడు.

**కామధేనువు మరి కల్ప వృక్షము కూడా**
**గురువు మనసునందు కొలువుయుండు**
**గురువునకు సరియగు గురదేవులే సుమా**
**ప్రకృతి పలుకునిచ్చు ప్రజ్ఞమనకు !!**

సమస్త ప్రకృతిలో నిండి నిభిఢీకృతుడై జ్ఞానానందాన్ని, ప్రేమను పంచటానికి గురువు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు. ఆ మహత్తర జ్ఞానాన్ని అందుకోవటానికి శిష్యులకు చిత్తశుద్ధి అవసరం. మనిషిలో గుప్తంగా దాగియున్న జ్ఞానాన్ని, విశేష శక్తియుక్లను వెలికితీసి మార్గనిర్దేశనం కలిగించేవారు గురువు. 'గరువులేనివాడు బరువగు నేలకు'

**తల్లిదండ్రి గురువు ధరణిలో పూజ్యులు**
**మరువకున్న దైవ కరుణ కలుగు**
**మరచిపోవువారు పరమహీనులు సుమా**
**ప్రకృతి పలుకునిచ్చు ప్రజ్ఞ మనకు!!**

మనమందరమూ గురువుకు తగిన గౌరవమర్యాదలు కలిగిస్తూ, వారి అడుగుజాడలలో పయనిద్దాం. విశ్వమానవ సౌభ్రాతృత్వానికి బాటలు వేద్దాం. గురువులు కూడా సత్ప్రవర్తన కలిగి, ఉన్నత ఆశయాలతో, నిష్కల్మష ప్రేమనందిస్తూ శిష్యులద్వారా లోకోన్నతికి కృషి చేయాలి. అందరం కలిసి ఈ శుభదినాన ప్రతిన చేద్దాం, విశ్వమానవ శాంతికి బంగారు బాటలు వేద్దాం.

ఓం శ్రీ గురుభ్యోనమ ః

**- దేవులపల్లి పద్మజ**

## మామిడి తొక్కలతో సహజ ఎరువు

వేసవంతా మామిడిపళ్ల విందే. వాటితో జ్యూస్, ఆహార పదార్థాలు చేసుకుంటారని మనందరికీ తెలుసు. కానీ సహజ ఎరువునూ తయారు చేయొచ్చని తెలుసా? గార్డెనింగ్, చట్టితోటలు, మిద్దెసాగు చేసేవాళ్లకి ఇది ఉపయోగక రంగా ఉంటుంది. ఎలా చేయాలో చూసేద్దామా.



**ఎరువు:** ఒక గిన్నెలోకి తొక్కల్ని తీసుకోవాలి. అవి మునిగేవరకు నీళ్ల పోసి.. మామిడి తొక్కలకు సరిపడా టీ పొడిని కలపాలి. 15 నుంచి 20 నిమిషాలు తక్కువ సెగపై ఉడికించి రెండు మూడు రోజులు నిల్వ చేస్తే సరి. అవసరమైనప్పుడు కుండీలో మట్టిని వదులు చేసి ఈ కంపోస్టును వేస్తే మొక్కలు ఆరోగ్యంగా పెరుగుతాయి.

**స్ప్రే:** మామిడి తొక్కలను ఎండబెట్టి పొడి చేయాలి. అరలీటర్ సీసాలో కాస్త ఇంగువ వేసి అది కరిగాక అరకప్పు మామిడి తొక్కల పొడిని వేయాలి. రెండు రోజులు నిల్వ ఉంచిన తర్వాత దాన్ని మొక్కలపై చల్లాలి. దీనివల్ల వర్షాకాలంలో వచ్చే చిరు దోమలు, కీటకాలను నివారించవచ్చు. ❑

## చెలి చిట్కా

వర్షాకాలంలోవచ్చే అనేక జబ్బులకు నీటి కాలుష్యమే కారణం. కనుక కాచిచల్లార్చిన నీళ్ల తాగడం చాలా మంచిది.



## జిడ్డు పోతుందిలా..

వంటింట్లో కొన్ని వస్తువులను ఎంత తోమినా జిడ్డు పేరుకుని వదలదు. దాన్ని వదిలించడా నికి ఖరీదైన ఉత్పత్తులే అక్కర్లేదని తెలుసా? ఇంట్లో దొరకే వాటితోనే సులభంగా వదలగొట్టేయొచ్చు. ఈ చిట్కాలు ప్రయత్నించేయండి.

- వంట చేసే క్రమంలో ఒక్కోసారి కుక్కర్లు, పాత్రలు మాడి అడుగు పట్టేస్తుంటాయి. ఇలాంటప్పుడు టబ్ నీళ్లల్లో కప్పు బ్లీచింగ్ పౌడర్ కలిపి.. అందులో అడుగంటిన పాత్రల్ని అరగంట సేపు నానపెట్టి స్క్రబ్బర్‌తో తోమితే సరి.
- కూరలు వండే సమయంలో వంట గట్టు మీద, గ్యాస స్టవ్ వెనక గోడ మీద నూనె చింది.. జిడ్డు పేరుకు పోతుంది. దీనిని వదిలించడం కాస్త కష్టమే. సోడాలో చెంచా వంటసోడా, కొద్దిగా వెనిగర్, నిమ్మరసం కలిపి ఈ మిశ్రమాన్ని స్ప్రే చేయాలి. అరగంట తర్వాత స్క్రబ్బర్‌తో రుద్దితే జిడ్డు సులువుగా వదిలిపోతుంది.
- మిక్సీ, గ్రైండర్లు కొద్ది రోజులకు జిడ్డు పడుతుంటాయి. నిమ్మచెక్కపై కాస్త వంట సోడా వేసి వీటిని రుద్ది, తర్వాత పొడి



## వేపతో మరింత అందం

మనకు ముఖం మీద ఒక మొటిమో, ముడతో వస్తే చాలా ఆందోళన కదా! వాటిని మాయం చేసేందుకు వేప బాగా పనిచేస్తుందని సౌందర్య నిపుణులు అంటున్నారు.



మరి దీన్ని ఎలా ఉపయోగించుకోవాలో చూద్దాం.

**వేప /నిమ్మకాయ:** రెండు టీస్పూన్ల వేప పొడి, ఒక స్పూన్ నిమ్మరసం తీసుకోండి. వీటిని మెత్తగా చేసి మీ ముఖం, మెడ భాగాలల్లో రాయండి. 15 నిమిషాలు ఆగి చల్లటి నీటితో వలయాకారంలో రుద్దుతూ శుభ్రం చేసుకోండి. ఇలా చేస్తే ముఖం

## అందుకే ఉప్పు తగ్గించాల్సిందే !

ఏ వంటకాల్లోనైనా సరే.. ఉప్పు, కారం సరిగ్గా ఉంటేనే దాని రుచి పెరుగుతుంది. మన జివ్వాకూ రుచిస్తుంది. అయితే కొంత మంది వీటి డోసు పెంచి వాడుతుంటారు. ఈ క్రమంలో ఉప్పు మితిమీరితే మాత్రం బిపి, హైపర్ టెన్షన్, మూత్రపిండాలకు సంబంధించిన సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు. అందుకే ఉప్పును తగ్గించుకునేందుకు కొన్ని చిట్కాలను ప్రత్యామ్నాయం మార్గాలను పాటించమంటున్నారు నిపుణులు. మరి అవేంటో తెలుసుకుందాం..



- జామ పండు, పచ్చి మామిడి కాయ,మొక్కజొన్న, వంటి వాటిపై ఉప్పు చల్లుకొని తినడ చాలామందికి అలవాటు. అయితే ఇలాగే తినాలని ఇష్టపడే వారు ఉప్పుకు బదులుగా నిమ్మ పొడి (నిమ్మతొక్కలను ఎండబెట్టి చేసే పొడి), ఆమ్‌చూర్ పొడి (మామిడి కాయల్ని ఎండబెట్టి చేసే పొడి), వాము, మిరియాల పొడి, బరెగానో.. వంటివి ఉపయోగించుకోవచ్చు. తద్వారా ఉప్పును తగ్గించుకోవచ్చు.
- కూరలు వండుకునేటప్పుడు చాలామంది ముందే కారంతో పాటు ఉప్పు కూడా వేసేస్తుంటారు. కానీ కూర పూర్తిగా ఉడికిన తర్వాత దానిపై నుంచి కాస్త ఉప్పు చల్లినా రుచికి సరిగ్గా సరిపోతుందంటున్నారు నిపుణులు.
- సాస్‌లు, నిల్వ పచ్చళ్లు.. మొదలైన వాటిలో ఉప్పు మోతాదుకు మించి ఉంటుంది. ఇలాంటివి అధికంగా తీసుకుంటే ఆరోగ్యానికి హానికరం. కాబట్టి ఇలాంటి పదార్థాలు తీసుకోవడం బాగా తగ్గించాలి.
- పెరుగు, సలాడ్స్ పండ్లు, వంటి వాటిలో కూడా ఉప్పు చల్లుకొని తినడం కంటే నేరుగా తినడమే మంచిది. తద్వారా వాటిలోని అసలు రుచి జివ్వాకు అందుతుంది. అలాగే ఉప్పునూ తగ్గించుకున్నవాళ్ల మవుతాం.
- ఉప్పు ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలో నీటి స్థాయులు పెరుగుతాయి. ఫలితంగా ముఖం, పొట్ట, ఇతర శరీర భాగాలు ఉబ్బినట్లుగా కనిపిస్తాయి. అందుకే ఉప్పు మోతాదు క్రమంగా తగ్గించుకోవాలి.
- చాలామందికి డైనింగ్ టేబుల్‌పై ఉప్పు, డబ్బా ఉంచడం అలవాటు. అలాగే కొంతమంది తినేటప్పుడు ఉప్పు డబ్బాను తమ వెంటే ఉంచుకుంటారు. ఇలా కూడా ఎక్కువ ఉప్పు తీసుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి ఈ అలవాటును మానుకోవడం వల్ల ఉప్పు వినియోగాన్ని తగ్గించుకోవచ్చు.

ఒక వేళ ఇప్పటికే బిపి, హైపర్‌టెన్షన్, గుండె సంబంధిత సమస్యలు. ఉన్నట్లయితే రోజుకు ఎంత ఉప్పు తీసుకోవాలో వైద్యులను అడిగి తెలుసుకోండి. వారు మీ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి ఎంత మోతాదులో తీసుకోవచ్చో సూచిస్తారు. ❑

## చిట్టి తోటలు..

మొక్కల పెంపకం అందరికీ ఇష్టమే. అయితే, స్థలాభావం వల్ల చాలా మందికి కుదరక పోవచ్చు. ఇలాంటప్పుడు ఒకే జాతికి చెందిన మొక్కల్ని పెంచు కోవ దానికి ఈ సారి గార్డెన్ బెడ్స్ ప్రయత్నించండి. కార్డ్ బోర్డు, టైర్లు ఇటుకలు, రాళ్లు, ప్లాస్టిక్ వంటి వృథా వస్తువులతోనే వీటిని ఏర్పాటు చేసుకోవచ్చు. తోటలో పెరిగే మొక్కలకన్నా ఒకటి రెండు అడుగుల ఎత్తులో మొక్క ఉన్నట్లు ప్రత్యేకంగా కనిపించేలా చేస్తుంది గార్డెన్ ఈ బెడ్‌ను ఇటుకలు, రాళ్ల లేదా పాత చెక్కలను పేర్చి



కావాల్సిన ఆకారంలో చక్కని ఫ్రేమ్‌గా ఈ బెడ్‌ను ఏర్పాటు చేసుకోవచ్చు. ఇందులో సేంద్రియ ఎరువులు కలిపిన మట్టి నింపి ఆపై ఆకు కూరల విత్తనాలు వేసి పెంచాలి. రెండు వారాల్లోపే రకరకాల ఆకుకూర మొలకలు ఒక చోట చూడముచ్చటగా పెరుగుతాయి. తోటకూర, పుదీనా, కొత్తిమీరను ఇలా విడివిడిగా ఒక్కొక్క బెడ్‌లో పెంచితే కట్ చేయడానికి వీలుగా ఉంటుంది. బాల్కనీలోనూ పెద్దపెద్ద బ్యాగులు లేదా వృథా చెక్క బాక్సుల నిండా మట్టి నింపితే చాలు. గార్డెన్ బెడ్ సిద్ధమవుతుంది. వీటిలో ఆకుకూరలు లేదా హెర్బ్స్‌ను పెంచొచ్చు.

వర్ణ రంజితంగా.. తోటలో కాస్తంత చోటుంటే మనసుకు నచ్చిన రకరకాల పూలమొక్కలన్నీ ఒకేచోట పెంచుతాం. అలాకాకుండా ఇటుకలు, రాళ్లతో గార్డెన్ బెడ్‌ను తయారుచేసి అందులో గులాబీ రకాలన్నీ నాటాలి. దానికి కొంచెం పక్కగా మందార. చామంతి, బంతి వంటి మొక్కలకు విడివిడిగా బెడ్స్ సిద్ధం చేసుకోవచ్చు. ఇలా వివిధ జాతుల పూల మొక్కలు వరుసగా విరగబూస్తే ఎంత బాగుంటుందో కదా!

పాత ఫర్నిచర్‌లోనూ.. ఏళ్లనాటి టీపాయి మధ్య భాగంలో పాడైందని వదిలేస్తాం. పాత డెస్కులు వదులయ్యాయని మూల పడేస్తాం. ఈ వృథా వస్తువులను కాస్త సరిచేసి, ముదురు రంగు పెయింట్ వేసి ఆరనివ్వాలి. వాటిల్లో నచ్చిన పూల మొక్కల రకాలన్నీ నాటినా చాలు. వీటిని బాల్కనీలోనో వరండాలోనే పెడితే ఆ ప్రదేశానికే కళ వస్తుంది. ❑



## పాలకూర బరడా

**కావలసినవి :** పాలకూర-మూడు కప్పులు, ఉల్లిపాయలు-రెండు, పచ్చిమిర్చి-రెండు, కరివేపాకు- రెండు రెబ్బలు, అల్లంవెల్లుల్లి పేస్టు-ఒక టీస్పూన్, పసుపు-పావు టీస్పూన్, కారం- ఒక టీస్పూన్, ధనియాలపొడి-రెండు టీస్పూన్లు, గరంమసాలా-పావు టీస్పూన్, సెనగపిండి-పావు కప్పు, ఉప్పు-తగినంత, నూనె- సరిపడా.



**తయారీ విధానం:** పాలకూరను శుభ్రంగా కడిగి సన్నగా తరిగి పెట్టుకోవాలి. స్టవ్‌పై పాన్‌పెట్టి నూనె వేయాలి. నూనె వేడి అయ్యాక ఉల్లిపాయలు, పచ్చిమిర్చి వేసి దోరగా వేగించాలి. తరువాతపసుపు, అల్లం వెల్లుల్లి పేస్టు, కరివేపాకు వేసి కలపాలి.

ఇప్పుడు పాలకూర, తగినంత ఉప్పు, కారం వేసి కలియబెట్టాలి. పాలకూర మగ్గి నీరంతా పోయిన తరవాత సెనగపిండి, ధనియాల పొడి వేసి కలిపి మూతపెట్టి మరికాసేపు వేగనివ్వాలి. చివరగా గరంమసాలావేసి దింపాలి. **పాలకూరలో** క్యాలరీలు-23, కార్బోహైడ్రేట్లు-3.8గ్రా, ప్రోటీన్లు-3గ్రాగా, ఫైబర్-2.2గ్రా ఉంటాయి. ❑

## హరిశ్చంద్రరావు సేవలు ఆదర్శం



ఇచ్ఛాపురం, జూలై 2, ప్రభాతవార్త

ఇచ్ఛాపురం సబ్‌పోస్ట్‌మాస్టర్‌గా పని చేసిన బి.హరిశ్చంద్రరావు సేవలు ఆదర్శమని గుజరాతిపేట ఎస్‌పిఎం వేణు గోపాల్ అన్నారు. హరిశ్చంద్రరావు పదవీ విరమణ సంద ర్భంగా దంపతులను ఘనంగా సన్మానించారు. గతంలో ఆర్మీలో పని చేసి అదే నిబద్ధతతో పోస్టల్‌లో సేవలు అందించడం పట్ల కొనియాడారు. ఇచ్ఛాపురం ఎస్‌పిఎం భాను ప్రకాష్, పలాస ఎస్‌పిఎం వెంకట రమణ, బారువ ఎస్‌పిఎం పత్రి సంతోష్‌కుమార్, కృష్ణ, జైకిషోర్, షన్ముఖ రావు, జ్ఞానవతి, దూదమ్మ, జయశ్రీ, రాజు, మనీష, రమేష్, ఢిల్లీరావు, వెంకటరమణ పాల్గొన్నారు.

## ఇచ్ఛాపురం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే టిక్కెట్ రెడ్డిక సామాజిక వర్గానికి కేటాయించాలి

ఇచ్ఛాపురం, జూలై 2, ప్రభాతవార్త



ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే టిక్కెట్ రెడ్డిక సామాజికవర్గానికి కేటాయించాలని రాష్ట్ర రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ సంచార జాతుల ఐక్యవేదిక అధ్యక్షులు దుక్క లోకేశ్వరరెడ్డి చెప్పారు. ఈ మేరకు గుంటూరు ఆరండాలపేట లో జరిగిన అర్ధసంచార విముక్త జాతుల రాష్ట్ర ఐక్యవేదిక సమావేశంలో తీర్మానం చేసినట్లు చెప్పారు. సంచార జాతులకు నవరత్నాల పథకాలు అందకపోతే తెలియ జేయాలని చెప్పారు. ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకు 40లక్షల సంచార జాతులకు నవరత్న పథకాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సహకారంతో అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. సంచార జాతులకు ఎమ్మెల్యే ఎంఎల్‌సి మరియు ఎంపి పదవులు ఉంటే చట్ట సభల్లో రాజ్యాధికారంతో కుల అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో రెడ్డిక ఓటర్లు అత్యధికంగా ఉన్న నియోజకవర్గంలో ఎమ్మెల్యే టిక్కెట్ కేటాయించాలని రాష్ట్ర అధ్యక్షులు బి.మల్లికార్జునరావు కోరినట్లు చెప్పారు.

## చంద్రబాబుతో భవిష్యత్తుకు గ్యారెంటీ



ఇచ్ఛాపురం, జూలై 2, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు పదవి చేపడితే ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ లభిస్తుందని నియోజవకర్గ తెలుగుయువత అధ్య క్షులు కాళ్ల జయదేవ్ అన్నారు. విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాజమండ్రిలో జరిగిన మహానాడులో మిని మేనిఫెస్టో ప్రజలకు ధైర్యాన్ని ఇచ్చిందని అన్నారు. తల్లికి వందనం, మహాశక్తి, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితం, పూర్ టు రిచ్ కార్యక్రమాలు వంటి అంశాలు ఆకట్టుకున్నా యని అన్నారు. 17వ వార్డు ఇన్‌చార్జ్ జన్నెల సంతోష్‌కుమార్, పైల నారాయణరావు పాల్గొన్నారు.

## కార్మికుని కుటుంబానికి విదేశీ కార్మికులు వితరణ

ఇచ్ఛాపురం, జూలై 2, ప్రభాతవార్త



కంచిలి మండలం మాణిక్యపురంనకు చెందిన గోపిచంద్ సాహు ఉపాధి కోసం టర్కీనకు వెళ్లారు. అక్కడ గుండె నొప్పి రావడంతో స్వదేశానికి వచ్చి చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న జిమాన్ట్ కంపెనీకి చెందిన తోటి కార్మికులు విరాళాలు పోగు చేసి 8లక్షల రూపాయలను ఆ కుటుంబానికి అందజేశారు.

## అవయవ దాత కిరణ్‌చంద్ కుటుంబానికి రూ.5లక్షలు మంజూరు

ఇచ్ఛాపురం, జూలై 2, ప్రభాతవార్త

అవయవ దాత కిరణ్‌చంద్ కుటుంబానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 5లక్షల రూపాయలు మంజూరు చేశారని సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి చెప్పారు. వివరాలను ముఖ్యమంత్రి కార్యాలయా నికి తెలియజేయడంతో కార్యదర్శి హరికృష్ణ బాలుని తల్లిదండ్రులతో మాట్లాడి ఆ కుటుంబానికి గౌరవ సూచకంగా ఆర్థిక సహాయం చేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు.

**సివిల్స్, గ్రూప్ పోటీ పరీక్షలకు పుస్తకాలు వితరణ:**

పబ్లిక్ సర్వీస్ కమిషన్, గ్రూప్స్ నోటిఫికేషన్‌కు సిద్ధపడుతున్న అభ్యర్థులకు పుస్తకాలు కొనుగోలు చేసేందుకు ఆర్థికంగా ఇబ్బందులు ఉంటే పుస్తకాలు అందజేస్తామని సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి చెప్పారు. అవసరమైన వారు 8790638785 నెంబరుకు వాట్సాఫ్‌లో సంప్రదించాలని కోరారు.

## యాదవ సాధికారిత కమిటీలు నిర్వహించుటకు సమావేశం

కోటబొమ్మాళి, జూలై 2, ప్రభాతవార్త



టెక్కలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాలుగు మండలాల యాదవ సాధికారిత కమిటీలు నిర్ణయించుటకు స్థానిక టీడీపీ కార్యాలయ ఆవరణలో జిల్లా యాదవ సాధికారిక కన్వీనర్ ఇప్పిలి జగదీష్ సమక్షంలో సమావేశం నిర్వహించారు. కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాలకు చెందిన యాదవ నాయకులు పాల్గొన్నారు.

## నేడు అందుబాటులో అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, జూలై 2, ప్రభాతవార్త

టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు నేడు సోమవారం తన క్యాంపు కార్యాలయం నిమ్మాడలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని తన కార్యాలయ వర్గాలు తెలిపాయి. సాయం కాలం 5 గంటలకు మండలం కన్నేవలస గ్రామపంచాయతీలో తెలుగుదేశంపార్టీ మేనిఫెస్టో భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారు. నియోజకవర్గంలోని ముఖ్యనాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని వారు కోరారు.

## అంబేద్కర్ ఆశయాలు సాధించాలి

కంచిలి, జూలై 2, ప్రభాతవార్త

అంబేద్కర్ ఆశయాలు సాధించాలని సినీ దర్శకులు, నటుడు ఆర్. నారాయణమూర్తి అన్నారు. బూరగాం గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన ప్రకారం ప్రతి పాఠశాలలో ప్రాథమికస్థాయి నుంచి ఇంగ్లీష్ మాధ్యమాన్ని అమలు చేయాలని ప్రతి ఒక్కరు ఇంగ్లీష్ నేర్చుకోవాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇంగ్లీష్ నేర్పుకోవాలని ప్రతి పాఠశాలలో ఇంగ్లీష్ మాధ్యమాన్ని అమలు చేస్తున్న తీరు అభినందనీయమని అన్నారు. ప్రపంచంలో అత్యధికంగా ఇంగ్లీష్ మాట్లాడుతున్నారని అందు కోసం ప్రతి ఒక్కరు ఇంగ్లీష్ భాష నేర్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఐడిఎఎస్ టిఎస్ఎన్ మూర్తి, ప్రజాకవి జయరాజు, కొక్కిలి రాజు, రుంకు అప్పారావు, మస్లీల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

కంచిలి, జూలై 2, ప్రభాతవార్త

విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని టాలెంటర్ కోచింగ్ సంస్థ సభ్యులు పేర్కొన్నారు. ఒక ప్రకటన విడుదల చేస్తూ ఎంఎస్‌పల్లి గ్రామంలో టాలెంటర్ కోచింగ్ సంస్థలో కోచింగ్ తీసుకున్న విద్యార్థులు 2022-23 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రవేశపరీక్షల్లో పాల్గొని వివిధ విద్యాలయాల్లో ఎంపిక అవ్వడం ఎంతో అభినందనీయమని అన్నారు. జవహర్ నవోదయ విద్యాలయాలకు కంచిలి ఎంపీపీఎస్ నుంచి జాల ధీరజ్,గురుకుల విద్యాలయ సంస్థకు ఎక్కల ఎంపిపిఎస్ నుంచి కీలుగు సిద్ధు,జీరు లోహిత్, జక్కర నుంచి సాడి కైవల్య, ఎంఎస్‌పల్లి నల్లాన నీరజ, జ్యోతిరావుపూలే బిసిగురుకులపాఠశాల వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు ఎక్కల నుంచి కీలుకు సిద్ధు, జీరు దీపక్, జీరు లోహిత్, కంచిలి ఎంపిపిఎస్ నుంచి అఖిల్ పట్నాయక్, జక్కర నుంచి జాడి కైవల్య, జెడ్‌బైపురం నుంచి అనిశెట్టి శృతి, ఎంఎస్‌పల్లి నుంచి నల్లాన నీరజ, బత్తుల ముకేష్, కంచిలి ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్షలో మొదటి ఐదు ర్యాంకులు సాధించి సత్తా చాటారు.

## తక్షణ సహాయం కింద రూ.5లక్షలు అందజేత

నందిగాం, జూలై 2, ప్రభాతవార్త



టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టుకు భూమిపూజకు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి నందిగాం మండలం దేవుపురం పంచాయతీ కొండ తెంబూరు గ్రామానికి చెందిన కుదుమ శ్రీనివాసరావు, అన్నపూర్ణల కుమార్తె రాజేశ్వరి సెరిబ్రల్ వ్యాధితో బాధపడుతూ ముఖ్యమంత్రికి ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్ ద్వారా కలవడం జరిగింది. ముఖ్యమంత్రి స్పందించి తక్షణ సహాయం కింద సిఎంఆర్‌ఎఫ్ నుంచి రూ.5లక్షలు చెక్కు స్వయ అందజేయడం జరిగింది. ఈ నెల ప్రతి నెల 5వేల రూపాయలు పింఛను మంజూరు చేసే నందిగాం మాజీ ఎంపీపీ ఎర్ర చక్రవర్తి అందజేశారు. ఈ కార్యక్రమంలో వలంటీర్ ఎస్.లక్ష్మినారాయణ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## హౌస్ అరెస్ట్ అప్రజాస్వామిక విధానం : గౌతు శిరీష ఆగ్రహం

పలాస, జూలై 2, ప్రభాతవార్త



పలాస నియోజకవర్గ పరిధిలోని పలాస మున్సిపాలిటీ చినబడాం గ్రామంలో ఆక్రమణ దాటిన వేళ టీడీపీ నాయకుడు బడ్డ నాగరాజు తన నివాసానికి వెళ్ళేందుకు ఏర్పాటు చేసిన కల్వర్టును అధికారులు జెసిబితో తొలగించారు. టీడీపీ నాయకునికి అండగా నిలిచేందుకు సిద్ధపడిన టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషను సోంపేటలో తన నివాసంలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడంతో పోలీసులపై,స్థానిక మంత్రి సీదిరి అప్పలరాజుపై గౌతు శిరీష తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## లయన్స్ సేవలు మరింత విస్తృతం చేసేందుకు కృషి చేస్తా

### లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులు సదాశివుని కృష్ణ



నరసన్నపేట, జూలై 2, ప్రభాతవార్త

నరసన్నపేట లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా సదాశివుని కృష్ణ ప్రమాణ స్వీకార సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ నరసన్నపేట మిలీనియం లయన్స్ క్లబ్ భవనానికి 10 సెంట్లు సొంత స్థలం టెక్కలిపాడు లేఅవుట్ వద్ద విరాళంగా ఇస్తానని ప్రకటించారు. అయన్స్ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి చేరువయ్యేలా చూడాలని సూచించి అధ్య క్షులు సదాశివుని కృష్ణకు, కార్యదర్శి వి.నాగరాజు, ట్రెజరర్ పొట్నూరు రమేష్‌లను అభినందించారు. లయ న్స్ సేవలు మరింత విస్తృతం చేసేందుకు కృషి చేస్తామని నూతన కార్యవర్గం తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వపు అధ్యక్షులు బోయిన బాలకృష్ణ మాట్లాడుతూ విభిన్న సేవా కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలి పారు. కార్యదర్శి ఎస్ఎస్ఎస్ శర్మ మాట్లాడుతూ గడచిన ఏడాది కార్యక్రమాల నివేదికను చదివారు. కార్య క్రమంలో పాస్ట్ పీడీజీలు డిఎస్ఎస్ఎస్ వర్మ,రాఘవేంద్రరావు, ఆర్‌సి టి.శ్రీనివాసరావు, జెడ్‌సి ఊన్న రంగ నాథ్, డీసీ నతుకులు మోహన్, ట్రెజరర్ జి.రమేష్, లయన్స్ ప్రతినిధులు యు.బాలగంగాధర్, కెసిహెచ్ గుప్తా, చింతు రామారావు, డాక్టర్ గొలివి మోహన్, తూములు శ్రీను, సిల్లా శ్రీనివాసరావు, కె.ఎల్.ఎన్ మూర్తి, ఊన్న సోమేశ్వరరావు, గొండు స్వామిబాబు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్స్‌డే సందర్భంగా 28 మంది డాక్టర్ల తల్లిదండ్రులకు ఘనంగా సన్మానించారు. సమావేశంలో పట్నాన నాగేశ్వర రావు, సదా శివుని శ్రీనివాసరావు, పొట్నూరు పృథ్వీ, తంగుడు జోగరావులు నూతన సభ్యులుగా ప్రమాణం చేశారు.

## అపూర్వ కలయిక



సంతబొమ్మాళి, జూలై 2, ప్రభాతవార్త

20 సంవత్సరాల క్రితం చదువుకున్న విద్యార్థులు మళ్లీ అదే పాఠశాలలో ఆదివారం కలుసుకుని వారి స్నేహ బంధాన్ని చాటారు. సంతబొమ్మాళి మండలం నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002-03 పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఒకప్పుడు ఎక్క డైతే చదువుకున్నారో అదే చోట తిరిగి 20 ఏళ్ల ఆత్మీయ సమ్మేళనం ద్వారా కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తున్న వీరు మహిళలు, పురుషులు సుమారుగా 40 మంది ఒక్కడ కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు పలకరించుకుని ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఆ పాత మధురాలు మర్చిపోలేనివని పేర్కొన్నారు. అలాగే కుటుంబ విషయాలు,వ్యాపార విషయాలు, ఉద్యోగ విషయాలు చర్చించుకుని ఆనందాన్ని పంచుకున్నారు. అలాగే వీరి స్నేహితులు దురదృష్టవశాత్తు చిరస్మరణీయులైన స్నేహితులు భార్గవ్, హేమసుందర్ తలచుకుని వారి ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు.అనంతరం తమ గురువులు నారాయణమూర్తి, శ్రీనివాసరావు, గోపాలకృష్ణ, రామారావు, మల్లేశ్వరరావు, భాస్కర్‌రెడ్డి, వై.వి.వర్ధనంకు తదితరులకు సన్మానం చేశారు. అలాగే తమతో చదువుకున్న మురళీకి ఇటీవల గుండె ఆపరేషన్‌కు రూ.20వేలు నగదు సాయం చేసినట్లు తెలిపారు. వారు చదువుకున్న పాఠశాలకు సుమారు రూ.5వేలు విలువ చేసే కాలింగ్ బెల్‌ను వితరణగా ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమల్ (గవ్రాజు), రాజశేఖర్, ధర్మారావు, నీలకంఠం, వెంకటేష్, సోమేష్, కిరణ్మయి, సత్యవతి, వనిత వాణి, సుజాతతో పాటు మొత్తం 40 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా రైతు సంఘాలకు ప్రభుత్వ ప్రాధాన్యత :ఏపిఎం కూర్మారావు

ఆముదాలవలస, జూలై 2, ప్రభాతవార్త



ఆమదాలవలస మహిళా రైతు సంఘాలకు రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాల నుంచి పంట విక్రయం వరకు అన్ని విషయాల్లో ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందని వైఎస్సార్ క్రాంతిపదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. మునగవలస పంచాయతీ, దన్నానపేట గ్రామంలో గల మహిళా రైతులతో మాట్లాడారు. సొంత పొలం ఉన్న వారితో పాటు కౌలు రైతులు కూడా ఈ సంఘాలలో సభ్యులుగా చేరవచ్చన్నారు. రైతు ఉత్పత్తిదారులందరికి సేద్యం కోసం కావల్సిన పెట్టుబడి రుణాలను ఈ సంఘాల ద్వారా బ్యాంకులు అందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పిజిల కోఆర్డినేటర్ రామప్పడు, విఒ ఎ.రమణమ్మతో పాటు గ్రామ సంఘం ప్రతినిధులు హాజరయ్యారు.

## మళ్లీ చించేసిన హెచ్చరిక బోర్డు

### అధికారులు ఆదేశాలు రియల్లర్లు బేఖాతర్ -బోరుభద్రలో కొనసాగుతున్న రియల్టర్ల దందా



సంతబొమ్మాళి, జూలై 2, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం బోరుభద్ర గ్రామంలో వెలసిన అక్రమ లేఅవుట్ వద్ద అనుమతులు లేవని పంచాయతీ అధికారులు హెచ్చరిక బోర్డు పెడితే రియల్టర్లు రెండోసారి చించేసి అధికారులు ఆదేశాలు బేఖాతర్ చేశారు. సర్వే నెంబరు 126-2,3,4లో ఎకరా 56 సెంట్లు కొబ్బరితోటలో నిబంధనలకు విరుద్ధంగా గ్రామపంచాయతీ నుంచి గాని, సుడా నుంచి గాని ఎటువంటి అనుమతులు లేకుండా స్థానిక వివేకానంద పాఠశాల సమీపంలో కొందరు రియల్టర్లు ఇటీవల అక్రమ లేఅవుట్ వేశారు. ఇది ప్రారంభం కూడా జరిగిపోయింది. ప్లాట్లు కూడా అమ్మకానికి సిద్ధంగా ఉన్న తరుణంలో కొన్ని పత్రికలు ఈ అక్రమ లేవుట్‌ల దందాను ఇటీవల వెలుగులోకి తెచ్చాయి. అనుమతులు లేకుండా అక్రమ లేఅవుట్‌లు వేయడంతో దీనిపై బోరుభద్ర పంచాయతీ కార్యదర్శి వినోద్, సుడ అధికారి వెంకటేష్ బోరుభద్ర లేఅవుట్‌ను పరిశీలించి పంచాయతీ నుంచి సుడా నుంచి ఎటువంటి అనుమతులు లేవని ఆ లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వమని తెలిపారు. గుర్తించారు. అలాగే హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. అయితే ఆ హెచ్చరిక బోర్డు ప్లేక్సీని గుర్తు తెలియని వ్యక్తులు చించేశారు. వెంటనే మరో బోర్డు పెట్టినా అది కూడా అధికారులు ఆదేశాలు బేఖాతర్ చేస్తూ మళ్లీ చించేశారు. లేఅవుట్ లోపల పెట్టిన హెచ్చరిక బోర్డు రియల్టర్లు కాక ఇంకెవరు చింపేస్తారని పలువురు అంటున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి వినోద్ వద్ద విలేకర్లు ప్రస్తావించగా మళ్లీ వేరొక హెచ్చరిక బోర్డును లేఅవుట్‌లో ఏర్పాటు చేస్తామని చెప్పారు. గతంలో కూడా రియల్టర్‌కి నోటీసులు ఇచ్చినప్పటికి పట్టించుకోకుండా లేఅవుట్ పనులు కొనసాగించడంపై రెండోసారి నోటీసులు ఇవ్వడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. అధికారులు పెట్టిన హెచ్చరిక బోర్డులే చింపేసి ప్లాట్లు ఇష్టారాజ్యంగా అమ్మేసుకుంటే పంచాయతీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో చూడాల్సి ఉంది.

## డివిజన్ స్థాయి స్పందనకు స్పందించిన ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు

కొత్తూరు/పాతపట్నం, జూలై 2, ప్రభాతవార్త



పాతపట్నం మండలం శోభ పంచాయతీ పరిధిలో గల బైదలాపురంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన గత నెల 26న జగనన్నకు చెబుదాం డివిజన్‌స్థాయి స్పందన కార్యక్రమం జరిగిన సంగతి పాఠకులకు విధితమే. ఈ మేరకు డివిజన్ పరిధిలోని పలువురు పలు సమస్యలను సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇందులో భాగంగా శోభ పెద్దసున్నాపురం గ్రామ పంచాయతీలకు చెందిన బైదలాపురం కొమ్మల గూడ, రేంగూడ, బెన్నడుగూడ బంబడుగూడ, చింతగూడ, పెద్దసున్నాపురం, లక్ష్మిగూడ, బూర్జగూడ, మామిడిపల్లి తదితర గ్రామాల్లోని త్రాగునీరు, వరదగోడ నిర్మాణం, బోరుబావుల ఏర్పాటు రహదారుల నిర్మాణం, రహదారుల మరమ్మతులు, ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు తదితర సమస్యల గురించి బ్రెడ్స్ ఎపిపిఐ (వేదవాహిని) బ్రెడ్స్ హెచ్ఎస్‌బిసి కోఆర్డినేటర్లు ఆర్.రామకృష్ణ. ఆర్.హేమలత. ఎం.లవకిషోర్‌లు ఆయా గ్రామాల సమస్యలను గ్రామస్తులతో కలిసి సబ్‌కలెక్టర్‌కు స్పందనలో వివరిస్తూ ధరఖాస్తుల రూపంలో అందించగా తక్షణమే ఆయన స్పందిస్తూ సంబంధిత అధికారులతో చర్చించి అడిగి తెలుసుకుని బ్రెడ్స్ సిబ్బంది సాయంతో తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించిన నేపథ్యంలో సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు టెక్కలి సబ్ కలెక్టర్ ఆదేశాల కనుగుణంగా శనివారం తక్షణ చర్యలు చేపట్టడానికి ఆయా గ్రామాలను బ్రెడ్స్ సిబ్బందితో కలిసి సందర్శించారు. నేరుగా ప్రజలతో మరియు ఫిర్యాదుదారులతో కలిసి సమస్యల గురించి చర్చించి తక్షణ చర్యలకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయడం విశేషం. స్పందనలో ఇచ్చిన ధరఖాస్తుల పట్ల స్పందించిన ఆర్‌డబ్ల్యుఎస్ అధికారుల పనితీరుకు గ్రామస్తుల నుంచి బ్రెడ్స్ ఎపిపిఐ (వేదవాహిని) బ్రెడ్స్ హెచ్ఎస్‌బిసి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్లు నుంచి సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ కళ్యాణ్‌రామ్ వెంట బ్రెడ్స్ కోఆర్డినేటర్లు ఆర్.రామకృష్ణ, ఆర్.హేమలత, శోభ, పంచాయతీ ప్రతినిధి అంబటి కిరణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

సంతబొమ్మాళి, జూలై 2, ప్రభాతవార్త

నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 4వ తేదీ మంగళవారం నిర్వహిస్తున్న మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారులు ఒక ప్రకటనలో కోరారు. డిఎం అండ్ హెచ్‌ఓ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న మెగా రక్తదాన శిబిరంలో ప్రతి ఒక్కరు పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని డాక్టర్ పరిమళ, నందినిలు పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాద బాధితులు, తలసేమియా, డెంగ్యూ ఇతర వ్యాధుల తీవ్రత వలన సమయానికి బ్లడ్ బ్యాంకుల్లో రక్త నిల్వలు లేకపోవడం వల్ల మరణాలకు గురవతున్నారని, ఎంతో మంది రక్తహీనతతో ప్రాణాలు కోల్పోతున్నారని అటువంటి వారిని దృష్టిలో పెట్టుకుని రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ రక్తదాన శిబిరంలో ప్రజాప్రతినిధులు, యువతీ యువకులు, స్థానికులు, భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ

ఆముదాలవలస, జూలై 2, ప్రభాతవార్త



ఆమదాలవలస నియోజకవర్గం సరుబుజ్జిలి మండలం మూలశావలాపురం పంచాయతీ తురకపేట గ్రామంలో జనసేనపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు, సీనియర్ నాయకులు పాత్రుని పాపారావు ఆధ్వర్యంలో సరుబుజ్జిలి మండల అధ్యక్షులు పైడి మురళీమోహన్, తురకపేట గ్రామ నాయకులు గదిలి రాజలింగం, గదిలి రమణబాబు సమక్షంలో ఘనంగా జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ జరిగింది. అనంతరం జనంలోకి జనసేన కార్యక్రమంతో ఇంటింటికి వెళ్లి జనసేన పార్టీ సిద్ధాంతాలు, జనసేన పార్టీ ప్రజలకు ఎలా అండగా నిలబడుతుంది కరపత్ర రూపంలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొందూరు మండల అధ్యక్షులు యలకల రమణ, సరుబుజ్జిలి మండల నాయకులు పేడాడ రమణ, గొల్లపల్లి శ్రీధర్, సంగంశెట్టి తేజేశ్వరరావు, బి.ఎ.నాయుడు, జనపల సతీష్, దాసరి సురేష్, గొల్లపల్లి హరీష్, మీసాల పార్వతీశం, సతివాడ రామకృష్ణ, మురపాక రాజశేఖర్, పవన్, మనోజ్, జగన్, బాలకృష్ణ, శ్రీను, ఫణికుమార్, బూర్జ మండలం నాయకులు మజ్జి రాంబాబు, అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25

## కాలువలో రహదారి నిర్మిస్తే తీయకూడదా?

### టీడీపీ నేతలను ప్రశ్నిస్తున్న రైతులు, ప్రజాప్రతినిధులు - శిరీష వాస్తవాలు తెలుసుకోవాలి

పలాస, జూలై 2, ప్రభాతవార్త



వచ్చేది ఖరీఫ్ సీజన్. పంటలకు నీరు అందాలంటే కాలువలు శుభ్రం చేసుకోవాలని ముఖ్య ఉద్దేశ్యంతో పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ చినబడాం గ్రామానికి చెందిన ప్రజలు నీటి పారుదల కాలువలు మరమ్మతులు చేయమని అధికారులకు ఫిర్యాదు చేశారని పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. ఆదివారం స్థానిక చినబడాం బస్టాండ్ ఆవరణలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు వాస్తవాలు తెలుసుకోవాలని అన్నారు. సుదీర్ఘ కాలం రాజకీయాల్లో ఉన్న కుటుంబం నుంచి వచ్చిన ఒక మహిళ మంత్రిపై మాట్లాడే తీరు చూస్తే ప్రజలు ఛీదరించుకుంటున్నారని అన్నారు. తెలుగుదేశం నాయకుడు బడ్డ నాగరాజు కాలువను ఆక్రమించి రమదారి నిర్మించుకుంటే పంట పొలాలకు నీరు ఎలా వెళ్తుందో చెప్పాలని శిరీషకు సూటిగా ప్రశ్నించారు. వాస్తవాలు గమనించలేని స్థితిలో ప్రతిపక్ష నాయకులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు మాట్లాడుతూ టీడీపీ నాయకుడు బడ్డ నాగరాజు కాలువను కప్పేస్తే పారుదల నీరు ఏ విధంగా ప్రవహించాలో శిరీష చెప్పాలని అన్నారు. ప్రవహించే కాలువలు తమ స్వార్థానికి అడ్డుకట్ట వేసి మూసేస్తే ప్రవహించే నీరు ఎలా వెళ్లాలో శిరీష చెప్పాలని కోరారు. కౌన్సిలర్ ప్రతినిధి దువ్వాడ రమణయ్య మాట్లాడుతూ చినబడాం గ్రామంలో ఉన్న శ్మశానవాటిక, కాలువలు అన్ని మరమ్మతులు చేస్తున్నామని, ఎగువ ప్రాంతం నుంచి నీటి పారుదల కాలువలు కూడా మరమ్మతులు చేయాలని అధికారులకు ఫిర్యాదు చేశామని అన్నారు. ఈమేరకు అధికారులు శనివారం బడ్డ నాగరాజు ఆక్రమించిన కాలువలో అడ్డంకిగా ఉన్న మట్టిని తీశారని అన్నారు. అదే సమయంలో బడ్డ నాగరాజు, గౌతు శిరీష తెలుగుదేశం పార్టీ నాయకుడి స్థలంపై ఏదో జరిగిపోతుందని విధ్వంసానికి పాల్పడ్డారని అన్నారు. రైతుల పంటలు నాశనం చేసే హక్కు బడ్డ నాగరాజుకు లేదని అందుకే చినబడాం గ్రామ ప్రజలు పద్ధతి ప్రకారం అధికారులకు ఫిర్యాదు చేసి కాలువలో ఉన్న పూడికలు, ఇతర అడ్డంకులుతొలగించమని కోరామని అన్నారు. గౌతు శిరీష వాస్తవాలను మర్చి ప్రజలను తప్పుదోవ పట్టించడమే కాకుండా తమ పార్టీలో ఉన్న నాయకులను కూడా తప్పు దారి పట్టిస్తుందని అన్నారు. చినబడాం రైతులకు నీటి కష్టాలు ఎదురైతే ఆ బాధ్యత మీరు వహిస్తారా అన్నారు. పలాసలో తెలుగుదేశం నాయకులు చేస్తున్న డ్రామాలు ప్రజలు గమనిస్తున్నారని, మరోసారి రైతులకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు. మరోసారి వైసీపీ పార్టీని కానీ,మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుపై కానీ అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించార. ఈ కార్యక్రమంలో రైతులు డిక్కల నిరంజన్, అట్టాడ మోహనరావు, మాదిని వెంకటరావు, కూర్మాపు సుందరరావు, ధర్మారావు, డిక్కల లక్ష్మణ రావు, శ్రీనివాస్‌నాయుడు, మాదిని అశోక్, నాగలి పాపారావు, దేవా, వైసీపీ నాయకులు బడగల బలయ్య, అంబటి ఆనందరావు, బమ్మిడి సంతోష్, పప్పల ప్రసాదరావు, త్యాడీ, డబ్బీరు భవానీశంకర్, దుర్గాశంకర్ పండాలతో పలువురు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## బత్తినికి ఘన సన్మానం



మందస, జూలై 2, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నడిబొడ్డున విజయవాడలో జరుగుతున్న అగ్నికులక్షత్రియ జాతి మొత్తం నిర్వహిస్తున్న ఎజికె (చారిటబుల్ ట్రస్ట్) స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమంకు శ్రీకాకుళం జిల్లా అగ్నికుల క్షత్రియ టీం సభ్యులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎజికె చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడుగా పోనమాల వెంకటరామరాజు శ్రీకాకుళం జిల్లా ఎజికె అధ్యక్షుడుగా బొడ్డు చిన్నారావు ఎన్నుకోవడం జరిగింది. ఇదే సమయంలో ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యంచే బోర్డు మెంబర్‌గా నామినేటెడ్ అయిన లక్ష్మణ్‌ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి గొరకల లక్ష్మినారాయణ, పల్లవ జ్యోతి, ఎడిటర్ తిరుమాన శ్రీనివాస్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ ప్రధాన కార్యదర్శి రెయ్యి కోదండకృష్ణ, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన యూనివర్శిటీ బోర్డు మెంబర్ బత్తిని లక్ష్మణ్, ఎంపిపి ఉదయ్‌కుమార్, క్లస్టర్ ఇన్‌చార్జ్ దున్న హరికృష్ణ, ఎజికె మెంబర్ దున్న బుజ్జి, ప్రభుత్వ అధికారులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టుపురం గ్రామంలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం



పలాస, జూలై 2, ప్రభాతవార్త

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని, అందుకు ప్రతి ఒక్కరు టీడీపీ గెలుపు కోసం కృషి చేయాలని రాష్ట్ర శ్రీశయన సాధికారిక సమితి అధ్యక్షులు రత్నాల వెంకటేష్‌బాబు, రాష్ట్ర శ్రీశయన సాధికారిక సభ్యులు బి.సూర్యకృష్ణంరాజు, బూరెల జగ్గారావు మాస్టారు అన్నారు. మండలంలోని కిష్టుపురంగ్రామంలో ఆదివారం భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని నాశనం చేసిందన్నారు. యువతకు ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం, ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంజీఆర్ జన్మదిన వేడుకలు

పాతపట్నం, జూలై 2, ప్రభాతవార్త



ప్రముఖ సామాజికవేత్త, పాతపట్నం నియోజకవర్గ సీనియర్ తెదేపా నాయకులు మామిడి గోవిందరావు జన్మదిన వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. శ్రీకాకుళం నుంచి ర్యాలీగా పాతపట్నం చేరుకున్న ఎంజీఆర్ శ్రేణులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. పాతపట్నం నీలమణి అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పట్టణ శివార్లలో జరిగిన భారీ బహిరంగ జన్మదినోత్సవ సభలో ఎంజీఆర్ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఎంజీఆర్ స్వాగతోపన్యాసం చేస్తూ తన జన్మదినం సందర్భంగా చూపిస్తున్న అంతులేని అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. బీదవారి కష్టాలు చూసి చలించిపోయే తాను ఇప్పటికే అనేక సేవల ద్వారా పాతపట్నం వాసుల కష్టాలను దూరం చేయడానికి ప్రయత్నం చేశానని కాని ఇది చూసి ఓర్వలేని చాలా మంది తనపై అవసర నిందలు వేస్తున్నారని స్పష్టం చేశారు. ప్రజా సేవకు కట్టుబడిన తాను ప్రజల కోసం ఇలాంటి ఇబ్బందులు ఎన్ని ఎదురైన తట్టుకుని నిలబడేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అనంతరం వేదికపై మాట్లాడిన పాతపట్నం నియోజకవర్గ పరిధి అన్ని మండలాల టీడీపీ అధ్యక్షులు తాము ఎంజీఆర్ నాయకత్వంలో ముందుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. అంతకు ముందు ఎంజీఆర్ జన్మదినం సందర్భంగా జరిగిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్‌కు విశేష స్పందన లభించింది. ఈ జన్మదిన వేడుకల్లో ఐదు మండలాల తెదేపా శ్రేణులు, నాయకులు, ఎంజీఆర్ యువజనసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ పనితీరును ఉత్తమ విద్యార్థుల అధ్యయనం

### ఆదివాసీ గ్రామాల్లో పర్యటన - ఆదివాసీలపై 45 రోజుల శిక్షణ

బూర్జ, జూలై 2, ప్రభాతవార్త

మండలంలోని పెద్దపేట ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థలో 45 రోజులు శిక్షణ పొందిన కర్ణాటక మహారాష్ట్రలకు చెందిన ప్రతిభ కనబర్చిన ఏడుగురు ఉత్తమ విద్యార్థులు ఆర్ట్స్ సంస్థ పనితీరుపై అధ్యయనం చేసుకున్నట్లు సంస్థ డైరెక్టర్ నూక సన్యాసిరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఢిల్లీకి చెందిన కర్త సంస్థ నుంచి ఈ విద్యార్థులు బూర్జ మండలంలో ఉన్న ఈ సంస్థలో చేరుకున్నారు. అక్కడి నుంచి ఈ ప్రాంతంలో ఉన్న ఆదివాసి గ్రామాలను సందర్శించారు. రైతు ఉత్పత్తిదారుల పనితీరు వస్తు ఆదివాసీల సాధికారిక హక్కులు సమాజ వనరుల అభివృద్ధి, నీటి విలువ బాలల సంరక్షణ సుస్థిర, సేంద్రీయ వ్యవసాయం, ఆరోగ్యం వంటి అంశాలపై ఆ విద్యార్థులు అధ్యయనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. విదేశాలలో చదువుకున్న ఈ విద్యార్థులు ఇంటెర్న్‌షిప్ కింద మన సంస్థకు రావడం చాలా సంతోషకరమన్నారు. శిక్షణ పొందిన విద్యార్థులు మన్మథ, సుబ్రహ్మణ్యం అజయ్, పూజ,దీప్తి, ప్రదీప్ పటేల్ ఉన్నారు.



3-7Pg10:Layout 1 7/3/23 11:59 PM Page 1






# డైమండ్ లీగ్‌లో మళ్లీ నీరజ్‌కు స్వర్ణం

## ప్రధాని మోడీ అభినందనలు

**లూసానె:** గాయంతో మూడు పోటీలకు దూరం అయిన బల్లెం వీరుడు నీరజ్‌చోప్రా మళ్లీ స్వర్ణం సాధించాడు. గాయంనుంచి కోలుకుని డైమండ్‌లీగ్ లూసానె అంచెపోటీల్లో దిగి స్వర్ణం సాధించాడు. డైమండ్‌లీగ్ దోహ అంచెపోటీల్లో పసిడితో ఈసీజన్‌ఘనంగా ప్రారంభించిన నీరజ్‌ను గాయం ఇబ్బంది పెట్టింది. తిరిగి ఫిట్‌నెస్ సాధించిన ఆతడు లూసానెలో 87.66 మీటర్ల దూరం ఈటెను విసిరి అగ్రస్థానంలో నిలిచాడు. తొలి నాలుగు ప్రయత్నాలు ముగిసేసరికి రెండోస్థానంలో కొనసాగిన నీరజ్ ఐదో ప్రయత్నంలో ఉత్తమ ప్రదర్శనతో విజేతగా నిలిచాడు. దోహ 88.67 మీటర్లతోపోలిస్తే ఇపుడు కఠినపరిస్థితుల్లో జావెలిన్‌ను కాస్త తక్కువ దూరమే విసిరాడు. తొలినాలుగుప్రయత్నాల్లో ఫౌల్‌చేసిననీరజ్ మధ్యలో వరుసగా3 83.52మీటర్లు, 85.04 మీటర్లు విసిరాడు. చివరి ప్రయత్నంగా ఆరోసారి 84.15 మీటర్ల దూరం సాధించాడు. జర్మనీకి చెందిన జులియన్ వెబర్ 87.03 మీటర్లు, చెక్‌రిపబ్లిక్ జాకబ్ వాడ్లెచ్ 86.13 మీటర్లు, వరుసగా రెండుమూడుస్థానాల్లో నిలిచారు. దీనితో 16 పాయింట్లతో నీరజ్ డైమండ్ లీగ్‌లో తన అగ్రస్థానం పటిష్టంచేసుకున్నాడు. దీనితో ఇక నీరజ్ వచ్చేనెల 19న ప్రారంభం అయ్యే ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లోనే పోటీపడుతున్నాడు. బుడాపెస్ట్‌లో జరిగే అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ ఎంతోప్రతిష్టాత్మకమైనదని నీరజ్ అన్నాడు. కాగా స్వర్ణం సాధించిన నీరజ్‌ను ప్రధానిమోడీ అభినందించారు. డైమండ్ లీగ్‌లో నీరజ్‌చోప్రా విజేతగా నిలవడం ఎంతో సంతోషం ఆతడికి అభినందనలు అని ట్వీట్‌చేసారు. నీరజ్ అంకితభావంతోనే ఇది సాధ్యం అయిందని ప్రధాని అన్నారు.

# ఒకే బౌలర్ 11 ఓవర్లు!

## న్యూజిలాండ్ వర్సెస్ శ్రీలంక ఉమన్ మ్యాచ్‌లో తప్పిదం

**గాల్లే(శ్రీలంక):** శ్రీలంకన్యూజిలాండ్ మహిళల జట్లమధ్య వన్డేసిరీస్ లో భాగంగారెండో మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన న్యూజిలాండ్ నిర్ణీత ఏడు ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 329 పరుగుల భారీ స్కోరుచేసింది. కెప్టెన్ సోఫియా డివైన్ 138 అమీలియా కేర్ 108 సెంచరీలతో రాణించారు. భారత లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక మహిళల జట్టు 48.3 ఓవర్లలో 213 పరుగులకు ఆలౌట్ అయింది. అయితే ఈమ్యాచ్‌లో అంపైర్ల పొరపాటుతో న్యూజిలాండ్ బౌలర్ ఈడెన్ కార్సన్ తనకోటాకుమించి ఓ ఓవర్ ఎక్కువ బౌలింగ్‌చేసింద.ఇ సాధారణంగా వన్డే మ్యాచ్‌లో 50వరకూ ఓవర్లు ఉంటాయి. ఒక్కోబౌలర్ గరిష్టంగా 10ఓవర్లు వేసేవీలుంటుంది. అంపైర్లు గమనించకపోవడం కెప్టెన్‌కు గుర్తులేకపోవడంతో కార్సన్ 11 ఓవర్లు వేసింది. ఈమ్యాచ్‌లో 11 ఓవర్లు బౌలింగ్‌చేసిన కార్సన్ 41 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీసింది. గతంలో 55 ఓవర్లతో వన్డే మ్యాచ్‌లు ఉండేవి. ఇపుడు ఐదుగురు బౌలర్లు తలో 11 ఓవర్లు వేసేవారు. చివరిగా 1995లో55 ఓవర్ల వన్డేజరిగింది. ఆ తర్వాత వన్డేలను 50 ఓవర్లకు పరిమితంచేసారు. అప్పటినుంచి బౌలర్లు పది ఓవర్లకుమించి వేయకూడదన్న నిబంధన తెచ్చారు. ఇపుడు ఈపొరపాటుపై ఐసిసి నియంత్రణ మండలి దృష్టిసారిస్తుందోలేదో వేచిచూడాలి.

# సాఫ్‌లో ఫైనల్‌కు ఛెత్రీసేన



**సియోల్:** సాఫ్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ జట్టు చెలరేగి ఆడుతోంది. డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగిన ఈ టీమ్ మరోసారి ఫైనల్‌కు దూసుకెళ్లింది. లెబనాన్‌తో హోరాహోరీగా జరిగిన సెమీస్‌మ్యాచ్ డ్రాగా ముగిసింది. అదనపు సమయం ఆడించారు. ఈ టైమ్‌లో కూడా రెంటు జట్లు ఖాతా తెరవలేకపోయాయి. ఇక చివరిలో షూటౌట్ పెట్టగా భారత్ 4-2తో లెబనాన్‌ను ఓడించింది. నిర్ణీత సమయం, ఎక్స్‌ట్రా సమయంలో ఇరుజట్లు గోల్స్‌చేయడంలో విఫలం కావడంతోస్కోరు 0-0గా నిలిచింది. దీనితో షూటౌట్‌కు ఆడాల్సి వచ్చింది. పెనాల్టీ షూటౌట్‌లో భారత్‌తరపున సునీల్ ఛెత్రి, అన్వర్ ఆలీ, మహేష్‌సింగ్, ఉదాంత్‌సింగ్‌లు గోల్‌చేసారు. భారత్‌తరపున తొలిఛాన్స్‌ను గోల్‌గా మార్చిన సునీల్‌ఛెత్రి డగౌట్‌లో ఉత్సాహం తెచ్చాడు. ఇదే సమయంలో లెబనాన్‌వద్దకూడా ఇదేపరిస్థితి కనిపించింది. లెబనాన్ ఆటగాడు హాసన్‌కొట్టిన తొలికిక్‌ను భారత గోల్‌కీపర్ అద్భుతంగా అడ్డుకున్నాడు. తర్వాత వలీద్‌షోర్, సాదిక్ గోల్స్ చేసారు. అయితే నాలుగో కిక్‌ను ఖలీల్ బాదర్ బయటకు కొట్టేశాడు. ఈ గోల్‌ముగిసిన వెంటనే టీమిండియా సంబరాల్లో మునిగిపోయింది టోర్నీలో భారత్ ఫైనల్‌కు చేరగడం ఇది 13వ సారి. ఆట ప్రారంభం అయిన పదినిమిషాలు భారత్‌ను లెబనాన్ వణికించింది. రెండోనిమిషంలో నదిర్‌కు ఛాన్స్ లభించినా షాట్ గురితప్పడంతో భారత్ ఊపిరితీసుకుంది. దీనితో ఛెత్రీసేన ఇక దాడులు పెంచింది. 16వ నిమిషంలో లెబనాన్‌గోల్‌పోస్టుపై దాడిచేసినా గోల్‌సాధించలేకపోయింది. 42వ నిమిషంలో లెబనాన్ కెప్టెన్ హాసన్‌కొట్టిన కిక్‌ను భారత కీపర్ అడ్డుకున్నాడు. సెకండాఫ్‌లో రెండుజట్లు గోల్‌కోసం తీవ్రంగా పోరాడినా గోల్‌చేయలేకపోయాయి. ఎక్స్‌ట్రా టైమ్‌లో ఛెత్రికి రెండు ఛాన్స్‌లు వచ్చినా టార్గెట్ మిస్‌కావడంతో షూటౌట్ తప్పలేదు. ఇక మంగళవారం జరిగే టైటిల్‌ఫైట్‌లోకువైట్‌తో భారత్ పోటీపడుతుంది. మరో సెమీస్‌లో కువైట్ 1-0తో బంగ్లాదేశ్‌పై గెలిచింది. అదనపు సమయంలో అబ్దుల్లా అల్‌బ్లోషి లేటు గోల్‌తో కువైట్‌కు విజయంతెచ్చాడు.

# ఐసిసి వన్డే వరల్డ్‌కప్‌కు శ్రీలంక క్వాలిఫై

**హరారే:** ఐసిసి వన్డేప్రపంచకప్ 2023 క్వాలిఫయర్స్‌లో శ్రీలంక జైత్రయాత్రను కొనసాగిస్తోంది. టోర్నీలో భాగంగా ఆదివారం జింబాబ్వేతో జరిగిన సూపర్‌సిక్స్ మ్యాచ్‌లో 9వికెట్ల తేడాతో శ్రీలంక ఘనవిజయం సాధించింది. ఈ విజయంతో 8 పాయింట్లుసాధించిన శ్రీలంక మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ఫైనల్‌కు అర్హతసాధించింది. తద్వారా



భారత్ వేదికగాజరిగే వన్డేప్రపంచకప్ 2023కు శ్రీలంక క్వాలిఫై అయింది. ఫైనల్‌కు చేరిన రెండు జట్లు ప్రధాన టోర్నీలో భాగం కానున్నాయి. ఇక మ్యాచ్ విషయానికి వస్తే తొలుత బ్యాటింగ్‌చేసిన జింబాబ్వే 32.2 ఓవర్లలో 165 పరుగులకు ఆలౌట్ అయింది. జింబాబ్వే బ్యాటర్లలో సీన్ విలియమ్స్ 57 బంతుల్లో 56 పరుగులుచేసాడు. ఆరుఫోర్లు, ఒకసిక్స్‌కూడా సాధించాడు. శ్రీలంక బౌలర్లలో మహీశ్ తీక్షణ నాలుగు వికెట్లతో రాణించాడు. మధుషంక మూడు, పతిరణ రెండు వికెట్లు తీసారు. అనంతరం 166 పరుగుల స్వల్పలక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక 33.1 ఓవర్లలో కేవలం ఒక్క వికెట్‌నష్టంతోనే లక్ష్యంఛేదించింది. లంక బ్యాటర్లలో ఓపెనర్ నిసంక 101 అజేయశతకంతో చెలరేగాడు. ఆతడితోపాటు కరుణరత్నే 30 పరుగులతో రాణించాడు.



# రెండోటెస్టులోనూ ఆసీస్‌దే గెలుపు

## 43 పరుగుల తేడాతో ఇంగ్లిష్‌జట్టు ఓటమి

**లండన్:** యాషెస్‌సిరీస్‌లో రెండో టెస్టులో కూడా ఆస్ట్రేలియా జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆస్ట్రేలియా వరుసగా 416 పరుగులు, 279 పరుగులుచేసింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చి, ఇంగ్లండ్ జట్టు కేవలం 325 పరుగులు మరుసటిరోజు 327 పరుగులకే పరిమితం కావడంతోఆస్ట్రేలియా 43 పరుగుల తేడాతో విజయం సాధించింది. 317 పరుగుల లక్ష్యంతోచివరి ఇన్నింగ్స్ప్రారంభించిన ఇంగ్లండ్ నాలుగోరోజు ఆటముగిసేసమయానికి 4 వికెట్లనష్టానికి 114పరుగులేచేసింద.ఇ చివరిరోజు ఇంగ్లీష్‌జట్టు విజయానికి 257 పరుగులు అవసరం కాగా ఆసీస్ విజయానికి ఆరువికెట్ల దూరంలో ఉంది. రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 269 పరుగులుకు ఆలౌట్‌కాగా 371 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్‌ను ఆసీస్‌పేసర్లు స్టార్క్, కమిన్స్‌లు ఆరంభంలోనే దెబ్బతీసారు. ఇన్నింగ్స్ 3వ ఓవర్‌లోనే జాక్‌క్రాలీ, ఒలిపోప్‌లు పెవిలియన్‌కు చేరారు. బెన్ డకెట్, జోరూట్‌లను కమిన్స్ దెబ్బకొట్టాడు. ఒకే ఓవర్‌లో రూట్, హ్యారీబ్రూక్‌లను పెవిలియన్‌చేర్చాడు. జట్టుస్కోరు 113 పరుగులవద్దగ్రీన్ బౌలింగ్‌లో స్టార్క్‌కు క్యాచ్ ఇవ్వగా సరిగా అందుకోకపోవడంతో ఇంగ్లండ్ ఊపిరిపీల్చుకుంది.

# యాషెస్‌లో ఆసీస్ ఛీటింగ్!

**లండన్:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న యాషెస్‌సిరీస్ రెండోటెస్టులో ఇంగ్లండ్ స్టార్ బెయిర్‌స్టో ఔట్ అయిన విధానం వివాదం అయింది. ఔట్‌చేసేందుకు ఆసీస్‌జట్టును ఫ్యాన్స్ అందరూ తిట్టిపోస్తున్నారు. ఇంగ్లండ్‌కెప్టెన్ బెన్‌స్టోక్స్ సెంచరీతో చేలరేగాడు. ఓపెనర్ బెన్‌డకెట్ మరోసారి సెంచరీ మిస్‌చేసుకున్నాడు. ఈ క్రమంలో బెయిర్‌స్టోపై ఫ్యాన్స్ ఆశలు పెట్టుకున్నారు. పది పరుగులకే బెయిర్‌స్టో ఫెయిల్ అయ్యాడు. కామెరూన్‌గ్రీన్‌వేసిన షార్ట్‌బాల్‌ను బెయిర్‌స్టో తప్పుకున్నాడు. బంతి కీపర్‌వైపు వెళ్లగానే క్రీజులోనుంచి ముందుకొచ్చాడు. సాధారణంగా బంతినివదిలిన తర్వాత క్రీజులో ఒకసారి బ్యాట్ ఉంచో లేదంటే అంపైర్‌కు సైగచేసో బ్యాటర్లు ముందుకు వస్తారు. బెయిర్‌స్టోకూడా అదేచేసాడు. అయితే ఆసీస్‌కీపర్ అలెక్స్ కేరీ ఒక ఛాన్స్‌గా తీసుకున్నాడు. బెయిర్‌స్టోక్రీజు వదలగానే తన చేతిలోని బంతిని వికెట్లమీదకు విసిరాడు. అది వికెట్లను కూల్చగానే స్టంపౌట్‌కోసం అప్పీల్‌చేసాడు. ఆతనితోపాటు ఆసీస్ టీమ్ అంతా అప్పీలుచేసింది. అంపైర్ దీన్ని పరిశీలించి బెయిర్‌స్టోను ఔట్‌గా ప్రకటించాడు. ఇంగ్లండ్ ఫ్యాన్స్ షాకైపోయారు. వదిలేసిన బంతితో రనౌట్‌చేయడం క్రీడాస్ఫూర్తికి విరుద్ధం అన్నారు. ఆసీస్‌టీమ్‌ను బూచేస్తూ తమ అసంతృప్తిని వ్యక్తంచేసారు. ఆసీస్ దిగ్గజం బ్రాడ్‌హాగ్‌కూడా అసహనం వ్యక్తంచేసారు. క్రీడాస్ఫూర్తిని చివరి హద్దువరకూ తోసేసారని వ్యంగ్యంగా కామెంట్‌చేసాడు. ఇలా బెయిర్‌స్టో ఔట్ కావడంతో ఇంగ్లండ్ దెబ్బతిన్నది. జట్టును గెలిపించేభారం మొత్తం కెప్టెన్ బెన్‌స్టోక్స్‌పైనే పడింది. ఈ క్రమంలోనే ఆసీస్ టీమ్ ఎప్పుడూ ఇలా చీటింగ్‌చేస్తూనే ఉంటుందని ఫ్యాన్స్ మండిపడుతున్నారు.

# స్వదేశీ కరెన్సీ పేమెంట్‌తో డాలర్ ఆధిపత్యానికి చెక్


**వాషింగ్టన్, జులై 2:** అనేక దశాబ్దాలుగా అమెరికా తన పెత్తనాన్ని ప్రపంచ దేశాలపై కొనసాగించడానికి ఒక కీలక కారణం డాలర్. దీనిని బైపాస్ చేయడానికి గతంలో కొన్ని దేశాలు చేసిన ప్రయత్నాలను యుఎస్ నిలువరించగలిగింది. ప్రపంచ పెద్దన్నగా ఉండడానికి మారిక కరెన్సీగా



ఉన్న అమెరికన్ డాలర్‌ది అగ్రపాత్రనే చెప్పుకోవాలి. అయితే ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న డి-డాలరైజేషన్ ధోరణి అమెరికా డాలర్ ఆధిపత్యాన్ని సవాలు చేస్తోంది. ఇది వాషింగ్టన్ స్వయంగా సృష్టించిన పరిస్థితని చెప్పవచ్చు. భారత్ కూడా డాలర్ పేమెంట్లను బైపాస్ చేయాలని గత కొంత కాలంగా ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. దీంతో డాలర్‌పై ఆధారపడడం తగ్గనుంది. కరెన్సీ అస్థిరతను కూడా తగ్గించవచ్చని నిపుణులు భావిస్తున్నారు. యుఎస్ డాలర్‌కు ప్రత్యామ్నాయాల కోసం ప్రపంచవ్యాప్తంగా దేశాలను బలవంతం చేసే పరిస్థితులను వాషింగ్టన్ సృష్టించిందని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్)లోని రష్యా ప్రతినిధి అలెక్సీ మోజిన్ అన్నారు. ఇప్పటికే ఇరానియన్లు, బ్రెజిలియన్లు, సౌదీలు ఇప్పటికే చైనాతో మాత్రమే కాకుండా, ఇతర దేశాలతో కూడా యువాన్‌లో వాణిజ్య చెల్లింపులు చేస్తున్నాయి. అమెరికా డాలర్లను జాతీయ ప్రయోజనాలు, ఆర్థిక బాధ్యతల కోసం ఉపయోగిస్తోంది. ఇది ఒక దేశానికి చెందినది, అలా అని అందరూ దీనినే ప్రపంచవ్యాప్తంగా విస్తృత స్థాయిలో ఉపయోగించాలనడం తప్పని అనేక దేశాలు అభిప్రాయపడుతున్నాయి. దశాబ్దాలుగా అంతర్జాతీయ చెల్లింపుల్లో పాతుకుపోయిన అమెరికా డాలర్ గ్లోబల్ దేశాల మధ్య చెల్లింపులు, విదేశీ నిల్వల రూపంలో డిపాజిట్లను కలిగి ఉంది. అందువల్ల ప్రపంచవ్యాప్తంగా దాని ప్రాబల్యం ఏర్పడింది. కానీ ఇప్పుడు దానికి చెల్లుచీటీ పడుతోంది. ఇరాన్, బ్రెజిల్, సౌదీ అరేబియా వంటి దేశాలు తమ జాతీయ కరెన్సీలను వాణిజ్యంలో ఎక్కువగా ఉపయోగిస్తున్నాయి. అయితే సెంట్రల్ బ్యాంకుల వార్షిక సర్వే ప్రకారం, డాలర్ రానున్న దశాబ్దంలో ప్రపంచంలోని ఆధిపత్య రిజర్వ్ కరెన్సీగా దాని స్థానాన్ని కొనసాగించవచ్చని భావిస్తున్నారు.

# సీనియర్ సిటిజన్లకు అధిక వడ్డీరేట్లు

**ముంబై, జులై 2:** ద్రవ్యోల్బణం కట్టడికి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రెపో రేటును పెంచిన విషయం విదితమే. అయితే ఈ మధ్యకాలంలో రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడంతో గత రెండు మానిటరీ పాలసీ కమిటీ సమావేశాల్లో రిజర్వ్ బ్యాంకు రెపోరేటను యధావిధిగా కొనసాగించింది. ప్రభుత్వ బ్యాంకుల నుంచి మొదలుకుని ప్రైవేట్ రంగ బ్యాంకుల వరకు అన్నీ కూడా ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను పెంచాయి. అయితే ప్రభుత్వ రంగ బ్యాంకులతో పోలిస్తే ప్రైవేట్‌బ్యాంకులు ఎక్కువ వడ్డీరేట్లను అందిస్తూ వినియోగదారులను తమ వైపు తిప్పుకుంటున్నాయి. ముఖ్యంగా సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేకంగా ఎక్కువ వడ్డీరేట్లను ఆఫర్ చేస్తున్నాయి. అందులో ఐదు బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు అధిక వడ్డీ రేటును అందిస్తున్నాయి. సూర్యోదయ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు: ఈ బ్యాంకులో 5 సంవత్సరాల పాటు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినట్లయితే అధికంగా 9.6 శాతం వడ్డీరేటును పొందవచ్చు. ఇంకా 999 రోజుల పాటు ప్రత్యేక ఫిక్స్‌డ్




డిపాజిట్‌పై 9శాతం వడ్డీరేటు అందుబాటులో ఉంది. యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు: ఈ ప్రైవేట్ రంగ బ్యాంకులో ప్రత్యేకంగా 181 నుంచి 201 రోజుల మధ్య గల ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం అందుబాటులో ఉంది. ఈ ఎఫ్‌డిపై వడ్డీరేటు 9.25 శాతంగా ఉంది. అలాగే బ్యాంకు 1001 రోజుల ప్రత్యేక మెచ్యూరిటీ ఎఫ్‌డిపై 9.50 శాతం వడ్డీరేటును అందిస్తుంది. ఇఎస్ఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు: ఈ బ్యాంకు 2 నుంచి 3 సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై సీనియర్ సిటిజన్‌లకు 9శాతం వడ్డీరేటును అందిస్తుంది. ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు: సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేకంగా 1000 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను తీసుకొచ్చారు. ఈ ఎఫ్‌డిలో వారికి 9.11 శాతం వడ్డీ రేటును ఆఫర్ చేస్తుంది. జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్: సీనియర్ సిటిజన్ల కోసమే ప్రత్యేకంగా 366-499 రోజులు, 501-730 రోజులు, ఓన్లీ 500 రోజుల మెచ్యూరిటీ వ్యవధి కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 9శాతం వడ్డీరేటు లభిస్తుంది.

# ఐపిఒకు సెన్‌కో గోల్డ్

**ముంబై, జులై 2:** ప్రముఖ ఆభరణాల తయారీ సంస్థ సెన్‌కో గోల్డ్ ఐపిఒ ఈ నెల 4-6 తేదీ మధ్య జరగనుంది. ఈ పబ్లిక్ ఆఫర్ ద్వారా సంస్థ రూ.405 కోట్ల నిధులను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మొత్తంలో ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.135 కోట్ల విలువైన షేర్లను విక్రయించనుండగా, ప్రైస్ బ్యాండ్ రూ.301-317గా నిర్ణయించారు. యాంకర్ ఇన్వెస్టర్ల కోసం జులై 3న ఐపిఒ ప్రారంభం కానుండగా, 11న షేర్లను కేటాయించనున్నట్లు కంపెనీ తెలిపింది. జులై 14న




కంపెనీ షేర్లు స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ అవనున్నాయి. ఐపిఒ ద్వారా వచ్చే నిధులను కంపెనీ కార్యకలాపాలతో పాటు నిర్వహణ అవసరాలకోసం వినియోగించనున్నట్లు కంపెనీ వెల్లడించింది. దేశంలోని 13 రాష్ట్రాల్లో 136 షోరూమ్‌లను నిర్వహిస్తున్న సెన్‌కో గోల్డ్ అండ్ డైమండ్స్ బంగారంతో పాటు వజ్రాల ఆభరణాలను విక్రయిస్తుంది. ఈ యేడాది మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి కంపెనీ రూ.4,108 కోట్ల ఆదాయన్ని ఆర్జించింది.

# బ్యాంకుల్లోనూ మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ స్కీమ్

**న్యూఢిల్లీ, జులై 2:** మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ 2023 స్కీమ్ ఇక ప్రభుత్వ రంగ, ప్రైవేట్ బ్యాంకుల్లోనూ అందుబాటులోకి రానుంది. ఆర్థిక వ్యవహారాల శాఖ ఈ మేరకు ఒక నోటిఫికేషన్ జారీచేసింది. బాలికలు, మహిళల ఆర్థిక భద్రత లక్ష్యంగా 2023 ఏప్రిల్ నుంచి ఈ పథకం పోస్టాఫీసుల్లో మాత్రమే అమల్లోకి వచ్చిన విషయం విదితమే. ఈ పథకం కింద చేసిన డిపాజిట్ సంవత్సరానికి 7.5 శాతం వడ్డీని కలిగి ఉంటుంది. త్రైమాసిక చక్రవడ్డీని కలుపుకుంటే 7.7శాతం వడ్డీ వరకూ ప్రయోజనం లభిస్తుంది. కనిష్టంగా రూ.1,000, గరిష్టంగా రూ.2,00,000 వరకూ డిపాజిట్ చేయవచ్చు. మెచ్యూరిటీ వ్యవధి రెండేళ్లు. జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో చిన్న పొదుపు పథకాలపై వడ్డీరేటు ఇప్పుడు 4శాతం నుంచి 8.2శాతం వరకు ఉంటుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్, కిసాన్ వికాస్ పత్ర, సుకన్య సమృద్ధి ఖాతా పథకం వంటి పథకాలపై వడ్డీరేట్లు యధాతథంగా ఉంచింది.



# వాణిజ్యం

# భారత్‌లో విదేశీ జమలపై పన్ను పెంపు

**న్యూఢిల్లీ, జులై 2:** పన్ను వసూలు నిబంధనలు మారుతున్నాయి. టాక్స్ కలెక్షన్ సోర్స్ (టిసిఎస్) నిబంధనలలో మార్పులు చేస్తున్నట్లు గతంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ ప్రచురించింది. ఈ నిబంధన జులై నుంచి అమల్లోకి రావాల్సి ఉన్నప్పటికీ, కొత్త టిసిఎస్ కలెక్షన్ రేటు అక్టోబరు 1 నుంచి అమల్లోకి వస్తుందని కేంద్రం నోటిఫికేషన్ విడుదల చేసింది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసిన నోటిఫికేషన్‌లో జులై 1 నుంచి అమల్లోకి రావాల్సిన టిసిఎస్ రేటు పెంపు అక్టోబర్ 1, 2023 నుంచి అమల్లోకి రాబోతోంది. ఒక్కోవ్యక్తికి యేడాదికి రూ.7 లక్షల వరకు విదేశీ టూర్ ప్యాకేజీలపై టిసిఎస్ 5 శాతం విధించబడుతుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. నివేదిక ప్రకారం, ఎల్ఆర్ఎస్ కింద టిసిఎస్ రేట్లలో ఎటువంటి మార్పు ఉండదు. యేడాదికి ఏడు లక్షల వరకు ఇన్‌కమ్ ఉండే వ్యక్తులకు టిసిఎస్ టాక్స్ నుంచి ఉపశమనం కలుగుతుంది. అక్టోబరు 1 నుంచి విదేశీ క్రెడిట్ కార్డు ఖర్చులపై టిసిఎస్ ఉంటుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకారం, 7లక్షల రూపాయల కంటే ఎక్కువ ఎల్ఆర్ఎస్ చెల్లింపు విషయంలో అదనపు టిసిఎస్ చెల్లించాలి. ఈ సంవత్సరం యూనియన్ బడ్జెట్‌లో ఎల్ఆర్ఎస్ కింద టిసిఎస్ రేటును 5శాతం నుంచి 20శాతానికి పెంచారు. ఎల్ఆర్ఎస్ కింద ఎవరైనా ఒక ఆర్థిక సంవత్సరంలో 2,50,000 డాలర్ల వరకు డబ్బులు విదేశాలకు




పంపొచ్చు. ట్రావెల్, బిజినెస్ ట్రిప్స్, ఉపాధి కోసం విదేశాలకు వెళ్లడం, మెడికల్ అవసరాలు, విద్యా, డొనేషన్, బహుమతులు, వలస పోవడం, బంధువల మెయింటెనెన్స్ లాంటి చెల్లింపులు చేయవచ్చు. ఇంతకుమించి పంపాలంటే ఆర్‌బిఐ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.

# డ్రోన్ కంపెనీ ఐపిఒ రికార్డుల మోత

**ముంబై, జులై 2:** ఇటీవల మార్కెట్లోకి వస్తున్న ఐపిఒలు ఇన్వెస్టర్ల నుంచి మంచి ఆదరణ పొందుతున్నాయి. ఈ క్రమంలో వచ్చిన డ్రోన్ తయారీ వ్యాపారంలో ఉన్న కంపెనీలు మంచి రాబడులను అందిస్తున్నాయి. తాజాగా మార్కెట్లోకి వచ్చిన డ్రోన్ తయారీ సంస్థ ఐడియాఫోర్జ్ టెక్నాలజీ ఐపిఒ మంచి స్పందనను పొందింది. ఈ క్రమంలో మొత్తం 106.05 సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. 2022 తర్వాత 100 రెట్లకు పైగా ఇన్వెస్టర్ల నుంచి డిమాండ్ పొందిన ఏకైక ఐపిఒగా కంపెనీ చరిత్ర సృష్టించింది. రిటైల్ ఇన్వెస్టర్లు కూడా కంపెనీ ఐపిఒపై భారీగా పందెం వేస్తున్నారు. ఐపిఒలో పెట్టుబడి పెట్టిన వారి వివరాలను గమనిస్తే ప్రధానంగా అర్హత కలిగిన సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి భారీగా డిమాండ్ కనిపించింది. వారికి ఎలాట్ చేసిన కోటా 125.81 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఆ తర్వాత రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 84.16 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలు దారుల కోటా 80.58రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. దీంతో కంపెనీ షేర్లకు గ్రేమార్కెట్లో కూడా భారీ ప్రీమియం పలుకుతోంది. ఐడియాఫోర్జ్ టెక్నాలజీ ఐపిఒకి గ్రే మార్కెట్‌లోనూ బలమైన స్పందన లభించింది. ప్రస్తుతం గ్రే మార్కెట్లో కంపెనీ షేర్లు ఒక్కొక్కటి రూ.550 ప్రీమియంతో ట్రేడవుతున్నాయి. ఐపిఒ కోసం ఒక్కో షేరు ధర ప్రైస్ బ్యాండ్ రూ.638-672గా కంపెనీ నిర్ణయించింది. ఇన్వెస్టర్లకు కంపెనీ షేర్లు రూ.672 ఎగువ ధర వద్ద కేటాయించబడి, గ్రే మార్కెట్ ప్రీమియం రూ.550 వద్ద షేర్లు లిస్టింగ్‌కి అడుగు పెడితే ఒక్కో షేరు రూ.1,222 వద్ద ఎక్ఛేంజీల్లో అడుగుపెడతాయి. అంటే పెట్టుబడిదారులు తమ ఇన్వెస్ట్‌మెంట్‌పై లిస్టింగ్ రోజున 80శాతం కంటే ఎక్కువ లాభం పొందవచ్చు. షేర్ల కేటాయింపు జులై 5న జరగనుండగా, వాటి లిస్టింగ్ జులై 10న జరగనుంది. ఈ ఐపిఒ ద్వారా కంపెనీ 567 కోట్ల రూపాయలను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.